శ్రీవేంకటేశ్వర గ్రంథమాల—౨

సంపాదకుడు

మాలేటి వరవరరా॥.

భర్తృహరి

సాంఘిక, చారిత్రాత్మక, భక్తిజ్ఞానవైరాగ్య
(నాటకము)

గ్రంథకర్త:

చిలుకూరి శ్రీరాములు.

ఇనుగుర్తి:

విజ్ఞాన ప్రచారిణీ ముద్రణాలయ ముద్రితము.

1925.

[వెల 1 4 0]

[illegible] షకులు.

మ. రా. రా. శ్రీ
బందా భీమసేనరావు గారు
రిలీవింగ్ స్టేషన్‌మాష్టర్ వరంగల్.

అంకితము.

అంకిత మొనర్తు భక్తి నా యనుఁగు జనని
"అన్నపూర్ణాంబ"కును తండ్రికైన "వేంక
యార్య"నకు గని, పెంచి, విద్యయును, బుద్ధి
గరపి, దీవించినట్టి పితరుల కెలమి.

గ్రంథకర్త.

మొదటికూర్పు
1000 ప్రతులు

[illegible]

[illegible]

[illegible]

రాజపోషకులు

మ. రా. రా. శ్రీమాలేటి వరవరరావుగారు దేశపాండ్యా పేష్కారు గారల నైజాం

,, చిలుకూరు శ్రీరాములుగారు బాలభారతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారల.

,, పుల్లఖండం కృష్ణయ్యగారు సాహుకారు గారల.

,, పుల్లఖండం సీతారామయ్యగారు ,,

,, ఆలూరు వెంకటచలపతిరావుగారు నాయబుఆబ్కారి మానుకోట నైజాం

,, ప్రభల రామబ్రహ్మానందముగారు తెనాలి

,, శ్రీవేంకటేశ్వరగ్రంథాలయము గారల

,, పర్చూరంగారావుగారు మక్తేదారు [illegible]పల్లి నైజాం

,, చందా సత్యనారాయణగారు సాహుకారు గారల

,, కురుగంటి రాధాకృష్ణయ్యగారు బంగలోలు

,, సరిగొండ వెంకటచలపతిరావుగారు దేశపాండ్యా పట్వారి రాజవోలు మానుకోట తాలూకా

,, మాలేటి వెంకటేశ్వరరావుగారు దేశపాండ్యా గారల

,, మాలేటి నరసింహరావుగారు ,,

పోషకులు

,, కలువల సీతారామరావుగారు లచ్చగూడెము

,, శ్రీ భజనమందిరము మానుకోట

,, ఫణిహారం కేశవాచార్యులుగారు సేటివ్రడాక్టరు మానుకోట.

,, మొరిసెట్టి లక్ష్మీనరసింహముగారు సాహుకారు సింగ
రేణి కాలియరీసు

,, కొండపల్లి రత్నారావుగారు బసవాపురము.

,, కేశిరాజు వెంకటకిషన్ రావుగారు పాల్వంచ

,, గోరిసెట్టి రామయ్యగారు పోలీసుపటేలు గార్ల

,, పుల్లఖండం నరసింహారావుగారు ఖమ్మంమెట్

,, ఉద్దండరాయుని వెంకటబుచ్చమాచారిగారు దిలుకోడ

,, నకిరెకంటి అప్పయ్యగారు షాహుకారు గార్ల

,, తుపాకుల పాపారావుగారుస్కూలుమాస్టర్ డోర్నకల్

సహాయులు

,, చింతలపాటి బుచ్చి వెంకట,రామయ్యగారు

,, వంగవీటి వెంకయ్యగారు

,, కొడుమూరి వరదయ్యగారు

,, కలకోట రామయ్యగారు

,, కలువల నరసింహారావుగారు

,, పుల్లఖండం నరసింహముగారు

,, చందా లింగయ్యగారు

Bharthrihari Natakam.

ఇందువచ్చు పాత్రలు

పురుషులు

సూత్రధారుడు.
భర్తృహరి — మాళ్వదేశాధీశ్వరుడు
విక్రమాదిత్యుడు — భర్తృహరి సోదరుడు
దీర్ఘదర్శి — మంత్రి
సూరసేనుడు — సైన్యాధిపతి
విదూషకుడు — హాస్యగాడు
రామశాస్త్రి — బాలికాపాఠశాలోపాధ్యాయుడు
గుణసక్తి — యాచకుడు
శాంతిరామశాస్త్రి — ధవళపుర బ్రాహ్మణుడు, (అమరఫలము దొరకినవాడు)

మాధవుడు
మధుసూదనుడు
} బ్రాహ్మణపుత్రులు

విక్రాడ్‌సింగు — అప్పులవాడు
~~[illegible]~~ — ~~[illegible]~~
కృష్ణారాం — బచ్చుగాడు

సమదృష్టి
వరభృగు
కరవంతుడు
శ్రేయస్కరుడు
గురాచార్యుడు
విరోచనుడు
} భిన్నమత ప్రవక్తలు

సేవారాం — సమదృష్టి శిష్యుడు
వక్రభాషి — కరవంతుని శిష్యుడు
సుఖ్ లేర్ సాబ్ — అశ్వపాలుడు

మాలవాడు. — కాపావాడు

గులాబ్ చంద్ షా }
మాణిక్ చంద్ షా } ఉజ్జయినీ మార్వాడివర్తకులు
ప్రేమానంద్ షా }

మత్స్యేంద్రనాథ్ — భర్తృహరి గురువు.

గోరఖునాథ్ }
ఓంఁడ్ నాథ్ }
కంథడ్ నాథ్ } శిష్యులు
లక్ భారతీ }

ప్రతీహారుడు — ద్వారపాలకుడు

స్త్రీలు

పింగళి — భర్తృహరి కడపటిభార్య
దురోబ్ధ — దుర్గుణదాసి
మధుర్వ్యాంతి — సద్గుణదాసి
గంగాబాయి — శాంతిరామశాస్త్రి భార్య
గుణసుందరి — దాసి

యశోమాలతి }
కమలాక్షి } భర్తృహరి పట్టపురాణులు
చంద్రకళ }

కృష్ణకుమారి — భర్తృహరి కుమార్తె

నోటు — ఇన్ని పాత్రలున్నను ౧౨ లేక ౧౫ మందితో సులభముగా నాటకము ప్రదర్శింపవచ్చును. సంకుచిత కాలమున నే ప్రదర్శించు వారు కొన్ని భాగములు తగ్గింపవచ్చును. వివరములు తెలియ గోరువారు గ్రంథకర్తకు వ్రాసి కనుగొనవచ్చును.

శ్రీరస్తు.

భర్తృహరినాటకము.

నాంది.

శ్రీరమ్యం బఖిలప్రజాహితుఁడు ల
క్ష్మీకాంతుఁ డీశుండు దు
ర్వారాఘాఖిల ఘాతకల్పుఁడు శ్రీ
రాముండు సుజ్ఞానమున్
ధీరత్వంబును ధర్మబుద్ధియును భ్రా
తృప్రేమయుం గూర్చి సు
స్వారాజ్యం బొడఁగూర్చి గావుత నిజ
స్రమ్మున్ సభాస్తారులన్.

ప్రవేశము, సూత్రధారుఁడు.

సూత్ర — సభాస్తారులారా! నేఁడు విూసమక్షమునన్యం

గార్హస్థ్య కరుణారస భూయిష్ఠంబును, నీతి వైరాగ్య ప్రతిపాదకంబును, సాంఘిక దురాచార దూరీకృతంబును, చారిత్రాత్మకంబునగు శ్రీమాళ్వ దేశాధీశ్వరుండగు భర్తృహరిచరిత్ర నాటకస్వరూపమున ప్రదర్శింప నుద్యమించితిమి. విద్వజ్జనంబులారా! సావధానచిత్తులరై నాయా భాగముల నాయా విషయముల విని కని తత్తద్రసంబుల గ్రహించి సఫలీకృత మనోరథుల గాంతురని నావిజ్ఞాపనము. (తెరవంకజూచి)

ప్రియా! ఇంతయాలస్యమున కేమి హేతువు?

(నటి ప్రవేశించును)

నటి— ఇదే వచ్చితి ప్రాణపతీ! ఏమియాజ్ఞ? సెలవిండు. సూత్రకంకణధారణ మొకింత యాలస్యమునకు కారణం బయ్యె క్షమింప బ్రార్థించెద.

సూత్ర— సతీ! నీకు చెప్పినటుల సర్వపాత్రల సిద్ధము చేసితివా?

నటి— నాథా! సిద్ధపరచియే వచ్చితిని.

సూత్ర— భగవత్సహాయము లేనిది మనమేపని చేయ గలము? ఆ భగవత్కృపయున్న నెంతలేసిపనులైన నవలీలనగు. భగవత్ప్రార్థన గావింతము.

కీర్తన.

శ్రీజగత్పతీ ప్రభూ నీమసమ్మతీ
భారతీయ వీరసభా స్తారులు విచ్చేసినారు॥ శ్రీజగ॥
శ్రీరమణీ ప్రియశుభకర! సేవకులకు సెలవొసగుము .
శౌర్యము ధైర్యము నీతి దేశాభిమాన మొసగుదువా శ్రీజ॥
సకలచరాచర ప్రపంచములను సృష్టించితీవు

అకలంక చరిత్రా రక్షింపగ దుంపగ సాక్షివి ॥శ్రీజగ॥
ఇల చిలుకూర్యంశోద్భవ శ్రీరామకవీంద్రుని పలు
కులగై కొని శ్రీలాసగుమాణాశ్రితజనపోషక రామా! ॥శ్రీజగ॥

సతి— నాథా నాకేమియాజ్ఞ.

సూత్రి— సభికులకు కర్ణానందముగా ఒకగానము చేయుము. (ఆలోచన నభినయించుచు)

సతి— ప్రాణనాథా! నన్నేవిషయమున గానముచేయ మందురు. అదేమి అట్లు చింతాక్రాంతులైతిరేల?

సూత్రి— సతీ! ప్రపంచమున సంసారము సుఖప్రదంబా? దుఃఖప్రదంబా? ఇది సందిగ్ధమైన విషయము. చూడుము.

శ్లో. క్వచిద్వీణావాద్యః క్వచిదపి చ హాహేతి రుదితం
క్వచిద్విద్వద్గోష్ఠీ క్వచిదపి సురామత్తకలహః
క్వచిద్రామా రమ్యా క్వచిదపి గళత్కుష్ఠవపుషో
నజానే సంసారః కిమమృతమయః కింవిషమయః.

సతి— నాథా మీరిట్లు విచారింపనేల?

శా. సారంబెక్కడలేక మిథ్యయగు సంసారంబునన్ మార్గముల్
బారంజూచిన రెండు పండితులకున్ బ్రస్తానుసంధానయో
గారూఢత్వము, రూపవద్యువతి సమ్యక్స్తనామీనధ్వజా
గారన్యస్త కరారవిందకృత సౌభాగ్యస్పర్శ లీలాప్తియున్.

వీలునుబట్టి యీరెంటియందేదేని తమకుచితమార్గము నవలంబించిన సుఖంబు పడయవచ్చును.

సూత్రి— చెలీ! ఆలోచింప నాకీవిషయంబు బొడకట్టుచున్నది.

గీ. తథ్యముపచింతు పక్షపాతమునగాదు

నిఖిల జగములయందిది నిక్కువంబు
తొయ్యలులకన్న రమ్యవస్తువులు లేవు
వారలే కష్టములకెల్ల కారణములు.

ఆ. వె. పడతియొక్క దాని విడచి యించుకయమృ
తంబు లేదు భువి విషంబు లేదు
అమృతలత లతాంగి యను నాగవతియైన
గాక మొలగనేని గరళవల్లి.

ఆహా! నాకిట్లు తోచినప్పటినుండి భర్తృహరి చరిత్రంబు మరలమరల స్ఫురణకు వచ్చుచున్నది. సతీ! యిప్పటికే సల్లాపవశంబున కాలమతిక్రమించినది. ఇక జరుగవలసిన (పైకి చూచి) కార్యక్రమంబరయుదము. పద!

నటి— నాథా! మీరు సూచించినమాట నిశ్చయంబై యుండనోపు. పురుషులు స్త్రీలయెడ నతిజాగరూకులై మెలంగుట మంచిది. పరికరమును దాసీజనంబుల మంచివారినుంచవలెను. జారకాంతలతో సాంగత్యము చేయనీయరాదు. సంపూర్ణముగ మనసీయరాదు. వ్యామోహమును బొందక స్త్రీలకపుడపుడు పుణ్యపతివ్రతా చరిత్రంబులు దెల్పుచుంట మంచిది. ఆర్యా! ఇక పోదము. (నిష్క్రమింతురు)

ఇది ప్రస్తావన.

భర్తృహరినాటకము.

ప్రథమాఙ్కము.

ప్రథమప్రవేశము.

(భర్తృహరి, దీర్ఘదర్శి, సూరసేనుఁడు, రాజసేవకులు, యథోచితాసనముల గూర్చుండి మరికొందఱుందురు.)

(తెరలో)

జయాజయ ఛత్రపతీ! మాళ్వదేశాధీశ్వరా! (జయ జయ అనుసంతతలో యవనిక నెత్తుదురు.-)

భర్తృ— మంత్రివర్యా! సకలకళాశాలల త్రైమాసిక వృత్తాంతములెల్ల సంసిద్ధములైనవా? పరీక్షా సారాంశములెట్లున్నవి? విద్య యిహంబునకును పరంబునకును ముఖ్యహేతువుకావున నద్దానివిషయమై మనమతి జాగరూకత వహింపవలయును.

శ్లో. విద్యానామ నరస్యరూపమధికం ప్రచ్ఛన్నగుప్తంధనం
విద్యాభోగకరీయశస్సుఖకరీ విద్యాగురూణాం గురుః
విద్యాబన్ధుజనో విదేశగమనే విద్యాపరాదేవతా
విద్యారాజసుపూజ్యతే నహిధనం విద్యావిహీనః పశుః.

విద్యనభివృద్ధిసేయక కోట్లకొలది ధనంబు ప్రజలకు బంచియి

చ్చినను ప్రయోజనము లేదు. విద్యకన్న విలువగల పదార్థములు ప్రపంచమున లేవు.

శ్లో. కేయూరాణి న భూషయన్తి పురుషం హారా న చన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజాః
వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయంతే౽ఖిలభూషణాని సతతం వాగ్భూషణం భూషణం.

దీర్ఘ — మహారాజా! మన రాజ్యమున సర్వకళ లత్యద్భుతంబుగ ప్రవర్ధమానంబు లగుచున్నవి. ఉజ్జయినీనగర సర్వసర్వ కళాశాలలును విద్యాప్రవాహంబులచే వెల్లివిరియుచున్నవి. ముఖ్యముగ బాలుర సంస్కృతాభ్యాసంబును, కావ్యశాలలయందలి చిన్నచిన్న బాలుర కవితాపటిమయు నాకచ్చెరువు కలిగింపక పోదేను. వేదపాఠశాలా కార్యక్రమ మతి నైపుణ్యమును సూచించుచున్నది. సంగీతభరతశాస్త్రముల బాలుర కాటపాటలేయున్నను. షడ్శాస్త్రములును చక్కగనే బోధింపబడుచున్నవి. ఇంకను శిల్పజ్యోతిష కళాశాలల పరీక్షాఫలితములు తేలలేదు. త్వరలో తేలగలవు. కాని రాజకుమారి కా కళాశాలయందు మాత్రము కొంటుపాటు లిప్పుడిప్పుడు కన్పట్టుచున్నవి. అందులకు తత్కళాశాలోపాధ్యాయులగు రామశాస్త్రిగారి వృద్ధాప్యమే కారణము.

భర్తృ — ఓహో, రామశాస్త్రియా? అతడసమాన విద్వాంసుడు. సర్వవిషయముల సర్వంకష శేముషీవిశేషములం గలవాడు. ఎట్లయినను వృద్ధాప్యముగదా! అట్లయినచో సగౌరవంబుగ నాతని నుపకార వేతనముపై తొలగించి ఆస్థానమున నతిసమర్థుడగు పండితు నొకని నియమింపవలయును.

దీర్ఘ— మహారాజా! నేను నల్లే అభిప్రాయ పడితిని. పరబ్రహ్మశాస్త్రి సర్వవిషయముల రాజశాస్త్రికిం దీసిపోవు వాడు కాడు. ఆయననే నిశ్చయించితిని.

భర్తృ— మంచిది. అట్లయిన సందేహమేమి? (ఆగి) ఇక రహస్యభటులు లేమైన నూతనవిప్లవములం దెచ్చిరా?

దీర్ఘ— రాజచంద్రా! మన రాజ్యంబు భాతి మహా సౌఖ్యాలవాలమగు తమ పరిపాలనమున విప్లవంబులా? ఎంతమాట!

భర్తృ— మంత్రీ! నీవట్లందువుగాని. ఆపద్బాంధవుండును అవతారమూర్తియునగు శ్రీరామచంద్రమూర్తియేడ, అజ్ఞానాంధకారబందీకృతుండగు భర్తృహరియేడ! సరే. మానవహంతకుండగు వజ్రసింగు నురిశిక్షాపాత్రుని జేసి యుంటిమి. వాడు మహాబంధుకోటిలోనివాడే! కాని ధర్మాధర్మ విచక్షణా సమయమున మిత్రుడేమి, శత్రుడేమి, బంధువిరోధియేమి యెవనైన నొకటియే. వారిబంధువు లేమైన తమపై దుండగము లాడిరా?

దీర్ఘ— రాజకంఠీరవా! వారట్లుతలంచియు దుష్టగజ కంఠీరవులగు తమభీతిచే మాటుమణిగి యున్నట్లు తెలిసినది.

భర్తృ— అట్లుతలంచిన రాజద్రోహులకు శిక్షవిధింపక యూరకుండ జనునా?

దీర్ఘ— తమకునేను విశదీకరింప నవసరము లేదు.

భర్తృ— సుమంత్రీ! అది రాజధర్మమునకు విరోధము. రాజద్రోహుల నుపేక్షించుట హానికరము.

శ్లో. పితాచార్యస్సుహృన్మాతా, భార్యాపుత్రః పురోహితః
నాదండ్యో నామ రాజ్ఞోస్తి! యః స్వధర్మేన తిష్ఠతి.

అని యున్నది. యెవ్వరైననేమి? స్వధర్మవిరహితుడు యెప్పుడును దండ్యుడే యగును. అధర్మకార్యమేదైన నాచే చేయబడినట్లు గోచరించిన తత్ఫలమును నేను వెంటనే యనుభవింతును. నాకిషయమై సర్వదా ధర్మపరివర్తనమే కావలెనని కోరిక

శా. నీతిపారీణవిహారులైన నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ
ఖ్యాతింజెందిన సంపదల్ నిలువనీ గాఢంబుగాసాగనీ
ఘాతంబిప్పుడె పొందనీ నియతిమై కానీయుగాంతంబునన్
నీతిశ్లాఘ్యపదంబు దప్పరుగదా నిత్యంబు ధీరోత్తముల్.

సూర— ప్రభూ! నిశ్చయము వచించితిరి. సర్వమునకు ధర్మమే మూలాధారము.

భర్తృ— సూరసేనా! సమస్తసైన్యములు బలము, తేజము, వీర్యముగలిగి వర్తించుచున్నవా? రాజ్యసంరక్షణము నీయు వారిపైననే యాధారపడి యుండుటచే వారిసేమ మవస్యము విచారింపవలెను. భోజనాది విషయముల లగుశ్రద్ధగైకొనం జనును.

సూర— మహాప్రభూ! తమకృపచే యింతపర్యంత మట్లే యున్నారు.

భర్తృ— రామశాస్త్రిగారీదినమింక రాలేదేమో?

సూర— ప్రభూ! అదేమి రామశాస్త్రి వచ్చుచున్నారు.

(రామశాస్త్రి ప్రవేశించును)

భర్తృ— పండితవర్యా! నమస్కారము. సుఖాసీనులు కండి.

రామ— రాజచంద్రా! విజయమగుగాక (కూర్చుండును)

భర్తృ— మహాత్మా! మేమిప్పుడు తమవిషయమే ప్రస్తావించుచుంటిమి. ఇంతలోవచ్చితిరి.

రామ— రాజచంద్రా! నాకును వృద్ధాప్యము వచ్చినది. మునుపటి యంతటి ధారణాశక్తియు, ఓపికయు, నాకిప్పుడు లేదు. మా కళాశాలకు పరబ్రహ్మశాస్త్రిని మా స్థానమున నియమింపబ్రార్థించుటకై నేనిటకరుదెంచితిని.

భర్తృ— మహాత్మా! మేమును అట్లే విచారించితిమి. మీరు కుమారికి కృష్ణకుమారికి గురువులు. మీమేలు మేము మఱవజాలము. మీరు మహానుభావులు. మీరిక శ్రమచేయ నవసరము లేదు. మీకుపకారవేతన మేర్పాటు కావింతము. మీరుజెప్పిన శాస్త్రిని నేడే నియమింతము. (అపవారించి) మంత్రివర్యా! వీరికి గురుదక్షిణక్రింద వేయువరాలను ఒకపట్టు శాలువయు నొసంగి బహూకరింపుము.

దీర్ఘ— మహాప్రభూ! చిత్తము.

రామ— దిగ్విజయమగు గాక! రాజా! నీకీర్తి యాచంద్రార్కము నిలుచుగాత! (నిష్క్రమించును)

ప్రతీ— మహారాజా! నిత్యగానమునకు వేళయైనది. గాయని గుణసుందరి వచ్చియున్నది.

భర్తృ— అట్లయిన సత్వరము లోనికి రప్పుము.

(గుణసుందరి ప్రవేశించును.)

గుణ— రాజా! నమస్కరించు చున్నాను.

(అశ్రుతి నభినయించును.)

భర్తృ— (మంత్రివంకజూచి) మంత్రీ! యిదియేమి. కాల ప్రతికూలస్వరము నభినయించుచున్నది.

దీర్ఘ— అవును అందులోపమున్నది.

భర్తృ— అవును నేనదే చెప్పుచున్నాను. గుణసుందరీ! అదేమి? బేహాగురాగము పాడుము.

గుణ— మహాప్రభూ! చిత్తము (పాడును)

భర్తృ— సరే బాగుగానున్నది. ఒక కీర్తన పాడుము.

నీలాంబరి, ఆదితాళము.

గుణ— ప!! గమపా, పా, పాపమా, పన్నిసా, నీసనిప, పామా, పామమా, గపపా, మమపమమగ, రిగరీ, రిగమా, మమా + గమపా, ధనిదాని, పమమా, మమపమ, మగ, రిగరిరిపమా, మమా, గమప. పమగ, రిగమప, మగ, రిగమగ, రిగారిసా॥

వినవే— వి— చిన అ— కన్నులా— నెవలఅ— రిఇని— కనును— ల్లనుఊ— శ్రీఇఇఇ—ఇఇ—రంగఅ— అఅఆ రంగ- కననోఒఒఓఒ—ల్లఅను—శ్రీఇఇఇ—ఇఇ—రంగఅ—అఅఅ— రంగ+ అఅఆ—అఅఅ— అఅఅఆ—అఅ— అఅఅఅ—అఅఅఅ—

సనునీసన్నిధి-కిసిరప్పించక—మానుపవయ్య శ్రీరంగ (పాడును)
శరణాగతుడను-కరుణజూడవిూ తెరిమరువక ;;
అరనిమిషము_నిను దర్శింపకయున్న యిహా మొంద
చపలచిత్తుడను కుపితుడ పాపిని కృపచేయవె
మన్నారురంగయ్య ప్రసన్నవత్సల ప్రసన్నవదన
జపమని వేరొక తపమని యెరుగను అపరాధిని

(ఒక చరణము మరపునటించును.)

భర్తృ— ఒక చరణము మరచిపోయినట్లున్నది సుమా? ఏకుచరణము లేనా?

దీర్ఘ— అవును మరచినది.

భర్తృ— నిజము నిజము.

శ్లో. సాహిత్యసంగీతకళావిహీనః
సాక్షాత్పశుఃపుచ్ఛవిషాణహీనః
తృణంనఖాదన్నపి జీవమాన
స్తంభాగధేయం పరమంపశూనాం

సరే ఇక యిక యీవ్యవహారంగనకేదో బహూకరించి సుమంత్రీ! పంపివేయుము.

(గుణసుందరి నిష్క్రమించును)

(గుణవర్త ప్రవేశించును)

గుణ— మహారాజా వందనము.

భర్తృ— నీదేయూరు?

గుణ— మాది హిందూస్థానము.

భర్తృ— నీపేరేమి?

గుణ— నన్ను గుణవర్తయందురు.

భర్తృ— ఏమిపనిమీద వచ్చితిరి.

గుణ— తమకీర్తి జగద్విఖ్యాతమై నాయీదీనునికి సహితము కర్ణాకర్ణి తెలసి నాయీవిద్య తమకుమెప్పించిచూపి బహూకృతి నందవచ్చితిని.

భర్తృ— నీకేయేవిద్యలయందు ప్రావీణ్యమున్నది.

గుణ— నేనిందు మహేంద్రజాలవిద్యలలో గట్టివాడను. అయ్యా! కొంచెము బంధకవిత్వముకూడా చెప్పగలను. సంగీతమునందును ప్రవేశమున్నది.

భర్తృ— అట్లయిన నేటిసాయంకాలము సంగీతసభ కాతుము. తతిమ్మా విద్యల రేపుయెల్లుండి చూడగలము. సు

మంత్రీ! యీతనికి బసనేర్పరచి తగిన యేర్పాటు కావింపుము. వేళ చాలయైనది.

గుణ— మంచిది. మాళవపతీ! అశ్లేయగుగాక!

భర్తృ— ప్రధానమహాశీ! కాళేశ్వర మరగుటకు నిర్ణీత కాలమైనది. యిక వెళ్ళుదము.

ప్రధా— తమ ఆజ్ఞ.

(అందరు విష్క్రమింతురు.)

ప్రథమ ప్రవేశము సంపూర్ణము.

ద్వితీయ ప్రవేశము.

రాజమహాలు.

ప్రవేశము, పింగళ- దుర్బోధ.

దుర్బో— దొరసానీ! నేనిక సెలవు తీసుకొందును.

పింగ— అదేమి? నీకింత భయమేల? నీకేయాపద రాకుండ చేసెదను.

దుర్బో— తల్లీ! నీకృపవలననే, యింతకాలమిచట నుండగలిగితిని. లేనిచో యిదివర కెచటనుండి యుందునో? మధుర్వాంతి తప్పుడు ముం—

పింగ— అవురు మధుర్వాంతిపై రాజుగారికి విశ్వాస మ

థ్యము. దానినెత్తుకొని నేనవారోపించి దూరపఱచ గలను.

దుర్బో— తల్లీ! ఎన్ని కష్టములోబడి నీసేవచేస్తిని. మధుర్యంతి మాట రాజుగారు వేదవాక్యముగా చూస్తారు. మీరు చూచిన చూడనట్లే ఉపేక్షించారు.

పింగ— నీకువచ్చిన భయమేమియు లేదు. రాజుగారికి నీపై కొంచెము కోపము కల్గినది. అదిచాలా కాలము నిల్చునది కాదు. ఏదోవిధముగ విశ్వసపరచి మరలనిన్నుంచునట్లుచేసెదను.

దుర్బో— దొరసానిగారూ! మూడుసార్లునాపై రాజుగారనుమాన పడ్డారు. లోలోన మనమెన్ని కార్యములైన చేసివరదుపులో పెట్టుకొన వచ్చును, కాని వారికితెలస్తే ప్రాణమో సంకటా? ఎటులైననన్ను వదలండి.

పింగ— సరే నీకట్లనుమాన మున్నచో వెళ్ళి మరలసంవత్సరములో రమ్ము. నిన్నుగురించి రాజుగారికినమ్మకకల్గింతును

దుర్బో— సరేకాని మీస్నేహితు నేమిచేయుదురో? కనిపెట్టియుండుడు.

పింగ— దాసీ! అట్లేకాని తురుష్కుడును హీనుడునగునా తనితో పొందేమిశ్రేయమని సంకోచముగా—

దుర్బో— మనసిచ్చిన తరువాత నీతియేమి జాతియేమి?

పింగ— అవును మనసిచ్చిన తరువాత వెనుదిరుగరాదు సరే కాని—

దుర్బో— దొరసానీ! మీకుకోపము లేనిచో ఒక్కమాట తెల్పెదను. మీవద్ద స్త్రీచాతుర్యము చాలతక్కువ. బొత్తుగా లేదనియే చెప్పవచ్చును. ఒక్కొక కాంత పతిసమక్షమున నాతని కనుమానము లేకుండ ననేకమందితో ననేకవిధముల

కామవిలాసముల చూపుతుందన్నమాట మఱేమనుకున్నారో.

పింగ— దాసీ! నన్ను సామాన్యముగా భావించితివా? ధైర్యసాహసములు కార్యముపట్లగాని వ్యక్తీకరింపవు,

దుర్భో— అట్లు కాబట్టే నీకు నేను దాసినైనాను. కాని మీరు వానిభోజనవిషయముల శ్రద్ధతీసుకున్నచో మీయిష్టము వచ్చినట్లు ప్రవర్తింపగలడు.

పింగ— దుర్జాతివాడుకదా భోజనము లెట్లుకలయును?

దుర్భో— అయ్యో! మళ్ళీ మొదలు. ఇదే రెడ్డివచ్చె మొదలాడు మన్నట్లున్నది. రామాయణమంతావిని రాముడు సీతకేమవుతాడన్నట్లు యింకా నీతి,జాతి అంటూకూచున్నారు. అనుకున్నచో జాతి?—జాతియేమిచేయును? సంసారములో సౌఖ్యాలు రెండు. తినటం, సుఖపడటం. జాతేమిటి?

పింగ— నిజమే సుఖించుటకే జన్మించితిమి. కాని నీతిమార్గమునా? వినీతి మార్గమునా?

దుర్భో— చాలుచాలు మీకీపరిసంగము. ఉదయముననే స్నానం చెయ్యబొయ్యేటప్పుడు, మళ్ళీ మ్మమను పంపించేటప్పుడు నడవనన్నా నడవనియ్యవు. నిలవనివ్వవు. మాటాడనివ్వవు. పగురే తవలసినదే?

పింగ— దాసీ! నీవేమందువోయని యెగతాళి కన్నాను. నీవు పోయినవానితో యిట్లనెదన్నసుమా?

దుర్భో— అట్లా చెప్పండి. నా కాశ్చర్యముగా నున్నది. అయినా నే నప్పుడే కనుక్కున్నా

పింగ— ఎట్లైనా అన్య పురుషుడు అందులో నీచునితో స్నేహముకూడను. అనే.

దుర్బో— అట్లయిన వానిస్నేహము వెంటనే వదల్లవలసిందే. లేనిచో పాపం, ఆముండాకొడుకు అన్యాయముంగా చచ్చిపోతాడు. నీచుడట. పాపమట. చచ్చింతర్వాత యెవరేమౌతారో యెవరికి తెలుస్తుంది.

పింగ— నిన్నటిరోజున నా సింబల్యశంపు మధుర్వాంతిచే యొకఆశపెట్టి పంపినాను. వానియందు ప్రీతిలేకున్న నట్లు నేతువా? నీభావమెరుంగుట కట్లంటిని. వానితో నేనకును.

దుర్బో— నేనట్లనుదానను కాను. మధుర్వాంతిముండ ఈ పనికి తగదు. నేనుచెప్పాను. తర్వాత మీయిష్టం. ఇదిమిడిమేళ్ళమారి ముండ. సరే! యెట్లాగైన కాని నేనుపోతా? యిప్పుడు మీమామాలనాళ్ళు వచ్చింది.

పింగ— సరే! వెళ్ళుము. నేనుచెప్పినట్లు మరలరమ్ము.

దుర్బో— 'నేనిక్కడనేవ మీసొమ్మే. మీతండ్రిగారి వద్దనున్నా మీసొమ్మే తినుదాన్ని యింక వేర మేముంది? సెలవు.

(అని నిష్క్రమించును.)

పింగ— (తనలో) నే హాను? కలిగినది. ఇకవీనితో మనోరథము తీర్చుకొనుచు మరల రాజుగారికీవిషయము తెలియకుండ వారిమంచుపాతివ్రత్యమును బ్రదర్శించుచు నాచాకచక్యమునకు దుర్బోధయాశ్చర్యమొందునట్లు చేతుగాక. మధుర్వాంతిని నయమున భయమున లోబర్చుకొని నీతిచాదస్తపు ప్రసంగములుమాని దుర్బోధపకులన్నియు అదేనెరవేర్చునట్లు చేసుకోవలెను. ప్రపంచమంతయు డబ్బుతోనున్నది. విన్నదాని చేతనే పిలిపించితిని. రాజుగారు వచ్చేవేళ యగుచున్నది.

(మందిరములోని కేగును.)

తృతీయ ప్రవేశము.

అశ్వశాల.

ప్రవేశము. అశ్వపాలుడు — తరువాత దుర్బోధ.

అశ్వ— (తనలో) దుర్బోధ నాకి రాణిసే దోస్తి మిలా యించింది. ఔర్ దాన్కిలుకాన్ ఆయా పున్కి మోషం రాలేద్

దుర్బో— (ప్రవేశించి) అశ్వపాలా! ఇక నాకు సెలవు.

అశ్వ— ఒహోహో దుర్బోద? కాఁజాతే.

దుర్బో— మధురవాంతి కొండెములు చెప్పి రాజుగారికి నా మీద కోపంవచ్చేటట్లు చేసింది. నేనుమాయూరికి పోతున్నా.

అశ్వ— నిజంచాన్కి నేం బుద్ధిచెప్పిస్తాం. నిన్న దాన్కి మాకి పిల్వాబాన్కి వచ్చింది ఔర్ దాన్కి కొట్టటం భోత్ ముష్కల్ వుంది.

దుర్బో— అదినిన్న దొరసాని నెట్టిపంపితే వచ్చింది. దాని కడుపునిండ విషముంది.

అశ్వ— ఫర్వానై దాన్కి మాకిదవ్వా. మింగిలిస్తేకత్తి నై హోమారపాన్?

దుర్బో— ఆ! సరేకాని నీకింత మంచిదోస్తి కుదిర్చానుకద! నాకేమియిస్తావు?

అశ్వ— నీకేమితక్వ? నీకిమాయింటి ఖామంద్ వున్నావు

దుర్బో— సరిసరి. నీయింటి ఖామందునైతే న బొంద

నాకేం దొరుకుతుంది. గుఱ్ఱపులద్దెలు?

అశ్వ— అదితప్ప యాక్వలేద్?

దుర్బో— సరేకాని నీవ్వనాకు యిస్తానన్నమాట జ్ఞాపకము తెచ్చుకో?

అశ్వ— ఓకాఽహై.

దుర్బో— రాణివద్ద నీకెంతడబ్బుదొరికితే అంతయిస్తాననలేదా? అప్పుడే మరచావా?

అశ్వ— అట్టాగే లేలేవ్. నాకిపిల్లజల్లా కోఈహై. కొత్త కూతుర్ తల్లిఅక్క పెల్లాం సోబ్ నీకేఉంది. అవుర్ కోఈబీనై.

దుర్బో— ఛాఛా నేను నీబిడ్డనెట్లు తల్లినెట్లు? తెలివితక్కువ మాటలాడ్తావేం?

అశ్వ— ఇస్మేక్యా క్యాహై? నీకి నీబిడ్డకితల్లి, అయ్యకి బిడ్డనై హెూతా? నాకిజోరు హెూతాతుం.

దుర్బో— (తనలో) వీడు పట్టిమూర్ఖుడు. వీడవశ్యమేదో తొందరలోనే తప్పక యెగురుతాడు. [పైకి] అయితే నేను నీకు కూతురునా నాతండ్రికా!

అశ్వ— అయిసాహైతో ఆజ్ నాకి అయ్యబోల్కర్ పిలు.

దుర్బో— (మనసులో) వీనితో మాట్లాడి ప్రయోజనములేదు. (పైకి) సరే! నీమాటేనిజం. నేనికపోతున్నా. నాభాగంనీవద్దేవుంచు. మళ్ళీవచ్చినప్పుడు తీసుకుంటా. అడిగినప్పుడిస్తావా? ఒట్టుపెట్టు? (అని చేయిచాచును.)

అశ్వ— నీతోడు అల్లాతోడు యిస్తాంబీ (అని చేతులో చేయివేయును.)

దుర్బో— సరే! యికనేపోతున్నాను.

అశ్వ— దుర్బోధా! రాణిసే అచ్ఛామాట బోలావు.

దుర్బో— నేను అన్ని చెప్పాను. నీవుపోతేకాని తెలియదు. మజాకా.

అశ్వ— అచ్ఛా అచ్ఛా నీమాటలకు నాకిభోత్ ఖుషీ అయింది. నీకి అచ్ఛాదోస్తీ కల్పావుజీ!

దుర్బో— చేయించితిని. కాని దక్కించుకునే తెల్వితేటలు నీదగ్గర వుండాలి యిందు తలతెగేపని ఉంది. నీవు స్థిమితముగా విచారించి చెయ్యాలి.

అశ్వ— రాణిసే అబ్ తక్ మూడుసారి కల్సాను. యిక ప్రాణంపోయినా ఫర్వానై. జానేదో. ఖుషీ అయింది. తుం కాజాతే.

దుర్బో— పింగళరాణి తండ్రిగారింటికి పోతాను. అప్పుడప్పుడు వస్తూవుంటాను.

అశ్వ— సరే యిక సెలవు యిచ్చాం జావో.

దుర్బో— నీతెల్వి మండినట్లేయున్నది. (అనిపోవును)

అశ్వ— (తనలో) దుర్బోధ లేకపోతే నాకు షాలా ముష్కిల్ ఉండది. నాకి కాలు పేతుల్ అదేవుంది. షూస్తాం. పెద్దదోస్తీ. సిర్ పోతే జానేదోవ్. బుద్ధితీరింది. ఖుషీ అయింది. షాల పొద్దుపోయింది. ఘోడాకీ కవాత్ నేర్పించాల వుంది.

(నిష్క్రమించును.)

చతుర్థప్రవేశము.

రాజమహాల్, ప్రవేశము, పింగళ, మనుర్వంతి. (వేళ రాత్రి)

పింగ— (అద్దములో ముఖము జూచుకొనుచు) మధు

ర్వంతీ! నాముఖవిలాసము ప్రియకరముగ నున్నదా? మాలతీ పుష్పమాల నామెడకందముగ నున్నదా?

మధు— రాణీ! నేడు మీమాస్వరూపము జగన్మోహనముగ నున్నది. మీకృపచే పుష్పహారము లల్లుట చక్కగ నేర్చుకొంటి. మీరతనూవిలాసమునకు వన్నెదెచ్చు యీనగలన్నిటికన్న నామాలతీహారము మహాసౌందర్యముగ నున్నది.

పింగ— దాసీ! నేడు మనరాజమందిరము నాకంటికి మణిదీపశోభితమగు యింద్రభవనముంబోలె కనంబడు రమణీయముగ నున్నది. యీవిద్యుద్దీపము లెంత దేదీప్యమానముగ వెలుగుచున్నవే.

మధు— రాణీ! ఇదియెల్ల నాముఖ్యధర్మము. నాహితకృత్యము మాత్రమే నేను నెరవేర్చితిని. యిందతిశయమేమి కలదు?

పింగ— నిజము నీవంటి విశ్వాసపాత్రురాలగు దాసి మాకు వేరొకతె లభించుట దుర్లభము.

మధు— తల్లీ! మేము వంశపరంపరగా తమబోటి ప్రభుస్థానముల దాసీత్వము నెరపుచు నెంతమట్టుకు మాటపడకుండ మీకృపకు పాత్రుల మగుచుంటిమి.

పింగ— నిజము దాసీ! మాయాధారమెల్ల మీపైననే కదా యుండుట! మీరట్లు జాగరూకులై మెలగకున్న మీకు నుమాకునుకూడ మాటరాగలదు. దాసీ!

మధు— తల్లీ! ఏమియాజ్ఞ.

పింగ— ఇక రాజుగారు వచ్చువేళ యయినట్లున్నది. జాగ్రతగా మెలగవలయును.

మధు— దొరసానీ! ఆవిషయమై మీకు మాకు చెప్ప వలెనా?

పింగ— దాసీ! రాజుగారు సన్నందరు భార్యలకన్న నెక్కుడు మోహింతురుకద. అందరకన్న నాయందధిక సౌందర్యముకలదా?

మధు— దొరసానీ! నీవు దివ్యమంగళ విగ్రహస్వరూప వవు. అట్లు కానిచో మూడువందల భార్యలపీడి సర్వకాల సర్వావస్థలయందు పతి నీచెంతనే మెలంగునా?

పింగ— దాసీ!

చం. సరసపు చూపుచేత విలసన్మృదుహాసముచేత దివ్యమా
ధురియుత వాక్కుచేత గజతుల్య లసద్గమనంబుచేత స్త్రీ
పురుషుల మోహపాశముల బూన్చి వశీకృతు చేయుటబ్బమే
తరుణికి టెక్కుసీక్ష్ణములదాసుడెకా పురుషుండు సృష్టిలోన్.

మధు— దొరసానీ! మీకు చెప్పగలుగువారెవరు. తమ కుసర్వమును తెలుసును.

పింగ— మధురవాణీ! నేనిప్పుడు నిశ్చయముగ పేర్మికి పాత్రముగ నున్నానా? నిజము చెప్పుము.

మధు— తల్లీ! ఇట్టిసౌందర్యము నేనింతవరకు కనియెరుగ

చం. తరుణీ! వసంతసద్విలసితంబగుపుష్ప వనంబు సన్మనో
హరముగుభంగినీతను విలాసము మన్మథ రాజ్యలక్ష్మినా
బరగెడు నింకనీకుసరి వచ్చువిలాసము లీజగమ్మునం
దరయుచుతెల్లిరోనిను విధాతసృజించె విచిత్రలీలలన్.

పింగ— ఆహా! దాసీ! నీమధురవచనములకు నెడుంగడు సంతసించితి. నాకతడెంత యొప్పుడో నీవుసంత యొప్పురాలవు

సుమా? నాకు.

మధు— దొరసానీ! మీరు కానిస్నేహము కల్గించు కొంటిరి.

పింగ— ఏమి? దాసీ! నీవు విశ్వాసపాత్రురాల వను కొంటిని. ఇపుడే నా సమక్షమందే నీవిట్లనుచుంటివి. ఇక మూం దేమి చేయగలుగుదువో! అనుమానాస్పదమే సుమా?

మధు— లేదు లేదు. తల్లీ! నేను నవ్వుచూ అన్నాను. మీరు సంకోచింప బనిలేదు. ఒకయుక్తిరమైనను బహిర్గతము కాజాలదు. ఇంతమాట్లున కేమయిన యట్టియనుమానము కల్గె నా?

పింగ— ప్రియదాసీ! నేను నాపతి వచ్చునపుడు శుద్ధపతి వ్రతాత్వము ప్రదర్శించి నాథున కేయనుమానము లేకుండ నటింపవలయు. యీపింగళ తనను చూడక జీవింపలేదన వలయు సుమా? అట్లనిన కాని వారికి నమ్మకముంగదా!

మధు— నిజము దొరసానీ! అట్లే చేయవలయును.

పింగ— ఆహా చతుర, దాసీ!

(రాజుగారు వచ్చుచున్నట్లు శబ్దమగును)

మధు— రాజుగారు రహస్యభవనమునుంచి యిటేవచ్చు చున్నారు

భర్తృ— (ప్రవేశించును)

పింగ— (నమస్కరించును, అందరు కూర్చుందురు.)

పింగ— ప్రాణనాథా! యీదినము రహస్యభవనము తమకు చాలఆలస్య మయినదేల?

భర్తృ— ప్రాణప్రియా! కొన్ని రాచకార్యములచే అల

స్య మయినది.

పింగ— ప్రియా! ఏమిపనులలో కాని మీకు నన్ను మొఱ బాసిన యనుక్షణ మొకయుగమై నేనడు నశస్థ నింతంతయన రాదు. అట్టి నను బాసి మీరింత సేపుంట న్యాయమా?

భర్తృ— సతీమణీ! నీచెంగనుండి యరిగినదాది నీముఖ విలాస చంద్రబింబము నాకండ్ల మ్రోల తాండవం బాడుచుం డు. ఎల్లకాల మిచట నేయున్న రాజ్యము ఛిన్నాభిన్నమగునని కాసి లేక పోయినచో ఎల్లకాలము నీచెంతనె మెలంగనా? మనశ్శ తుల్లు గుప్తేచ్ఛలు చెలరేగి ప్రజాక్షోభ మొనరించిన చేయు నదేమి?

పింగ— ప్రాణేశ్వరా! సర్వకాలము మీచెంతనే కనబడి యుం డవలయునని నాకోర్కె. మీరెంత కాలము నను వీడి సభయం దుందురో అంతపర్యంతము తేజము దక్కి బహుప్రయాసల నొందుదును. తమయాజ్ఞయున్న పురుష వేషమున తమ చెంతన యుందుకాని నేనీ మదనవేదన నోందజాలకున్నాను.

భర్తృ— ప్రాణసతీ! నాయంతఃకరణమునందు నీవిలాస ము స్థానము చేసికొని యుంటచే రాజ్యకార్యములు సహితము వెగ్గళించుచున్నయవి. ఒక్కొక్కవేళ యటులు మనసుపోవును కాని సర్వ రాజ్యభారమొకని స్వాధీనముచేసి నీచెంతన యుం డవలయునని యున్నది.

పింగ— అట్లుచేసిన కాని ఈదేహము నిలుచు నాధార ము లేదు. నిశ్చయముగ యీయర్ధాంగి మీకు వేరై జీవింప గలుగునా?

భర్తృ— సహాస్యభవనమున నింకకొంచెము పనియున్న

డి. నేను వెళ్ళివచ్చెదను.

పింగ— (దుఃఖము సూచించుచు)ఇంతలో నేవెళ్ళెదనని యావియోగసాగరం బీదుము, లేక కృశించిపోవు మనుచున్నారా? ఇట్టి నిరంతర విచారము దూకొల్పి చనుటకన్న నొక్కపర్యాయము దీర్ఘఖడ్గమున నాశిరమును దెగవేసియుడు అట్లయిన సంకటము వాయునుగదా?

భర్తృ— ప్రాణసతీ! అట్లనకుము. మనసరస సల్లాపముల ప్రొద్దు తెలియుట లేదు. కాని ప్రతిదినముకన్న నీవేళ వేళ యతిక్రమించినది. వెళ్ళి మరల త్వరితగతిని రాగలను.

పింగ— ప్రాణపతీ! త్వరితముగా వత్తునని చేతిలో చేయి వేయుడు. నేనీ గడియారమును చూచుచునే యుందును.

భర్తృ— నేను త్వరితగతిని వత్తునన్న నమ్మవా? నీతోడు. త్వరగవచ్చి నీయాభీష్టము నెరవేర్తును. (లేచి, ఈవలకువచ్చి. మనసులో) "నారీజనే ధూర్తతా" అను శాస్త్రము రిత్తవోవునా? ఈపింగళ యెంత నిష్కల్మషానురాగ స్వభావయై నన్ను ప్రేమించుచున్నది? యెట్లైన ఈమెను సంతృప్తి పరతుగాత!

శ్లో. సంసార తవనిస్తార, పదవీ కదవీయసి
అంతరా దుస్తరాయస్యు, ర్యది రే మదిరేక్షణాః.

తరింపరాని లోలాక్షులు లేనిచో సంసారమా! నిన్నుతరించుట సులభమేసుమా? (వెనుకకు తిరిగి) నీ దుర్బోధకు నెలవొసంగితివా?

పింగ— ప్రాణనాథా! అట్టి దుష్టురాలిని నాచెంతయుందునా? మూడుసంవత్సరములనుంచి యందు గ్గాగురాలి సంగ

తి తెలియ యుంచితిని. లేనిచో ఉంతునా?

భర్తృ— అట్లే యుండవలయును. (నిష్క్రమించును)

పింగ— దాసీ! చూచితివా నానటన?

మధు.— నిజము. మీనటన చాలకలదు.

పింగ— మూడువందలమంది యంతఃపురాంగన లందును నల్వురపై నరపతికి ప్రేమమెండు. అందందరికన్న నాయంద పంచప్రాణములు. నాయం దంతమాత్రము చమత్కార నటనాసామర్థ్యము లేకున్న నట్లు సంభవించునా? దాసీ! దాహ మగుచున్నది. మంచినీళ్ళు తెమ్ము.

మధు— (వెళ్లుచు మనసులో) ఇందు విశేషముగ నా తెలివి యేదైన కనపరచినచో లేనిపోని నిందలు తలధరింపవలసి వచ్చెను. దుర్బోధ చాలవరకు చెడుగు జేసిపోయినది. యెన్నిరోజులు జరుగునో జరుగనిమ్ము. వారియిష్టము. (నీళ్లు తెచ్చియిచ్చును.)

పింగ— దాసీ! ఈదినము శరీరము దుఃఖదగానున్నది. స్నానార్థము సుగంధ ద్రవ్యముల మిశ్రమించి నీళ్లుకాచి యుంచుము. [యిద్దరు నిష్క్రమింతురు.]

పంచమ ప్రవేశము.

భర్తృహారి, దర్బారు- ప్రవేశము, భర్తృహారి, విదూషకుడు.

(భర్తృహారిభోజనానంతరము స్నేహితునకై యెదురుచూచుచు కూర్చుండును.)

భర్తృ— ఆహా! బ్రహ్మసృష్టి వైచిత్ర్యమేమని కొనియాడవచ్చును. బ్రహ్మసృష్టించిన సకల పదార్థములందును స్త్రీమహత్తర నైపుణ్యమునకు దృశ్యముకదా! ఆమహత్తర వ్యక్తి! దానిమనోహరము! దానివిలాసములు! దాని యొయ్యారంపు పలుకులు! మోహనాకృతి! యెంత హృదయానందకరము, యెంతసౌఖ్యదాయకము.

(అంత విదూషకుడు ప్రవేశించును.)

విదూ— అహాహా, మారాజుగారేదో దీర్ఘాలోచనానిమగ్నులై యున్నారే! అడిగి తెలుసుకొందుగాక!

భర్తృ— ఓహోహో విదూషకుడా! ఈదినమింత అలస్యమేలనైనది. త్వరితముగ వచ్చునట్లు నిర్ణయించుకుంటివిగదా?

విదూ— ఇందుకు సమాధాన మవ్వల చెప్పగలను. కాని మీరేమో నేను వచ్చునప్పటికి యోచించుచుంటిరే. దానినాకు తెల్పగలరా?

భర్తృ— అదినీవు వినవలతువా?

విదూ— పరమ రహస్యము కానిచో విననలతు.

భర్తృ— అట్లయిన వినుము. మృగనయన, విధుముఖి, కోకిలవాణి, కామిని, యగు కాంతను సృష్టించిన బ్రహ్మసృష్టిని గురించి యాశ్చర్య మొందుచుంటి.

విదూ— ఏమిటి కామినియో! కామినియందునాకేమియు సౌఖ్యము కనబడలేదు. నేనిప్పుడు నాప్రియ బ్రహ్మచర్యాశ్రమము వదలి వృథాచెడి రెంటికి జెడ్డరేవడ చందమైతిని.

భర్తృ— ఓహోహో! ఇన్నిదినములు నీవు బ్రహ్మచర్యమే నెరపుచుంటివా? బాగు, బాగు. ప్రపంచమున జన్మించి

స్త్రీసాంగత్యము చేయక యిందలి రసికత గ్రహించని మానవ జన్మము నిశ్చయముగ వ్యర్థము కదా!

విదూ— (నవ్వుచు) మహారాజా! జన్మసార్థక్యమునకు ముఖ్యహేతు వియ్యదియేనా?

భర్తృ— (నవ్వి) అవును నిజమే. నీకర్థము కాలేదా?

విదూ— రాజా! యిరువది వత్సరములు బాల్యావస్థయందు మహానందముగ నాప్రాయము గతించెను. మరియిరువది వత్సరములు బ్రహ్మచర్యాశ్రమమున షడ్రసోపేత భోజనములచే నానందవారిధీ తరంగముల నోలలాడితిని. నాదేహమెంత బలిష్ఠముగ నున్నదో చూడుము.

భర్తృ— సరిసరి. నిన్ను బోలిన యొక మహానుభావుడిట్లు గన నిజచరిత్రమును గురించి వితర్కించుకొనెనట వినుము.

చ. వలనుగ విద్యనేర్చి ప్రతివాదుల గెల్వగ నైతి! కుంభిని
 తలన నిశాతఖడ్గముల దైవతలోక యశఃపరంపర
 ల్నిలుపగ నైతి! చారురమణీ మధురోష్ఠము ద్రావ నైతి! ని
 ష్ఫలమయిపోవ నంబుచనె వాడుగృహంబున దీపముంబలెన్

ఇదినీకు దగినట్లేయున్నది. నీవు రసికత నెరుంగజాలవైతివి. అంతదనుక నీగతి యింతియే యగును. ఋతుఋతు వొకభంగి మహానందము కలుగజేయ భోగించి తద్రసము గ్రహించినవాడే ధన్యుడు.

విదూ— మహారాజా! ఆరఋతువులును నాకు సమానముగనే తోచుచున్నవి. నేటినుండి యారసికతా నిద్రమేలుకొని మీవలన నుపదిష్టుడనై రసికాగ్రగణ్యత వహింతు. ఋతువిలాసము కొంచెము చెవినవేయుడు.

భర్త — ఋతువులారును తరతమీయములు గలవై యానందప్రదములే యగు. అవివేక విజ్ఞానములుగల పురుషునకు సమాన సౌఖ్యప్రదములే యగు.

విదూ — అదియెట్లు?

భర్త — వసంతవిలాస మివ్విధంబున మనోహరంబగు

చ. వలపువహించు గంధవహ వ్రాతపరంపర; భూరిభూజశా
ఖలు చిగురించు; నింపెసగగా పికసంతతి గూయు; చెన్కలం
బలు చని ఘుమ్మబిందువులు భామలకుం బ్రసరించు నెయ్యెడన్.
జెలువు ఘటింపజాలదె? విశేషవసంత సమాగమంబునన్?

శృంగారంపు చేష్టలు ప్రచరించు సరసవచన రచనం జెలంగు జాణలతో పండువెన్నెలను కోకిలలధ్వనులు వినుచు పూదండ లధరించి గంధంబులనుకొని హాయిగ సుఖించు వసంతము సుఖకారి కదా!

విదూ — ఓహో! అట్లయిన వసంతర్తు మనోహరంబుగనుండు. కాని గ్రీష్మర్తు వేమి సౌఖ్యకారి.

భర్త — విదూషకా! వినుము.

ఉ. కమ్మనిదండలున్ సురటిగాడ్పులు వెన్నెలయున్ పరాగపుం
జల్లను మంచిగంధమును సన్ననిపువ్వులు సీధుపానముం
దమ్మికొలంకు మేడలను తామరసాక్షుల గూడి వేడ్క భో
గమ్ములు పుణ్యవంతులకు గాని లభించునె? గ్రీష్మమందునన్

విదూ — మంచిది. వర్షర్తు వెట్లు మనోహరమగు?

భర్త — వర్షర్తువా?

చ. జలధర మాలికాఖచిత చారునభంబు నవాంకురప్రభా
లలితమహీతలంబును; కలస్వన కేకి కులోల్లసధ్వన

స్థలములు; జలినీశశికటజస్ఫుటగంధిల గంధవాహముల్,
నెలకొని యెల్లవారలకు నిండుముదంబు ఘటింపఁజేయవే.

విదూ— శరదృతువు?

భర్తృ—

చ. ప్రియముగ రేసగంబు నిదురించినితాంతరతాంతవిహ్వలుం
డయినఁగ జెంది యాసవమదాలసుఁడై రతిఖిన్నకామినీ,
శయమున శర్కరీగళితచంద్రికిభాచ్ఛశరజ్జలంబు లా.
రయఁ గృతపుణ్యుఁ డింపెసఁగ ద్రాగు రహిస్థ్సలిత సౌధసీమలన్

విదూ— అన్నిటికన్న బాగ్గ తివి. ఎంతలేసివారికిని వణు కరివారిని సహితము వణికించు హేమంతమేమి మోదకరము?

భర్తృ—

చ. ఘృతదధిదుగ్ధభోజనము మొగిఁ భుజియించి సురంగవస్త్రముల్
హితముగ దాల్చి కుంకుమము హెచ్చుగ మేన సలందిధన్యుల
ద్భుతరతిఖిన్నులై విడెము పుక్కిటనుంచి పృథుస్తనాంగనా
కృత పరిరంభులై కసురమింతురు మేడలలోన సీతునన్,

విదూ— సరే, బాగుగనే యున్నది. శిశిరుతువో.

భర్తృ— నీకాశ్చర్యముగ దోచుచున్నదా? వినుము.

ఉ. నెక్కొలు ముద్దుగొంచు ముఖసీమను సత్త్రుతులన్ ఘటించుచుం
జక్కని చన్గవన్ పులక జాలములన్ మొలపించుచున్ గటిం
జెక్కనచేలముం దొలఁగ జేయుచు శైశిరమారుతంబు లిం
పెక్కఁగ గాంతలందు విటకృత్యము బూని చరించు సత్తరిన్.

విదూ— మంచిది. మీరు చెప్పినట్లు ఋతువిలాసము లొప్పుకొనదగినవే కాని మీరూరక స్త్రీవర్ణన యధికముగ చేయుదు రెందులకు? దానిమాటవినిన నాశరీరము జలదరించును.

భర్తృ— ఆయానందము అనుభవైక వేద్యమేకాని మా టలచే తేటపడదు.

చం. బొమముడి పాటుతో నొకట, బొల్పగుసిగ్గున నొక్క తేపపెం
దమకముచేత నొక్కతరి, తథ్యనవీన విలాసలీలలన్.
సుమశర దీపనంబులను శోభితమా రమణీలలామవీ
క్షణములకు చొక్కనట్టి పురుషాధము జన్మము నొక్కజన్మమే.

విదూ— సరిసరి. అట్లయిన మిమ్ము పింగళి తనచేతి రా మచిలుకగనే చేసివైచినదన్నమాట ఇక తెలిసినది. రాజా! మన ము స్త్రీపలుకుల కులుకు జెందరాదు, దానిచేతల కుప్పింగ రాదు. మాయింటిది నన్నెట్లు గౌరవించెనో చూచితిరా (అని తల చూపును)

భర్తృ— యువతి నంకుశముక్రింద నుంచుసామర్థ్యము మీకు తక్కువ. అందుచే అట్లగుట ధర్మమే.

విదూ— రాజా! నీవు వట్టియమాయకుడవు. ధర్మరాజు వంటి వాడవు. తెల్లవిజూచి పాలనియు, నల్లవిజూచి నీరనియు భావింతువే తప్ప వేరులేదు. ఇదిమీకు సాదృశ్యముగ చూపగ లను. అదిగాక నేనాలస్యముగ వివాహము చేసికొన్నను కామ శాస్త్రము తలక్రిందుగ వల్లెవేసితిని. సామాన్యుడననుకొంటిరా?

భర్తృ— మీసామర్థ్యము నేనెరుగనిది కాదు. మీగృ హములందు కాని మాగృహములందట్టివికృతకృత్యములు జరుగవు.

విదూ— మహారాజా! మీ రాజభవనమునకై వేలు పెట్టి చూపగలవా రెవరున్నారు?

భర్తృ— మీకు శృంగారరసము గ్రాహ్యము కాలేదు. స్త్రీవిలాస లక్షణము లెరుంగరు. భార్యాభర్త లొండొరులు

గాఢానురాగ బద్ధులయిన నందుభేదము పొడసూప గలదా?

విదూ — నేను మీకన్న నెక్కు-వగనే శృంగారలీలలు సల్పితి కాని నాకంతగు బొత్తుగ సుఖము కనబడ లేదు.

భర్తృ — మీరు శృంగారరసమున కర్థము కల్పించుకొంటిరి. దానిపద్ధతి వినుడు.

చ. తలపయి మాలతీకుసుమదామము; నెమ్మొగిఁ గుంకుమంబుతోఁ
కలసిన గుమ్మతావి, విరిగందపుబూత పెడంద రొమ్మునం
దలికులనీలకుంతల మదాలసనీల సరోరుహాక్షియుం
గలుగుట నింద్రభోగమనగా దగదే? మరివేరెయున్నదే?

విదూ — శృంగార రసమిదియా? మృదుల పదములును శృంగార భాజనము లేనా? మాయాబిడ వాఙ్మాధుర్యము నే మునకకిన గొడ్డుటిరుచిని మించియుండును.

భర్తృ — మృదుపదములు స్త్రీల కాభరణములు.

మ. ప్రణయశ్రీమధురంబులుజ్జ్వలరస ప్రాచుర్యముల్ ప్రేమభూ
షణముల్ దర్శితహార్దముల్ రుచిరవిశ్వాసార్ద్రముల్ ముగ్ధముల్
ఘనశిక్షాప్రియము లంగజప్రభవముల్ ప్రాణేశ్వరీ సర్వభూ
షణముల్ నామది కొల్లలాడు రహస్యక్రీడల్ నిత్యముల్,

విదూ — అదియుండుట కల్ల. నగలబట్టలజూచి మోహింపవలసినదే కాని విచారించిన యేమిగలదు?

భర్తృ — కాదు, కాదు. స్త్రీ సర్వాంగసుందరి. స్త్రీయందనురాగజనితములగు లక్షణము లనేకములు కన్పట్టును మీరు గ్రహింప జాలకపోయితిరి!

విదూ — ఇంకేమి కలవు?

భర్తృ — వినుము.

సీ. చూడంగఁ దగిన వస్తువులందు ఘనమెద్ది?
తులలేనిదగు వెలందుల మొగంబు;
వలపు గైకొనదగు వానిలో నెయ్యది?
మగువల వదనాబ్జ మారుతంబు;
వీనులకింపైన వానియం దెయ్యది?
కోమలాంగుల ముద్దు గులుకు పలుకు;
తనువు సోకిన సుఖంబొనరించు నెయ్యది?
మెలతల సొబగైన మేను దీవ;
గీ. అతిమధుర మెద్ది? కాంతాధరామృతంబు;
సరస జనులకు చింతింప జాలునెద్ది?
పుష్పబోడుల వెలలేని జవ్వనంబు;
వెలయు నెల్లెడ పడతుల విభ్రమములు.

మఱియు.

ఉ. ఇంచుక ముద్దులేనగవు; లింపగు సవ్య విలాససూక్తులు; అ
భ్యంచిత లోలదృష్టియు; నవారుణ పల్లవ మండలంబు ని
ర్జించు పలీల యానములు; మేలుగ యవ్వన లక్ష్మిశోభ వ
ర్ధించు మృగాక్షి చందము లతిప్రమదంబు ఘటింపజాలవే?

విదూ— మహారాజా! యట్టి మోహపాశ బద్ధములగు పల్కులు తమవద్దనే చూచితిని. మేమట్లు స్వాధీనులము కాము. అదిగాక మేము జితేంద్రియులము.

భర్తృ— ఓహోహో, మీదొక లెక్కయా! స్త్రీ యెవ్వని తనమోహన లీలచే స్వాధీనము జేసికొనదు? యోగీశ్వరులు మునీశ్వరులు సైతము స్త్రీలకు జిక్కరిగదా!

విదూ— అయినచో నారీమణిచేతనే జగత్తు విలాసవం

తమగు చున్నదా?

భర్తృ— అవును.

ఆ. వె. పెక్కు దివియలున్న జక్కవ వెలియున్న
రిక్క రాయుడున్న చుక్కలున్న
చిన్నె లేడిచూపు చేడియ లేకున్న
నప్పుడంధకార మౌను జగము.

సూర్యచంద్ర నక్షత్రాదికములు తేజోవంతములయ్యు లోలాక్షి వినాయావియును గాఢాంధకార పరివృతములే యగును.

విదూ— అట్లయిన నేనొక వత్సరము మీరు చెప్పినట్లాచరించి చూతును.

భర్తృ— అది యాశ్చర్యము!

ఉ. బాలిక నీవుగన్ గొనని పట్టునదర్శన మాత్రమిబ్బినం
జాలునటంచు గోరుదువు; చక్కగ గన్నుల జూచినంత ప్రో
యాలుక వ్రుంగలింపవలె నంచుదలంతు మహాకవ్రుంగిటన్
మేలుగ జేర్చుకొన్న నిరుమేనులు నొక్కటి జేయగోరవే.

విదూ— రాజా! నాకు నేటికి యేబదిరెండేండ్లు. నేనింత వరకట్లు వేరకాకుండ వలయు..

భర్త— సీతకుణావస్థ నిద్రావస్థయందు గలించె. పీకున యుసుపోయినది. దాసివెంట సుఖవిలాసమును గతించినదనియే భావించుము.

శా. ఆశాసాగర పారమేరికిని శక్యంబానెదాటంగ! భో
గాశాయుక్తము జవ్వనంబు గళితంబైనన్ వృథాయౌనుభో
గీశాశాపరి తృప్తిగా ప్రియవధూ హృద్యోల్లసద్రూప రే
ఖాసార్థక్యము గాంచెలంగు మజరాక్రాంతుండ వైపోకముల్.

విదూ— యోగుల మన్మథుడు పీడింపనేరచునా? అట్లు పీడించిన వారిగతి యేమికాగలదు?

భర్తృ— మిత్రా! నీకు నే నిదివరకే చెప్పియుంటిఁగదా? మన్మథబారిఁ బడనివాఁడరిదియని.

కం. కులశీల వివేకంబులు
దూలఁగఁ దనులందునిలుచు దుర్భరమదన
జ్వలనము సర్వాంగంబుల
నెలకొన నందాక నంత నిలువంగలదే?

గీ. సమదకుంజర కుంభ భంజనులుమరియు
నుగ్రమృగరాజవధ దక్షులుర్విఁగలరు
తరుచుగాలేరు కందర్ప దర్పదళన
నిపుణజనులని చాటింతు నిఖిలసభల.

కోపాగ్నింగనలు సింహశరభ శార్దూలంబుల మదఘనవేనుగులనైన ధిక్కరించి జయించినవారు గలరుకాని మన్మథుని జయించినవారు లేరు. విద్య, వివేకము, ఆత్మజ్ఞానము కామవ్యథ కలుగునంతమట్టునకే విలసించగలవు.

విదూ— కాదుకాదు. రాజా! మీరెన్నియన్నను సరే కాని జ్ఞానసంపన్నులగు శాస్త్రజ్ఞులు యోగులు మునులు గురువులు వీరియందట్టి జితేంద్రియులు లేరనుమాట వట్టికల్ల నమ్మజాలను.

భర్తృ— ఇవియన్నియు వృథాపల్కులు వినుము.

శ్లో. విశ్వామిత్రపరాశరప్రభృతయో వాతాంబుపర్ణాశనా
స్తేపిస్త్రీముఖపంకజంసులలితం దృష్ట్వైవ మోహంగతాః
శాల్యన్నం సఘృతం పయోదధియుతం భుఞ్జన్తియేమానవా

స్త్రీషామింద్రియనిగ్రహోయదిభవే ద్విన్ధ్యఃప్లవేత్సాగరే

చ. వనదళ పాతముల్ మెసవు వారుపరాశర కౌశికాదులా
ఘనులును సుందరీజనుల గన్గొని మోహిత చిత్తులైరిహై
ల్వనఘృతపాయసాన్నము భుజించెడి వారలకున్ మనోజయం
బు నెగడునేని వింధ్యము సముద్రజలంబుల తేలియాడదే.

మిత్రా! మరియు.

చ. సరసరసజ్ఞులైన కవిచంద్రులు చెంతల మిత్రులు వేశ్యకా
సురుచిర నృత్యగీతములు; శోభిత చామర పాణిమానినీ
కరమణి కంకణక్వణము గల్గినచో భవభూతినుండున
ట్లరయగ గల్గవేని మునినై చరియింతును గాదె మిత్రమా.

విదూ— ఇంతగ్రంథము లేనిచో మీరు పింగళచే జిక్కియుండరు.

భర్తృ— నిజము. భగవానుడు నాకు రాజ్యాధిపత్యముసముకూర్చి యున్నాడు. కొరంత యేమియు లేదు. కాని ప్రపంచమున స్త్రీనే సృష్టించ విట్లయినచో నా రాజ్య సర్వస్వము వీడి తపసినై స్త్రీ సృష్టికి హేతుభూతముగ తపంబాచరించి యుందును. అట్లుగాక అన్యథా జరిగియుండెడిది కాదు.

విదూ— మీరు చెప్పిన మాట మీస్వానుభవమునుబట్టి పల్కితిరి. నా స్వానుభవమును బట్టినే నొక స్వరూప వర్ణన మొనరించెద నాలింపుడు.

చ. తలపయి పేడ తట్టయును; దయ్యపుచూపులు; లక్కగాజులున్
గలగల దుష్టవాక్యములు; కంపుఘటిల్లు శిరోజసంఘమున్
చలమున నేడ్చుపోరడును చంకన; చీకిరికళ్లమెప్పుమా
వెలదుక నిద్రలేవగనె; వేడుకచేయును నేత్రపర్వమై.

భర్తృ— చాలుచాలు యిట్టి శృంగారవ్యక్తిసి దర్శించిన పురుషుఁడు నిశ్చయముగ పుంసత్వ విహీనుఁడు కాఁడా?

విదూ— అట్లా రాజా.

భర్తృ— అవును. అందుకు సందేహమేమి కలదు.

విదూ— నా వర్ణన మీ మనస్సునకు బాగుగ నెక్కినట్లున్నదే. చంకలోని బాలుడైన మీకు అందమని పించలేదా?

భర్తృ— అదినాకు తెలిసినది. సంతానము పశుపక్షికీటకాదులు సైతము గనుచున్నవి.

విదూ— రాజా మాకు స్వరూపముతో పనిలేదు. సంతానము మాత్రము కల్గినచాలును. వివాహము సంతానార్థమే కదా? మీరెంతచేసినను వెనుకనున్న ముందున్న. మీయందు పురుష సంతానము కలుగనే కలుగదు. ఇందుచేతనే నారాయణ! నారాయణ! అయితే రాజా మీరు స్త్రీనింత వర్ణించితిరి సరే! శాస్త్రమేమనుచున్నదో వింటిరా. స్త్రీయే నరకహేతువని వచించుచున్నది. అది మీరు తలంచుచున్నారా? లేక అదిమరచి అడివిన బడుచున్నారా?

భర్తృ— ఓయీ వినుమా.

గీ. కుటిలవాదియు పరవంచకుండు వాఁడు
నెమ్మనెవ్వఁడు యువతుల నిందసేయు
స్వర్గభోగమె తపముల సల్పుఫలము
స్వర్గమున నున్న వారలచ్చరలు గాదె?

విదూ— నేను మీ అనుచరుడనే కదా!

భర్తృ— మిత్రా! గృహమునకు కాంతి కాంత! కాంతలేని గృహము నిబిడాంధకారబంధురమగు గుహ. సర్వసుఖముల

దేలించు స్త్రీ సాంగత్యము సేయని జన్మవృథా జన్మ.

క. సకలవిలాస విలాసిని
యకలంక ప్రేమవివశయగు సుందరిసౌ
ఖ్యాకరముగ గృహిణి యగు వా
నికి వేరే స్వర్గసుఖము సేమి కగవలెనే?

విదూ — నిజమే.

సీ. తొందరనడకచే దుమ్మెల్ల లేపుచు
మట్టెలు టకుటక్కుమనగ నురికి
కుంకిను బాదుచు గుడ్లింత సేయుచు
మొగుడి దేమని యన్నముం బెబాది
నను గొట్టినాడని నలుగురు విన నేడ్చి
దిట్లచే మొగునికి దీవనలిడి
కొంపనూడ్చక కూడు కుమ్మడి కేయక
పట్టి లేసుక నేలబండి పొర్లి
గీ. ఊరివారలు మిడిమెల్లమారి యనగ
భూతమో దయ్యమో యన కూతలిడుచు
గేహమున శోభ గూర్చెడు గృహిణి గూడ
సౌఖ్యమనుభవసీయంబు సర్వులకును.

భర్తృ — ఆహా! ఉండి ఉండి నీవు కడకు మంచి నాట్యము చేయ మొదలిడితివే. ఈ కథ నీదా? నీ కాంతదా?

విదూ — ఈ నాట్యము ప్రథమమున నా కాంతదే కాని యిప్పుడు నా కోడలు దానిని స్వీకరించి యథాప్రకార మనుసరించుచున్నది. మా కోడలు,

కం. అందెలచప్పుడు తోడుత

క్రిందికిమీదికిని యెగిరి క్రీడించుచునే
అందముగ చల్లచేసెడి
యందము నేమందు నింమన హాహాహా,

భర్తృ— శహభాష్! మీ సరజ్ఞతకు మీ యాట తగియున్నది.

విదూ— మహారాజా! యెన్నివిద్యలు నేర్వనిదే మీ దగ్గర నే విదూషకుడను కాగలనా?

భర్తృ— మేము మీ హాస్యసంభాషణముచే సంతసించుటకు కదా మిమ్ముంచుకొనుట.

విదూ— అందువలననే అట్లాడితిమనుకొనరాదా?

భర్తృ— మంచిది మంచిది విదూషకా! నేటిదినము మంచిగ కాలయాపనమైనది. అంతఃపురమున కరుంగవలయు, నేపు త్వరితముగ రావలె నుడీ!

విదూ— నేనుకూడా వెళ్ళి అటుకులు మజ్జిగ ఫలహారం చేసి మళ్ళీవచ్చి యిక్కడే పడియుందును, కాని ఒకమనవి మీరు పింగళమీద మాలెస్రి మత్యంతమోహము నొంది కలవర పడవద్దు. అట్లయిన మీకు మాకు దూరము కాగలదు.

(సరే సరె అని ఇరువురు నిష్క్రమింతురు)

పంచమ ప్రవేశము

సంపూర్ణము.

ఇతి శ్రీబాలభారతీ వరప్రసాదలబ్ధ కవితాధారేయ
చిలుకూరు శ్రీరామచంద్ర నామధేయ ప్రణీత
శ్రీభర్తృహరి నాటకాంతర్గత
ప్రథమాంకము.

భర్తృహరి నాటకము.

ద్వితీయాంకము.

ప్రథమ ప్రవేశము.

స్థలము: ధవళపుర బాహ్యప్రదేశము.

(ప్రవేశము, దారిద్ర్యపీడితుడగు శాంతిరామశాస్త్రి యేకాంతముగా)

శాంతి— హా! హా! దారిద్ర్యముకన్న దుర్భరమగు నవస్థ వేరొండు లేదుకదా? అందు ముఖ్యముగ లక్ష్మీసరస్వతులకు పరస్పర వైరము సిద్ధము కద. శాస్త్రము లభ్యసించితిని. మనస్సమృద్ధిఁజేర్చితిని. కాని ద్రవ్యప్రాప్తియే పురుషార్థసిద్ధియని ప్రయత్నించనైతి. యెంతచదువు చదివినను "ధనమూలమిదంజగత్తు" ని ప్రపంచమున నున్నపర్యంతము అర్థములేని వాడు వ్యర్థుడుకదా. అదియునుగాక ప్రయత్నముచే సాధింపరాని పనిలేదు. సరస్వతి చలింపదు కాని లక్ష్మి చంచల స్వభావ. కనుమూసి కనుదెరచు వరకు లక్షాధికారినీడి భిక్షాధికారిని జేయును, యొకగడియలో భిక్షాధిపతిఁజేసి లక్షాధిపతి జేయును.

ఎవడు పురుషార్థియై లక్ష్మికర మొడిసి పట్టునో వానిజేరక లక్ష్మి యెట్లుపోగలదు. విసుగుజెంది నిద్రించుచువానిచెంతకు రాజాలదు కాని కృషిచేసిన ఫలింపక పోవునా? కృషిచేయుట మన విధ్యుక్త ధర్మము. ఫలితము దైవాధీనము. అట్లుచేసినను లభించనిచో అందు మనుష్యుని తప్పేమి యుండును.

శ్లో. ఆరంభేతైవ కర్మాణి, శ్రాంతః శ్రాంతః పునః పునః
కర్మాణ్యా రభమాణంహి, పురుషం శ్రీ ర్నిషేవతే.

శ్లో. ఆస్తే భగ ఆసీన, స్యోర్ధ్వ స్తిష్ఠతి తిష్ఠతి
శేతే నిపద్యమానస్య, చరాతిచరతో భగః.

మనమారంభించు పనిని నిరాశజెందక మరలమరల ఆచరింపవలయును. ఎవడు తనపనిని విసుగునొందక మరలమరల చేయునో యాతని యదృష్టము ఫలింపగలదు. ఎవడు నిరాశజెందికూర్చుండునో వానియదృష్టముట్లే కూర్చుండును. నిలచిన నిలచియు పరున్న పరుంటయుకూడ తటస్థించ గలవు. కావున సోమరితనము నిరాశవీడి ప్రయత్నించి సఫలీకృత మనోరథుడ నయ్యెదను. ఇంకను నాకువృద్ధాప్యము సమీపించలేదు. కావున నాబోటివాడు నిరాశపడ దగదు. లక్ష్మిప్రాప్తికగు ప్రయత్నము చేయుదును గాక! వింధ్యాటవికి గురూత్తములకు సముదృష్టిగారి వద్దకు ప్రయాణము పెట్టుకుంటిని గదా! వారికృపచే నాకు లక్ష్మి చేకూరవచ్చును. పొద్దుపోవుచున్నది. ఆలస్యమేల? ఇక పోవుదును. (అని నిష్క్రమించును.)

ప్రథమ ప్రవేశము సంపూర్ణము.

ద్వితీయ ప్రవేశము.

స్థలము: వింధ్యాటవి—తపోవనము—సేవా రాముడు—వక్రభాషి కూర్చుండి యుందురు.

వక్రి— సేవారాం! నిన్నటి తపశ్చర్యా విషయములైన యుపన్యాసములు బాగుగనే జరిగినవి గాని నాకు సరిగా నర్థము కాలేదు.

సేవా— గురుకృప లేనిదేమియు అర్థము కాజాలదు. గురుశుశ్రూష చే సర్వము సిద్ధించును.

వక్రి— నీకేమి తెలియును? నిన్న గాక మొన్న వచ్చినవాడవు. మేము గురుశుశ్రూష చే చేతులు కాయలుగాసి యున్నాము కాని యింత పర్యంతము అతిలేదు గతిలేదు.

సేవా— బోర్లించిన కుండమీద పోసిన యుదకమొక్క బొట్టును లోనికి ప్రవేశింప జాలనట్లు నమ్మికలేని నీ గురుసేవ గురువుల కిట్లు చెందుచున్నది. నీకొక యక్షరము మాత్రమెట్లు తెలియగలదు.

వక్రి— నీవు కనుగొన్న దేమో నాకు చెప్పుము. తర్వాత మాట్లాడగలను?

సేవా— నెమ్మదిగా నీకు చెప్పగలను. గురువుగారాజ్ఞాపించిన పనులు నెరవేర్చి నిశ్చింతగ కూర్చుండి చెప్పగలను. లేనిచో గురువులు కోపింతురు.

(అంత శాంతి రామశాస్త్రి ప్రవేశించును).

శాంతి— ఆహా! ఈ ఆశ్రమ మెంత కాంతివంతముగ

నున్నది. ఈప్రదేశమెంత రమణీయము. ఈ వివిధవృక్షము లెంత యందముగనున్నవి. వివిధరంగుల రంగుమీరు నీ శకుంత సంతతుల కిలకిలా రావము లెంతమనోహరములు. పక్షులన్నియు నా రాకనె తిలకించుచు సుస్వాగతంబొసంగు చున్నవి. ఈ స్థలమెంత వైశాల్యము. ఈ యజ్ఞశాలయందు హేలామగుంఠమెట్లు తీర్చి రంగవల్లులమధ్య రంగు మీరుచున్నదో కదా! గురువులిందు కన్పించుటలేదు. సంధ్యాసమయ మగుటచే స్నానార్థము కొలంకుకడ కరిగియుందురు. కానిమ్ము తొందరేమి? వారికై నిరీక్షించి యుందును. ఈ స్థలము చూచినంతనే నా మనోగధ మీడేరినట్లు తోచుచున్నది. ఈ స్థలమందు నివసించువారు కేవలము మహాత్ములు కాని మానవ మాత్రులు కారు. లోననెవరిదో శబ్దము వినవచ్చుచున్నది, పోయిచూచెద.

సేవా— వక్రిభావ! ఆశ్రమ మందెవరిదో శబ్దము .విన వచ్చుచున్నది. చూతము పద.

శాంతి— ఆర్యా! నమస్కరించుచున్నాను.

సేవా— నమస్కారము,విప్రా! నమస్కారము. (పరీక్షించిచూచి) ఓహో శాంతి రామశాస్త్రియా! అందరు క్షేమముగానున్నారా?

శాంతి— శంకరుని కృపచే అందరు క్షేమముగనే యున్నారము. మీతలిదండ్రులు క్షేమము. నీగురుసేవ సక్రమముగ జరుగుచున్నదా?

సేవా— సద్గురు కృపచే నాకు గురుసేవతప్ప వేరుకార్యమేమి కలదు.

వక్రి— వీని కెవరో నిరర్థక ప్రసంగ కాలయాపనకు దొ

రికినట్లున్నాఁగా.

శాంతి — సేవారాం మిత్రా! సంసారసాగరమీఁద సమర్థత లేనివాఁడనై దరిద్రుఁడనై యుంటినికద. తద్దరిద్రోపహారకమగు తెరంగెరుంగ దగునని యటను మీ గురువుగారిని యాచింపవచ్చితిని. మీరేమైన గురువుగారికి చెప్పి సహాయము చేయించగలరా?

సేవా — నీ వెంతస్వల్ప జ్ఞానివి. సామాన్య జ్ఞానముకూడ నీవద్ద లేనట్లు తోఁచుచున్నది. గురువులను యాచించుటకు వారివద్ద ధనముండునా? ధాన్యముండునా? జ్ఞానధనము కోరిన దొరకఁగలదు. మీకా కోర్కెయున్న నది లభ్యము కాఁగలదు.

శాంతి — అదిమాత్రము సామాన్యమా? జ్ఞానమైన చాలును.

సేవా — ధనమూసించి ఋషులను యాచింపవచ్చు వెర్రియుండునా? అయినను గురువుగారికి నీ రాక నెరింగింతును.

శాంతి — అట్లుకాదు. ధనము నిమ్మని కోరుటకు రాలేదు కాని తమపాయము నేదైన ప్రసాదించి ధన్యునిజేయఁగోరి యిటు వచ్చితిని. ఇంతమాత్రము వచించిన చాలును.

సేవా — మంచిది. అట్లైన నీ కోర్కె సిద్ధించగలదు.

శాంతి — నాకు భగవానుఁడు మంచియాలోచన నొసంగి నీ వద్దకు పంపినందుల కెంతయు కృతజ్ఞుఁడ.

సేవా — మిత్రా! మాగురువుగారొక పర్యాయము మిత్రధర్మము లెరింగించుచు మూఁడుదినములు చూపిన యుపమానము చూపక చెప్పినధర్మ చెప్పక యుపన్యసించి కడకు మిత్రుని కొరకు ప్రాణమైన సమర్పింప వలయుననిరి. నే నిందు మేలునీకుచే

యునదేమి కలదు? కాయకష్టము రెండుమాటలేకదా!

శాంతి— మిత్ర ధర్మము నిన్ననుసరించి సఫలీకృతమయ్యె నని నా యభిప్రాయము. నీకు నేనేం తిరిగియుపకారము చేయగలను.

సేనా— మిత్రా! ఆయిదురోజులనుంచి యిచ్చటకు సర్వమత ప్రవక్తల సమ్మేళన సభలు జరుగుచు అందందు మహా మహా విషయముల చర్చించుచున్నారు. ధర్మాధర్మ ఆత్మానాత్మ స్థిరాస్థిర వస్తు వివేకాది మహత్తర విషయములునిర్ణయింప బడుచున్నవి. ఇట్టి మంచిసమయమున నిజముగ ధన్యుడ వగుటకే మిత్రా! ఇటకు వచ్చితివి. నీకిది సుసమయము. మంచిసంగతులు వినగలవు.

వక్రి— అన్నిటిమాట యట్లుంచి యితని దరిద్రముదీర ధనముదొరుకునా? ముందామాట చెప్పుము.

సేనా— అట్లనకుము. సచ్చింతన కలుగుటకు ధనముకన్న నిర్ధనము దారిద్ర్యమే మంచిది. ధనవంతుడు మదించి కన్ను గానక యుక్తాయుక్తముల నరయ బ్రయత్నింపడు. దరిద్రుడు జాగరూకుడై యుక్తాయుక్తముల గ్రహించినగాని జరుగదు కావున నీవిషయములకు దారిద్ర్యమే కల్పలత. (ఇటుంచి) శాంతి రామశాస్త్రి! గురువుగారువచ్చి నీకిహపర సాధనమార్గము బోధింపగలారు.

వక్రి— సేనాగ్రాం! ఇతడు పరలోకము కోరిరాలేదు. ధనముకోరి వచ్చినవానికి పరలోక మెందుకు చూపించెదవు.

శాంతి— కానిమ్ము! ఏది ప్రాప్తమైన నది చూడగలను.

వక్రి— నీపేరు శాంతి రామశాస్త్రియా? అయినచో

శాంతించి కూర్చుండుము. ఇక్కడ అజ్ఞానబోధ జరుగు. ఇటముక్తిబొందని వారికటముక్తిలేదు.

శాంతి— భగే, వక్రభాషిగారు! తాము శబ్దవృష్టి కురిపించుచున్నారు, సరేకాని మీరెంత స్వర్గమునకు సోపానములు గట్టితిరి.

వక్ర— ఏమోయి సేవారాం! యీమహారాజు వంకర మాటలాడుచున్నాడే? (శాంతి రామశాస్త్రి వంకజూచి) మేము యోగాభ్యాసము చేయవచ్చి యోగమభ్యసించుచున్నాము. నీవు ధనముకోరి వచ్చితివికదా, మేమది కోరలేదే?

సేవా— శాంతిరాం! నీతోనీకేమి? వీడెచటనున్న నచటగోల. అందువలననే వీడుముందు కర్మవంతుని శిష్యుడు. ఇపుడు విలోచనుని శిష్యుడు.

వక్ర— సేవారాం, నేనెటనున్న నచటగోలయా? మీగురువుగారు రానిమ్ము నీపనిచూతును.

శాంతి— మహారాజా! క్షమించవయ్యా! ఈబీదవానితో నీకేమి? నీకు యీనకు బుద్ధిచెప్పింతును.

వక్ర— నీవువిప్రుడవుకావు. క్షిప్రుడవు. గురువుగారు నీకు లక్ష్మీప్రాప్తియోగము గరపినను నేనుదానిని భగ్నముచేసి తీరుదును చూడుము నాదెబ్బ.

సేవా— వీనితో మాటలాడక కూర్చుండుము, ఉపరి శుద్ధ వాక్యలహామనానసరము. [అంత ప్రవక్త లందరు]

"సచ్చిదానంద! సచ్చిదానంద! తత్వమసి!
బ్రహ్మాస్మి! ప్రజ్ఞానమానందం బ్రహ్మ! సర్వం
ఖల్విదం బ్రహ్మ! అయమాత్మాబ్రహ్మ! ఓంనమగ

శివాయ! ఓంతత్సత్ పరమాత్మనే నమః
[అనుచు ప్రవేశించును.]

(ప్రవేశము, సమదృష్టి, వటభృగు, కర్మవంతుడు. శ్రేయస్కరుడు, దుర్గాచార్యుడు, విరోచనుడు, నాస్తికుడు)

వటభృ—సేవారాం! ఆసనము లుంచుము. గురువులు కూర్చుందురు. (అందరు కూర్చుందురు)

[శాంతిరాం అందరికిని నమస్కరించును.]

సమ— సేవారాం! వీరెవరు? యెక్కడనుంచి వచ్చిరి?

సే— (నమస్కరించుచు సాష్టాంగము) ఓంనమో నారాయణాయ, శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే. శ్రీమతే నారాయణాయనమః. సద్గురూ! వీరు నాప్రియమిత్రులు. నాస్వదేశమునుండి వచ్చినారు.

సమ— మంచిది స్నేహితుడా?

బ్రహ్మానందం పరమ సుఖదం! కేవలంజ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం త్రిగుణ రహితం! తత్వమస్యాదిలక్ష్యం
ఏకంనిత్యంవిమలమచలం సర్వదా సాక్షిభూతం
భావాతీతం గగనసదృశం! సద్గురూం త్వాన్నమామి.
పరాత్మానమేకం జగద్బీజమాద్యం
నిరీహం నిరాకార మోంకారవేద్యం
యతోజాయతే పాల్యతేయేన విశ్వం
తమీశంభజే లీయతేయత్ర విశ్వం.
నభూమిర్నచాపో నవహ్నిర్నవాయు
ర్నచాకాశమాస్తే నతంద్రా ననిద్రా
నగ్రీష్మోనశీతం నదేశో నవేషో

నమస్తాస్తిమూర్తీస్త్రిమూర్తీశమితే.
అజం శాశ్వతం కారణం కారణానాం
శివం కేవలం భాసకం భాసమానాం
తురీయం తమఃపార మాద్యంతహీనం
ప్రపద్యే పరం పావనం ద్వైతహీనం.
నమస్తే నమస్తే విభో విశ్వమూర్తే
నమస్తే నమస్తే చిదానందమూర్తే
నమస్తే నమస్తే తపోయోగగమ్యా
నమస్తే నమస్తే శ్రుతి జ్ఞానగమ్యా.

వరభృగూ! ఇట్లు సర్వవ్యాపకుడు, జగన్నియంతుడు నిర్వికారుడు పరమాత్మ యున్నాడు. ఏకాగ్ర చిత్తవృత్తిచే యిట్టి పరమాత్మను ధ్యానించువాడు ముక్తి పొందగలడు.

వర— నిజము. దేవాధిదేవుడు. గదాశంఖచక్ర పద్మధరుడు. విష్ణుమూర్తి తనదివ్యావతారాపారచరిత్రములచే భక్తావనుండై శిష్టపరిపాలన దుష్టనిగ్రహ మొనరించుచు, భక్తుల కమితానంద సంధాయకుండై యున్నాడు. అట్టి విష్ణుని సేవించిన సర్వసౌఖ్యముల బడయనగుగాని వేరు లేదు. సృష్టియందు ధర్మము నశించి యధర్మ మెపుడు ప్రబలుచుండునో భక్తులకు సాధులకెపుడు సంకటములగునో యపుడు గతుణమె యావతరించి ధర్మస్థాపనమును అధర్మనిబర్హణమును గావించును. సాధులరక్షించి దుఃఖముక్తుల జేయు విష్ణుమూర్తికన్న సేవ్యమును అభీష్టఫలప్రదాతయగు నితరదైవత మెవ్వరు? కావున విష్ణుమూర్తియే పరమదైవతము. కావున వానిసేవించిన ముక్తి కరతలామలకముగును.

శాంతి— ఈ విష్ణుకృప యెవరిపై ప్రసరించునో వారు ముందు దరిద్రులై కష్టముల పాలు కావలయును.

సేవా— మాట్లాడకుము. గురువులు కోపింతురు.

వక్రి— ఓహో ఈ మహారాజువద్ద దరిద్రసల్లాపముతప్ప వేరు లేదే!

శ్రేయస్క— ఏమది? విష్ణువిష్ణని వాపోవుటేల? శంకరుడు, త్రిలోచనుడు, త్రిపురారి, మహాప్రతాపుడు, రుద్రస్వరూపుడు, కైలాసవాసి. ఉమాకాంతుడు, మహేశ్వరుడు, భోళానాథుడు కాని యితరదైన ముపాధేయము కాదు. మీపలుకుల నంగీకారములు స్వల్ప తపంబునకె యుప్పొంగి మహావరములొసంగి బ్రోచు భోళాశంకరునికన్న నితరదైవతముల గొల్చుట వృధాకాని ఫలములేదు.

శాంతి— ఏమి సేవారాం.. నాతో యేమో అంటివే. ఏంటివా?

సేవా— శాంతిరామశాస్త్రి! ఈ మహాధర్మసభా మధ్యమున స్వార్థపదములకు ప్రసంగము లేల పలుకుదువు.

కర్మ— చాలుచాలును మీ వ్యర్థప్రసంగములు సాదృశ్యముగ ప్రపంచమును తనదివ్యకళలచే వెలిగించుచు మహాదంధకారమునుంచి ప్రజల విముక్తుల జేసి, సర్వసస్యములు ఫలించుటకే యున నేల. సర్వమునకు మూలభూతుడగు సూర్యభగవానుని యెమునుగ విడుకొని యెక్కడును కనుపించని విష్ణువట, భోళాశంకరుడట, పరమాత్మ స్వరూపమట, మీ తెలుపులకు మీరే సంతసిల్ల వలసియున్నది. సూర్యుడే లేనిచో యేకసీ యే విష్ణువే శంకరుడు యే పరమాత్మ యింత ప్రకాశము సంగి ప్రపంచ

నటనమును యథాప్రకాశము సాగింపగలడో చూచెదము. సూర్యుడే భగవంతుడు ఉపాధేయుడు. సూర్యుని కన్న భగవంతుడు లేడు లేడు.

దుర్గా— మీ యెవరి పల్కులును విశ్వసనీయములు కావు. బ్రహ్మవిష్ణు మహేశ్వరులే మహాశక్తి మాయకు లోబడినవారో ప్రపంచ మంతయు యెవ్వరివలన కల్పింపబడినదో ప్రకృతికి ప్రకృతియెవరో అట్టి యుమామహేశ్వరి ఆదిశక్తికన్న పరదైవతము లేదు.

శాంతి— పాపము. నవరాత్రము లుపవసించియున్న యాయాసమంతయు నిముసమున తీర్చుకొన్నాడు.

సేవా— మిత్రా! యిందు నీవు మాట్లాడక కూర్చుండలేవా?

సిరో— పాపం, శాంతం. పాపం. శాంతం. దేవుడట దైవమట. పూర్వజన్మమట యుత్తరజన్మమట, వేదములంట, పురాణములంట, అన్నియు సర్వాబద్ధము. దేవుడు లేనే లేడు. ప్రపంచమందే కల్పనమై నశించిపోవుచున్నది. తత్త్వము విచారింపగా ఎట్లు తాను పుట్టుచున్నదో అట్లే నశించుచున్నది. పూర్వజన్మ దేనికిసిటెదు. ఈ ప్రాణులు సుఖదుఃఖము లనుభవించుటలో పూర్వోత్తర జన్మ సంచితము లెందులకుండవలెను? మనము పురుషార్థులమై మహాసామ్రాజ్యాధిపత్యము వహించి చక్రవర్తులము కావచ్చును తెలివితక్కువ వారమై చేతగాక అ[illegible]తుణాయని కాసలగంతలకు సన్యాసులమైపోవచ్చును. ఇదంతయు మన తెలివి తేటలబట్టి యుండును. అదియుంగాక ఒక యంత్రము స్వక్రమముగనున్నంతవరకు పనిచేసి, చెడినవెంటనే ఆగిపోవునుగదా! అట్లే దేహ

కొంతకాలము పనిజేసి మరలు చెడగనే యేదో కారణముపై నశించగలవు. ఇంతు పరమాత్మవస్తు వెందులకుండును. చచ్చినను బ్రతికినను పరమాత్మయేల్ల. అది ఉండ నవసరము లేదు. ఉండదు. పరమాత్మ లేనే లేడు. పూర్వాపరజన్మలు లేవు. మన తెలివితో మంచిగ షడ్రసోపేత భోజనము జేయగలము. రత్నస్థాపిత కేయూరహార కిరీటాంగద శోభితులము కావచ్చును. ఆనందింప వచ్చును. ఇందు పూర్వజన్మ సంచితమేముండును. ఒకడు కష్టించి యొక ఘనకార్యము నిర్వహించును. ఇందుకు పూర్వజన్మ సంచితమేల? అంతయు అబద్ధము.

శాంతి— జగమున దానము, పుణ్యము సత్కర్మములు నిష్ఫలములేనా?

విరో— నిశ్చయముగ నిష్ఫలములే. ఈజగమందు అబద్ధపు కథల అబద్ధోపన్యాసములు ప్రబలి జగమును పాడుచేయుచున్నారు. ఉన్న వాస్తవమునకు దూరుల జేయుచున్నారు.

వర— వింటివా? కర్మవంతా విరోచనుని పలుకుట.

కర్మ— ఆశ్చర్యము ఆశ్చర్యము. వీనిపలుకులవలన శ్లోదర పోషణము స్వసుఖము కన్న వేరు లేదని తెలుపుచున్నది. తత్త్వమ్మా ప్రపంచమంతయు నట్టిమిథ్యయైనది

శాంతి— అయ్యా! మీరెన్ని చెప్పినను "ఘనమూలా మిదంజగ" త్తన్నాను. అది తేసిదియేమియు ప్రయోజనము లేదు, డబ్బులో దేవుడున్నాడు.

సేవ— ఏపెట్లున్న నీకేమి. నీవు వినుచుండ లేవా?

వశ్రి— సేవ రాం. శాంతి గారు శాస్త్రి యన్నమాట నిజము. తేప తేప వానిని నీవు ఆపవలసిన పని లేదు.

సమా— మీరు పరస్పరము కలహింతు రేల? ఇదియంత యు మిథ్య.

సేవ— గురూత్తమా! యిదురోజులనుంచి వాదించిన ను ఫలితాంశము తేలలేదు.

సమా— వేదాంత పేటికందెరచు నుపాయము మహాను భావులుకూడ తెలిసికొన జాలకున్నారు. అయినను నాతో వీర మతస్థుల సిద్ధాంతరీకరించెదను. కాని మీమీ మనసులచే ఆలోచించి యథోచితముగ ప్రవర్తింపుడు.

సేవా— సభ్యులారా! అందరు సావధానచిత్తులరై వినుం డు. గురువుగారు అంత్యోపన్యాసము చేయుచున్నారు.

సమా— జ్ఞానక్రియా స్వభావ మెవనియందు మనకు కల గనట్టి పరమాత్మ జగత్సృష్టిహేతువు. విరోచనా? ఇటువినుము తత్వపరిమాణమని ప్రపంచమును స్వతస్సిద్ధచైతన్యముగా వచిం చితివి. ఇది విరుద్ధభావము. మేము చైతన్యస్వరూపమునే పర మాత్మయనుచున్నాము, దీనినిర్ధారణ నేనుచేయగలను. కాని చ తుర్దిశలకును భూవ్యోమాకాశములకు వెలుపల యేపదార్థముగల దో నీవుముందు చెప్పుము. తరువాత భగవంతుడున్నాడు లేని ది నిర్ధారించెదను. పరమాత్మ లేనిది యెట్లంటివి? వరభృగూ! ఇటువినుము పరమాత్మకు విష్ణుశివగణేశ సూర్యదేవిత్యాది స్వ రూపములుగా మనము భావించుట కల్ల. పరమాత్మ నామరూ పక్రియారహితుడు, అవాఙ్మానస గోచరుడు, కావున తత్పరమాత్మ నుపాధేయము చేసికొనుటకు యేదోయొక యాధారముగ ఒక నామ మేర్పరించి యొకపదార్థముపై యేకాగ్రిత నిలుపుట కే ర్పరించుకొనిన వివిధవస్తు సముదాయ మీ దేవగణము. ఇది సి

ద్ధాంతము కావున మనము పరమాత్మ నుపాసించి ముక్తులము కావచ్చును. ఇది సర్వసిద్ధాంత సారసంగ్రహము.

సేవా— అహా! ఎట్టి పరమాత్మను చూచుభాగ్యము నాకెన్నడు లభించును..

విరో— బంధనచేయు మీమాటలన్నియు నిటువంటివే. బంధితుడేమి యానందము గాంచగలడు.

సేవా— ఇందే చాల ఆనందము కలదు. పరమాత్మకి చెప్పి తికరమై యున్నది.

అందరు:— సమదృష్టి తీర్మానము లంగీకారములు మొనరి యిష్టదైవములు వారు పాధించుచు సింహాసనలోకిన మాపరమాత్మ యుంచవలెను. (అని చప్పట్లు కొట్టుదురు.)

జయనిరంజన్ నిర్వికారకూ జయ్.

శాంతి— సేవారామ మిత్రా! నామాట యేమి చేయుదువు?

వర్ని— ఇకనైన స్నేహితునిమాట విచారింతువా! పాడిమాట లేనా?

సేవా— శాంతి రామశాస్త్రీ! గురూత్తమునకు నమస్కరించి సీమనవి యొరింగించుము.

శాంతి— గురూత్తమా నమస్కారము. (అని గురు సమీపమున కూర్చుందురు.) నేను ధవళపుర బ్రాహ్మణుడను. దరిద్రముచే పీడింపబడిన వాడనై యనేక దుఃఖముల పాలగుచుంటిని. మహానుభావులగు మీవద్దకు యాచనార్థము వచ్చితిని. లక్ష్మీదానము జేయగలందుకు మిమ్ముకోరుచున్నాను.

సమ— విప్ర! ఫలాశముచే పొద్దుటు పుచ్చు మేము ధ

నమెటనుండి తేవలెను.

సేనా— మహాత్మా! అదినాకు తెలియును.

వశి— తెలిసియుండియు నడిగెద వెందులకు?

సమ— నీకు జ్ఞానధనము కావలెనన్న యోగిమట్టునకు పదేశింపగలను. నీ కాత్మవిచారముగరపి నిన్నమరుని జేయగలను.

శాంతి— మహాత్మా! ఈ మృగము తాత్పనది అమరుని గా యగుటెట్లు?

వర— ఈ బ్రాహ్మణునికి పురాణజ్ఞానము బాగుగా యున్నట్లున్నది,

సేనా— గురూత్తమా! యెట్లయిన నామిత్రుని, దరిద్రోపశమనోపాయము జేయవలెను. ఇందు నాచేతనైన పని జేయగలను.

సమ— సరే అట్లయిన మీ కోర్కె సఫలీకృతముగునట్లీ యమరఫల మిత్తును, దీనిని నెవరుతిన్నను జరామరణాది బాధారహితు లగుదురు. దీనినే ధనికులకైన యొసంగి ధనముపేడికొని సుఖముగ కాలయాపన జేయుము. [ఫలమిచ్చును.]

శాంతి— తథాస్తు దయానిధీ. అనుజ్ఞ. (ఫలమందుకొనును.)

సేనా— మిత్రా! కూర్చుండుము. జగత్పతి మంగళహారతి జరుగును. విని ప్రసాదము స్వీకరించి వెళ్ళవచ్చును..

(అందరు లేచి హారతి గైకొని పాడుదురు.)

(మంగళమహాశ్రీవృత్తము.)

హిందుస్థాని కాఫీ, మిశ్రగతి.

మంగళము మహేశా, జయ, మంగళ మఖిలేశా
సుమన వినుత భవనాశా! ఈశా!! మంగళ!!

కమలచరణ కలుషహరణ కామితపరి హరణ
కమనీయగుణా ధకవీర! సుకుమార కణిశారా!! మంగళం!!

(అందరు నిష్క్రమింతురు.

ద్వితీయ ప్రవేశము సంపూర్ణము.

తృతీయ ప్రవేశము.

గంగాబాయి, మాధవుడు, మధుసూదనుడు.

స్థలము విప్రగృహము.

గంగా_ హా పరమేశ్వరా! ఈదరిద్ర సముద్రతరణ మెన్నటికి? నాపసికూనలగు శిశువులు అన్నము లేక మహాదీనముగ అమ్మా నాకు నాలుగు దినములనుంచి అన్నము లేదు. పిడికెడన్నము పెట్టవేయుమని నదికాడ పెట్టుటకు లేని నిర్భాగ్యురాలనగు నావంక నేమని చూరుదును. అయ్యో! నాయంత దుర్దశాభాగిని యెవ్వరుకలరు? హేజగదీశా! ఇంకనైన కష్టములకడతేర్చవా! మమ్మింతనేచ మాపూర్వజన్మమున మేము జేసినమహాఘోరము లేమికలవు? తండ్రీ! జగత్ప్రభూ! ఘోరకష్టము లనుభవించుట కోపలేము స్వామీ! హేకృష్ణా! కుచేలుని పిడికెడటుకులు తే సర్వశుభములగూర్చిన తండ్రీ! మహానుభావా! పరంధామా! ద్రౌపదీ మానసంరక్షకా! హేకృపాళో! దయన్నగావరాదా? నేనేమికర్మ మాచరించితిని? నాకీదారిద్ర్య మేర్చితివా? తండ్రీ! ఈదరిద్రపీడకన్న చావుమేలుగ తోచుచున్నది. యెన్నికష్టములు వచ్చినను యేమైనను నీపాదపద్మములనుండి మనము దూరము చేయలేదు. అంతియేచాలును. నీపాదపద్మముల నేన

ఝ్మ సేవింతును. నీటముంచిన పాలముంచిననీవే. నీకన్న వేరు దిక్కు లేదు. హా తండ్రీ!

మాధ— అమ్మా! నాకు ఆకలిఔతున్నది. నాకిచ్చిన సెనగలు తమ్ముడు తిన్నాడు. నేను ఆకలి పట్టలేకుండా ఉన్నానే.

మధు— అమ్మా! మొన్నటినుంచి నేనేమి తినలేదు. అన్న అబద్ధం ఆడుతున్నాడు.

గంగా-ఆ. వె హా కుమారులారహా! పుత్రులారహా!
కూనలార ముద్దు కుఱ్ఱలార!
ఈదరిద్రజడధి నీదజాల మహేశ!
కావవయ్య! ఇంత కఠినమయ్య!!

హా భగవానుడా! ఎంతగఠికర్తా! (ఏడ్చుచు) కొడుకులారా! మీరుపసికూనలు. ఆకలి పట్టజాలరు. గామాలగిన్నెలో సెనగలున్నవి నాముందే తీసికొని వచ్చితినండి (తెచ్చితిందురు.)

కుమారా! భిక్షుకుని శబ్దము ప్రక్కయింటివద్ద వినబడుచున్నది. త్వరగా లేచి తలుపులు వేయుము. లేకున్న తీననవలసి వచ్చును నాయనా! (బాలుడు బయటికరిగి వచ్చును.)

మాధ— బిచ్చగాడు మనయింటికే వచ్చాడు.

గంగా— చింతలేదు. ఇందేయొక పిడికెడు సెనగలు పెట్టుదుములే నాయనా!

తృష్ణా— నారాయణ, నారాయణ.

గంగా— అయ్యా! ఈదినము మాయింట బియ్యములేవు. సెనగలు పెట్టుదును. గైకొండి. (అనియిచ్చును.)

తృష్ణా— అమ్మా శాంతి రామశాస్త్రిగారగుపడరేమి

గంగా— ఊరికి వెళ్ళినారు.

తృష్ణా— అమ్మా! ఒకసారినాతో శనిగ్రహశాంతిపూజ చేయింతు నన్నారు లేండి. ఈరోజు శనివారము ఒకసేరు మినుములున్నూ ఒక యినుప మేకును తెప్పించుము. నేనాపని నిర్వర్తింతును. మీకు తోచిన దక్షిణ యివ్వండి. ఇంతఅని నిక్కచ్చి చేయను.

గంగా— తృష్ణారాంగారూ! మాఅబ్బాయి తండ్రిగారు రాగానే అట్లే చేయింతుము.

తృష్ణా— మంచిది. అట్లే చేయగలము.

(అని వెళ్ళును.)

మాధ— అమ్మా అయన చేస్తానన్నాడే. అప్పుడెందుకు. నాకంచంలో సెనగలు ఆయనకు యెందుకు పెట్టావు?

గంగా— పరమేశ్వరా! ఈకొమరునికి నేనేమని సమాధానము చెప్పుదును?

మాఘు— అమ్మా! నాకు కడుపునొప్పిగా ఉందే?

మాధ— అమ్మా! నీవు చేసిపెట్టిన సెనగలట్లు వాపికూడా రెండువాడేతిని మరల కడుపునొప్పి అంటున్నాడు.

గంగా— కడుపునొప్పియా? అన్నము లేనిదే కడుపు నొప్పియా? కొడుకా యిటురమ్ము. ఆపిండిడబ్బా యిటు తెమ్ము. అందేమైన పిండియున్నచో నేతిగిన్నెలో వేసియిత్తును.

(కొడుకు తెచ్చును. అందేమియు లేకుండును)

అహాహా ప్రభూ స్వయంభూ! ఈసంకటము నాకర్మ ఫలితమని కూర్చితివా? యెచ్చటికేగుదు. ఏమిచేయుదును. ఈకూనలు బ్రతుకుటెట్లు? (శాంతిరాం శాంతిరాం అని ద్వారముకడ చప్పుడ

గును.)
కుమారా ద్వారమువద్ద నెవరు? వికార్డ్‌సింగు కాదుగదా!

మాధ— అమ్మా వాడే వచ్చియున్నాడు.

గంగా— అనేమ్యా ఒకసారి యీపొద్దుకు పోట్లాడి వెళ్ళి మరల ఇప్పుడే వచ్చినాడు.

వికార్డ్— (దగ్గరకువచ్చి) బ్రాహ్మడు దరిద్రం ముండాకొడుకు అన్ని దేశాలు బిచ్చం యెత్తియెత్తివచ్చి చిట్టచివరకు నాకొంపముంచి నన్ను బిచ్చమెత్తుకునేటట్టు చేసాడు. ఓయమ్మా నాకదిహేను రూపాయలు ఇప్పుడీసన్న ఇమ్మా. లేదా? మీరు ఈయింట్లోనుంచి బయటికెళ్ళాపోండి. లేనిచో జుట్టుపట్టుకొని బయటకీడ్వగలను.

గంగా— అయ్యా వికార్డ్‌సింగూ నీడబ్బు పైసలతో నీకు ఒప్పచెప్పగలము. మొగవారింట లేరు. కాన నేనుమీకు నమస్కరించి చెప్పుచున్నాను.

వికార్— అయ్యా అయ్యా అని యెవ్వరినంటావు. నేను నీకు అయ్యనా? నాడబ్బు ఇవతల పారవేయుము. లేనిచో జుట్టుబట్టి అందరిని బయటికి గుంజుదును. శాంతిరామే ఉన్నట్టయితే తగినఫజీతా జేతును.

గంగా— అయ్యా ఆయనకు మీకు ప్రాణస్నేహముకదా? అదియైననిచారించరా?

వికార్— అందువలననే ఊరుకున్నాను. లేకున్న వంటిమీది బట్టలుకూడా గుంజుకునే వాణ్ణే.

గంగా— అయ్యా! బాకీమాట నిజమే పిల్లతండ్రి యింటలేడు. రాగానే యిత్తురు. దయచేసి ఒక్కపదిరూపాయలు

బదులు యివ్వగలరా?

విశ్రా— చాలు చాల్లే. తెలివితేటలంతా కనుపరుస్తున్నావే, చాలాకి. ఇవ్వవలసిన దానికి అతీగతి లేక పోగా యింకా అడుగుతున్నావు, సిగ్గులేక. (అని వెళ్ళును)

గంగా— (తలుపు వేసి లోపల కరుగును.)

గీ. శ్రీజగన్నాథ మమ్ము రక్షింపరాదె
కష్టములపైని కష్టముల్గలుగ జేసి
యిట్టులేచుట న్యాయమే కట! మాకు
కష్టముల కంతమిక లేదె? స్పష్టముగను.

ఆహా! యేదో ధైర్యవచనము వినబడుచున్నది. భగవద్వాక్యమేనా?

(శాంతి—ప్రవేశించుచు)

గీ. కష్టములుగట్టు జేసు నిక్కట్టులడగు
సమరఫలమె లభించెదావను సుఖోట
జీవనము సేయ గలమిక దేవదేవు
కృపకు పాత్రులమైతి మింకేటి కొరత?

గంగా— ఈ ధైర్య వాక్య మనుగ్రహించినవారెవరు? భగవానుడా?

శాంతి— తలుపు తీయుము.

మాధ— అమ్మా మా నాయనగారి మాటవలెనున్నదే.

గంగా— (తలుపు దెరచి) నాథా నమస్కరించుచున్నాను. ఈపీఠముపై దయచేయుము.

శాంతి— ఔను అని (కూర్చుండును.)

గంగా— నాథా చాలాదినములు వెళ్ళితివే. మనదరిద్ర

ము పాపుకొను నుపాయ మేదైన సిద్ధించినదా?

శాంతి— (మూటవిప్పి) ప్రియా! ఈఫలము స్త్రీపురుషు లెవ్వరు తిన్నను జరామరణాది బాధారహితు లగుదురు. మనము తిందమా?

గంగా— నాథా! మనము తిని ప్రయోజన మేమి? యేధనికులకైన నొసంగినచో కావలయు ధనమిత్తురు. దానిచే మన కుటుంబయాత్ర సౌఖ్యముగ కాగలదు,

శాంతి— ప్రియా! నీవుచెప్పినమాట నిజము. మహాత్ములుకూడ ఈఫలము నొసంగుచో యనలతిశమని చెప్పలేరు. ఏరికైన నొసంగి ధనము చేకూర్చుకొని తృప్తిపొందుమనిరి. ఇది యెవ్వరికిత్తము. మనము కోరినధన మెవ్వరిత్తురు?

గంగా— ప్రాణపతీ! మాళ్వదేశాధీశ్వరుండగు భర్తృహరి చక్రవర్తికడ కీఫలము గైకొని పోయిన మనకామితము ఫలించునని నాతాత్పర్యము.

శాంతి—

ఆ. వె. అమర ఫలము భర్తృహరి రాజున కొసంగి
తగిన ఫలము జీవితమ్ముకొరకు
వేడి కొనుటె నాదికూడ నభిప్రాయ
మిదియుహాంబు పరము కుదుకు సరణి.

గంగా— మంచి యాలోచన చేసితిరి. అట్లెచేయుడు.

మాధ— అమ్మా నాయనగారితో నేనుకూడాపోతా?

గంగా— వందిది నాయనా ఆట్లే వెళ్ళుదువులే.

శాంతి— ప్రియా రాజదర్బారుకు బాలుడేల?

గంగా— రాజుగారి వద్దకు మీరు వెళ్ళుటకు పిల్లవాడే

మి యాటంకము. కాని నాథా మీరు త్వరగ లేచి స్నానముచే యుడు. భోజనము చేయుదురు.

శాంతి— ఇంటపదార్థమున్నదా?

గంగా— ఈపూటకు పొరుగింటి వారివద్ద బదలు తేగలను లెండి?

శాంతి— మంచిది తెమ్ము.

(అందరు నిష్క్రమింతురు)

తృతీయప్రవేశము

సంపూర్ణము.

ఇది శ్రీబాలభారతీ వరప్రసాదలబ్ధ కవితాధారేయ

చిలుకూరు శ్రీరామచంద్ర నామధేయ ప్రణీత

శ్రీధర్మ్యహరి నాటకాంతర్గత

ద్వితీయాంకము.

భర్తృహరి నాటకము.

తృతీయాఙ్కము

ప్రథమ ప్రవేశము.

స్థలము, పింగళ రాజమహల్.

పింగళ——మధుర్వాంతి.

పింగ— మధుర్వాంతీ! నేను నీకిచ్చిన చంద్రహారము నేమి చేసితివి?

మధు— దొరసాని అదినా తమ్ముని వివాహ కార్యమున కుపయోగించు కొంటిని. నేడంతకన్న నెక్కువ బహుకృతినాకు దొరకవలసి యున్నది.

పింగ— మంచిది. రాజుగారి కొరకు సిద్ధముచేసిన యుత్తమభోజనములందు అనుచ్ఛిష్టముగ కోరిన పదార్థము నొకవేరు పాత్రియందుంచుమంటి. అట్లొనర్చితివా? ఇపుడెంత సమయమైనది.

మధు— జాము పొద్దెక్కినది.

పింగ— సరె ఇకనీవు జాగ్రతగ దొడ్డితోవగ వెళ్లివానిని తోడ్కొనిరమ్ము.

మధు— తల్లీ! మీరశ్వపాలునితో (మోహాంధకారముచే)

మితినెఱుగక రోజునకు రెండుమూడు పర్యాయములు కలయ
గోరుచున్నారు. ఇదిమీకును మాకును మహాప్రమాదకరము.

పింగ— దాసీ! నీవిన్నిదినములనుంచి నావద్ద సేవజేయు
చున్నావనుమాటయే కాని స్త్రీ నేర్పు నావంతయు గ్రహింపజా
లక పోతివి. అశ్వపాలుడు నాకడనున్నపుడు రాజుగారువచ్చినను
వారికనుమానము బొరయకుండ చేయంగలను కాని బోధనము
చాలుచాలు.

మధు— నిజమే కాని, తల్లీ! నాంతడిని నీతివంతుడైన రా
జభక్తుడు. నాగల్లియు రాజమందిరమున విశ్వాసపాత్రురాలగు
దాసి, నేనును అట్లే పరివర్తింపకున్న బాగా? నాకుతోచిన
మంచిని మీకు నివేదించితిని. ఇక మీయిష్టము.

పింగ— నేను నీకన్న నెక్కువ తెలిసిన దానినిగా భావిం
చుము. నాకేది మంచిదిగా తోచుచున్నదో దానిని చేయుచు
న్నాను. నీకు కొక్కోకశాస్త్రప్రసక్తి లేదు. దానినామము కా
మవిలాసము. అనే శ్వేపురుషునియందుకలదో వాడే పొందదగిన
వాడు; ఇతరుని మూచూడరాదు.

మధు— తల్లీ! మహారాజుగారీవిషయమున నసంపూ
ర్ణులు? రాజుగారి కెనయగు పురుషసింహుడు లేడనియే నాయ
భిప్రాయము.

పింగ— నిజమే కాని కామవిలాసమున అశ్వపాలునికి దీ
టురారు. అదియునుంగాక స్నేహము చేసి భేదించు మందువా
నన్ను?

మధు— అశ్వపాలునికిని, ఆలోచనా సామర్థ్యమునకును
సహస్రాంతరము కలదు. లోననేమున్నదో చెప్పజాలను.

పింగ— ఇందు నీ తెలివితేటలేమి చూపబడలేదు. స్త్రీ వేయిమందిని మోహినినై యుపాయములూపగలను, నీకేమి తెలియును. ఇక త్వరితముగ వెళ్ళుము.

సీ. చెలియరో! నాస్వామి స్నేహితుడైయొప్పు
వానిదూషించెదు దానివలనె?
మధు— తల్లిరో! తగునన్న ధరణీపతినివీడి
నీమనిషితో చెల్మి హేయముగను;
పింగ— నీవు నాకుపదేశమా? విచారించుము,
హానిసౌఖ్యము స్వామి వలన లేదు;
మధు— పరమపవిత్ర ధర్మము పాడుసేతువే
మనసిచ్చుస్వామి నిమ్మాడ్కి ద్రోహిసి;
పింగ— గీ. ఇట్టిమాటలు పల్కి నిన్నెట్టులైన
నింద కల్పించి శిక్షింతు నిజముసుమ్ము!
మధు— కోపమిందుల కమ్మరో కూడదంచు
పలికితినిగాని మీయాజ్ఞ పడతిమిన్న.

తల్లీ! మీరింకొక విధమున విచారింపవలెను. భర్తృహరివంటిమహాచక్రవర్తిని వీడి యొకనీచుని మూర్ఖుని హేయుని హీనుని కోరు మీబుద్ధికి నేనేమందును? మణిహారము వేసి గాజుపెంకెరుకొనుటకాక ఇంకేమనగలను? దొరసానీ! రాజుగారు నన్ను కులీనవని మీయొద్దనుంచెను. నాధర్మము యెప్పటిసమాచారము అప్పుడు రాజుగారికెరుంగ జేయుట. మీరు మనసుచే బాగుగా విచారించుడు. మీబోటి సుందరరూపులగు మహారాణులొక నీచ అశ్వపాలునితో స్నేహముచేయుట యెంతనిందాకరము. యెంత నీచాతినీచము. అశుద్ధముపై నుండుకీటకము కమలముపై

నుం ఘటకు సంకటపడునట్లు మీబుద్ధి మహానుభావు నిజగత్ప్రభుని
విడి నీచుని జేరినది. నీచుని నాసించుచున్నది. రూపము గుణ
ము శీలము యౌవనము వరుసగా శాస్త్రము విధించినట్లు కల
రాజు చక్రవర్తి భర్తృహరి నీపూర్వజన్మ సుకృత పరిపాకము
చే భర్తగా లభించెను. అతని నాసించక యీదుర్మార్గుని గో
రుచుకన్న హేయమేమి కలదు? దీనిపరిణామము చాల చెడుగా
మారగలదు. ఈసంగతి రాజుగారికి తెలిసినచో వీరు నేను అ
శ్వపాలుడు మువ్వురము ప్రాణముల వీడవలసినదే కాక మరేమి కల
దు. అహహా దుర్బోధ యీమహాగ్ని కింధనము వేసి యాజ్య
ధార లొలికించి పోయినమహామారి! అయ్యో!

పింగ— దాసీ! నీకొకసారి చెప్పిన గ్రహింపులేదా? కా
మాగ్ని మహాతేజోవంతముగ ప్రజ్వరిల్లుచున్న నీసమయమున
నీనీతి ప్రసంగ జలబిందు సందోహము దానినేమి శాంతిచేయ
గలవు. త్వరితముగ పొమ్ము. వాడు లేకున్న నింకొక్కనినైన కొని
రమ్ము. ఈదినము నామనసంతయు రతికేళిం గడుంగడు
కోరుచున్నది. నీవు దుర్బోధను నిందించకుము.

మధు— (తనలో) ఇక చెప్పి ప్రయోజనము లేదు. ఒకటికి
రెండవవాని కోరుచున్నది. అట్లయిన యింక నాశనహేతు భూ
తకము గును. పోనిమ్ము ఈగొడవయంతయు నాకేల నేను పోయి
వానిని బిలుచుకొని వత్తును. ముందేమి కాగలదో అదేయగును.

(పోవుచుండును.)

పింగ— చెలీ!

ఉ. అతని యొద్దకేగి చెలి నాథుడు! ఇటులాడిన చేటుగల్గు సు
మ్మాతత ప్రేమ భోజనము లందిగ సిద్ధము చేసియుంచినా

పొలతి; వయోనుచితము లిప్పుడెరాదగు నంచుబల్కుటా!
ప్రీతిని వచ్చు; నీతి వినిపింతువా? బిఱ్ఱబిగించునా సుమీ!

మధు— ఆవిషయము మీరు నాకు చెప్పనవసరము లేదు నేనుతగిన ప్రయత్నమేచేసి తీసుకొని రాగలను. కాని నేనింత వరకు పడిన కంఠశోష వృథాకదా! మంచిది వెళ్ళెదను. (అని నిష్క్రమించును)

పింగ— త్వరగా వెనుకద్వారమునుంచి తోడ్కొనిరమ్ము. భోజన తాంబూలముల సిద్ధముగానుంచి నిరీక్షించు చుందును. (భోజన గృహమున కరుగును.)

ప్రథమ ప్రవేశము సంపూర్ణము.

ద్వితీయ ప్రవేశము.

స్థలము రాజదర్బారు,

ప్రవేశము, దీర్ఘదర్శి, సూరసేనుడు, విదూషకుడు.

దీర— సూరసేనా! నీవీమధ్య రాజసభ కరుదెంచుట యేలేదు. చాలకార్యములు వెనువడి యున్నవి. ఏపనులును సక్రమముగ నెరవేరుట లేదు.

సూర— దీర్ఘదర్శీ! అమాత్యవర్యా! నేనావిషయమును కనుగొనమని పిలిపింపితిని. రాజుగారు మిమ్మడుగుచున్నారట.

విదూ— మీరెవరి నడుగుటకు పనియేమి? మీకత్తి బలమునకు సలహాలేవిది కుదురదా?

సూర— చాలుచాలు నోరుమూసుకొనుము. నీవంటి ప్రజ్ఞాసాహసములు మాకుండునా? సోమరివై ఒంటికి పొగరు

పట్టి యందర నవ్వించుచు తిరుగుట నీపని.

దీర్ఘ— రాజుగారిమన స్త్రీమధ్య రాచకార్యములందు విరక్తినొందినట్లు తోచుచున్నది. విదూషకా! నీకీవిషయమున నేమయిన పరిచయముగలదా?

విదూ— రహస్యము. పరమ రహస్యము. అతిరహస్యము. హాహాహా. చెప్పిన నొకతప్పు. చెప్పకున్న నింకొకతప్పు.

దీర్ఘ— విదూషకా! నీవెరిగినచో నిజము నిజముగా వచింపుము.

విదూ— చెవిలో చెప్పుదునా? సంజ్ఞచే చెప్పుదునా? బహిరంగముగ చెప్పుదునా?

దీర్ఘ— ఇచ్చట ఇతరులెవ్వరు కలరు? సరగనే చెప్పుము.

విదూ— విను, విను, విను, శ్రీశ్రీ శ్రీమహామహారాణి, పింగళమహారాణి మోహానంద పరవశుడగు రాజుగారు ప్రపంచమునే మరచియున్నారు. రాజనీతి ప్రజాపాలన రాచకార్యములు లెక్కయా? గుడిమ్రింగువానికి లింగము లెక్కయా? ఇదికథ.

దీర్ఘ— ఏరాజున్యాయమువిడి స్త్రీలోలుడగునో వానిరాజ్యము త్వరితగతి భంగుట నిజము. విక్రమాదిత్యవరు రాజుగారు నెమ్మదినెమ్మదిగా రాజ్యభారము విడచుచున్నారు. మనకేమి తెలియును. వారియంతర భావము లెట్లున్నవో?

సూర— ప్రధానీ! ఈపలుకులు రాజుగారితో పలుకలేవా?

విదూ— సూరసేనా! కానిమాటలు పలుకుదువేల? ఇది యెనటనైన యుండునా?

సూర— నిన్ను పల్కరింపనేను.

విదూ— అయ్యో ప్రభూ! సూరసేన చక్రవర్తీ! మహాప్రభూ! ఆమాట తమరే రాజుగారికి నివేదింపుఁడు. ఇట్లు చెప్పకుందురా మీసైన్యాధిపత్యము నాకు లభించిన దనుకొనుఁడు.

(అంత రాజుగారు వచ్చుచున్న యలికిడి వినబడుచు)

రాజుగారు వచ్చుచున్నట్లున్నారు. సేనాధిపతి అదృష్టము మంచిది. లేనిచో మూఁడుమాసముల వరకు రాజుగారి దర్శనము లభించునది కాదు.

(భర్తృహరి విక్రమాదిత్యులు—ప్రవేశింతురు.
దీర్ఘశ్రీ— లేచి నమస్కరించును.)

విదూ— మహారాజా! నమస్కారము. వందనము. ప్రణామము, దండము, సాష్టాంగము.

భర్తృ— (సింహాసనాసీనుఁడై) విదూషకా! నీనమస్కారము లింత చెలరేగిన విషయము నేనుగ్రహించితిని.

దీర్ఘ— మహారాజా! మొన్నటిదినము పదునొకండు విషయములు విచారించితిమి కదా. వాటిపునర్విచారణ మీదినము జరిగి తీర్మానముల గావింపవలయును.

భర్తృ— అవును లింకవరకెందుల కాపితివి? విక్రమాదిత్యుని యభిప్రాయముపై వాటిపరిష్కరింప వలసినదిగా యనుజ్ఞనొసంగ లేదా? (అవధరించి) విక్రమాదిత్యా! నీవాపనుల నిర్వర్తింప లేదా?

విక్ర— గుణసింధూ! భ్రాతృవర్యా! ఈవిషయమున ప్రధానిని ప్రశ్నించితిని, కాని ఈవిషయముల రాజుగారి సమ్ముఖముననే నిర్ణయము కావలయునని వచించినాడు.

భర్తృ— ప్రధానీ! ఈదినమునుంచి యిట్టిపనుల నాటంకపరచియుంచ నవసరము లేదు. విక్రమాదిత్యుని యభిప్రాయానుసారముగ పనులన్నియు సక్రమముగా నెరవేర్పవలసి దని నిర్ణయించి యున్నాను.

దీర్ఘ— మహాప్రభూ! తమయాజ్ఞానుసారమే నిర్వర్తింతుము.

భర్తృ— ప్రధానీ! నేనొక యరిగంటకన్న రాజసభ యందుండుటకు వీలు లేదు, నిన్నటిరోజున కొన్న తొమ్మిదిలక్షల రెను సత్వరము రాజమందిరమున కంపవలయును.

విదూ— ఆలస్యమేల. రాజకార్యములెల్ల నటుంచి ముందిదేపని చేయవలెను. అవశ్యము. అత్యావశ్యము,

దీర్ఘ— రాజా! మీయాజ్ఞప్రకార మిపుడే పంపుచున్నాను. కాని మహారాజా! సత్యాచార్యశాస్త్రి కేమివస్త్రము లివ్వవలయును?

భర్తృ— అవునవును. అయుక్తప్రసంగ మిట్లు తేలినది?

దీర్ఘ— రాజనీతియందు అసత్య సంభాషణముకూడ జరుపవలసి వచ్చినచో జరుపవచ్చునని సిద్ధాంతీకరించినారు.

భర్తృ— అహా! తెలిసి తెలియనివా డిట్లే వాదించును

శ్లో. అజ్ఞస్సుఖమారాధ్య, స్సుఖతర మారాధ్యతే విశేషజ్ఞః
జ్ఞానలవదుర్విదగ్ధం, బ్రహ్మాపినరం నరంజయతి.

విదూ— ప్రభూ! కొంచెము నేర్చినవానికి అల్పాభిమానముండును కావున, నా డేమాటకైన నొప్పుకొనును,

భర్తృ— కాదుకాదు. కొంచెము జ్ఞానముగలవానికే అభిమానము మెండు. వాడు విశేషముగు జ్ఞానము నొందిన కొ

లదివాని యభిమానము తగ్గును. అహంకారము విచ్చిపోవును. నేనును ముందట్లే యుంటిని.

చ, తెలివియొకింతలేనియెడ దృప్తుడనై కరిభంగి సర్వముం
దెలిసితినంచు గర్వితమతిన్ విహరించితి తొల్లి ఇప్పుడు
జ్వలమతులైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై
తెలియనివాడనై మెలగితిన్ గతమయ్యె నితాంతగర్వముల్.

విదూ— రాజా! తమసభయందు పండితులు జేయు ను హాప్రశంసములు వినునప్పుడు నాశరీరమే నాకు తెలియదు.

భర్తృ— అవును. అట్టి సమయమున గౌరవము నిల్పికొన నీవంటివారికొరకు భగవంతుడొక విచిత్రవస్తువును సృష్టించెను. అదియొక మహాగుప్తవిషయము.

విదూ— అదియేదో నాకు నేర్పినచో మీమేలు జన్మాంతము మరువజాలను.

భర్తృ— వినుము.

గీ. స్వమతము హితంబు మూఢతాచ్ఛాదనంబు;
గాగ నీగతి నిర్మించె కమలభవుడు;
సర్వవిదులగు సుజనుల సభలలోన
మౌన మేవిభూషణము మూఢమానవులకు.

విదూ— మహాప్రభూ! అది మంచివస్తువే కాని నాకును దానికిని సహజజన్మవిరోధము. చుక్కెదురు. మైధునతారం.

ధీర— మంచియాలోచన చేసితివి విదూషకా! ఇక సభ రెండుగంటలైన యుండగలము.

విదూ— సత్యాచారి వస్త్రము విషయమే ప్రశ్నించి దర్శీ! కవీశ్వరునిసంగతి అడుగలేదేమి?

భర్తృ— అవును. ఆవిషయము మరచితిని. ఆకవిత్వంబున కత్యాశ్చర్యమందితిని. ఒకలతకు నవరసముల నిమ్మని నిన్ననే సెలవైనదికద!

దీర్ఘ— అట్టివిద్వాంసుల విషయమై మీరు చెప్పిన తరువాత నేను సందేహింతునా? అప్పుడే యొసంగితిమి.

విదూ— లక్షనిచ్చితివా, ఒకటిరెండు తక్కువయెక్కువ నిచ్చితివా? ఇట్లేనీవు రాజుగారి ద్రవ్యమంతయు పాడుచేయుచున్నావు. కాని నేనింతచేసినను నాకేమియు నివ్వవు.

భర్తృ— మిత్రా! కవీశ్వరుల, పండితుల మనము సన్మానింపకున్న నికసన్మానించువా రెవరు?

కం. సుకృతాత్ములు, రససిద్ధులు
సుకవీంద్రులు, విజయనిధులు, సుమ్ముతదీయా
ధికకీర్తి శరీరంబులు
పరికట జరామరణజన్మ భయరహితంబుల్.

"సుకవితాయద్యస్తి రాజ్యేనకిం?" అనగా "సత్కవితగల్గునెడల రాజ్యంబదేల?" అనిపెద్దలు చెప్పలేదా? అదియుంగాక ధనము సర్వానర్థకారణమయ్యు ఇట్టి మహనీయులవలననే కృతార్థమగుచున్నది. యెట్లనగా:-

కం. దానము, భోగము, నాశము
పూనికతో మూడుగతులు భువి ధనమునకున్
దానము, భోగము నెఱుగని
దీనుని ధనమునకుగతి తృతీయము పొసగున్.

కావున నివ్విధంబున ధనమ్మును సార్థకము చేయుటయే పురుషార్థము.

విదూ— ప్రభూ! విద్వాంసులేమాట చెప్పిన మీరుదాని నవశ్య మంగీకరింతురు. కాని మాబోటివారు చెప్పిన ప్రతిమాటను తిరస్కరింతురు. కారణమేమి? మీ తాతలు మా తాతలు తన్నుకొనిరా? లేక జాతివైషమ్యమా? మరియేమి? మా ప్రారబ్ధము!

భర్తృ— విదూషకా! నీపై యెంతయాదరణము లేక పగవానినట్లు మాటలాడను గాని; నీప్రశ్నలకు తగుసమాధానము చెప్పుచున్నాను. సజ్జనులీప్రకారము ప్రవర్తింతురు:—

శ్లో. దాక్షిణ్యం స్వజనే, దయా పరిజనే, శాఠ్యం సదా దుర్జనే,
ప్రీతిస్సాధుజనే, నయో నృపజనే, విద్వజ్జనేచార్జవం
శౌర్యం శత్రుజనే, క్షమా గురుజనే, కాంతాజనే ధృష్టతా
యే చైవం పురుషాః కళా సుకుశలా స్తేష్వేవ లోకస్థితిః.

బంధుజనులయందు వారియిష్టానుసారముగను, భృత్యులయందు దయగను, దుర్జనులయందు కటువుగను, సజ్జనులయెడ స్నేహముగను. రాజులయెడ నమ్రముగను, విద్వాంసులయెడ సత్ప్రవర్తనగను, పగవారియెడ పరాక్రమముగను, పెద్దలయెడ నోర్పుగను, స్త్రీలయెడ దిట్టతనముగను మెలంగుదురు.

విదూ— ప్రభూ! ఈపలుకు నాకర్థము కాకపోవుటయె వరిలోపము?

భర్తృ— అది భగవంతునిదే లోపము. అన్నిటికి కారణభూతుడా పరమాత్మయే!

శ్లో. సూనుః సచ్చరితః సతీ ప్రియతమా స్వామీ ప్రసాదోన్ముఖః
స్నిగ్ధం మిత్ర మవంచకః పరిజనే, నిక్లేశ లేశం మనః,
ఆకారో రుచిరః, స్థిరశ్చ విభవో, విద్యావదాతం ముఖం,

తుష్టే విష్టప హారిణీష్టు దహారా సంప్రాప్యతే దేహినాం” సచ్చరితుడగు పుత్రుడును, ప్రియలపయగు భార్యయు, కృపాంతఃకరణముగల ప్రభువును, అవంచకుడగు స్నేహితుడును, కపటము లేని సేవకులును, సుదరాత్తియు, స్థిరవిభవమును, విద్య కలిగియుండుటయు, హరిపూజనమును సామాన్యులకు లభింపవు.

సూర— మహారాజా! ఇది లభ్యమగుట కేమి సేయవలయును?

విదూ— ప్రభూ! అదిముందు నాకే వచింపుము.

భర్తృ— పరధన పరదారాపహరణ బుద్ధిలేక, యథాశక్తి శుభదానము గావించుచు, భూతదయగలిగి, న్యాయమార్గము తప్పక నీచసేవకు బాల్పడక, కష్టకాలమునను ధైర్యము విడక మనసు దృఢము చేసి యెవడు శివుని ధ్యానించునో యట్టివానికి పై విభవములు సంప్రాప్తములు కాగలవు.

విదూ— నీచునివద్ద సేవ జేయకూడదంటి వేల?

భర్తృ— వినుము,

గీ. కుసుమ గుచ్ఛంబునకుబోలె పొసగుశౌర్య
మానవంతున కిపిరెండు మహితగతులు
సకలజన మస్తక ప్రదేశములనైన
వనమునందైన జీర్ణ భావంబు గనుట.

దీర్ఘ— భళిభళీ! పురుషుని శౌర్య పరాక్రమమిట్లే యుండవలయు.

విదూ— వయోబలముకూడ కావలెను. బుద్ధిబలమునకది తోడ్పడనిచో నావలె స్తోత్రపాఠకు లగుదురు.

భర్తృ— అంత వయసుతో పనియేమున్నది?

క. విదళింప నడరు సింగపు
గొదమయు మదమలిన గండకుంజరములపై
నదిబలశాలికి నిజము
గద! తేజోనిధికి వయసు కారణమగునే?

విదూ— మహారాజా! బాగుబాగు. కాని మీరిందాక నుడివిన మూడువిషయములందును అనగా దానభోగనాశములందు మొదటి రెండు ప్రధాని సేనాధిపతులయెడ కనబడుట లేదు; కాని బ్రతికి బాగున్న మూడవది చూడగలము కాబోలు!

భర్తృ— ప్రధానీ, సేనాధిపా! ద్రవ్యమును కూడబెట్టు తలంపు మానుడు.

గీ. ఆజ్ఞయును కీర్తియును భూసురావనంబు
దానమును భోగ మితెరి సంత్రాణనములు
షడ్గుణంబులు గలుగవే జనులయందు
వారు జన్మించి ఫలమేమి? వసుధపైని.

అని చెప్పియున్నది కావున సత్కర్మాచరణ మతులగుకొండి.

దీర్ఘ— మహాప్రభూ! తామాగ్రహింపనియెడ నామందబుద్ధికి తోచినయొక విషయ మెరిగింతును. తాము విద్వాంసుల యాచకుల పరితృప్తికై ధనము తృణప్రాయముగ వెచ్చించుచున్నారు. మంచిదే కాని దానమునకు పరిమాణమును మితియు నుండవలయు నని నాయభిప్రాయము. అట్లు కానిచో బొక్కసంబున రొక్కంబు తక్కువపడదా? అపుడేమి చేయగలము?

భర్తృ— సుమంత్రీ! అట్లు చేయుటచే యిహధనము నశించిన తరుగవచ్చును గాక పరధనంబగు కీర్తిధనము కొరవడునా

విదూ— రాజుగారు రాజ్యముపై నెంతనిర్లక్ష్యముగ నున్న నంత తేజోవంతముగ నున్నది. ఇది కడుంగడు విచిత్రము!

భర్తృ— (ఊరకుండును.)

విదూ— మహాప్రభూ! మావంటివారికి కల్పవృక్షములై మమ్ము వంశపారంపరిగ బోషించుచున్న మీయుదారము నేమని కొనియాడగలను? మీఋణము మేమెన్నిజన్మములు మిమ్ముసేవించిన తీరగలదు?

భర్తృ— మిత్రా! భగవత్సంకల్పము కాని మనప్రజ్ఞలేమి పనికివచ్చును? నీవంటి మిత్రుడు నాకిక లభించునా?

శ్లో. యఃప్రీణయేత్సుచరితైః పితరంసపుత్రో
యద్భర్తురేవ హితమిచ్ఛతి తత్కళత్రం
తన్మిత్రమాపది సుఖేచ సమక్రియంయత్
ఏతత్త్రయంజగతి పుణ్యకృతో లభంతే.

విదూ— మహారాజా! మిత్రుల విషయమున నాకు చెప్పకూడదు. మిత్రులు ధనమున్నంతవరకేకాని తర్వాత పిలిచినను పలుకరు..

భర్తృ— మిత్రా! నీనామిత్రధర్మ మిట్టిదేనా?

విదూ— (చెంపలు వైచుకొని) మహాప్రభూ! గుప్తార్థ గుంభనములగు నాపలుకులు వెంటనే మీరు గ్రహింతురు. మీవిషయమా అట్లు?

భర్తృ— మిత్రా! వినుము. మిత్రుడిట్లుండును:—

గీ. అఘమువలన మరల్చు, హితార్థకలితుఁ
జేయు, గోప్యంబుదాచు, పోషించుగుణము,
విడువడాపన్ను లేవడి వేళనిచ్చు

మిత్రుఁడీ లక్షణంబుల మెలఁగుచుండు.

విదూ — రాజా! బాగుగ వచించితిరి.

భృత్యుఁడు — మహాప్రభూ! ఒక బ్రాహ్మణుఁడు తమదర్శనార్థమై ద్వారమునొద్ద వేచియున్నాఁడు.

భర్తృ — విప్రులు నాభవనమునకు వచ్చుట కభ్యంతరమేమిగలదు? (శాంతిరామ శాస్త్రి మాధవుడు ప్రవేశించును. భర్తృహరి నమస్కరించును)

శాంతి — రాజా! నీకు మంగళమగు గాక!

క౦. జయసర్వధరణిభర్తా!
జయయుజ్జయినీపురీశ! జయరవికులజా!
జయధర్మవత్సలా! జయ
జయ భర్తృహరిప్రభూ! విజయరవితేజా!
(ఆశీర్వదించును.)

భర్తృ — మహాత్మా! తమరాకవలన మా రాజసభ పవిత్రమయ్యె! తమరాకవలని కారణం బెఱింగించి కృతార్థునిజేయ వేఁడుచున్నాను.

శాంతి — ఉజ్జయినీపతీ! భర్తృహరిప్రభూ! నావృత్తాంతము బహుదీర్ఘమైనది. అది యప్రస్తుతమని నాయభిప్రాయము. రాజా! మహాత్ముఁడగు నొకానొక పురుషునిచే నాకొసగబడి మహాప్రభావమున తేజరిల్లు నొకఫలమును తమకు సమర్పించి కృతకృత్యుఁడను కాఁగోరి యిటకరుదెంచితిని. స్త్రీపురుషాదులెవరేని యాఫలముం భుజించిన జరామరణాది బాధారహితులై యనేక సౌఖ్యంబులం బడయఁగలుగుదురు. ధర్మప్రభువులరగు తా మీఫలముం గ్రహించి యాచంద్రార్కము నాయురైశ్వర్యప్రభుత్వము

చే ప్రజలకమందానందము గలిగింపఁ జూడఁగలరని కోరుచున్నాను. నాబోటి దరిద్రుఁ డీఫలమాదినిన దుర్భర దారిద్ర్యపీడితుడై సార్వకాలము కష్టములఁ బాలు గావలసి వచ్చునుగదా! కావున మీరు దీనిం గ్రహించి నన్ను సఫలీకృత మనోరథుని గావింతురుగాక!

భర్త్రి— (ఆశ్చర్యముతో) పరమపూజ్యా! విప్రోత్తమా! ఆఫలం బెటున్నది?

శాంతి— మహాప్రభూ! ఇదే గైకొనుము. (అని ఫలము నిచ్చును.)

భర్త్రి— (ఫలముం గైకొనును.)

మాధ— నాన్నా! నేనాగిద్దెమీద కూతుంటానే.

శాంతి— ఛీ! నోరుమూయుము. నేనెంత చెప్పినను వినక వచ్చినాడు.)

దీర్ఘ— విప్రోత్తమా! పిల్లవాడేమేమో పలుకుచున్నాడు.

శాంతి— నాయనా! బాలుఁడు అజ్ఞానుఁడు. వానికేమియు తెలియదు. ఏమియునుట లేదు.

భర్త్రి— సుమంత్రీ! విప్రోత్తము లేమనుచున్నారు? ఈ ఫలమెంత చమత్కారముగ నున్నదో చూడుము.

దీర్ఘ— ప్రభూ! ఈబాలుఁడు సింహాసన మధివసించునట!

విదూ— ఓహో! మంచిపన్నాగమే? ఈ బాలునిపేరేమి?

శాంతి— మాధవుఁడు.

విదూ— వీనిపేరునుబట్టి వీనిది సింహరాసి. కాబట్టి అచట కూర్చుండుటకు వీలు లేదు.

శాంతి— అయ్యో! ఏమి చేతును. ఇట్టి పంతతివలన అవమానము కలుగుటకుగాని వేరు లేదు.

మాధ— నాన్నా! ఆకిరీటం నేను పెట్టుకుంటా. నాకిప్పిత్తవే.

శాంతి— (పిల్లవాని నాపుచు) ఊరకుండుము. అట్లన రాదు.

భర్తృ— ప్రధానీ! ఈవిప్రోత్తమునకు లక్షబంగారముము బహూకృతి నిమ్ము. ఈబాలుడేదైన కోరినచో దానినిచ్చి పరితృప్తి గావింపుము.

శాంతి— రాజా! నీకు కళ్యాణమగుగాక! అనంతకోటి వర్షములు ధర్మప్రజాపాలన మగుగాక!

(దర్బార్, శాంతి రామశాస్త్రి, మాధవుడు నిష్క్రమింతురు.)

(మరల ప్రవేశింతురు.)

మాధ— (సేనాధిపతి కుర్చీజూచి) నాన్నా! ఆకుర్చీ నాకావల్లి. ఇప్పిత్తవ్. ఊఊ.

శాంతి— పట్టి మూర్ఖుడవు. కుర్చీయేమి చేయుదువు.

భర్తృ— మహాత్మా! బాలుడేమనుచున్నాడు?

శాంతి— రాజా! వీసజ్ఞానుడగు బాలుడు, ఏమేమో అనుచున్నాడు, ఆకుర్చీ కావలెనట!

భర్తృ— మంచిది, సేనాధిపా ఆకుర్చీనిమ్ము.

శాంతి— మహాప్రభూ! కుర్చీ అవసరము లేదు. తామిచ్చిన ధనములో చేయించుకొనవచ్చును. వాడజ్ఞానుడై పలుకుచున్నాడు.

భర్తృ— ఆకుర్చీమీరు తీసుకొనిపోండి. మేమింకొకటి

తెప్పించుకొందుము. ఆబాలునికొఱకు నేలదోసి పుచ్చవలెనా? (శాంతిరామశాస్త్రి మాధవుడు, నిష్క్రమింతురు.)

శాంతి— మహారాజా! సెలవు గైకొందును. (సేనాధిపతి కొరకింకొక కుర్చీ తెప్పింతురు.)

భర్తృ— మహాత్మా కృపయుంచగలరు (దర్శనుజూచి) దర్శనీ నేనిక వెళ్ళుచున్నాను. ఈదినమునుంచి రాజ్యకార్యము లన్నియు యథాప్రకారము నాతమ్ముడు విక్రమాదిత్యుని అభిప్రాయానుసారము నెఱవేర్పవలెను.

విదూ— వారి దీవానసేవ తీరికయైనకదా యిటకువచ్చుట!

దీర్ఘ— మహాప్రభూ! తమసోదరులును ధర్మచింతనైక దీక్షాపరులు.

భర్తృ— విక్రమాదిత్యా, సోదరా! నీవు నేటినుండి సకలరాజ్యభారము నీదిగవహించి నాయభీష్టము నెరవేర్పుదువు గాత యని కోరుచున్నాను. నీజ్ఞానవిశేషము నాకమందానందము గొలుపుచున్నది. దీనుల రక్షింపుము. ఏయోపకారమెంత నీవుసలిపిన నాకంతయానందము. ధర్మచింతనపరుడవై రాజ్యమేలుము.

దీర్ఘ— సార్వభౌమ చక్రవర్తి విక్రమాదిత్యుని ముఖవిలాసము మహారాజ్యాధిపత్యము వహింపవలసినదియై యున్నది. అదియేలతప్పగలదు?

సూర— రామశాస్త్రిగారొకపర్యాయము విక్రమాదిత్యుడద్భుతశక్తిసామర్థ్యములుగల వాడగునని ఒకటిరెండు పర్యాయములనగా వింటిని.

విక్రమ— ఆహా, భ్రాతృవర్యా! మీసోదరప్రేమ యెంతయు ప్రశంసాపాత్రము. తమ కృపాకటాక్షము నాపైనుండుటకు భగవానుని ప్రార్థింతుగాత!

భర్తృ— నీవింకను అధిక ధీసంపన్నుడవు కావలెనని నాయాశీర్వచనము. ఈదినము నుంచి రాజ్యభారము నీవేవహింపుము. కావున నీకొక ధర్మసంగ్రహ మెరింగించుచున్నాను. వినుము.

గీ. ధరణి ధేనువు బితుకంగ దలచితేని
జనుల బోషింప వలయు వత్సవము మాడ్కి
జనులు పోషింప బడుచుండ జగతి కల్ప
లత తెరంగున సకలఫలంబు లొసగు.

విక్ర— భ్రాతృవర్యా! తమయాజ్ఞ శిరసావహించి యట్లే నిర్వర్తింతును.

విదూ— (మెల్లగా) ఈగోజునుంచి రాజుగారంతఃపురిం బ్రవేశింతురు కాబోలు, దర్శనముకూడ కలుగుట దుర్లభము. పెద్దలు చెప్పినట్లు వినవలెను.

భర్తృ— మరలనేదో మొదలుపెట్టుచున్నావు. విదూషకా! నీతో సంభాషణ ప్రారంభించిన కాలపరిమాణముకూడ తలంపునకు రాదు. నేనిక అంతఃపురి కరుగుదును. (అని లేచును)
(అందరును లేతురు. రాజు నిష్క్రమించును. అందరు కూర్చుందురు.)

దీర్ఘ— రాజుగారు పింగళరాణీ వివశులైరి. రాజుగారు సభయందుండి మాటలాడుచున్నను మనసుమాత్రము మచటనే యుండుచున్నది.

విదూ— చాలు చాలు. మీ ప్రజ్ఞాసాహసములు. రాజుగారున్నంతవరకు ముంగపిల్లులవలె కూర్చుండి మౌనము వహించి యుందురు. రాజుగారు పోగానే రెక్కలువచ్చును. నే నెట్లు రాజుగారితో సంభాషింతునో మీరట్లు పలుకరేల? సేనాధిపతి చూడండి యెట్లుకూర్చున్నాడో కుర్చీపై.

సూర— (కోపముతో లేవబోవును. విదూషకుడు పారిపోవును.)

వీర— (కాగితములు తెచ్చియిచ్చును.)

విక్రి— (చదువుకొని) దీర్ఘదర్శీ. తీర్మానములను వినుము.

౧ వంగుల సంరక్షణార్థ మొకలక్ష రూపాయలు సెలవుచేయబడినవి.

౨ జాగీర్దారు ధనమదాంధుడై బ్రాహ్మణబాలుని కొట్టినవిషయమున అయిదు వత్సరముల కఠినశిక్ష జాగీర్దారుకు విధింపనైనది. ఆబ్రాహ్మణు వర్తకుని భావమరదిని నిష్కారణముగ కొట్టినందులకు మూడువందలు అపరాధము విధింపనైనది.

౩ మహాకాళేశ్వరాలయమునకగు ఖర్చులు యావత్తు ఖజానానుంచి యిచ్చుట కంగీకరింప బడినది.

౪ పోకిరీలు అల్లరిచేసిన విషయమున నిర్ధారితులగు పదిహేనుగురిని ద్వీపాంతర మంపుటకు నిర్ణయింప నయినది. తతిమ్మా వారికి పదేసి వత్సరములు కఠినశిక్ష విధింప నైనది.

౫ మనపట్టణమందలి సత్రమునకైన ఖర్చులు సెలవు కాబడినవి.

౬ కన్యకా పాఠశాల, కావ్యపాఠశాల, రాజకుమారికా కళాశాలల ఖర్చులు లెక్కల ప్రకారము మంజూరీ చేయనైనవి.

౭ వైద్యశాలలు మన రాజ్యమున అయిదువందలే కలవు. ఇంకను రెండువందల యేబది అభివృద్ధి చేయబడినవి. నాటివిషము జాగరూకుడవుకమ్మ, బీదలకు ధర్మవైద్యశాలలందు ధారాళముగా పనులు జరిగించుటకు తగిన యేర్పాటుల చేయనలయును.

౮ తతిమ్మాత్రయిదు నేరములును రేపువిచారణపై నిర్ణయింపవలసి యున్నవి.

దీర్ఘ— ప్రభూ! తమ ఆజ్ఞప్రకార మట్లే చేయుదము.

విక్రి— ఇంకనేమైన రాజకీయ వ్యవహారము లున్నచో తెల్పుము.

దీర్ఘ— ఒక కాగితముపై రాజముద్ర వేయవలసి యున్నది.

విక్రి— అదెందులకు?

దీర్ఘ— మానసామంత రాజగు జస్వంతసింగు దేశమున అనావృష్టియై పంటలు పండమిచే కప్పమీ వత్సరమే కట్టజాలననియు, మరుసటి వత్సరము ఇవ్వగలననియు ప్రార్థనాపత్రి పంపుకొనెను. అట్లే చేయగలందులకు ఆజ్ఞాపత్రి పంపవలసి యున్నది. అది వ్రాసియుంచితిని. ఇదిగో. (అని ఇచ్చును.)

విక్రి— (ముద్రవేయును.) దర్దర్శీ, ఇటు వినుము.

దీర్ఘ— ఆజ్ఞ.

విక్రి— అశ్వపాలుడు తననియామిత కృత్యముల సక్రమముగ నెరవేర్పనటుల తెలియవచ్చుచున్నది. సక్రమముగ అశ్వశాలవద్ద యుండుట లేదని తెలిసినది. అతడు క్రిందివారిని బహు బాధించుచున్నాడట. రాజుగారు వానిజీతమున నికము జేయనని

తెల్పిరట. నా యభిప్రాయ మిట్లుండెను! వానిని అంతర్యముగ పరీక్షించి పరివర్తనమున కుశలుడైనచో వేతనము అభివృద్ధి చేయవచ్చును. కావున కట్టుదిట్టములు చేసి యెప్పటి సమాచారమప్పుడు నాకెరింగింప వలయును. నేనంతఃపురమునకు రాజుగారి వద్దకు వెళ్ళుచున్నాను.

దీర్ఘ— మంచిది. అందరము వెళ్ళుదము. (అందరు నిష్క్రమింతురు.)

ద్వితీయ ప్రవేశము సంపూర్ణము.

తృతీయ ప్రవేశము.

స్థలము, అశ్వశాల, అశ్వపాలుడు, మాలవాడు ప్రవేశింతురు.

అశ్వ— (తనలో) ఇయ్యాల ఇంకదక్కన దాసీది వచ్చింది లేదు. బస్. అప్పటికి కలిసినప్డు మాటచేస్తామ్. దేఖుంగ తడాఖా.

మాల— దొరా! యియ్యాల గుర్రానికి చెనగలు దానా యెయ్యలేదయ్య.

అశ్వ— అరే! బద్మాష్! యిధరావ్.

మాల— యేమంటున్నారు దొరా! (అని దగ్గరకు వచ్చును.)

అశ్వ— (కొరడాతో బాదుచు,) చెనగల్ పెట్టలేద్. తప్పునీది వుండది నాదిక్కుంటది?

(విదూషకుడు ప్రక్కనుండి)

విదూ— ఒరే మాలవాడా! దెబ్బలుతింటూ అక్కడే

వ్రస్నా వేమిరా? (తనలో) నీచునితో మన కేమిమాటలు కాని ఈ అశ్వపాలు డింత వెనుకముందు చూడకుండా కొట్టుచున్నాడు. వీడిమనసులో యేమనుకుంటున్నాడో?

మాల— అయ్యొయ్యో, దెబ్బ లిస్తే నోరుమూసుకుండాలి. అంతేకాని పైన సెప్పకోటాన్కి యిసేదొర లుండాల్దయ్యా! యిక్కడిక్కి యీడి సేతికింద వ దేసుమంది కాసావాండ్లుపొయ్యారు. నేను పద్దెనిదోణ్ణి.

అశ్వ— అరే భంచోత్! క్యాగడ్‌బిడ్ కర్తేతుం, నోరు మూసాకి సికీ పోతావ్ లేద్?

మాల— యేందయ్యా! ఊరుక్కున్నకొద్దీ సింగంలా వాగడం అవుతోంది. నువ్వు పొద్దంతా సోకు చేసుకొని లింగులిట్కు తిర్గటం. మేము అటోప శాకిరీ చెయ్యటం. పైనతప్పు సెయ్యందె కొరడాలతో బాదటం పైనదణాయించటం యిద్దంతా యిక్క రమ్మంది తియ్యక దొరోరుతో సెప్పుకుంటాం, నీతో మేము యే గేటులు లేకుండ జేదొరో!

అశ్వ— పో బద్మాష్. తుమారా యిక్కర్ మాదిత్ మాకి యేంచేస్తాడ్. నీకియే చేస్తావ్? అడికోసం మంగు గ యాహ్యార్ చేస్తూఉండాం. చాలారోజుల్ అదు వాడ రహ్తాని. దేఖో మై తడాఖా.

మాల— (తనలో) ఈను యింత పొగరుకూతలు కుయ్యటాన్కి యిమ్మసు యేందో?

అశ్వ— యేం. యింకా నీకిసల్పి వుండావ్. నాకీపిదాని వస్తుంది. పోతావ్ పోవ్వా, బల్కే యింకా ఒక్టి రెండు ధవ్వా తింటావ్. మై బోల్తాహుం. దేఖో.

విదూ— ఒరే మాలవాడా! నీవిక పో. లేకపోతే మ ళ్ళీ తన్నులు తగులై.

అశ్వ— కోణ హైరేతుం. నఖరా కత్తే. (అని విదూషకుని కొట్టబోగా పారిపోవును.)

మాల— (పోవును.)

అశ్వ— (ప్రక్క మీదపడ కొని) ఇక మంచిగ నిద్రపోతాన. పింగళ దాసీకి పంపినా దాని తాతకీ పంపినా లేదం.

(అని నిద్రపోవును.)

(ప్రక్కనుంచి మధురవంతి ప్రవేశించును.)

మధు— ఆహా! పింగళకెంత దుర్బుద్ధి పుట్టినది. చక్రవర్తియు మహావిద్వాంసుడును రసికాగ్రగణ్యుడును, పురుషసింహుడునునగు భర్తృహరి మహారాజుతో కపటప్రవర్తన నటించుచు నీచమ్లేచ్ఛుడును తుచ్ఛుడునగు అశ్వపాలునితో చెలిమి సేయుచున్నది కదా. హా విధీ! నీ వ్రాత యలంఘ్యము గదా! ఆలోచింపనిది యంతయు భర్తృహరి చక్రవర్తియొక్క లోపమే యని నాకు బోధకట్టుచున్నయది. (యాలోచించి) భార్య చేయుచున్న దుర్మార్గ ప్రవర్తనముల గ్రహింపని మోహాంధకారమునబడి తన్నుకొను భర్తృహరిదికాక యీలోపము మఱి యెవరిదగును? యిదివరలో రామశాస్త్రి పరబ్రహ్మశాస్త్రిగార్లను యనుదినము రావించి నీతిధర్మ ప్రసంగముల కథలవినుచుండెడిది. ఈ దుర్మార్గుని మరిగినది మొదలు ఆ ధ్యాసయే లేదు సరికదా. తెల్లవారి లేచినదే మొదలు తననుతా నలంకరించుకొనుట తిండిపోతగు నీదుర్మార్గుని సంతసింప జేయుటకై యిన్నిన్ని ఫలహారములు కాదు. యింతంత శ్రమ కాదు. పాపము నవస్థ వర్ణింప

జాలము. మరల తనపతిమోఁదిల పతివ్రతాత్వము ప్రదర్శిం
చుట యెందులకో? పయోముఖ విషకుంభములను గోముఖ
వ్యాఘ్రములన వీరలే కదా. మన్మథా! నీవెంత దుర్మార్గుఁడవు!
స్త్రీప్రవర్తనలు కడుంగడు నాశ్చర్యకరములు గదా!

ఉ. చంద్రుని మేనయల్లుఁడ! యనపాయ్యనిగూర్చితి నశ్వపాలుఁడన్
   ఇంద్రసమానుఁడైన వసుధేశుని గూర్చితి పింగళాఖ్యనున్
   చంద్రసమాన సన్ముఖుల సత్కులకన్యల మూఁడునందఁటన్
   తీంద్రతఁబాపి పింగళని జన్ మురిపించితి రాజచంద్రునిన్.

నిన్నే మనంబున. యిదినీ నైజమే కాబోలును. కాని భర్తృహా
రి తానప్పుడప్పుడు.—

కం. ప్రేమావేశ భరంబున
   భామాజను లాచరించు పనిమరలింపన్
   తామర విరితో బొడఁబడ
   యామేటికైన యలవియగునె తలంపన్.

అని పలుకుచుందురు. దీనిభావమును వారు గ్రహించపనిదే యిట్లి
నుట కనఁబారె మందునా? కాని లిఖిత మవిలంఘ్యము కదా
యెంత తెలిసినను దానిని తప్పించుకొనన నెవరికి శక్యము? యెద్ది
యెట్లున్నను మహారాజునకు పింగళిపై యవిశ్వాసము కలుగుట
లేదు. ఇదిచాల యాశ్చర్యకరము, పోనిమ్ము. నాకీగొడవంత
యు యెందులకు? త్వరగా మానినితీసుకొని పోకున్న పింగళితో
బ్రతుకుట కష్టము. (అశ్వపాలుని వద్ద కరుగును.)

మధు— [అశ్వపాలుని కాలితోఁ గొట్టి లేపుచు] అశ్వ
పాలా నిద్రబోవు చున్నావా?

అశ్వ— (కోపముతో) కోన్ హై తు.

మధు— నేను పింగళాదేవి దాసిని.

అశ్వ— నీకి యాడ్కి కొందుక్ వచ్చావ్.

మధు— మీకు తెలిసియే యుండియు మరల యీడుకు లెందులకు? మాదొరసాని మిమ్ము తోడితే బంపినది.

అశ్వ— హాల్ హాల్. యేకండీ దోస్తీసే నాది తలపోతాది ఉండ నాకితో స్తది. నేను రాఙ్ఘా.

మధు— అశ్వపాలా! యేమనుచున్నారు? మిమ్ము చూడనిది యొక గడియయేని నిలువలేక మాదొరసానిగారు మీకడ కంపియున్నారు.

అశ్వ— నాకియెప్డు దీనిసామ్నే ఉండేతాన్కి నాకితీర్తాది. నాకీ ఫుర్సత్ నై. నాకిదీస ఒక్క దానిమీదే కూకుండా? నాకి పింగ్లతాలల్ వంటిది భోత్ మంది ఉన్నార్. నాకి ఆడిక్కి వచ్చినప్పు కొరడా లేక్ యేక్ డజన్ బజాయించవాల ఉంది. ఉస్కూకుచ్ భీ భయం నై.

మధు— అశ్వపాలా! మీకు వేలకొలది స్నేహితురాండ్రు కలరు. గాని పింగళకు మీరొకరే ప్రియులు కదా?

అశ్వ— నాకి ఆజ్ సే పింగ్లయింట్కి వస్తేతాన్కి దిల్ ఖుషీనై. అదే యీడ్కివస్తే నాకి నప్పుకుంటాం. నైతో మైరాం జావ్.

మధు— ఇట్లు విరుద్ధములు పలుకుట తగదు. రాణిగారు తమకొరకు ఉత్తమ భోజనముల సిద్ధము జేయించి యుంచియున్నారు.

అశ్వ— (సంతోషముతో) వహవ్వా! క్యాక్యా చేసి ఉండది. జరాబోలో.

మధు— ముప్పదిరెండు విధములగు ఫలాహారము మీకొఱకు జేయించినది. అంచుగల కనిష్ట భోజనము లన్నియు రాజుగారికి పెట్టి యుత్తమ భోజనములు తమకొఱకుంచినది.

అశ్వ— కనిష్ట భోజన్ క్యాహై. కనిష్టభోజన్ రాజుగార్కు మొదుగ్గ తిన్పించి ఉండడి. నాకియెందుకు ఉంచలేద్. జోకనిష్టభోజన్ నాకియెప్పు తినిఉండాది లేను. ఆజ్ జో కనిష్ట భోజన్ నాకితిన్పిస్తే నాకివస్తాం. నైతో రాం. క్యా?

మధు— (నవ్వుచు) కనిష్టభోజన మనగా వేరు లేదు. కనిష్టంఅనగా హల్కా.

(లోనలో) ఛీ! యీమూర్ఖునికి కనిష్టశబ్దమునకు అర్థమే తెలియదుగద, రాణి వీనిస్నేహముచే తుచ్ఛురాలైనది కదా! విధినీవ్రాత యవిలంఘనీయము కదా!

అశ్వ— క్యాబాత్ కర్తే నాకీకుఛ్ బీ తెల్యటంలేదు వుంజాని.

మధు— యేమియులేదు. రాణి మీరూపమునకై మోహించినదికాని మీతెలివి తేటలజూచి మేడిపండని గ్రహించలేదు. మీకుబొత్తిగా మాభాషాజ్ఞానము లేనట్లున్నదే?

అశ్వ— నాకీ యేమి తెల్వాదు. ఓసాబ్ నాకియెందుకు పెళ్ళాం బిడ్డల్.

మధు— ఇక త్వరగా నడువండి. లేనిచో భోజనములు చల్లబడిపోవును.

అశ్వ— ఫలార్ గరమ్ గరమ్ నైతో నాదికొరడా ఉంది. పింగ్ల యీపుడుంది దేఖోతడాఖా.

మధు— మంచిది త్వరగా నడవండి,

అశ్వ— నీకేపో. నాకి వస్తాది.
(దాసిముందు నిష్క్రమించును తదుపరి అశ్వపాలుడుపోవును.)

తృతీయ ప్రవేశము సంపూర్ణము.

చతుర్థ ప్రవేశము.

స్థలము విచారభవనము— భర్తృహరి యేకాంతముగ:—

భర్తృ— (అమరఫలము చేతగొని) ఈచమత్కార ఫలమెంతసౌందర్యముగ నున్నది. దీనియందెంత మహాత్మ్యమైన నుండి యుండును. దీనియాకృతియే అత్యాశ్చర్యముగ నున్నది. వేనవేల తీరుతీయములగు వన్యఫలములఁ జూచియుంటిని కాని యింత మనోహరఫలము గాంచినది లేదు. ఈఫల మెవ్వగు తిన వలయును? ఇది నాకు గోచరించుట లేదు. ఈఫలమును నేను భక్షించి జరామరణాది బాధారహితుడనై నాజీవయాత్రను ఆచంద్రార్కము నాప్రాణప్రియ పింగళ, ఒకక్షణమైన చూడనిది యుండజాలని నాప్రాణప్రియ పింగళ మరణము హాయెంతమాట చూచుచు మరణానంతరమున, అయ్యో వియోగ, దుర్భరవియోగ బాధతో, ఒకగడియయా, ఒకదినమా, వత్సరమా, ఆచంద్రార్కము, జగమునుండువరకు వియోగానల జ్వాలాకీలముల తప్తుడనై యుండవలెనా? యుండగలనా? దానినిచూడని గడియయే యొకయుగముగ కష్టముగ దుర్భరముగ గడచునే? ఏమిచేయవలెను? నాజీవితమప్పుడు నిర్భాగ్యముకదా? నాతనువప్పుడు నిర్జీవముకదా? నాగతి నిరాధారముకదా? సుఖపడినవానికి

కష్ట మొకక్షణమైన యుగముగ నుండును. బ్రతికిన, కొలది దినములైన సుఖముగ బ్రతుక వలెను. కష్టభాజనమైన బ్రతుకు వేలసంవత్సరములైన మరింత సంకట మగునుగాని వేరుకలదా ఈ ఫలము నేను తిని పింగళ వియోగ బాధానుభవ తప్త హృదయుడనై చిరకాలము దుఃఖభాజనమైన బ్రతుకు బ్రతుకుట కన్న ఈఫలము పింగళకే యొసంగుటయే మంచిగ తోచుచున్నది. అట్లయినచో తనసౌందర్య విభ్రమముచే లక్ష్మీస్వరూపవలె రతీరూపరత్నము భాతి పృథివియందు జీవించియుండును. నేను మరణించిన పిదప నరిదానివిధి యేమి కానున్నదో నేను చూడబోవుదునా? కాని దానివియోగముమాత్ర మనుభవింపజాలను? కావున నాస్నవిధముల విచారించినను పింగళకే ఈఫల మొసంగుట నాసౌఖ్యమునకు నాయానందమునకు నాప్రాణయు సుఖసాధమునకు క్రమమై సోపానపంక్తియని తోచుచున్నది. ఈ ఫలము పింగళకే యొసంగుదు గాక!

మ. ఇలనెవ్వారెపుడేన్ విచిత్రఫలమున్ వీక్షించియున్నారె యీ
ఫలసౌందర్యము దీనిలోని మహిమా ప్రాగల్భ్యముం దెల్పెదన్;
చెలియై; ప్రాణసమానయై సుఖదయై శ్రీమించు నారాణిపిం
గళకీసత్ఫల మిచ్చిస్వర్గ సుఖమున్ గైకోలు గావించెదన్.

(అనుచు అంతఃపురి కేగును)

చతుర్థ ప్రవేశము సంపూర్ణము.

పంచమ ప్రవేశము.

స్థలము- పింగళ రాజమహాలు—ప్రవేశము పింగళ ఏకాంతముగ)

పింగ— ఆహా! ఈదిన మింతవరకును అశ్వపాలుడు రా

డాయెగదా! దాసియట కరిగి నాతో వాగినట్లే వానితో గూ
డదాసి చాదస్తపునీతి బోధ ప్రారంభించి యుండవచ్చును.
అదియూరకొను ఘటము కాదు. అశ్వపాలునితో ఈవిరుద్ధవిష
యముల బన్నిత్తిపల్కవలదని దాసితో ఖండితోత్తరముగ నేడు
చెప్పగలను. పురుషుని మనసెరిగి వానియభీష్ట మెయ్యదియో
అదితీర్చిన వాని కానందము కలుగును. రాత్రిగాని పగలుకా
ని వర్షమైనను పిడుగులు పడినను వానినిగలసి భాషింపని దినము
దుర్దినముగ తోచును. వాడు రావలెననిచో వీపుమీదనైన కూ
ర్చుండబెట్టుకొని రావలసినదే. నిన్న తెరగదియందలి దీపము
పగిలినట్లు చెప్పగా వెంటనే నేనేమియు బ్రత్యుత్తరం మీయనై
తిని. అందులకే యలిగెనేమో? గ్రామమునచీకటిగానుండును. కం
డుకొనుటకు సరియైన వస్త్రములు లేవు, కష్టముగా నున్నదనెను.
అతడా మాటలన నానిజశరీరము కటికరాళ్ళు గ్రుచ్చుకొన్నట్ల
య్యెను. రాజుగారునాకు కొనియిచ్చిన తొమ్మిది లక్షలవిలువగ
ల చీర నాతనికి పరచుకొన పరుపుగ నైయిత్తును. దీపము విష
యము ప్రయత్నము చేసియే యుంచితికదా! అబ్బా! ఇంకరాలే
దు యెట్లు సైపగలను? వానితో నేననుభవించు సౌఖ్యమున
నహర్నిశమైనవాని కుపకారము చేయవలదా?

(మధురవాణి ప్రవేశించును.)

మధు— దొరసానీ! ఇదేమి అశ్వపాలుడు వచ్చియు
న్నాడు

పింగ— దాసీ! నీవు పోవునప్పటి కేమిచేయుచున్నాడు?
ఏమైన యనెనా?

మధు—. దొరసానిగారూ! వీనికి మదమధికముగా యె

క్కునది. ఉత్తము కనిష్టభోజనముల వ్యత్యాస్తము తెలియని తన మూర్ఖతతో ఆకనిష్టభోజనములే నాకు పెట్టవలయునని పంకుపట్టి కారులాడెను. ఇట్టిమూర్ఖుని పరమమూర్ఖుని స్నేహమువలన నేమి సౌఖ్యము ననుభవించుచున్నారో ఈరసికత్వము నీవేగ్రహింప గలిగితివి తప్ప నాకు గోచరముగుట లేదు.

పింగ— నాకంగయు తెలుసును. కాని తెలివితేటలతో మనకేమి పని?

(అశ్వపాలుడు ప్రవేశించును)

అశ్వ— (పింగళవద్ద కూర్చుండి మెడపై చెయి వేసి) క్యా ప్యారీ! కైసా హై శరీరం.

పింగ— బాగుగనే యున్నది. ఈరోజున మీరింత ఆలస్యమేల చేసితిరి?

అశ్వ— నాకి తోన్నిగంటల్ బజేతక్ షూపి షూపి దాషీకి రాకపోతే ఫిర్ పక్క యేష్కని పండిఉన్నాం తోఫిర్ ఘుంతలోకి దాషిఆకర్ నాకి లేపింది.

పింగ— భోజనముల విషయమై దాసీమీతో యేమి చెప్పినది? మీకు కోపమెందులకు కలిగెను?

అశ్వ— కనష్ట కనష్టభోజకర్ దానికి యేమోమాటచేసే ఉసూకు అడదు! నాకి తెల్వ లేద్. ఓత్రాడిదంసే ముఝ్కు పని యేంఉండది. నాకెనికితప్ప కుచ్ బీ తెల్వదు.

(అని ముద్దులాడును.)

పింగ— మీకు అన్ని విద్యలు వచ్చును. కాని దాసీతో మొగతాళికి అని యుందురు.

అశ్వ— (సంతోషముతో) హాసచ్ హై. నాకి తెల్లి ఉం

డి భీమొగతాలి షెప్పాం. నీకి ఖుషీహైంతో మూకి యేక్ గానా బీ షెప్తాం సునో.

పింగ— అవును చెప్పండి. కాని మెల్లగా.

అశ్వ— ఇను (చెవిమీద చెయ్యిపెట్టి) నాకీప్యారీఉండది. వహావ్వా! నీకీపికుడు ఉండది భాయ్.) నాకీ నీకి పానం యేకీ!

పింగ— అశ్వపాలా! మగచితివి, అట్లు కాదు. నేనుప్రియురాలిని. నీవుప్రియుడవు.

అశ్వ— నాదిజరా గల్తీఉండది. నైనై. నాకినీ కాడ్కె వస్తావెండా. ఇస్కేలియే నాకి ప్యారీ హువా. నీకినా కాడ్కె వస్తైనీకి ప్యారీహోతా.

మధు— నిజము దొరసానీ! అశ్వపాలుడే ప్రియురాలు. నీవేప్రియుడవు. అతడు నిజమే పలుకుచున్నాడు. పాలసాంతము పాడనిమ్ము. అర్థమగునట్లు బోధపడగలదు.

అశ్వ— అర్ధంగిర్దం కుచ్ మాలుంనై. పింగల్. ఈపూదువత్తి హమ్‌సఖుషీ ఖరాబ్ చేస్తాది. మన ఖుషీ సమ్యం మేదీన్కె హీడ హెందుకీ హాంచుతా.

పింగ— ఫర్వాలేదు. అది గొప్పత్తది గాదు, మీరు చెప్పినట్లే పొమ్మందును. కాని కొంచెము దానితో పనియున్నది. మీపాట పూర్తి కానివ్వండి.

అశ్వ— అచ్ఛా; (చెవిచెంత చెయ్యిజేర్చి) నాకీప్యారీ ఉండది భాయి, నీకిపికుడు ఉండదివహావా. (నాకీనీకీ పానం యేకీ. నీకియిడిపి నిమిశంబస్తే నై.)

మధు— హాహాహా! దొరసానిగారు మీ అశ్వపాలుడు చెవిచెంత చెయిజేర్చి యెంతశృంగార రసభరితమైన జావళీ అను

ధారగా చెప్పినాను? “ సర్వపర్వం రసోదయం ” అని చరణ చరణమునకు మాధురి యుట్టిపడుచున్నది. వహ్వా.

అశ్వ— యేదాసిఫీర్ క్యా షెప్తాది. పింగల్! నాకీగుస్సావస్తాది. దేఖో.

పింగ— దాసీ! నీవు మాటాడక కూర్చుండుము.

అశ్వ— ఆజ్ తంబాక్ భుజనం సోబ్ తయ్యార్ హై. ఉందది లేద్?

పింగ— అంతయు సిద్ధమై యున్నది. తెప్పింతునా?

అశ్వ— హా.

పింగ— దాసీ! భోజనపదార్థము లన్నియు తెమ్ము.

మధు— (తీసికొనివచ్చి యిచ్చును.)

పింగ— దాసీ! నీవిక వెళ్ళిపొమ్ము.

(దాసి నిష్క్రమించును.)

అశ్వ— నాకి హియ్యాల దిల్ మే హేక్ ఖుషీ ఉండది.

పింగ— అదియేమో చెప్పుడు.

అశ్వ— హియ్యాల నాకీనీకి తిన్పిస్తా. నీకినాకి తిన్పించ వాలఉండది.

పింగ— అశ్వపాలా! ఇది తగునా? నేను శుద్ధ క్షత్రియ వంశ రాజపుత్రిని. నీవు నీకులము విచారించుకొనుము. ఇది తగనిపని.

అశ్వ— కల్లినప్పు తగిహిప్పు తగద్. క్యా క్యా. మైజా తాహుం.

(అశ్వ అలిగిపోవును.)

పింగ— (చెయిపట్టుకొని) కోపము చేయవద్దు. మీరు

చెప్పినట్లే ఒప్పుకొందును.

(అని ఒకపదార్థము నోటికందిచ్చును.)

అశ్వ— బస్‌బస్. ఓ... ఓ... ఓ... పానం దబ్ జాతీ హై.

పింగ— ఎట్లు పోగలదు? బోయినచో నీదినాది ఒకసారే పోగలదు.

(ఇద్దరు కలసి తిందురు. తాంబూలం నమలుదురు.)

అశ్వ— ప్యారీ! నాకీయేక్ బడీముష్కిల్ భోత్ దుఃఖం ఉండతి జీ!

పింగ— అదేమి అదేమి? చెప్పుము. అశ్వపాలా! రాజుగారి సింహాసనము తప్ప నీవేమికోరినను అది సమకూర్పగలను.

అశ్వ— (దుఃఖముగ) ఓబడీ ముష్కిల్ హై. దోస్తీ షే నీవద్దవచ్చేతానికి మాకి సందేహంహావుతా ఉంది. హికకర్ మాంది త్ నాకిపట్టితానికి భోత్ పరేతం కర్తాహై. ఉస్కాహాల్ మే నా పృడన్నా షిక్కిపోతా. బల్కి తోస్తాది, అయిసాహైతో నాది పానం జల్లారే. హావష్టంపోతాది. యేకారకం నాకుపాద్యేతానికి ఖోషిష్ పెయ్యతానికి నీకి హిమ్మత్ ఉంది యానై?

పింగ— అశ్వపాలా! నీయిష్టమే నాకు కష్టముగా తోచును. విక్రమాదిత్యుని గురించిన ప్రయత్నము చేయుట యేమియు కష్టము లేదు. రాజుగారితో చెప్పి దూరదేశములకు వెళ్ళగొట్టించగలను. లేదా కఠినశిక్ష చేయింతును. వీరిచ్చుటికి వచ్చుటకేమియు దడయు నవసరము లేదు.

అశ్వ— ప్యారీ! పింగల్! అయిసాహైతో రోజ్‌రోజ్

మూశుసారీ వస్త్రా.

(అంతట భర్తృహరి వచ్చుచున్నట్లు చప్పుడు వినబడును)

పింగ— రాజుగారు వచ్చుచున్నట్టున్నారు. ఈదినమింత త్వరగా వచ్చుచున్నారేలనో?

మధు— (పరుగెత్తుచు వచ్చి) దొరసాని గారూ! మహా రాజుగారు వచ్చుచున్నారు.

అశ్వ— (భయముతో వణకుచు) మాటల్ గీటల్ ఇడిసి పెట్టు. నాకి హెట్లా? నాకి హెక్డ దాగవాల ఉండని? కాఁ? కాఁ? అల్లా, అల్లా. తోబా, తోబా.

పింగ— (నిండుధైర్యముతో) అశ్వపాలా! నీ వెందుకు దడ సెదవు? నావద్ద నీవు కూర్చుండి యున్నచో యేమియు ఫరావ లేదు!

అశ్వ— (గడగడ వడకుచు) హమ్మో, హమ్మో నీచా లాకి అనతల పెట్టుజీ. మ్యా. నాకీ బతికించె ఉపాయం దేఖో జీ. అల్లారే. మ్యా. మ్యా. క్యాహై రే.

పింగ— మధురవంతీ! అశ్వపాలు నాగదిలోనికి తీసుకొని పొమ్ము.

అశ్వ— దాసీ! చలో. మాఅమ్మా. తల్లీ. జల్దీ. బేగి. ఉరుకు. ఉరుకు.

మధు— (ఆగి) అపుడు పొగరుబోతు కూతలు కూస్తివిక ద. ఇపుడెట్లున్నది?

అశ్వ— హమ్మా, హమ్మా! జల్దీనడు. నీకి కాలిక్ మొక్కుతా హమ్మా. గదిమే మాటల్ పేస్తాం. జావో, జావో.

(అని గదిలో ప్రవేశించును.)

పింగ— [రాజుగారి యంగరేఖ తీసి పరుపుక్రింద దాచును.]

(అంతభర్తృహరి ప్రవేశించును.)

భర్తృ— ప్రియా! ఈదినము వ్యాకులముగా కూర్చుంటి వేల? నేనీరోజు త్వరితముగనే వచ్చితిని కదా!

పింగ— అవును. త్వరగనే వచ్చితిరి కాని మీరాలస్యము చేసిన దినములన్నిటికన్న నీదినమే యెక్కువ ఆలస్యము చేసితిరి.

భర్తృ— అవును. రాజ్యభారమంతయు నాసోదరునకొప్పగించి దర్శనమిచ్చి వచ్చుటకే కదా, యొకగడియ రాజదర్బారునకే నరుగుట? ఇంతలో ఇంతవ్యాకులమునకు బనియేమి? నేను లోపలికివచ్చునపుడు నాకొక తెల్లని బట్టకనిపించినది. అదేమిటి?

పింగ— ప్రాణనాథా! చెప్పెదను, పింగళ మీకు నేడు మరల కనబడెడిది కాదు. పింగళ ఈపాటికే స్వర్గమునకో నరకమునకే పోయి కాపురమై యుండియుండెడిదానను గదా!

భర్తృ— (ఆతురతతో) అదేమి?

పింగ— ప్రాణపతీ! మీరు కనపడనిగడియొకయుగమై నాకు గడచిన విషయము తమకు విశదంబే కదా! మీరు దర్బారున కరుగునపుడు సలిలము బాసిన కమలము వలె నామానసము ఆపత్తులై కుందికుంది ప్రాణావసాన స్థితిని సాధ్యము చేయుచుందును. అట్టినాబ్రతుకు విచారించుకొని తలపులంబంధించి ప్రాణహాన్యుద్యోగినయ్యు తనువస్త్రము కప్పింపక నిటునటు తిరుగుచు మరల ప్రాణహత్య శాస్త్రదూష్యమని తలంచి (పరుపుక్రింద అంగరేఖ తీయును) ఈమీ యంగరేఖనే

మీస్వరూపముగ భావించుకొనుచు కూర్చుండి యుంటిని. అదే మీకగుపడి యుండవచ్చును.

భర్తృ— (తనలో) నాప్రాణప్రియ యెంతచేల?

పింగ— అది చేతగైకొని యేకాగ్రవృత్తిచే మీరు శివపూజా సమయమున లింగముపై మహేశ్వరభ్రాంతి నేకాగ్రచిత్తవృత్తులరై యెట్లుందురో అట్లే విహాయుంగ రేఖను మీస్వరూపముగ భావించి కాలయాపన చేయుచుంటిని. లేనిచో నిశ్చయముగ ఉరిపెట్టుకొని యుండెడిదాననే!

భర్తృ— (తనలో) అహా! ఇట్టిప్రేమ రసపరిపూర్ణ కైనా యీఅమరఫలం బొసంగవలయునని తలంచిన నాభావంబెంత యమూల్యము. నిశ్చయముగ నీఫలము తినుట కీమెయే తగి యున్నది. [ప్రకాశముగా] ప్రియా! నీవేల దుఃఖింతువు. నేను రాత్రింబవళ్ళు నీసాన్నిధ్యముననే యుందు. ఎప్పుడో రాజదర్బారున కొకగడె, యరగడియమాత్రమే యరుగుదును. ఇదే నా ప్రతిజ్ఞ.

పింగ— ప్రాణపతీ! ఛాయ పదార్థము నెట్లువిడజాలదో పుష్పము సౌరభము నెట్లువేరు కాజాలదో అట్లేనేను నిన్ను విడజాల.

భర్తృ— ప్రియా! నేడొకయమూల్యవస్తువు నీకొరకు తెచ్చియుంటిని.

పింగ— ప్రియా! అదేవస్తువ?

భర్తృ— ఇదిగో!

చ. అమరఫలమ్ము! దీని నెవరైన భుజించిన; సూర్యచంద్ర తా
రముగ జగమ్మునందున, జరారుజబాధల బాసిసౌఖ్యసం

భ్రమములనుండియ్యెడో పాపనాశనసరగ్ ప్రియమ్మునన్
కమలదళాక్షీ! దీనిసిదె గైకొని సన్నలరింపవే! సఖీ!

పింగ— ప్రాణనాథా! నామనవి వినుము. మీరీపవయ
మున నన్నుక్షమింప వలయును.

చ. చెలివలన్ త్వదీయపద శ్రీకరపద్మ మరంద పాన వి
హ్వలను; నిమేష మేనిమిను బాయగలేనిగను మహాత్మ ఈ
ఫలమునుబొంది శాశ్వత విపత్పరితప్తను గమ్మటందురే
కలనయినన్ భవన్ ... ...

హా! ప్రాణనాథా! యెంత మాటయనవలసివచ్చెను. భగవానుడా! అమంగళము ప్రతిహతమగుగాక.

... ... మరణగాఢ విపత్తును గాంచనేర్తురే?

హా! ప్రాణనాథా! ఈపలుకు కర్ణకఠోరంబై నాహృదయ వ్యాఘాతమైనదిగదా! ఈఫలము మీరే గ్రహించి యఖండ మహీమండలమెల్ల యేకచ్ఛత్రాధిపత్యముగ నాచంద్రార్కము పాలింపుడు. అయ్యది శోభస్కరముగా నుండును.

భర్తృ— కాదు కాదు.

మ. కలికీ! నీయెడ నాదుమానసము లగ్నంబయ్యె! నిన్ బాసినే
నిలువంజాల నిమేష మేనియు ధరిత్రిన్; చక్రిని త్రిశ్వమే
గలిగెంబో; సకియా! ఫలంబుగయికో గాసందియుంచేలనా
... పాలించి మదీయ ప్రార్థనము వేపాలింపుమా కోమలీ!

పింగ— ప్రాణపతీ! అంతమాట యేలపలుకుదురు? మీ యాజ్ఞానుసారముననే తిందును.

భర్తృ— (ఫలము నొసంగి) ఇప్పుడే తినుము.

పింగ— స్వామీ! ప్రాతఃకాల స్నానానంతరము పవిత్ర

నై నాప్రాణపదంబగు మీనామ జపం బాచరించుచు రేపుదయమున నీఘనము తెల్పకతిందును.

భర్తృ— మంచిది. అట్లేకానిమ్ము. నేను ధర్మాసనమునకు పోయివచ్చెదను. ఇంక చెప్పవలసినదేమైన కలదా?

పింగ— అవును. ఒకమనవి యున్నది.

భర్తృ— ఏమియున్నది. చెప్పుము.

పింగ— చెప్పుటకు నోరురాకున్నది. పరిణామము మహాఘోరము కావున చెప్పజాలను.

భర్తృ— ప్రాణవల్లభా! అట్టిరహస్యమేమికలదు? అది నాకే దాచెదవా? నామనస్సు, ధనము, తనువు, సర్వము నీవేకదా? నీవెందుల కాలసింతువు?

పింగ— మీతోయనరానిమాట యంటిని. క్షమించ ప్రార్థించుచున్నాను.

భర్తృ— క్షమించితిని. కాని నిజము నాకెరింగింపుము. ఈరహస్యము నే గ్రహింపకున్న రాజ్యసర్వస్వము నేమిభరింతును? త్వరగ తెలుపుము. కాలయాపన మేల?

పింగ— ప్రాణనాథా! ఇంకొకచోట ననవలసిన మాట కాదు. మీతో నే చెప్పుచున్నాను. ఇది మీహృదయమున నే గోప్యము చేయవలయును.

భర్తృ— అదేమో త్వరగ దెల్పుము.

పింగ— (ఏడ్చుచు) ఏమిచెప్పుదును? ప్రాణనాథా! మిమ్ము విచారసముద్రమున ముంచ నెంచలేను.

(అని యేడ్చును.)

భర్తృ— ప్రాణప్రియా! ఇట్టి నీదుఃఖహేతువేమి? ఇక

తెల్పగారా?

పింగ— (ఇంక యెక్కువగ యేడ్చును.) ప్రాణపతీ— నిన్నటిరోజున— శివరాత్రి— రెండు జాములు— పగటివేళ— వినాను— మహాకాళేశ్వరునియొద్దకు— శివపూజార్థము రుగుటజూచి సమయ మిదేయని— మీ మిత్రుడు— విక్రమాదిత్యుడు— ఇక్కడకువచ్చి దాసీని పిలచి— అయిదూ కాసులనిచ్చి— పింగళతో నన్న— (మరీమరీ యేడ్చును) హా! ప్రాణనాథా!— కలువవనయును— నేనొక రహస్యమైనమాట— పింగళ నడుగవలసి యున్నది— అనెనట. దాసి యాశ్చర్యపడి— ఇంత రహస్యము— వదినెగారితో— చెప్పవలసిన దేమున్నను— అని అనుకొని— ఇన్నిరోజులనుంచి— యెన్నడును రహస్యముగ— మాటలాడవలెనని కోరుట గాంచలేదు— ఇదేమిబుద్ధియని— పరిశ్రంపగా— తిత్తరముతో— మరల పదేను కాసుల— చేతనిడి— తినదుష్టవిచారవు— దాసితో చెప్పినట— హా! హా! (ని ఏడ్చును)

ఆశ్వ— [తనలో] వహా వ్వా, వహా వ్వా. యెట్లు అతికించినది.

భర్త— (చాల విచారముతో) పింగళా! నీ వేమి పలికితివి? నాకీమాటల కర్థము గోచరింపకున్నది.

పింగ— ప్రాణపతీ! దాసివచ్చి "విక్రమాదిత్యుడు మీతో రహస్యముగా మాటలాడ గోరుచున్నాడు." అని తెల్పెను. ఇవిగో యిరువది కాసులు. నేనపుడు దాసితో "ఓసీ! నీవు వెళ్ళి విక్రమాదిత్యునితో "నిన్నిన్ని దినములనుంచి కుమారుని విధమున భావించి మాటలాడుచుంటిని. ఇక నీదుష్టవిచారము నాకు తెలిసినది. నీవిక మాయింటికిపురిమునకు రావీలు లేదు. మేము

పరపురుషుల ముఖము చూడను. నీవు దీనితో పరపురుషుఁడ వైతి "వని చెప్పించితిని. నాఁగది తలుపులను బంధించుకొంటిని. అప్పటికిని ఘోటకపాలకుఁడు తలుపులు ముమ్మారు కొట్టి తిరిగి పోయినాఁడు.

అశ్వ— (తనలో) దో ఛీ ఛే ఛీ యిట్లా పెయ్యవాల హూంది.

భర్తృ— పింగళా! నాతమ్ముఁడు విక్రమాదిత్యుఁ డట్టివాఁడు కాఁడు. నీవు నిశ్చయముగ నీకండ్లతో విక్రమాదిత్యుని జూచియున్నావా? పొరపడితివా?

పింగ— నేనసత్యసంభాషణ ప్రాణపతికడ నెప్పుడైన చేసియుంటినా?

భర్తృ— చేయలేదు కాని నాకీమాటలు సందేహాసములుగాఁ దోఁచుచున్నవి.

పింగ— హా! కడకు నాగతి యెంతవరకు వచ్చినది. నేన సత్యవంతురాలనైతిని మీతమ్ముఁడే సత్పురుషాగ్రగణ్యుఁడును సత్యసంధుఁడునని మీకుకూడఁ దోఁచెనా? హా! ఇక నాజీవితము వ్యర్థము కాదా! (అని యేడ్చును.)

భర్తృ— పింగళా! దుఃఖించ నవసరము లేదు. నామనస్సు సంకల్పవికల్పములకు నిలయమైనది. ఈకార్యము నిజమా? కలయా? కల్లయా? యని విచారించుచున్నాను. (తనలో) "కామాంధో నైవపశ్యతి" యనియున్నది. "కామాతురాణాం నభయం నలజ్జా" అనియున్నది. కావున నిజమే యై యుండనోపునేమో? ఛీ! ఛీ! మందబుద్ధీ! విక్రమాదిత్యుఁడా? కాఁడు, కాఁడు. అసంభవము. సూర్యునియం దంధకారమా? ఏమో, భగవానుని

తెలియును. ప్రియస్వరూప మీవనిని మోహింపజేయ జాలదు. కాని యీ ప్రసంగతిలో నాకేమియు పాలుపోకున్నది. కాని విచారింతును. నీవు దుఃఖించవలదు. నిశ్చింతగ నుండుము.

పింగ— మంచిది. కాని విక్రమాదిత్యుని నేను పుత్రులు లేనందున పుత్రభావమున జూచుచున్నాను. మీరతని నేమియు యెక్కువ అనవలదు సుమా!

భర్తృ— నేనిక వెళ్ళెదను. (కోపముతోను దుఃఖముతోను వెళ్ళిపోవును.)

పింగ— (తనలో) వేయవలసిన పొడి బాగుగా వేసితిని. నేను టంకము వేసిన అతికియుండునా? యెక్కువ శిక్ష విక్రమాదిత్యుని చేయుకొన్నను అపనమ్మికయైన రాజుగారి కెందుకు గదా! కాని యిమ్ము. ఈఫలము రాజుగారు నన్ను తినుమనగా వెంటనే గైకొని వారికి నమ్మకము నాపై కలుగులాగున మీ చేతినుండని మరుగు పెట్టితిని. రాజుగారు నన్ను చూడనిది క్షణకాలగ జాలనని తెల్పినారు. అశ్వపాలుడు లేనిచో క్షణమైన వానిని చూడనిది నేను జీవింప గలనా? కావున ఈఫలము అశ్వపాలునికే పత్యేరమిత్తును. రాజుగా రీఫలము తము స్వీయసుఖాపేక్ష నేకదా నాకొసంగినది. నాసుఖము నా సౌఖ్యమెవ్వనివలన కలుగునో ఆయీయశ్వపాలునకీఫలంబొసంగి కృతకృత్య నగుదును. ఈఫలము అశ్వపాలుడు తిన్నచో మంచి వయసుకూడ కలిగి నన్నానందింప జేయగలడు. కావున ఈఫలమశ్వపాలునికేయిత్తును. (ప్రకాశముగా) మధురవాణీ!

మధు— దొరసానిగారు! ఏమిటాజ్ఞ.

పింగ— నాప్రియుడేడీ! త్వరగా పిలుచుకొనిరమ్ము. న

న్నుగురించి మాయాంధకార బంధురమగు గదియందింతసేపెంత గుందియుండెనో? మధురవ్వంతీ! నేటి వనము రాజుగారితో నా చేసిన సంభాషణ మెంతసమంజసముగా నున్నదో గ్రహించితివా?

మధు— దొరసానిగారూ! మీయందు స్త్రీప్రజ్ఞయంతయు మూర్తీభవించి యున్నదన సందియమేమి?

(అశ్వపాలుని తీసికొని వచ్చును.)

అమ్మా! మీ ప్రాణస్నేహితు డితడో!

అశ్వ— అల్లా నాకీ పీకట్ కోట్ డీమే డాల్కర్ మేర ఖుషీ జోబ్ తీసిపోకొట్టావ్. అయిసా హైతో నాకకుషీ ఉండదిలేదా. తో పింగల్ నీకియ్యాలని పెయ్యలేవా?

పింగ— ఏమిటని?

అశ్వ— రాజుగారికి ఖావా మేయిసంకల్పియిస్తే షష్టాడ్. నాకీ నీకి రాజకుషీసే యేలుకుందాం. అప్పట్కి నాకీ దొంగతనం సేరాతాస్కి జురూర్ నై ఉంటాది.

పింగ— విషమా! ఇవ్వగలను కాని చాల ఆలోచించవలసి యున్నది.

అశ్వ— అయినా పేస్తే సుస్కి యిషారణ్ క్యాహైనా?

పింగ— మీరు చెప్పినట్లు రాజుగారికి విషమిచ్చి చంపుదుము, తరువాత ఆయన తమ్ముడగు విక్రమాదిత్యుడు రాజ్యమాక్రమించుకొనును, అప్పుడు మనకింకను చాలబాధ కాగలదు? అయిన ఉండుటే మనకుమంచిది.

అశ్వ— వహవ్వా! ఆడవాడి బుద్ధి భోత్ మంచిది ఉంటాదిభాయి! తో నాకి అయిసాముష్కిల్ పడతాన్కి అవసరం

నై. ఊంటే బేఫికర్మే ఉండవాలా. నైజీ నై.

పింగ— అశ్వపాలా! నిన్నటిరోజున మీగదిలో దీపము భిన్నమైనదని చెప్పితిరి. ఆందుకు ప్రయత్నముచేసియుంచియున్నాను. పండుకొన నేమియు లేదంటిరే, అందునిమిత్త మీతొమ్మిది లక్షల విలువగల చీర మీకిచ్చుచుంటిని. తీసుకొనుము.

అశ్వ— నై నై. కోఈబీ యేషూప్తే నాకి భోత్ ముష్కిల్ అవుతాదీ నై.

పింగ— మీరేమైన చేసుకొండి, ఇది మీకు బహూకృతి చేసితిని.

పింగ— ఏ తీష్కుపోతే నాకి పికు ఉంది, ఇది మాకి వద్దు. అఫ్ర్ రేక్ యేదియైన దేదేవ్. నైజీ మాకీ రాం.

పింగ— మీకాభయమెందులకు? మిమ్ము మృత్యువైనయేమియు సాధింపకుండ నేజేయగలను. యమునినైన నేనాపగలను.

అశ్వ— కైసా? నాకీబదల్ నీకి వస్తావు క్యా?

పింగ— కాదు కాదు. నావద్ద నొకవస్తువయున్నది. ఆది తినినచో మనిషి చావడు.

అశ్వ— ఓవస్తువ క్యాహై? యే అబద్ధం మాటఉంది. అది నాకి ఒప్పుకోదు.

పింగ—. (ఫలముచూపుచు) ఈఫలము రాజుగారు నాకొసంగిరి. అపుడే దీనిని మీకివ్వగలందలకునిశ్చయించుకొంటిని.

అశ్వ— (తీసుకొని సంతోషముతో) అచ్ఛా! అచ్ఛా, భోత్ కుషీహై.

పింగ— అశ్వపాలా! ఈఫలమును స్త్రీపురుషాదు లెవరు తిన్నను మృత్యువాతబడరు.

అశ్వ— యేకైసా తినవాల?

పింగ— ఇప్పుడే తినుడు, లేక రేపుదయమున తినుడు. (విచారించి) ఇప్పుడే తినుడు.

అశ్వ— నై నై, రేపు సుబంమే నాష్తామే బోపేష్తాం.

పింగ— సరే నేనందులకే మీకిచ్చియున్నాను.

అశ్వ— (సంతోషముతో) ఇక నాకి అప్వసాలకి పోతాం యిక్కర్ మాదిత్ ఆను సస్తాడు. అబ్బక్ షాలా పొద్దుబోయి ఉండది. ఇక పోవాల.

పింగ— విక్రమాదిత్యున కెట్టియపాపధ మీదినము తియారు చేసితినో తెలిసినదా?

అశ్వ— (పింగళ వీపుపై కొట్టుచు) షహాభాష్! భోత్ మంచిచేసావు.

పింగ— నాయందంతమాత్రము చాకచక్యము లేనిది మీతో స్నేహము చేయగలనా?

అశ్వ— అదవాడి చాలా క్మే నాకి నీకే షూపాంజీ.

పింగ— (నవ్వుచు) ఇక విక్రమాదిత్యుడీ రాజ్యమువీడి అడవులపాలు కాగలడు. ఇక మీరిక నిశ్చింత.

అశ్వ— ఓకోటిడీమే ఉండి నాకీ సాబ్ యిన్నాం.

పింగ— మంచిది. మరల త్వరగా రావలెను.

(అశ్వపాలుడు నిష్క్రమించును)

(దాసితో) స్నానముచేయుటకు సుగంధపరిమళ ద్రవ్యములగలిపి నీరుతెచ్చియుంచుము. అద్దము దువ్వెన సంసిద్ధము చేసికొని యుండుము.

మధు— మంచిది. ఆట్లేచేయగలను. (ఇరువురునిష్క్రమింతురు)

షష్ఠప్రవేశము.

విచారభవనము, భర్తృహరి యేకాంతముగ ప్రవేశించును.

భర్తృ—(తనలో) ఎంతపని జరిగినది? నేనేకాంతముగ దాసిని పిలిచి విక్రమాదిత్యుని విషయము ప్రశ్నించినపుడు రాణి పింగళ భయముచే అసంగతే నిజము చెప్పియుండును. కాకున్న నాసోదరుడు విక్రమాదిత్యు డట్టిపని కొడిగట్టువాడా! లేదు లేదు. అబద్ధము. ముమ్మాటికి నబద్ధము. అయినచో నాప్రాణప్రియ పింగళ అబద్ధమాడునా? ఎన్నడైన కలదా! లేదు లేదు. త్రికరణశుద్ధిగా నట్లు లేదు. అదిగాక పుత్రసమానునిగా జూచుకొనుచున్న విక్రమాదిత్యుని శిక్షింపవలదని ప్రతిమాలుకొనెను. అట్టి నిష్కలంక నిర్మల స్వభావయగు పింగళ యసత్యము పలుకునా? ఏది నిశ్చయము ఏది యబద్ధము నిర్ణయింప జాలకుండ నున్నాను. మనసు పరిపరి విధముల బోవుచున్నది. (యోచించుచును) పురుషు డెట్టివాడైనను స్త్రీసౌందర్యమునకు వలచు మాట నిశ్చయము, "కామాంధో నైవ పశ్యతి, కామాతురాణాం నభయం నలజ్జా" అని యున్నది. అదియుంగాక స్త్రీ గాంచిన "బ్రహ్మకైనబుట్టు రిమ్మతెగులు" అనునట్లు జగన్మోహన విగ్రహ స్వరూపయగు పింగళ రూప రేఖావిలాసములకు భ్రమసి యే యుండవచ్చును, కామునకు వరుసయేమి వావియేమి విచారణకు వచ్చును. ఛీ దురాత్మకుడు దుర్మదాంధుడు యెంత ద్రోహి ఎంతపాపి? ఛీ. యిక వాని నేమిచేసిన నేమిపాపమున్నది. సత్వరము వాని బిలిచి విచారించి తగినశిక్ష విధింతునుగాత! రే! ద్వారపాలా! సత్వరంబరిగి విక్రమాదిత్యు నిటకు దోడ్కొని

రమ్ము. మాట్లాడవలసి యున్నది.

ద్వార— ప్రభు చిత్తము. (అని నిష్క్రమించి విక్రమాదిత్యునితో ప్రవేశించును.)

భర్తృ— (రౌద్రమూర్తియై కూర్చుండును)

విక్ర— భ్రాతృవర్యా! గుణసింధూ! ఇదే నమస్కారశతము, (తనలో) నేడిదేమి రౌద్రమూర్తియై యున్నారు,

భర్తృ— (తనలో) వీని నమస్కారములే వీడు చేసిన నేరమును సూచించుచున్నవి. వీని దేహము కంపించుచున్నది. వీడు నిరపరాధుడైన నీయవస్థ యెందులకును కలుగును,

విక్ర— భ్రాతృవర్యా! నేడిట్లు రౌద్ర దుఃఖరససూచితము తమ వదనారవిందమిట్లుండుటకు కారణమేమి? మున్నెన్నడు నిట్టి యాకృతిజూచి యెరుగనే? హా! ఇది యేమి? ఒభగాదేవీ! మాతా! నాయన్న యనుంగు సోదరుని దుఃఖము బాపుము. ఇదేమి ఇంత ఘోరమేమి సంభవించెను. సర్వవిషయంబులు సక్రమముగ నెరవేరుచున్నవే.

భర్తృ— (తనలో) వీడిట్లు వదరుటజూడ పాపకార్యము చేసి దానిని కప్పిపుచ్చుకొనుటకై పడు ననుతాపమని చెప్పకయే చెప్పుచున్నది. లేనిచో బహుసంక్లిష్టముగ అడిగినదానికి మాత్రమే ఉత్తరమొసంగు వీడు దీనమిట్లు బహువాక్యములాడుటయేల? చూచెదగాక. కానిమ్ము. (అనియూరకుండును.)

విక్ర— భ్రాతృవర్యా! నేను నా బాల్యావస్థనుండియు మీ చరణకమలముల సన్నిధిని కుమారునిభాతి నేటివరకు పెరిగితిని. ఇంతపర్యంతము నే నిట్టి మీ ముఖవిలాసము గాంచియుండలేదు. కారణము నాకు పొడకట్టకున్నది. మీ వీక్షణములు ఇం

గ్రసని ఘాతాఘాతములవలె నాహృదయమున గ్రుచ్చుకొని కలయుచున్నవి. మీవిచార హేతువేమో, తాము సంతసమును వీడి యిట్లుండుటకు కారణమేమియో యెఱుగగోరుచున్నాను.

భర్త— (స్వగతము) ఎవని మానసమున భయ మెక్కుడుగ దోచునో వానికి సంభావన మెక్కుడుగ వచ్చును. నిర్దోషి ధైర్యము వహించియుండును. వీని దోషిత్వము వీని వచనములే సాక్షిభూతములై చెప్పక చెప్పుచున్నవి. (పైకి) నీవు నిన్నటిదినము రాణివాసమున కరిగితివా?

విక్ర— భర్తృవర్యా! నేనరుగలేదు. ఉదయమున రాజకీయులను మీతో కలసి యటనుండి నిన్నటిరోజు శివరాత్రియగుటచే శివపూజార్థము స్వగృహమునకతి త్వరితగతి నరిగితిని.

భర్త— (తనలో) ఎంత వ్యక్తిప్రసంగము చేయుచున్నాడు. అసలు పోయినమాటయే అబద్ధమనుచున్నాడు. (ప్రకాశముగా) నిన్నటిరోజున శివరాత్రికదా మహాకాళేశ్వరమున కెందులకై గాక పోతివి.

విక్ర— నేను శివపూజన మేకాంతముగనే జేయుటవాడు పరిధమమునుంచి యలవాటు. ఆవిషయము మీకు తెలియనిది కాదు.

భర్త— (స్వగతము) ఇంకను సందేహము తోచును, నీయేకాంత మంతయు నాకింత మట్టునకు తెలియలేదు. నేను తెలిసికొన గలుగుదును. నీవంతఃపురి కరుగుట సందేహమా?

విక్ర— తల్లివద్ద కరుగుటకు కుమారునికి సందేహ మేముండును. కాని నేనరుగనిదే వెళ్ళితినని యెట్లుబద్ధ మాడగలను?

భర్తృ— (స్వగతము) ఇట్టి ప్రత్యుత్తరము లిచ్చువాని దోషముం బట్టుకొనుటెట్లు (ప్రకాశముగా) విక్రమా! నీచతుర సంభాషణము వీడి నిశ్చయము వచింపుము. అపరాధ మైనదను క్షమింతును.

విక్ర— [ముఖము వం. కొ] పరమపూజ్యా! వివేకశిరోమణీ! ఎంతపర్యంతము నానామాతృకముల ఆదిత్యశబ్దము వర్తించునో అంతపర్యంతి మీరలు మాయాంధకారముచే ఆవరింపబడజాలడని స్పష్టముగ చెప్పగలను.

భర్తృ— ఛీ! ప్రజ్ఞా వాక్యములుకూడనా? దుర్మదాంధా! విక్రమాదిత్యుడని నామకరణముచేసిన జ్యోతిష్కులు పొరపడి యిట్లు కావించిరి. కాని నీబుద్ధి పూర్తిగా చెడిపోయినది. నీవు కామాంధుడ వైతివి.

విక్ర— ఎంతసాహస మెంతసాహసము.

భర్తృ— (అతని పలుకు వినక పెడమొగముతో) మాతృమరణ సమయమున కుమారా, భర్తృహరీ! విక్రమాదిత్యుడు బాలుడు ప్రపంచజ్ఞానములేని పసిగూన. నీవు వాని నెట్లు పెంచి పెద్దవానిని చేసి విద్యాబుద్ధుల గరపి నీయంతవానిని చేతువో నాయభీష్ట మయ్యెది యేగుని వినికరము నాకరమున దీక్షనదాదిగా నిన్ను లాలించి పోషించి పాలించి సర్వవిద్యల నసమానునిగ జేసి కడకు నా రాజ్యసర్వస్వమునుకూడ భ్రాతృప్రేమచే నీకే యొప్పగించితిని. రాణివాసమునకుకూడ పోవుట కేయభ్యంతరమును గలుగజేయక కేవల కుమారునిభాతి నతిప్రేమగ వాత్సల్యముగ ప్రీతిగ నిట్టి పరిస్థితులకు దే వీడింత దౌర్మార్గ్యమవలంబించెను. ఛీ, నీచాలంపటా! దురాచారా! నాచేచేయంబడిన

మహోపకారము బూర్తిగ మఱచి నాప్రాణప్రియయు నీకుమా
తృసమానయగు పింగళపై బుద్ధిం బ్రసరింపజేసిన మదాంధు
ని నిన్నేమిచేయవలయునురా? ద్రోహీ! కృతఘ్నా! కామాంధ
కార మగ్నుడవగునీకు నీకండ్లగుపడుటలేదు. అపరాధమునకు కా
ళ్ళ వ్రేళ్ల బడుటకు బదులు ప్రధానము లిచ్చుచున్నావు. మ
దుర్వ్యాంతి సాక్ష్యముచే నీ నేరము దృఢపడినది. నీపలుకులే ద్వితీ
యసాక్ష్యము. ఇంక వేరుసాక్ష్యము లేమికావలెను. ఛీ! రసాన
లకు పొమ్ము.

విక్ర— శివశివా! ఎంతమాట, ఎంతమాట! (అని చెవులు మూసికొని) హా! ఏమనుచున్నావు? మాతృసమానయగు పింగళదేవిపై నాకు ఏమి కుదృష్టియా? హా! ఇక నేను బ్రతుకవలసినవాడను గాను.

భర్తృ— (అతని మాటలు వినుపించుకొనక) అరే, విక్రమా! నీవు నిశ్చయముగ నీచజాతిం జన్మించవలసినవాడవు. నీబ్రతుకు వృథాయైనది. ఈసమయమున నింకొకరైనచో శిరచ్ఛేదనము చేసియేయుందురు. కాని నా మాతృవాక్యములు నాస్మృతికి వచ్చి నిన్నిట్లు శిక్షించ దలంచలేదు. పొమ్ము. ఇక, నా రాజ్యమందు నాపేరు వినుసంత పర్యంతరము దఱగవు పొమ్ము.

విక్ర— హా, భ్రాతృవర్యా!

ఉ. చిన్నతనంబునుండి తమచెంత నె యుంటిని గాదె? మీరునా
యున్న తెఱంగెఱుంగరె? దురుక్త సతాస్త్రము లేయ జెల్లునే?
కన్న పితాళు సాదృశముగా మిము; తల్లిగ ధాన పింగళాం
బన్నిజ మన్నరో! మనమునందును నేనిటు లెంచనేర్తునే?

హా! హా! ఎంతమాట, ఎంతమాట?

గీ. ఎంత కర్ణకఠోర దురంత దుస్స
హమ్ములైన వాక్యములు వినంగవలెను
కటకటా! రామచంద్రమునియందు లక్ష్మ
ణుఁ డిద్ధమున నున్న నన్ననుట తగునె?

అన్నా! నీవిట్లు తెలియకనే సరణ్యగామి నౌదునుగాని నాసాధు హృదయంబునకు గలిగిన యీ దురంత దుస్సహ దుఃఖ మారకపోదు. ఇదిగాక నిజ మెరింగినపుడు నీవు మహాదుఃఖము పాలగుదువు. అన్నా! అన్యాయపునింద నాపైమోపుట న్యాయమా? నిన్నటి దినంబున రాణిని గాని దాసిని గాని నేను చూచియుండలేను. పితృసమానముగ జూచుకొనుచున్న మీరు నన్ను గంటకసదృశ వాక్యముల నుడివి బాణముల నేలవేసెదరు? దైవేచ్ఛయేమో తెలియకున్నది. నాకిపుడు భూమ్యాకాశములు తలక్రిందులుగా నున్నటుల దోచుచున్నది. అయ్యో యెంతఅన్యాయము

భర్తృ — అరే విక్రమా! నీ వెక్కువ ప్రసంగములు చేయనవసరము లేదు. నీపలుకులం దొకటియు సాదృశ్యము గనుపించుట లేదు.

విక్ర — భ్రాతా! నీచతురతాగరిమ యేమాయెను? నీనీతివేత్తృత్వము నేడెందు దాగెను? నీజ్ఞాన మంతయు నేడెటుల రిగెను? అన్యాయపు నిందమోపదగదు.

శ్లో. అనిష్టా దిష్టలాభేషు నగతిర్జయ తేశుభా
యత్రాస్తే విషసంసర్గో౽మృతం తదపి మృత్యవే.

భర్తృ — అరే విక్రమా! దుర్మదాంధా! ఊరక పేలికుము. నీనీచవాక్యములు వినుటచే నాకర్ణము లపవిత్రములగుచున్నవి. నీదుష్టశరీర మెంతపర్యంత మీ మాళ్వభూమిపైనుం

డునో యాంతపర్యంతము నాశరీరము కంపమొందుచున్నది. నీవిపుడే ఈ నా మాతృభూమిని విడిచెనుము, లేనిచో నా శిరఃకమలాగ్రంబు నకు నీశిరంబు బలిగావలసివచ్చును. ఇంకను నాయంతఃకరణ మున దయ తొలంగలేదు. అనేకపర్యాయంగ నడుగుచుము.

విక్ర — భారతీయవర్యా భర్తృహరీ! అంత యావశ్యకము? వినుము.

ఉ. జీవిక నీదు రాజ్యమున నించుకయేనియు నిల్వకుండిన నీ
 కూనక దుఃఖమొందకుము హా! యుష్మదీయహృదయాంబుజంబు చిదే
 కాని వెడంగుపల్కులను గాంతకు సృష్టియొనర్చియుంపరా
 స్త్రీ నరకంబు హేతువని చెప్పెడు పెద్దలు పిచ్చివారలే?
 గీ. స్త్రీస్వభావకార్యములు మిగుల చిత్రతనము
  సేసి, తమునకు కానల కేసి దయను
  విడు; నేనెందు నన్ను విశ్వసింప
  గ్రహము మహాత్మ్యమనొక దాగ్రజ నిజముగ.
సీ. హా భర్తృహరి పింగళాభీలరక్షసి
  మాయల జిక్కక నాపలుకుమయ్యా!
 హా మాతృభూమి! ధాత్రీమాత! యికనీకు
  నాకును ఋణము వేఱాయెనయ్యో,
 హా సుకుమార! నా మన్న ధర్మమ్ము
  గాజేసి గర్వింప గడంగుడయ్య!
 హా యుజ్జయిని నిన్ను గాంచు భాగ్యము నాకు
  యీజన్మమున లభియించదయ్యో
గీ. దీని పరిణామ మతివిష మౌనుగాన
 స్త్రీసుమహామోహమునమున్గి జెలగరాదు

భ్రాంతిపెంపయి ధర్మంబు మఱచిపోతి
నన్య మోహంబుచే మున్ను నిన్నెరుగక,

హా! హా! ఇట్టుగునని కలనైన దలంపఁగా? సత్యాసత్యంబుల దెలిసినపుడుగాని నీకు స్మృతిగలుగదు. అపుడు నీవనుభవించు మహాసుఖమును భూమియందు మానవమాత్రు లెవ్వ రనుభవింపరని నుడువుచున్నాను. జ్ఞాపక ముంచుకొనుము. (భూదేవికి నమస్కరించి) హే మాళ్వభూమీ! ధరణీమాతా! ఇదే నాకడసారి ప్రణామ మందికొనుము. తల్లీ! నిరపరాధినగు నన్ను దండించినందులకు నాయన్న భర్తృహరిని నీవు దండించి ఋణ నిందజేయ బనిలేదు. అన్నగారికి కల్యాణమే చేకూర్చుగాక! ఈభర్తృహరి నిమాత్రము పింగళ మోహాంధమునుంచి బయలుపడువలెనని మాత్రము నిన్ను కడుంగడు ప్రార్థించువాఁడ. ఛీఛీ! నాకీగోడువ యంతయు నేల? వృథా కాలయాపన మొనర్చుచున్నాడ. మానసా! నడువుము, ఘోరారణ్యవాస దుర్భర దుఃఖంబులచవిచూడగలవు. హా మాళ్వభూమీ! నీకిదే కడసారివందనము. (మ్రొక్కి లేచి, నిష్క్రమించును.)

భర్తృ — కామాంధుడు, వివేకహీనుఁడు, తరువాత పశ్చాత్తప్తుఁడగును. నాప్రాణప్రియ పింగళ యసత్య మొన్నడునాడదు. మహాకాళేశ్వరమునకు వేళయైనది. ఇఁక వెళ్ళెదను.

(నిష్క్రమించును)

ఇది శ్రీబాలభారతీ వరప్రసాదలబ్ధ కవితాధౌరేయ చిలుకూరి శ్రీరామచంద్ర నామధేయ ప్రణీత శ్రీభర్తృహరి నాటకాంతర్గత తృతీయాంకము.

భర్తృహరినాటకము.

చతుర్థాంకము.

ప్రథమప్రవేశము. స్థలము అశ్వపాలస్థలము.

(అశ్వపాలుడు చేతియందు దమరిఫలము గైకొని విచారించుట)

అశ్వ— వహావ్వా! యేఫల్ ఎంతచమత్కార్ ఉండది. ఇది తినేదాన్కి భోత్ విచార్ కర్నపడ్తా. యేనాకి పింగల్ రాని దోస్తీసే యిచ్చిఉండాడ్. మాకి కూడా ఐయిసా దోస్తు ఉండాడ్ క్యా? (విచారించి) ఓ హమారా దుడ్బదకోనాన్కి దీన్కి ఉంచితే అచ్ఛా వుంటాది. నాకిదే పింగళ్సే దోస్తి మిలాయించి ఉండాడ్. అదిగాక "యిక్కరమాందిత్ నీకీ దుష్మన్ ఉండాడ్. నీకీ యెపుడో భాంద పెడ్తాడు" బోల్కర్ నాకీనాడు ఖత్తు రాసి ఉండాడు. తో అది ంయాడ ఉండటల్స లేద్. ఫిర్ దుడ్బద పోఖ్భి అచ్ఛానై. తో ఇది కిస్కూ ఇయ్యాల? పింగ లేకపాస్బి పమ్యంపూసి పోవాల వుంది. అహెూ! యాద్ హుఆ. మేరా ప్యారీ నాముద్దుల్ కళ్ళబంతి రాత్రిర ఫిర్ పాగల్ మాకీ

భోత్ ఖుషీ ఉస్తాపుడాద్. రాణీకి మగడూస్తాడు. కళ్ళబంతి నామీద భోత్ పెరేమ సూస్తాడు, దూస్రి ఆద్మీకో బాప్‌సూస్తానని బోలిందిగా. యేషల్ దేతేతో దాన్కు ఉయ్యాలా. ఆ ఉసాహైతో నాకి ఖాగా సూస్తాను. దాని గద్దూ పోవాల అబీయే ఉయ్యాల. ఫర్ నాకి బత్కాల. (అని నిష్క్రమించు)

ప్రథమ ప్రవేశము సంపూర్ణము.

ద్వితీయ ప్రవేశము.

కళావంతి విలాసభవనము. (ప్రవేశము కళావంతి. గుణసుందరి.)

కళా— దాసీ! యీయూర మనకు ఆదాయము బాగుగనే యున్నది. మన యింటికి పెద్దపెద్ద యుద్యోగస్థులు మనభాగ్యవశంబున వచ్చుచున్నారు.

గుణా— అవును. నీస్వరూపమునకు దాసుడు కాని వాడెవడు?

కళా— రాజుగారుసహితము నాపై కడుప్రీతిగనుందురు.

గుణా— నీయమృతవాక్కులు; నీకోమల తనుస్వరూపము, నీ కర్ణానందదాయకములగు పాటలు; జగము నెల్లమ్మడి మోహింప జేయజాలియుండ రాజుగారు ప్రేమసూపుట యాశ్చర్యమా?

కళా— గుణసుందరీ! ఆమూర్ఖుడీదినమింకను రాలేదే?

గుణా— వానికిది యొకటే ప్రదేశము కాదు.

కళా— ఈదిన మామూర్ఖునికి స్మృతి బోచేసి ధనము కాజేయవలయును.

గుణ— దొరసానీ! అట్లుచేయుట కవసరమేమి? వాడు నిన్ను చూచుటకొఱకనే వెఱ్ఱివాడగుచు. అట్టిగులామున కింతస్మృతి కావలెనా? (తలుపు చప్పుడగును)

కళా— తలుపు చప్పుడగుచున్నది. కనుగొనుము.

(నేపథ్యమున)

నాకీ వచ్చింది, దర్వాజా ఖోలో.

గుణ— దొరసానీ! బుద్ధిలేని యాబానిసయే వచ్చియున్నాడు.

కళా— వెళ్ళి తలుపుదీయుము.

అశ్వ— (ప్రవేశించి కళావతి మెడపై చేయివేసి) ప్యారీ! నీకీ షరీరం హచ్చా ఉంది.

కళా— అశ్వపాలా! ఈదినము నాపై కృపగలిగినట్లున్నది?

అశ్వ— కృపనైగిపనై. నీదగ్గర అనేకూ కృపయెందుకు.

కళా— మీదయ ఉండవలయునుగదా. మీరు నాకుభర్త సదృశులు. ఇతరులు భ్రాతృసములుగా భావితును. సరే కాని నాకివ్వవలసిన పైకం తెచ్చినావా?

అశ్వ— (పైకి బడాయిగా) ఈరోజ్ యాద్ నై రేప్ జురూర్ తెస్తాది.

కళా— డబ్బులేనిది నాకెట్లు జరుగునో విచారింపుము.

అశ్వ—. రేప్ జురూర్ తెస్తాది. హింతఫికర్ కెంచేస్తాది. బోలో.

కళా— ఈమాటలకేమిలే. డబ్బులేనిది మాకు జరుగజాలదు, పొమ్ము. పైకము తెమ్ము. (అని అలిగిపోవును)

అశ్వ— నీకి యెప్పు నాకా మొగతాళి చేస్తాది.

కళా— ఇందు మొగతాళేమియున్నది. నిజము చెప్పుచు నా ను. నాడబ్బు నాకు తెమ్ము.

అశ్వ— (తనలో) డబ్బియ్యాందికుది రేటట్టునై. ఇయ్యేటా నీకు పైసా నై. (పైకి) సీతా డ్, నాకి రేపు జుటూర్ తప్పక యా ద్సే తెస్తాది. మర్ సపోరా.

కళా— (అశ్వపాలుని తలపై చుట్టిన చీర పొడకట్టి కొం చెము మెత్తనై దగ్గర జేరి) ప్రాణనాథా! నేను మొగతాళి కల్లన గా మీరు నిజమని విచారించుచున్నారా? నన్ను క్షమించుడు.

అశ్వ— హాం. నీకి మొగతాళి అన్నావు నాకి తెలుసు, నా కీ తప్పు నీకి ఉన్నారు కోరా.

కళా— నాకు మీరు పరమాత్మతప్ప యెవ్వరు లేరు. (తలమీద చెయ్యిబెట్టి) ఇదియేమిటి?

అశ్వ— (తనలో) అరే భోత్ చెడ్డపని అయింది. యే యాద్ ఉంటె అసల్ తీసుకరారా. అబీ యియ్యకపోతే అచ్ఛా నై. (పైకి) ఇది నాదో స్త్రీదాక్ దీ ఉన్నది, చుట్టు కోటానికి దియాహై.

కళా— నీదో స్త్రీదాక్ది అయినచో నాదిఅయినట్లే. ఇది నాకు మంచిప్రాణి కాగలదు.

అశ్వ— ఇతర్ వాడిసొమ్ము కైసాయియ్యాల? అకా

కళా— నన్ను అకా అందురేల? మీరు నాభర్త కా రా? (అపవారించి) దాసీ! ఒకగ్లాస్‌లో బ్రాంది తెమ్ము.

అశ్వ— (తనలో) అల్లా తొమ్మిది లచ్చల్ చీరపోయి నట్టె. కంజుగాని దర్కి పోతేబీ అచ్ఛానై జానేదో, (పైకి)

నీకీ। నాకి పిల్లాం ఉండి. గో యిది నీకీ మేవాకాయిస్తాం. నీ పోక ఖో యేక్ బాత్ హై. ఇది కిసీకాని బైటికి తిర్గనద్దు. హ మారా దోస్తిదేఖేతో భోత్ రెంటావస్తావి, (అని చీరెయిచ్చెను.)

కళా— మరి ఆట్లే చేయుదును. హిందూస్థానీ దేశము వెళ్ళునప్పుడు దీని కట్టుకొందును.

అశ్వ— భోత్ అచ్ఛాహై. (తలో) యే ఘల్బియిస్తే నాకీ యింకా దోస్తి జడాయిస్తాది. (ఫలమును చూపుచు) యేఫల్ నీకి తెచ్చాం. ఇది కోస్బి తిందే నైమర్తా. అప్సన్ ముసల్వాడు నై హోతాతే.

కళా— అట్టి ఫలమా యిది? నీవు బలేవాడవు. ప్రపంచాతీతమైన వస్తువులు నీవద్ద కట్టిబుచున్నవి, ఇది నీకెక్కడనో రకినది.

అశ్వ— ఎక్కడదొరికింది నీకి క్యాజురూర్? నీకి తినేది ఉంటే బావ్రో.

కళా— (కపటముతో) మీరు నాకు భర్తలైయుండగా నేను కొట్లు తినవలయును?

అశ్వ— (తనలో) వహవ్వా! నామీద ఎంతదోస్తి ఉంది యేఫల్ దీనికి తిన్పించాలె. (పైకి) నాకి యిది తిని క్యాకర్నా. నాకి తింటాడితో నాకి ఎందు నీకీ ఫప్ప నాకి యెట్లాఉంటాం,

కళా— అది మీకే తెలుసును. నేనుపోయిన మీరు వేలకొలది యున్నారు. మీరు పోయిన నాకెవరు?

అశ్వ— (ఇచ్చును) ప్యారీ! లేలేవ్, ఇప్పుడు నాముంగల తిను. నాకి యేక్ ముద్దు తీస్పించు. (అని ముద్దిడుకొనును)

కళా— ఇట్టివస్తువు పరమభక్తిని స్నానముచేసి మడితో

పుచ్ఛుకొనవలయును. రేపు ఉదయమున తిందును.

అశ్వ— భోత్ అచ్ఛా. మెరాకీ పూఛవద్దు, యియ్య వద్దు. నీకీ తినుజీ భాయ్.

కళా— ఏమియు ఫర్వాలేదు. అట్లే చేయుదును,

అశ్వ— ఒక నాకి పోతా.

కళా— రేపు మధ్యాహ్నము రెండుజాములకు కానున్నె. స్వగరా రాసలెదు, వచ్చేటప్పుడు నాపైకం . . . . . . అది పిలైన తేండి.

అశ్వ— ఇంకా ఎగతాళి చేస్తావుభీ.

గుణ— అశ్వపాలా! మీరు నడవండి. మాదొరసానికి మీబోటి రసికులతో యెగతాళి మాటలాడుట యలవాటు,

(అశ్వపాలుడు నిష్క్రమించును)

కళా— దాసీ! ఈఫలమెంత పరిభావనముగలదే. ఇక గది లోన కరుగుదము పద. (అని అందరు నిష్క్రమింతురు)

ద్వితీయప్రవేశము సంపూర్ణము.

తృతీయ ప్రవేశము.

విచారభవనము. దీర్ఘదర్శి, సూరసేనుడు, విదూషకుడు.

దీర్ఘ— సూరసేనా? ఏమి విచారణ కావించితిరి. అవ్యవస్థ యింకను దూరము కాలేదు.

సూర— ప్రభూ! సైన్యమందల్లకల్లోలము ప్రబలినది. కాల్బలంబులు నాయాజ్ఞయెన్నడు లేనిదతిక్రమించుచున్నారు.

విదూ— సరిసరి. నిన్నటిదినమున మీమాంగళాశాసనము

లు కూడ నయ్యెనివే.

సూర— ఇది హాస్యమునకు సమయము కాదు. నీమాట లికఁ జాలించుము.

విదూ— అట్లయిన మీకు చాల ఆలస్యముగా జ్ఞానోదయమైనది. ఇపుడన్ని ప్రదేశముల విషప్రచారములు వెల్లివిరియుచున్నవి.

దీర్ఘ— విదూషకా! మహారాజుగారు నీకు ప్రాణమిత్రులుగదా, వారి నెట్లయినఁ బ్రయత్నముచేసి రాజకార్యములపై భ్రాంతి కలుగునట్లు చేయలేవా?

విదూ— నేను మీకందరికన్న మున్నే యుదంతము లెఱింగి చెప్పి చెప్పి నోరు కాయగాచి యున్నాను. ఇక చెప్పి ప్రయోజనమేమి? మీరు వెళ్ళి వారితో యేదో యుపదేశప్రసంగము తీయుడు. నేను వచ్చి దాని నాదుకొనగలను.

దీర్ఘ— మేమీదినము రాజుగారితో నిష్కర్షగా మాటాడ దలచి యున్నాము.

విదూ— రాజుగారు స్త్రీవ్యామోహ నిమగ్నులై యున్నారు. ఇది రాజ్యవిధ్వంసహేతువగును.

విదూ— తమరి స్థితి యెట్లున్నది సూరసేనమహారాజా!

సూర— మాస్థితి యెట్లున్నదనవలెను. రాజ్యకార్యము లన్నియు నిర్జీవములుగా నెక్కడివక్కడనే యుండుచున్నవి. శిక్షాభయ మెవ్వరికిని లేదు. యెక్కువ సంభావన చేసినచో మీ నౌకరు చేయుమని పౌరులు చూపుచున్నారు.

దీర్ఘ— రాజుగారీపర్యాయము మనల కోపించినను వెరవక సర్వవిషయములను వారి మ్రోలనే నివేదింతము.

విదూ— ప్రధానికర్మము రాజును మంచిత్రోవలద్రిప్పి చెడుత్రోవల బోనివ్వకుండుట. నాకిపు డట్టి ప్రధానులే కనుపించుట లేదు.

సూర— నీవు చెప్పినమాట నిజము.

విదూ— అవును, నేను నిజమునే చెప్పుదును. నామాట బట్టి నడచువారికి దిక్కులే లేవు.

దీర్ఘ— నీవిట్టివాఁడ వుండియు రాజుగారిని సత్ప్రవర్తకులుగ జేయలేక పోయితివేల? కాని, నీవీదినము వారికి సకల విధముల బోధింపుము, వారికికోపమువచ్చిన నాకేమి చేయగలరు? ఉద్యోగము తీసివేయుదురు. మేము నిన్ను పోషింతుము, నీకు భయమేమి?

విదూ— నడవండి, ఇట్లే చెప్పెదను, చెప్పుట కింకేమైన గలదా?

దీర్ఘ— ఇంకేమి గలదు?

విదూ— మన్నరాజువంటివాఁడు వనాంతర్గతుండాయెగా? ఏమి కాలవిపరీతము?

దీర్ఘ— అవును. నాకును చాలా ఆలస్యముగా తెలిసినది. ఏమిచేయఁగలము?

సూర— నాకదే కారణము కలిగెను. లేనిచో యేదేని ప్రయత్నము చేసియుందును.

విదూ— ఈయగ్ని యెప్పటినుంచియో ప్రజ్వలించినది. బ్రతికి వనమునకే బోయెను. ఇంకే మంచిది.

దీర్ఘ— కటకటా! నరపాధియగు మాసమానుఁ డరణ్యగామియయ్యెఁగా.

విదూ— పాపము నిండి పొర్లి పోవుచున్నది. నేడో రేపో మాళ్వభూమి విధ్వంసమైన గాగలదు. లేనిచో మహాక్షోభమైన సంభవించును. రాజో, రాణియో, నేనో యీరాజ్యమును వీడవలసివచ్చును.

దీర్ఘ— అందున కేమి?

విదూ— పరమ కిరాతకమైన పనులను నేను చూడజాలను, వినజాలను.

దీర్ఘ— కానిమ్ము. మన పని కరుగుదము పదండి,

విదూ— మంచిది. మీరు నడువుడు. నేను వచ్చెదను.

(అందరు నిష్క్రమింతురు)

తృతీయప్రవేశము సంపూర్ణము.

చతుర్థప్రవేశము.

కళావంతిసదనము, కళావంతి ప్రవేశము.

కళా— (చేత ఫలముంగొని)

గీ. స్త్రీ పురుషు లెవ్వరేని భుజింప నెద్ది
యమరులై యజరులైయుందు రవనియందు
నట్టి త్రైలోక్యదుర్ఘటమ్మైన యమర
ఫలము లభియించినను నాకు వ్యాకులమ్మె.

గీ. అల నపుంసకునకు రంభ యమరినట్లు.
పరము లుబ్ధుకు ధనము చేకురినయట్లు
ధరను కోతికి టెంకాయ దొరికినట్లు
అమరఫలమబ్బి ఫలము లేదయ్యె నాకు.

అహా? ఈఫలం బనుపమానము. ఆమూర్ఖు డిదినాకొసంగియు ని ష్ఫలంబుగనే తోచుచున్నది. దీనిం దినుటకు చాల విచారణచే యవలసియున్నది, దీనిం దినువారలు జరామరణాది బాధలం బాయుట సత్యమే, ఇది మహాత్తరవిషయమే యయ్యెను నా బోటిజాణికిది పరమసంకటము కాకపోదు. నాయీజారవృత్తి ప్రపంచస్థాయిగా జేసికొని పైకి రంగులంబూసికొని నెన్నియో సంసారముల పాడుజేసి యాధమాధమస్థితి నుండవలసినదాన నగుదు. నాపాప మింతవరకే దుర్భరంబై యున్నది. దానినింక శాశ్వత పరచుకొనుట నన్ను నేను చేతులారం గోతం ద్రోసుకొనుటయగు. బాగుగా విచారించిన నేనీఫల మేరాజునకైన నొసంగి మహాబహూకృతినంది యీదుష్ట జారవృత్తింబాసి తద్ధనముచే స్వల్పకాలమైన యానందముగ కాలముగడిపి కృతార్థురాలనై భగవత్ప్రాప్తిచే కడతేరం బ్రయత్నింతు. (యోచించి) అవును, వేరే యోచింప నేల? భర్తృహరికన్న నుత్తమునును, ధర్మప్రభుండును యీప్రపంచమున నీకాలంబున నెరులు లేరు. ఆయన యమరత్వమును పొంది ప్రపంచస్థాయిగా ప్రజల ననేక విధముల సుఖపరిపాలన గావించునట్లుచేయుటచే నాకీర్తిశరీరంబు ప్రపంచస్థాయిగా నుండగలను. అతను నన్ననేక విధంబుల గౌరవించు. గుణసుందరీ! నీయభిప్రాయమేమి?

గుణ— తల్లీ! నీకు భగవంతుడు మంచి యాలోచన కలుగజేసినందుల కనంత వందనములు. అట్లే కావింపుడు.

కళా— దాసీ! మాతలిదండ్రులు చిన్నతనంబున నన్నీవేశ్యకు విక్రయించుటచే మహానరక హేతుకంబగు నింత హేయవృత్తికిం బాల్పడవలసి వచ్చె. రంగు రంగుల వస్త్రములందాల్చి

నిష్కపటాంతఃకరణులవలె ప్రవర్తించుచు సజ్జనులనేని విషయ లోలురంగా గావించి మోసగించి యనేక హింసల పాలుజేయు నీ జారవృత్తి యెంతింత పాపమని యెట్లు చెప్పగలము. దాసీ! ఇకనైన సద్గతికిం బ్రయత్నింతము గాక! రాజసభకు నిత్యగానార్థమై యరుగ సమయమైనది. ఇక నరిగి యాయమరఫలంబా రాజచంద్రున కొసంగి కృతకృత్య నయ్యెదగాక!

గుణ— తల్లీ! అట్లే గావింపుము. నేను నీకు శిష్యురాలనై బరిచర్య గావించి తరింతునుగాక,

(ఇరువురు నిష్క్రమింతురు.)

చతుర్థ ప్రవేశము సంపూర్ణము.

పంచమ ప్రవేశము.

భర్తృహరి, దూరదర్శి, సూరసేనుడు, విదూషకుడు ప్రవేశము.

భర్తృ— మంత్రిసత్తమా! రాజ్యకార్యంబు లేమియు లకలోలములు లేక సక్రమముగా నెరవేరుచున్నవి. అల్లరులేమియు వినబడుచున్నట్లు లేవు.

దీర్ఘ— మహారాజా! తమ కెక్కడ వినబడును. తమ మనసిప్పుడు స్వస్థతలేదు. అందు రాజ్యకార్యములన్న మరింత వెగటుగా పొడచూపుచున్నట్లు తోచుచున్నది.

సూర— ప్రభూ! మేము చేయవలసియున్న సర్వకార్యములు దేవరవారి సమ్ముఖమున నొనరింతుము కాని యీమంత్రి యాధిపత్యముక్రింద మేముండము.

దీర్ఘ— (కోపముతో) సేనాధిపా! మేము మీవిషయ

మము శాసించిన యన్యాయమేమి?

సూర— న్యాయము తప్పినారనలేను. మీకు బంధుప్రీతి మెండు.

భర్తృ— మంత్రీ! ఇట్టి పక్షపాతము పనికిరాదు.

దీర్ఘ— రాజా! మీరును నిజానిజంబులరయక ముందే మాటలాడెద రేల? మీరు రాజ్యకార్యములయందు శ్రద్ధాళువులై సింహాసనాధిష్ఠితులై నేడు రేపు జరుగుచున్న పరిస్థితులెల్ల గని పెట్టుచు రాజ్యపరిపాలనము సక్రమముగ గావించినంగాని వీలు పడదు.

భర్తృ— రాజ్యభారమంతయు మీయిరువురి కొప్పగించితిమి కద. ఇక నేనెందులకు? మీలో మీరిట్లు పరస్పర కలహములు జరుపుకొనుట మంచిది కాదు.

దీర్ఘ— రాజా! సూరసేనునకు మాటలాటలయే పోట్లాటలుగా గడంగుట యలవాటైనది. అతని పేరట చాల దుర్భరముగ నున్నది

సూర— అయ్యా! తాము మాళ్వదేశోత్తర భాగము సగము క్రయమునకు విక్రయించిన యలవాటుకన్న నాయలవాటు నింద్యమగునా?

దీర్ఘ— ఏమేమి? నీనీచలుచ్ఛల నిర్ధారణ చేయించగలవా? నీవు లంచములు తినుచున్నట్లు నిర్ధారణ చేయించగలను మహారాజా! మీరు సక్రమముగ రాజశాసన సభకు రాకపోవుటయే యీసంక్షోభమునకు ముఖ్యకారణము. వీటివలన రాజ్యమునకు చెప్పందరముగాని మహానష్టము సంప్రాప్తమగును గాని వేరు కాదు. కావున మీరు ప్రతిదినము సక్రమముగ రా

జ సభాభవనమున కరుదెంచి రాచకార్యవిచారణము లు జరిపిన గాని మీ రాజ్యము నిలువజాలదు. చాల కష్టముల పాలుగా సంసిద్ధమైయున్నది. తర్వాత మీ చిత్తము.

విదూ— (గనలో) ఇప్పుడు మంచి యాలోచనమే కావించి బాగుగనే తగిలించినారు. (అని లేచి నిలువబడును)

సూరి— మహారాజా! ఇంకా వేషంబుల కెల్ల కారణమీ మహానుభావుండే. (అని విదూషకుం జూపును)

విదూ— ప్రభూ! అన్ని తప్పులును ఈ సూరసేనునివే.

సూర— కొండెములు చెప్పువాడు, ముఖస్తుతులు సేయువాడు, వీరిచే నైనం జిక్కుంజనుగాని హాస్య చతుర సంభాషణ సేయువానిచే జిక్కరాదు.

దీర్ఘ— రాజేంద్రా! మన రాజ్యమున నేడు రేపు యువే చీలిపోరాటంబులు వినంబడుచున్నవి.

విదూ— ఏమా శబ్దము?

దీర్ఘ— ఏమున్నది.

విదూ— వాడెవడో మంచిపద్యము నే చదువుచున్నాడు

ఆ. వె. ఘనదగాధజలమునను మునింగియు నీత
నేర్చి మరల పైకి నేగవచ్చు
గాని స్త్రీవిమోహ ఘన ప్రవాహమ్మున
మునుగువారికి తేలుటను లేదు.

అనియా, నీపాట బాగుగానున్నది.

భర్తృ— (కొంచెము మొగము చిట్లించి) నీవు యిట్టి మోహమున మునింగియున్నావా?

విదూ— ఎందులకు మునింగియుండను? మీరు చేసిన

మహోపదేశ మేమైన దనుకొంటిరి? మహారాజా! తమ యనుగ్రహ విశేషముచే రాత్రింబగళ్ళు నేను మహా సౌఖ్యమున నోలలాడుచున్నాను. రాత్రివేళ మన్మథుడు పీడింప నాదేహమే నాకు దెలియదు.

భర్తృ — మధ్యాహ్నవేళ నీవేమి చేయుచుందువు?

విదూ — రెండుజాముల వేళ నేను నాకుమాళ్ళు కూతుళ్లు కలిసి సంఘముగా భోజనమునకు కూర్చుండుదుము. పిల్లకాండ్రతల్లి యూగలదోలుచు దగ్గరకూర్చుండును. నేను దాని ముఖము జూచుచు కూర్చుందును. ముద్ద లోపలికి దిగదు, మింగుడుపడదు, నాకు దాన్ని దగ్గర కూర్చోబెట్టుకొని భోంచెయ్యటం అలవాటయింది లెండి.

భర్తృ — అప్పుడు మీ స్త్రీస్వరూప వర్ణనం బెట్లు? కొంచెము వాక్రుచ్చుడు.

విదూ — స్వరూపమా? వినుండు.

సీ. ఒక సేరుపుసరు గొలుసులలో పారంగ
జుగుజుగని కూడు జుర్రుచుండ
రొమ్ముల పాలు యేరులుగట్టి పారుతే
కుర్రవాళ్లవిబట్టి కుడుచుచుండగాని
పాలెక్కువైతె మాబర్రె యీపించదని
అన్నంలో పోసుకో నాసపుట్టు
అవిపోసుకొని జుర్రి యాటలాటలు రుచిమాచి
పండు గిన్వ్వెళని మండిపోయి

గీ. హాయిగా భోజనాలిట్టు లారగించి
లేచి కుక్కిమంచం పవళింపుసేవ

చేసి మరిలేచి తేగల చిమడబెట్టి
లఘు ఫలాహారముల మేమునఘు మెసవుదు.

భర్తృ— నీవు స్వప్నంలో అవి కలుపుకుంటావా?

విదూ— (చెంపలు వేసుకొని) అది పొరపాటు చెప్పితిని. అవి కిందనే రాబోవును. ఇక రెండుజాముల సంగతి. ఇంక సాయంత్రిసంగతి చెప్పనా?

భర్తృ— చాలుచాలు. మీయాశీకత్వము బాగుగనే యున్నది. మంచిది. (ఆగి) మిత్రా విదూషకా! నీవును, ప్రధానియు, సేనాధిపతియు, ఎల్లెడి పల్కులయొక్క అభిప్రాయమును బాగుగ గ్రహించితిని. కాని మీరెల్లరు అపార్థము గల్పించుకొని తప్పుదోవగా భావించుచున్నారు. మీయూహలు పొరబడుచున్నవి.

విదూ— ఏమి తప్పుదోవలు రాజా! మీతమ్ముని విక్రమాదిత్యుని మీరెపుడు వెళ్ళగొట్టితిరో అప్పటి నుంచి మీ మనస్సును నేను స్వస్థతగా నుండచూడలేను.

దీర్ఘ— (దుఃఖముతో) మహారాజా! విక్రమాదిత్యుడు గోవువంటివాడు. అట్టివానిని అపవాదమోపి వెడలనడుచుట యేటిన్యాయము స్వామీ?

భర్తృ— ఈవిషయము చాల రహస్యభాజనము. కావున నిట బ్రస్తావింప తగదు.

ప్రతీ— మహారాజా! కళానంతివచ్చి తమ దర్శనమునకై ద్వారముకడ వేచియున్నది.

భర్తృ— సత్వరమిటకు దోడ్కొని రమ్ము.

విదూ— ఇక యిక్కడికి రహస్యములు చాలించవలసి

పశ్లే.

(కళావంతి ప్రవేశించును.)

కళా— మహారాజా! వందనములు.

భర్తృ— కళావంతీ! ఇన్నిరోజు లెటఁదిరిగితివి?

కళా— మహారాజా! మేళము వెళ్ళినాను.

భర్తృ— నీవిన్నాళ్ళగానక నేను చాల సంతసించితి నీవు లేనినుండి మేళములు నడువబడలేదు. ఈదినమునుంచి నీకు జీత మేర్పాటు గావింతుము.

కళా— మహాప్రభూ! తమ కృపాతిశయముచే నాకును మహానందము కలిగినది. నేను హిందూస్థానమున తిరిగి యొకఫలంబు దెచ్చితిని. ఆఫలము స్త్రీపురుషాదు లెవరు తినినను జరామరణాది బాధారహితు లగుదురు. ఈఫలము నాకులభించినపుడే మీకొసంగ నుద్దేశించుకొంటిని. మీరిది గైకొని యాచంద్రార్కము రాజ్యపరిపాలన ధర్మయుక్తముగ గావించుచున్నను నన్ను కృతార్థురాలం గావింప గోరుచున్నదానను. (అని ఆఫలము పాదములవద్ద నిడును.)

భర్తృ— (పండు చేతికి గైకొని) (తనలో) ఇట్టి ఫలమునే నేను పింగళకొసఁగియుంటిని. ఇది యింకొక ఫలము. అడిగి తెలిసికొందుగాక! (పైకి) కళావంతీ ఈఫలము నీకెక్కడ లభించినది?

కళా— ఈఫలము నాకొక యోగీశ్వరు డిచ్చియున్నాడు. దీనిప్రభావము మహాద్భుతము.

భర్తృ— కళావంతీ! ఈఫలము మహాద్భుతమైనదనుట నిజమేకాని నీకు యేయోగి యేప్రదేశమున, యేసమయమున,

యిచ్చినావు నిజము చెప్పుము.

కళా— (వణకుచు) మహా— రాజా— ఒక— గ్రామము— ఉన్నది— దక్షిణం— దిక్కు— కాదు— ఇచ్చినాను.—

భర్తృ— (అనుమానముతో) హిందూస్థానము— దక్షిణము అన్నావు. మాటలు తడబడెను నిశ్చయము వచింపుము. ఆయోగి యిపు డెచ్చట నున్నాడు?

కళా— అతడింక ఆయూరనే యున్నాడు.

భర్తృ— ఏయూర? నేనటకు భటులనంపి నగొందును.

కళా— అత డటనుండి వెళ్ళిపోయి యుండవచ్చును,

భర్తృ— అట్లను. నిజ మేదైన దానిని జెప్పుము. నీకెవ రిచ్చియున్నారు? నీకేమియు బాధ లేదు,

కళా— మహారాజా! యీమాటలతో యేమియవసరము? తమరు తినదలంచిన గైకొనుడు. లేనిచో నాకిపుడు నురగొంపోయెదను.

భర్తృ— నేనామాటలన్నియు నిన్ను బలుకుమనలేదు. కాని యీఫలము నీకెచ్చటినుండి వచ్చినదో నిజము చెప్పుము. లేనిచో యీఖడ్గమునకు నీశిరము బలి కావలసివచ్చును.

కళా— [తనలో భయముతో] నాదేమిపోవును? శాస్త్రము! చెప్పకున్న శిరము పోవును. ఆమూర్ఖు డెటనుండి తెచ్చెనో మనకు తెలియదు. ఉన్నవాస్తవము చెప్పెదను. (పైకి) మహారాజా! మీరు నాకభయవచనం బిచ్చినచో దీని నిజవృత్తాంతము తమమ్రోల నివేదింపగలను.

భర్తృ— పో, అభయమిచ్చితిని. నిజము చెప్పుము.

కళా— రాజా! ఈఫలము నాకు మీ అశ్వశాలాధికారి యగు అశ్వపాలు డిచ్చియున్నాడు.

భర్తృ— (తనలో) ఆశ్చర్యము! ఆశ్చర్యము! ఈఫలము వానికెట్లు పోయినది. (ప్రకాశముగా) ప్రతిహారుడా! సుఖ్ షేర్ అశ్వపాలుని సత్వర మిటకు తోడి తెమ్ము.

విదూ— మహారాజా! ఇవి అమరఫలములకు పెద్దరోజులు కాబోలు. మన కెక్కడ మూడిన నవే కన్పించుచున్నవి. ఒక్క అమరఫలము తిన్న నొకడు బ్రతుకునా?

భర్తృ— (శాంతముగా) యెంతమంది తిన్న నంతమంది యమరు లగుదురు.

విదూ— ఆఅమరఫలము కోసి తలా కొంచెముకొక్క తిన్నచో మనమందరము స్థిరకాల జీవుల మగుదుమా?

భర్తృ— మనకు బ్రాహ్మణు డొసంగినపు డొకనినే తినుమని యిచ్చెను.

విదూ— ఆఫలము మీరిదివరకే తినియుంటిరి. ఈకొత్తఫలము సంగతినే ననుచున్నను.

ప్రతీ— మహారాజా! అశ్వపాలుడు వచ్చియున్నాడు.

భర్తృ— వాని లోపలికి రమ్మనుము.

(అశ్వపాలుడు ప్రవేశించును.)

అశ్వ— మహారాజ్. సలాం, సలాం. (అని వంగివంగి సలాంచేసి నిలుచుండును.)

భర్తృ— అశ్వపాలా! ఈఫలము నీ వెవ్వరి కైన యిచ్చియున్నావా?

అశ్వ— (ఆశ్చర్యముతో) యేఫల్ క్యా హైకీ, మా

లుం నై మహారాజ్.

విదూ— (ఫలము గైకొని అశ్వపాలుని దగ్గర కేగి చూపుచు) ఈఫలమునీవు యెవరికైన యిచ్చియున్నావా, అని రాజుగారు అడుగు చున్నారు.

అశ్వ— (ఆశ్చర్యాశ్చర్య మభినయించును.) మహారాజ్. యే—ఫల్—క్యా—మై—క్యా—కుచ్—నాకి—మాలుం—నై—రాజా.

భర్తృ— నీవీఫలము నెప్పుడైన చూచినావా?

అశ్వ— (తనలో) లంజయిషావంసే దానికి యిస్తే అది యీడకే తెచ్చింది అల్లా, [పైకి] మహారాజ్ యీసాఫల్ నాకి చూచి లేద్. రాజా.

భర్తృ— నీవు యేఫలము చూచియున్నావు?

విదూ— గుమ్మడికాయ పుచ్చకాయ చూచియున్నావా?

అశ్వ— మహారాజ్. నాకి గుత్తాల్కి లడ్డీఉతానే వాలాఉంది. ఐసానాఫల్ నాకికోక్డె షూవ్తాక్ రాజా.

భర్తృ— (కోపముతో) నీవీ వృక్షంలో యేఫలమును చూడలేదా? అబద్ధము చెప్పుచున్నావు.

అశ్వ— మహారాజ్ యేక్‌దఫా షూపి ఉంటాక్ రాజా

విదూ— ఎప్పుడు యెవ్వరివద్ద చూచియున్నావు నిజము చెప్పుము.

అశ్వ— యేక్ బాపనోడ్ లేజాతా హై. వాడిచేతులో షూషాం రాజా.

విదూ— మహారాజా! ఆ బ్రాహ్మణుడు ఫలము వస్త్ర

ము నంజుట్టి చంకలో పెట్టుకొని వచ్చెనుగదా! వీడబద్ధమాడు చు
న్నాడు.

భర్తృ— మంచిది, నీకెవ్వరైన యిచ్చియున్నారా?

అశ్వ— (కంపముతో) మహారాజ్ నాకి యెవర్ కో
య్యియిచ్చిఉండాది. తో యాద్ నై రాజా.

భర్తృ— (కత్తిచూపుచు) మూఢా నిజము చెప్పుము!
నీకెవ్వరిచ్చి యున్నారు.

అశ్వ— (తనలో) తలయూపుచు నిలుచుండును.

భర్తృ— (కత్తియెత్తి నరకబోవుచు) యెందుకు మా
టాడవు. నిజము చెప్పుము?

అశ్వ— మహారాజ్, యేక్ యోగి యిచ్చిఉండాది.

విదూ— ఏరేనిజమే అయి యుండవచ్చును. అడవిలో
యిచ్చినాడా యింటికి యిచ్చినాడా? యోగితల బోడిదా? వెం
ట్రుకలున్నవా?

అశ్వ— మహారాజ్ మైకో అబీనిషామే ఉంది. నాకి
యేవఖ్తుమే అడ్గితే కుచ్‌బీ షెప్పలేం రాజా.

విదూ— తాగిఉన్నావా? నీకు ప్రతిరోజును మంచి
మంచి అడగుల్లములు స్వారికై దొరుకుచుండగా నీవెందుకు
తాగియుండవు?

భర్తృ— అరే దురాత్మా! అబద్ధ మాడుదువా
ఈఖడ్గముతో నీశిరము వ్రయ్యలు కావింతును. నిజము చెప్పు
ము. పోనీ అభయమిచ్చెదను. ఉన్నమాట చెప్పుము.

అశ్వ— తనలో అభయ్ వచ్చనసే ప్రానం దైర్యం
చ్చింది. ప్రానంఉంటే జోర్ యేక్ దేషం జాకర్ బతి్కి ఉంటాం

జాక్ నైం వచ్చిపోతాను. ఒజం మెప్పి పానాదక్కించోకటం గు
కెట్టించారో స్త్రాదీ భర్తృ రాజా నై వోడ్డే. (పైకి) ఏఫలాక్క వంగిత్.
యాత్ర డేల్టున్నై. జోశీతో విరాకిభోత్ చెప్తాం సా.

భర్తృ— ఏమియు ఫాయ్దాలేదు. నిజమిక్కడనే చెప్పుము రహస్యముతో పనిలేదు.

అశ్వ— (చేతులు జోడించి) మహారాజ్ యేఫల్—తుం..

భర్తృ— (కోపముతో) ఎందుకు ఆపుతావు..

విదూ— తుమ్ములాంటి నాకు అర్థము కాలేదు.

అశ్వ— (వణకుచు) తుంగారీ—ఆ స్త్రీ—రాణీ.

భర్తృ— (అతి రౌద్రముతో) సగము సగ మెందుకు? పూర్తిగా చెప్పుము.

అశ్వ— యే—ఫల్—పింగ—ళా—రా—ణీ—మహా—ది—మ్యా—హై—

భర్తృ— ఎందుకిచ్చినది.

అశ్వ— దోస్త్రీసే ఇచ్చినది.

భర్తృ— ఓరీనాశ్వమి దోస్త్రీ హా పరపురుషా! దుర్మార్గా! నాయుపకృతినిట్టు నాయింటనే యింత ద్రోహము చేసితివా? ఒకస్త్రీ! నీవును ఆమెకును యెట్లు స్నేహము గలిగినది.

విదూ— (రాజుగారి చెవిలో) మహారాజా! ఈసంగతులు రహస్యముగా తెలిసికొన వచ్చును.

భర్తృ— నాకు రహస్యములతో యేమియు అవసరములేదు. ఇక్కడనే అడుగుదును.

అశ్వ— మహారాజ్! నాకి రాజమంజిల్ దగ్గిసేపోతూ

ఉంటే పైనించి కిందపడ్డా నాకి యెత్తుపోదు ఉండాం రాజా.

విదూ— ఆహా! తెలుసుకొన్నావు. కాని ఆలస్యముగా తెలుసుకొన్నావు.

భర్తృ— నీచా ద్రోహీ! నీకు నేనభయమిచ్చితిని. లేకున్న నీశిరము వేయిఖండములుగా ఖండించి యీఖడ్గమును దాహోపశాంతిచేసి యుందును. బ్రతికి పోతివి. మరల ఈ బద్ధగాలాడుగా మిచున్నావా? దుర్మార్గా. నిజము చెప్పవా. నీకు నామె యందున్న స్నేహమెట్లు కలిగెను.

అశ్వ— (తనలో) ఇంక నిజమే చెప్పవలయును. (ప్రకాశముగా) మహారాజా! జుప్ కా ఆపవాడి దస్ సుర్ఖ్ బదలో భోత్ రోజ్ సే దోస్తీ ఉండె. అదే యీ ద్రోష్టి కల్పి ఉంది. మహారాజ్! ఇస్మే నాది తప్పిదం కుచ్ నై. రాజా

భర్తృ— పో, స్వామి ద్రోహీ! నీకభయవచన మిచ్చుటచే బ్రతికి పోతివి, నా పేరు నీ వెంతవరకు విందువో అంత పర్యంతరము నా రాజ్యమునందుండవద్దు, (అపవారించి) సూ సేనా! ప్రధానీ! ఈద్రోహిని మాశ్వభూమి పరిహద్దుల కావలి వరకు గొట్టించుడు. నేను రాజమందిరమున కరుగుచున్నాను. నేడు సభ చాలించితిని.

(రాజు నిష్క్రమించును.)

విదూ— ఇక చతుర్దశ భువనాధిపతి ఆజ్ఞయెట్లున్నదో చూడగలము. [అందరు నిష్క్రమింతురు.]

పంచమ ప్రవేశము సంపూర్ణము,

———

షష్ఠము ప్రవేశము.

స్థలము, పింగళ రాజమందిరము.

ప్రవేశము, పింగళ_ మధుర్వాంతి.

పింగ— దాసీ! రాజ్యభారమంతయు ప్రధాని కొప్పగించి నాతిర్ంబవల్ల రాజుగారు నాచెంతనే మెలంగునంతటి మోహావేశము కల్పించుచు కొంచెమేని యనుమానము బొరయకుండ నాప్రియుడగు అశ్వపాలునితో సుఖము ననుభవించుచున్నాను. తెలిసినదా? నాచాకచక్య మిప్పటికైన గ్రహింపగలిగితివా? లేదా?

మధు— అవును దొరసానీ! పతిని వశ్యపరచుకొనుపట్ల నీకున్న ప్రావీణ్య మింకొకరికి లేదని నాయభిప్రాయము. దానియందు నీకుగల ప్రజ్ఞావిశేషము లిపుడిపుడు నాకు తెలిసివచ్చుచున్నవి.

పింగ— అవును నీకిపుడిపుడే జ్ఞానోదయము కలుగుచున్నది. స్త్రీచాకచక్యమును బాగుగా గ్రహింపుము. మూడు వందలమంది భార్యలున్నను రాజుగారు కడగంటనైన నారివంక చూడకుండచేయగల్గితి కాని అందునలుగురికడకు మాత్రము సంవత్సరమున కొకపర్యాయము పోవుచున్నాడు. దానినికూడ కొన్నిదినములలో మాన్పించగలను.

మధు— అంతమాత్ర ముండవలెను. లేనిచో మీపై ద్వేష మెక్కువగును.

పింగ— ద్వేషమెక్కువైన నన్ను వారు చేయునదేమి? రాజుగారు నాచేతి కీలుబొమ్మయై యుండ నాకెవరితో యేమి

భయము,

మధు— పారిపార్శ్వకులును మనము చాల జాగరూకులమై మెలంగవలెను. మీయింతవారికే వారితో చాల పగతురలై యున్నారు.

పింగ— రాజుగారు నాస్వాధీనులై యున్నంతవరకు ఎవరు పగతురలైనను నన్నేమియు చేయజాలరు? కాని రాజుగారవనగతము నాచెంతనే యుండుచే యాశ్రీపాలునికి అని కావకాశము నాకడనుండుటకు లభించదాయె. అందుచే నామనసంతయు వానిపైకే పోవుచున్నది.

మధు— స్నేహము యొక్క లక్షణమే యిది. (ఆకర్ణించి) రాజుగారు వచ్చుచున్నట్లున్నారు.

పింగ— దాసీ! నీవింత త్వరగా—

(భర్తృహరి ప్రవేశించును.)

భర్తృ— పింగళి దగ్గర కూర్చుండును.

పింగ— ప్రాణనాథా! విశ్వాసప్రేమ మీయాదినమందే నాకుమీయెడ గానవచ్చుచున్నది. లేనిచో యెనుకు చూచిచూచి కండ్లు కాయలు కాయవలసి వచ్చెంగదా!

భర్తృ— ప్రాణప్రియా! నిన్నుగాంచని క్షణమొక యుగమై గడుచును. కావున నేడింత త్వరగా వచ్చితిని.

పింగ— ప్రాణపతీ! ప్రతిదిన మిట్లే యనుగ్రహించి కృతార్థురాలం జేయుదురుగాత!

భర్తృ— ఇక నను క్షణమైన యెడబాయక నీచెంతనే యుండుటకు నిశ్చయించి వచ్చితిని.

పింగ— అట్లయిన నాభాగ్యమునకు మేరయే లేదు.

భర్తృ— అట్లుండనిచో యేమగును?

పింగ— లేనిచో నేను బ్రతుకజాలను.

భర్తృ— అట్లన నేల? నీకు మరణభయమేది?

పింగ— అదేమి? మరణభయ మెవరికుండదు?

భర్తృ— మరచితివా? అమరఫలము—

పింగ— అవునవును మరచితిని. ప్రాణభీతి లేదుగాని మీరు నాచెంత లేని సమయమున బ్రతికియుండియు మృతినొందిన దానితో సమానువునే. మీరువచ్చినదే నాకు ప్రాణములువచ్చును.

భర్తృ— అవును పురుష స్పర్శచేతనే నీకు ప్రాణము వచ్చును.

పింగ— (అనుమానముతో) అట్లనెదు నేల?

భర్తృ— ఇందబద్ధమేమి? స్త్రీకి పురుషుడే ప్రాణము. కావున పురుషుడు చెంతనున్న ప్రాణమువచ్చునంటిని. సరేకాని నీవమరఫల మెపుడు తిన్నావు. నిజము చెప్పుము?

పింగ— (అనుమానించి) మీరిచ్చిన తెల్లవారే భుజించితిని.

భర్తృ— ఎట్లు తిన్నావు, కోసితిన్నావా?

పింగ— అట్లడుగ నేల? కత్తితో కోసుకొని తిన్నాను. (జ్ఞపవారించి) దాసీ! ఆరత్నపిడికత్తి మరల పెట్టెలో దాచితివా?

మధు— (తనలో) మహారాజు గారిట్లడుగుట కేదో ప్రబలకారణముండి యుండును. నేనబద్ధము చెప్పిన నాకేముప్పు వచ్చునో? (ప్రకాశముగా) మీరు కత్తితో కోసి యెప్పుడుతిన్నారు,

పింగ— అవునవును జ్ఞాపకము వచ్చినది. దానిని కోయ

కనే పండ్లనో కోరికి తిన్నాను.

భర్తృ— పింగళా! ఆఫలము నీవు తినలేదు.

పింగ— అదేమి?

గీ. తమరితో నెన్నడే నబద్ధంబులాడి
నానె? ప్రాణపతీ! యిట్టులాడదగునె?
అకట! మీకడ దాచు రహస్యమున్నె?
ప్రాణపతి యింత నమ్మగా రానిదానొకో.

ప్రాణపతీ! అసత్యసంభాషణ మెన్నడైన నీపింగళ తమతో గావించెనా? అట్లుచేయుటకు వీలున్నదా? పతివ్రతాధర్మమునుభంగము చేసికొన్నదానినిగా నా?

భర్తృ— నీపతివ్రతాధర్మమును నీవింతవరకు కాపాడుకొన గలిగితివని నాకు తెలియును. కాని నాయమరఫల మిటు నాకిమ్ము.

పింగ— ఇంకను నాపై తమ కవిశ్వాసమా? (పైఁ చేయి వేసి) నేను తిననిచో మీపై యొట్టు.

భర్తృ— నీయొట్టుల నేను నమ్మను.

పింగ— నాథా! నేడు వేరురాణుల గృహముల కరిగి యుందురు. వారు నాపై కొండెములు పల్కియుందురు. నేను తినకున్న నమరఫల మెవ్వరు తిందురు? మీరు నేను దాసితప్ప నట నెవరున్నాము? దాసియే తినెనేమో? దాసీ! నీవేమయిన నెరుంగుదువా?

మధు— నేనెరుంగను. నేను దానిని తినను లేదు, చూడను లేదు.

పింగ— ఆఫలము నేను తినమరచియుండవచ్చును. నా

పెట్టెలోనుండి తీసికొని మీరే తిన్నారేమో? అందువలననే యిట్లడుగుచున్నారా?

భర్త్రు— అవును. నేను తినగలందులకే ఆఫలము నాకా మహాత్ముడొసంగియుండెను. త్వరపడి నేను నీకిచ్చియుంటిని. పింగళా! ఆఫలము నీవేపురుషునికైన నిచ్చినావా?

పింగ— పురుషుడు— వేరుపురుషుడు— నాకొరకు— యీపృథ్విలో— ఉన్నాడా— నేను— మిమ్ము తప్ప— యే పురుషుని— చూడలేదు—.

భర్త్రు— నీవు పురుషుని చూచియున్నావనుట కమరఫలమే సాక్ష్యము.

పింగ— అమరఫలములుభూమిపై ననేకములుండవచ్చును

భర్త్రు— అవును. అమరులైన మనుష్యులకూడ ననేకమందిని చూచుచున్నాము.

పింగ— ఇక మీకా సందేహమేల?

భర్త్రు— (కోపముతో) పింగళా! ఇక నీయబద్ధ ప్రపంచసృష్టిని చాలింపుము. నీపతివ్రతాత్వమంతయు నేనిపుడు గ్రహించితిని. ఫలము నీవెవరికిచ్చితివో నిజము చెప్పుము.

పింగ— ప్రాణనాథా! నేనే తినియున్నాను. మీరు పైనొట్టుబెట్టినను నమ్మకము లేకపోయిన నేనేమి చేయగలను?

భర్త్రు— నీవు తిన్నావా? నీచవ్యభిచారిణీ! ఈఅమర ఫల మెచటనుంచి వచ్చినది.

పింగ — (తనలో) మూర్ఖస్నేహము కొంతగా పరిణమించినది. (తలవంచి మాట్లాడకుండును.)

మధు— దొరసానీ! ఈఫల మదేఫలమువలె నున్నది.

పింగ— (మాట్లాడ వలదని సంజ్ఞ చేయుచును.)

భర్తృ— ఓసీ చలంపట దురాచారిణీ! అశ్వపాలునితో నీకెన్ని దినములనుంచి స్నేహమున్నది నిజము పల్కుము. మధురవాణీ నీవు నిజము చెప్పుము.

మధు— (తనలో) నిజము చెప్పకున్న నాప్రాణము పోవును. (ప్రకాశముగా) మహారాజా! ఈస్నేహము చాలదినములనుండి యున్నది. ఇది దుర్బోధా ప్రబోధితము. దానిప్రత్యక్షమేఇది,

భర్తృ— ఓస్వామిద్రోహీ! నీవుకూడ నాకెప్పుడు తెల్పవైతివేల? ఈదురాచారిణి ముందు నీవెట్లు మెలంగితివి? దుర్బోధ ఈపని చేయించినపుడే నాతో నీవేల చెప్పవైతివి?

మధు— మహారాజా! రాణిగారు భయపెట్టగా మీతో చెప్ప లేదు.

పింగ— (గజగజవణకుచు మెల్లగా) ప్రాణనాథా! యిట్టి ఫలము పృథ్విలో లేదా?

భర్తృ— ఓకపట స్వరూపిణీ! ఇంక నీచాంచల్య స్వభావము విడువలేదా?

(అంతట ప్రతీహారుడు ప్రవేశించును.)

ప్రతీ— మహారాజా! అశ్వశాలలో దొరికిన వస్తువులు తెచ్చియున్నాను. పట్టు రుమాల, రత్నఖడ్గము; అశ్వశాలలో దొరికినది తొమ్మిదిలక్షలవిలువగలచీరె అవాలీయుగా ఆకాశదంతి గృహమున దొరికినవి.

(అచ్చట ఉండును.)

పింగ— (తనలో) హా, ఆతురఫల మెంత చేసినది.

(ప్రకాశముగా) ప్రాణనాథా! దుర్బోధ నాకు దుర్బోధచే
సి దుష్టప్రవర్తన పాలు గావించె.

భర్తృ— (తనలో) (వస్తువుల పరీక్షింప అందు విక్ర
మాదిత్యుని విషయమును దుర్బోధ వ్రాసిన ఉత్తరము చదువుకొ
ని మహాక్రోధముతో పింగళవద్దనుంచి లేచి నిలువంబడి అనును.)
ఓ జారకర్మిణీ వ్యభిచారిణీ! గోముఖ వ్యాఘ్రిమా! పయోముఖ
విషకుంభమా! నీవు నిశ్చయముగ రాక్షసిజన్మమెత్తవలసినదా
నవు? ఓ పాతకీ! నీవు, నీచురాలవు నీయసత్య సంభావణమును న
మ్మి నా రాజ్యమంతయు భ్రష్టిష్ఠ్యము కావించుకొంటిని. నా
తనువు, మనము, ధనము నీకు ఒప్పగించితిని. నీవు సంతోషింప
వలయునని కాలమంతయు నీచెంత నేగడపి మూడువందల మంది
యుత్తమకుల సంజాతల రూపురేఖా విలాసవతులకువలె గుణ
మందును ననన్యసామాన్యలకైగంటనైన గాంచక నిన్నే ప్రేమిం
చితి. అట్లుచేసిన నాతో నీవు కపటనటన గావించితివి, ఛీ, క్రూ
రకర్మిణీ, పాపిష్ఠీ, దుర్మార్గురాలా! నీవంశమునకంతయు కళంక
మువైతివి. భర్తృహారివంటి చక్రవర్తి నీవిడి ఛీఛీ! అశ్వపాలుని
వరించితివా? ఓ పాతకీ! దుర్బోధ నీకు దుర్బోధ చేసినదా?
యంతఃకరణము పరిశుద్ధముగానున్న నదేమి చేయగలదు? ఓదు
ష్టభార్యా! స్వరూపవ్యాఘ్రమా, ఇందు నీతప్పేమి కలదు. నే
ను స్త్రీపరీక్షన గడతేరక నినునమ్మితి నాదేతప్పు. (ఇంక రెం
డడుగులుజరిగి) పో, పొమ్ము. అవలకు పొమ్ము. నీదుష్టముఖ
ము నాకిక చూపవద్దు. లేనిచో ఈఖడ్గముచే నీశిరము వేయి
ఖండములుగ ఖండించెద. స్త్రీహత్యా దోషము కలుగునను భీతి
ని యూరకుంటిని. అట్లుచేయ దలంచ లేదు. నీవు రాజపుత్రి వం

కమైన కపటయశస్సు కల్గించితివి. చాలును నేనిటనుండి యరుగుచున్నాను. ఇక నీకునాకిదే కడసారి చూపు. ఇది నిశ్చయమని భావింపుము. ఈ అమరఫలము తిని నేనే యనుగుడ నయ్యెదగాక, మహాదేవుని కోర్కె అట్లేయున్నది. ఓనీచ కులీనా? నీవచనములపైగల యభిమానముచే నానిర్దోష బాంధవుండగు నాప్రియసోదరుని పాపగర్వలక్షణ సమన్వితుని గోలుపోయితిని. ఈ ఘాతమే మరణాంతము హృదయశల్యమై బాధింప వలసినదేకదా? ఓపవిత్రమాతృభూమీ! ఈ అపవిత్ర ఘోరరూపిణియగు కామినిని నీయందు లీనముచేసికొన లేవా? నీకు కళంకమంటునని భయమా? ఓ కేళీగృహమా! నీవిక కాలిపొమ్ము? నేనీనీసమీపమున కడుగిడను. ఈభర్తృహరి రాజీక్షణమే అరణ్యగామి యగుచున్నాడు. ఓవస్త్రాలంకారములారా! మిమ్ము నేనుచాల దినము లీదురాచారిణి యాధీనము గావింప నందులకు క్షమించుడు. మిమ్ము నేనిదే విడుచుచున్నాను. మీలోనెయగ్ని ఉద్భవించు శక్తియున్నచో వీనాస్థితి మీరే చూచుకొండు. ఛీ! ఛీ!! స్త్రీసాంగత్యము నరకహేతువన్నపల్కులందులకేగదా!

(అని నిష్క్రమించును.)

పింగ— (మూర్ఛపోయి, రాజుగారి చివరమాటలు విని(పశ్చాత్తాపముగా) హరహరా! శంకరా! ఓభగవానుడా! విశ్వపతీ! ప్రాణనాథా! కొంచెము నిలువుడు. (అని పెద్దకేక వేయుచు) ఓ దుష్టదుర్బోధా! నన్ను చెరపితివి కదా! (తెరబడును)

షష్ఠమ ప్రవేశము సంపూర్ణము.

సప్తమ ప్రవేశము.

స్థలము, విచార భవనము.

(భర్తృహరి యేకాంతముగా ప్రవేశించును)

భర్తృ— ఆహాహా! యెంతయాశ్చర్యము!! యెంతయాశ్చర్యము!!!

శ్లో. యాంచింతయామి సతతం మయిసావిరక్తా
సాప్యన్య మిచ్ఛతిజనం సజనోన్యసక్తః
అస్మత్కృతేచ పరితుష్యతి కాచిదన్యా
ధిక్తాంచతంచ మదనంచ ఇమాంచమాంచ.

ఛీఛీ! మూడువందల కులకాంతల పతివ్రతా శిరోమణులబాసి సర్వకాల సర్వావస్థల నీనీచురాలగు పింగళ నాశ్రయించిన నేనును యిట్టిపతిని మోసగించి యన్యతగ బ్రవర్తించిన గోముఖ వ్యాఘ్రమగు పింగళయు, సర్వమునకు గారకుండగు మన్మధుడును, స్వామిద్రోహియగు నాయశ్వపాలుడును ముఖ్యముగ నీచాతి నీచములును ధిక్కృతులునై యున్నారు కదా!

హాహా పింగళా! యహోరాత్రముల నీనామమునే జపించుచుంటి. నీతేజమే నాతేజముగ భావించియుంటి. నారాజ్య సర్వస్వమునకై వ్యయించితి. నిను జేసి రాజ్యమును సైతము మన్త్రుల కొప్పగించి నీచెంత నేయుండ బ్రయత్నించితి. నీవచనముం ద్రోసిపుచ్చుట సర్వత్రోన్మూలమునకన్న నీతిభారంబైన నెపట్టె. ఛీఛీ భార్యలనెల్ల సమానభావముచే బరిపాలింపవలసిన నేను పక్షపాతినై మహాపాపమున కొడిగట్టితి. నీమూలముననే కదా మహాసాధ్వీలలామలగు మూడువందల భార్యల మహాక్షోభ నొం

దించితివి. ఛీఛీ దుర్మార్గురాలా! ఎంతకపట నాటకం బాడితివి యెంతప్రేమ కనుంబరచితివి. స్త్రీమనం బగమ్యగోచరము కదా! అహా!

గీ. ఒకనితోఁ గూడి భాషింతు రొక్కనరుని
జూతురు విలాస సంపదసొంపుగులుక
మఱియు నొక్కని దలతురు మనస్సులోన
కూర్చు ప్రియుడెవ్వడో ముద్దుగుమ్మలకును.

హా, పింగళా! ఎంతచేసితివి. విక్రమాదిత్యునిపై పెట్టిన నిందారోపణము గావించి రాజ్యమునుంచి వెడలగొట్ట చేసితివి. యెంతసాహసించితివే? నీచురాలా!

సీ. కాననంబులపాలు గావించితివిగదే
నిర్దోషి విక్రమాదిత్యు నకట!
నాకండ్లగప్పి యిన్నాళ్ళనుండియు నింత
కపట నాటకమాడి గడచితకట!
కంటివై " ప్రియపతి కావవే " యనినన్ను
మోహ సాగరమున ముంచితకట!
నిజమైన ప్రేమ యన్నిమ వెట్టి నాజన్మ
మనువ్యర్థ గావించి చనితకట!
గీ. కఠినహృదయురాల, కడదుష్టురాల, దు
ర్మార్గురాల, నీచురాల, యకట!
ఎంత మోసగించి ఎంత జేసితివె హా!
పింగళా పిశాచి! విమదురాసీ!

హా భాతృవర్యా, విక్రమాదిత్యా!

గీ. స్త్రీ సృషా వాక్యములనమ్మి చెడితినకట

కఠినవాక్యములాడి విక్రమార్కుడ! నిన్ను
నేను కామాంధమున కన్నుగాననైతి
వేదవాక్యమ్ము లేకదా నీదునుడులు.

దుష్టపింగళా! నీ కటువచనములు నేను గ్రహింపజాలక ధర్మమూర్తియగు విక్రమాదిత్యుని మాళవభూమిపాలవిభూషణుని గావించితిగదా! అహో! విక్రమాదిత్యా, తమ్ముడా! నీ పలుకులిపు డొక్కొకటి జ్ఞాపకమునకు వచ్చి నా మనసు దహించుకొని పోవుచున్నది. అయ్యో! ఎంత కామాంధుడనైతి పింగళా! ఎంత నింద నారోపించితివే? హాహా! నేను మోహసాగరమున దుఃఖసాగరమున మునింగి పోవుచున్నాను. హా భ్రాతా! హా భ్రాతా! విక్రమాదిత్యా! (ఏడ్చును)

సీ. హా విక్రమాదిత్య! హా సత్యగుణధుర్య
మోహాసమును బాసిన మునిగినాడ!
సద్విచారణము లేశము లేక స్త్రీవాక్య
ములనమ్మి నిను గోలుపోయినాడ
తమ్ముడా! స్త్రీప్రబోధమ్ముచే దుఃఖస
ముద్రమునను మున్గి పోయినాడ
ఈర్ష్యాభిచారిణి నిను నన్ను గూడ వ
నాంతర్గతుల జేయ దలచినాడ
మఱతు నన్నను హా నీదు మాటలయందు
మనవునకు రాదయున్న వో మహితహృదయ!
అన్ని యనుభవములను నే గన్నవాడ
భిక్షపాత్ర ధరించి నే వెడలువాడ,

హాహా భ్రాతా! నే నిన్ని మాటలని జ్ఞాపకము చేసుకొనవలయు

ము? నాహృదయము ఇట్టి దగ్ధిచే దహించుకొని పోవుచున్నది. నాసోదరుని విక్రమాదిత్యుని సూర్యసమప్రకాశుని, పరిశుద్ధమనస్కుని, నిరపరాధుని, నిర్దోషిని, నీపై నిన్ను దుర్వచన బాణపరంపరలకు గురిజేసితినిగా. హా! విక్రమాదిత్యా! నేను గూసిన యావచనములు నీహృదయము నెంత కలంచెనో? అక్షోభమునకు ప్రతిఫలమే యిది కాబోలు. అయ్యో! ఈవ్యభిచారిణి పింగళామోహాలుబ్ధుడనై నిను దేశాంతర మంపితిని. ఎంతసాహస మెంతసాహసము! అత్యుగ్రభయంకర క్రూరసాహసము గావించితినే? ఓ శివశంకరా! ఓ భగవానుడా! నాజ్ఞానము నశించెనుగా! ఓవిక్రమాదిత్యా! నీవన్న ప్రతివాక్యమును వేదవాక్యమువలె జరిగినదికదా. మోహసముద్రమున మునిగి నశించి పోవలసిన సమయము మీ తెచ్చినదికదా. అయ్యో! దీనికి తరుణోపాయ మేది? ఓపాపీ! పింగళా! నన్నింతకు పాల్పరచితివే. అయ్యో ఎంత దానవే? ఓ విక్రమాదిత్యా! ఒక్కసారి దర్శనమొసంగి ఈపాపి భర్తృహరి శిరము ఖండించిపొమ్ము. హా! ఇక విక్రమాదిత్యు డెట్లు రాగలడు? ప్రతిజ్ఞ గైకొని యేగెగదా! భ్రాతృస్నేహమును పాటింప జాలనైతినిగా. రామచంద్రునిపై లక్ష్మణుని కెంత ప్రేమయో ఎంతభక్తియో నీవట్లు నాయెడ ప్రవర్తించితివి. రాముడు లక్ష్మణస్వామి మూర్ఛిల్లినపు డెంత దుఃఖించెనో నేను నాదుఃఖ మంతకు వేయిమడుంగు లధికముగనున్నదికదా! పింగళ బోయిన దానివంటి స్త్రీలు మరివేలు లభింతురుగాని సోదరుడు — నాతల్లిగర్భమున జనించిన సోదరుడు లభించు నెట్లు? రాముని శ్లోకము నిజముగదా. ఓరఘువరా! రామచంద్రా! నీవచన మమోఘముగదా.

శ్లో. దేశేదేశే కళత్రాణి దేశేదేశేచ బాంధవాః
తం దేశం నప్రపశ్యామి యత్ర భ్రాతా సహోదరః.

భ్రాత నెట్లు లభింతురు? యెంతవిస్మయముగ వచించితివి. హా హా! స్త్రీకొరకు తమ్ముని గోలుపోయితి. హా విక్రమాదిత్యా! నా యకృత్యంబెల్ల మరచిపొమ్ము. నీయన్న భర్తృహరి మాళ్వదేశాధీశ్వరుడు కాడు. వీడరణ్యవాసియగు నొక యోగిగా భావింపుము, శరీరమున భస్మధారణము గావించి యిదే యరుగుచున్నాడు. ఓ మనసా! నీవు కామదేవుని చేతజిక్కి చేసిన యకృత్యముల ఫలము చేతికి బొందగలిగితివి. ఇకనైన యీశంకరుని ధ్యానించి భక్తియుక్తిగ బూజించి ముక్తినొందుము, మోహపాశ వీడుము. అయ్యో! నేనిట్లు వృధా కాలవ్యాపకము గావించుట యేల? కాషాయ వస్త్రముల సమకూర్చుకొన వలయునుగదా. ఇక నరుగుదుగాక. (అని నిష్క్రమించును)

సప్తమప్రవేశము సంపూర్ణము.

—•—

అష్టమప్రవేశము.

ప్రవేశము. భర్తృహరి.

భర్తృ— (తనలో) ప్రధానికిని సూగసేనునికి రాజ్యమప్పగించి యరణ్యమునకేగ వారిని పిలుచుకొనిరా సేవకునంపితిని. వారింక నేలకో యాలస్యము గావించుచున్నారు.

మ॥ మలభూయిష్ఠవు తోలుబొమ్మయగు కొమ్మంజూచి విద్వాంసుడున్
బులినశ్రోణి, మనోహరస్తని, నవాంభోజాస్య, నీలోత్పలా

ష్ఠి, లజ్జాతన్వియాటాచుమాత్తుడగు, హా ద్విం దుక్, నమించుంభలీ
భళియుంచన్వినులొంచు మోహావిస్మృతిం భావింపగా నిద్రమా
మ. నరకద్వారము, సాహసాకరము, పుణ్యస్వర్గపథఘ్నంబు, దు
ష్కరమాయాశతపేటి, దంభనిధి, దోషస్థాన ముద్రప్రమో
త్కరసుక్షేత్రము, కాలకూటమమృతాకారంబు స్త్రీ యోగ
(తనుః)
భరణవ్యాధుస్సృజించె ప్రాణుషగళోద్బంధక్రియా పాశముల్.

ప్రతీ— మహారాజా! మంత్రియు సేనానాయకుండును మరి కొందరు ద్వారముకడ వేచియున్నారు. అనుజ్ఞయైనచో వారిం బిలుకొని వచ్చెద.

భర్తృ— మంచిది, తీసికొనిరమ్ము.

(కొందరు ప్రవేశించి నమస్కరించి కూర్చుందురు)

భర్తృ— దీర్ఘదర్శీ! నా మనంబు రాజ్యకార్యంబులపై నుండి తొలంగినది. ఈ రాజ్యవైభవము, భవనము, భూషణములు, స్త్రీలు, స్త్రీవిలాసములు సర్వమానిత్యములని గోచరమగుచున్నవి. ఇవన్నియు నాకు విషస్వరూపములుగా గన్పట్టుచున్నవి.

దీర్ఘ— మహారాజా! (చేతులు జోడించి) ఇట్లు మీరెంత విరక్తినొంది రాజ్యమునుండి స్త్రీలనుండి మీ మనంబు వేరముచే తమమాత్రమున ప్రయోజనము లేదు. ఈ సంసార సముద్రమున మహాకల్లోలములు జరుగును. న్యాయాన్యాయ విచక్షణ గలిగి అన్యాయమును పరద్రోలి న్యాయముగ ప్రవర్తించుట తమవంటి రాజుల ధర్మము. సంసారముగురించి భయభ్రాంతులై లేక కోపభ్రాంతులై తిరస్కరించినంతమాత్రమున నేమి

ఫలము లేదు. మహాకోటీశ్వరుల కెల్లర కుపదేశించి సన్మార్గము జూపగల తమకు నేను దెలుపగలవాడను కాను. మీకు తెలియని విషయములు లేవు.

భర్తృ— ప్రధానీ! ఈ ప్రపంచము సంసారము మిథ్య. మాయ, స్వప్నము. ఇదంతయు అబద్ధము గాని సత్యమీషన్మాత్రమును లేదు. "యద్దృశ్యం తన్నశ్యం" అని కనబడునదెల్ల నశించునది. అట్టి నశ్యపదార్థములపై భ్రాంతియేల? నిత్యానిత్యముల నెరింగి అనిత్యముల వర్జించి నిత్యమైన సుఖమును సంపాదించుకొనుటయే ముక్తికి హేతువగును. చూడుడు. ప్రపంచమున—

శ్లో. భోగే రోగభయం కులే చ్యుతిభయం విత్తే నృపాలాద్భయం
మానే దైన్యభయం బలే రిపుభయం రూపే తరుణ్యాభయం
శాస్త్రే వాదభయం గుణే ఖలభయం కాయే కృతాంతాద్భయం
సర్వం వస్తు భయాన్వితం భువి నృణాం వైరాగ్యమేవాభయం

అందువలననే నేను వైరాగ్యమవలంబింప నిశ్చయించితిని. ఇక నేను గంగాతీరమునందలి యరణ్యముల వసించు మహాత్ములకు శిష్యుడనై వారిచే గురూపదేశమును బొంది భిక్షాధారణగా బంచుకొందును. ఎనుబదినాలుగులక్షల జీవరాసులలో మనుష్యజన్మము దుర్లభము, గావున నీమానవజన్మమున తరుణోపాయము గావించుకొందును.

పునరపి జననం పునరపి మరణమ్
పునరపి జననీ జఠరే శయనం
ఇహ సంసారే బహు దుస్తారే
కృపయా పారే పాహి మురారే. భజ.

కావున నేనిక పరమేశ్వరుని శరణుబొంద నరణ్యముల కేగుదు గాన నీరాజ్యము నెప్పటియట్ల జూచుచుండుము.

సూర — (తనలో) దూరదర్శి మాటాడకొన్నాడు. (ప్రకాశముగా) మహారాజా! మీరు భిక్షాధారణము సేయుటకు తలపెట్టితిరిగాని యిది మీకు తగదు. (చెవిలో) స్త్రీలు సర్వదా దుష్ప్రవర్తననే చేయుదురు. దానికి మనము లెక్క సేయరాదు. పింగళరాణి దుష్టకర్మ మాచరించినమాత్రమున తమ కేమాయె? ఇంకొక త్రిలోక సుందరిని జేసికొనవచ్చు. (ప్రకాశముగా) మహారాజా! ఇట్లు రాజ్యముం బాసి యేగుట యుచితముగాదు.

భర్తృ — ఇచ్ఛలేని సంసారము నేల చేయుమందువు? నాకిచ్ఛయే యున్న పింగళను శిక్షింపలేనా? సంసారమందలి ప్రతి విషయము దూష్యముగా గాన్పించుచున్నది. (తలవంచి కూర్చుండును)

దీర్ఘ — రాజేంద్రా! భగవత్కృపచే లబ్ధంబైన రాజ్యంబు పాలించుకొనుచు మూడువందలమంది భార్యలతో హాయిగ కేళీ విలాసముగ గలుగు సుఖములం బొందుచు సంసారమునందే యుండి ధర్మముగ రాజ్య పరిపాలనం గావించి ముక్తి బొందరాదా? ఇట్లు సంసారత్యాగము గావించిననే కాని ముక్తి లేదా?

భర్తృ —

శ్లో. రమ్యం హార్మ్యతలం నకిం వసతయే శ్రావ్యం నగేయాదికం
కింవా ప్రాణసమా సమాగమసుఖం నైవాధికప్రీతయే
కింతు భ్రాంత పతంగ పక్షపవన వ్యాలోల దీపాంకుర

చ్చా మాచంచలవాంఛలయ్యసకలం బనన్యవనాంతంగతాగ వారెల్లను తెలియని బిచ్చివారై యట్లు చంచలభోగములం బాసి శాశ్వతభోగార్థమై వనాంతర్గతులైరి,

సూర.— మహారాజా! వృద్ధాప్యంబున వనంబున కరిగిన చింత లేదు కాని వయసుండగా నేంచె ననుచున్నాము.

ధర్మ.— సూరసేనా! నీవేటి మాటలాడుదువు?

చ. శ్రుతిగా నిరోగములయి దేహము నొంపకమున్దె యింద్రియ
ప్రతిహతి లేకమున్దె తనవార్ధివిరామము గాకమున్దె పం
డితజనుడాచరింపదగు తీవ్రప్రయత్నము ముక్తికై మహో
ద్ధతగృహ చిల్లుగాలుతరి బావిని మాటలు ద్రవ్వఁబోవునే?

దీర్ఘ.— మహారాజా! సంసారము దుఃఖభాజనంబందురే గాని నాకది సమ్మతము గాదు. ఇందుకు కష్టమున్నను దాని వెంటనే సుఖముగూడ గలదని నాయభిప్రాయము. కావున మీరు రాజ్యంబు గాయక పుణ్యకర్మములు సత్కర్మము లాచరింపుచు సుఖము బొందగలరని నాయభిప్రాయము.

ధర్మ.— దూరదర్శీ! ఇటు వినుము.

ఉ. మంచివె పండువెన్నెలలు మంచివె పుష్పవనప్రదేశముల్
మంచిదె నానుసంగమ సమాగమసౌఖ్యము చాటువాక్యము
ల్మంచివె మంచిద్రాక్షయును మానవతీముఖపానసమాస్వనంబు
మంచివి కాని యనిత్యమని మానసవృత్తి నెఱుంగువారికిన్.

అదియుంగాక జ్ఞానము లేని సర్వసుకర్మంబులును నిష్ఫలంబులే గదా.

దీర్ఘ.— రాజేంద్రా! ఈసంసారమున చావువరకును నిశ్చయసుఖము లేదందురా?

భర్తృ—. చాపల్యమునకు ఆనగా ఆయుష్య మెన్నివత్సరములుగా భావించుచున్నారు. వినుము.

ఉ. ఆయువు నూరువత్సరము లందు సగంబు నిద్రచే
నాయురలో సగంబు గతమయ్యెడు బాల్యజరాప్రసక్తిచే
బాయక తక్కినట్టి సగభాగ గతించు ప్రయాసవృత్తిచే
నాయువు చంచలంబగుట ప్రాణులకెట్లు సుఖంబుచేకురున్

విదూ—. మహీపతీ! భర్తృహరి చక్రవర్తీ! దారాపుత్రాదిక మహారాజ్య విభవమువీడి మీరీయావేశమున నేగుదు మనుచున్నారు కాని యిట్లగి మానసును పదిలపరచగలరా!

భర్తృ— మిత్రా! వినుము.

శ్లో. భోగా న భుక్తా వయమేవ భుక్తా
స్తపో న తప్తం వయమేవ తప్తాః
కాలో న యాతో వయమేవ యాతా
స్తృష్ణా న జీర్ణా వయమేవ జీర్ణాః.

విదూ— మహారాజా! మీరు కోపగింపనిచో ఒకమాట తెలుపుదును.

భర్తృ— సంతోషమే. తెలుపుము.

విదూ— శృంగార విలాసమునందు బొత్తిగా ప్రవేశము లేని నన్ను స్త్రీవిషయమున మోహిని, చంద్రముఖి, కమలనయన యగు స్త్రీ కోమలాంగకముల ననేక విధంబుల వర్ణించి నేడిటు త్యజించుట యేటిమాట? మీవలననే నాడా మాటలు వింటిని. నేడీమాటలు వినుచున్నాను.

భర్తృ— మిత్రా! వినుము.

చ. స్తనములు మాంసపిండములు చక్కని భాగరుకుండలంచు నా

ననముక ఫాలయంబు తుహినద్యుతితుల్యమటంచుమూత్రిభా
జన జఘనస్థలంబు కరిచారుశిరస్థలమంచు కామినీ
జన మలినాంగముల్ సుకవి చాతురి వర్ణనకెక్కెనిమ్మహీ

మితాత్రి! ఇట్లే భావించి కండితుండు శలభం బగ్నియందు ఫల భ్రాంతి బొంది పడునట్లు స్త్రీవ్యామోహాగ్నింబడి దహింపబడుచున్నాడు. భస్మీపటలం బగుచున్నాడు. చేప యెఱ నందుకొని సత్వరము నశించుచున్నది. హరిణము మధురగానము వినసిలచి మృగయుని బాణాఘాతముల పాలగుచున్నది. తుమ్మెద కమలమునసంజిక్కి నశించుచున్నదికదా. ఇట్లన్నియు తెలసినవారమయ్యు మనము సంసారమునం జిక్కుచున్నారము,

విదూ— మహారాజా! (ఏడ్చుచు) ఈరాజ్యప్రకరణము జ్ఞప్తియందే యుంచుకొనరా?

భర్తృ— ప్రాణావసాన సమయమున నేవియు నెంట రావుకదా?

దీర్ఘ— మహారాజా! మీరిట్టి మీయంతశ్శత్రువుల జయింపనిదే యట్టి కఠినకార్యము బూనరాదు.

సూర— రాజా! అమాట నిజము.

భర్తృ— అశత్రుప్రలు సంసార రక్షులను గెల్చునుగాని సహోగింద్రుల మాబోటివారిం గెల్వజాలవు. నా భావము వినుండు.

చ. సకలశుభంబులిచ్చు ప్రియా సంపద వచ్చిననేమి దానిచే
ప్రకట విరోధిమస్తకముపై శిరముంచిననేమి దానిచే
నికట ధనంబుచేహితుల సేర్పగ నేలిననేమి దానిచే
వికృతముగాక ప్రాణికి భువిందనుపుండిన నిష్ఫలమ్మెకా.

దీర్ఘ— మహారాజా! ఘోరకాననములు అతిసుకుమారమగు మీతనువునకు దుఃఖప్రదములు కావా?

భర్తృ— నాకేమి భయములేదు. కాంచుము,

శ్లో. అకించనస్య దాంతస్య శాంతస్య సమచేతసః
సదా సంతుష్టమనసః సర్వాస్సుఖమయాదిశః,

దీర్ఘ— మహాత్మా! అట్లయిన మీరు వనంబున కేగుటయే నిశ్చయించితిరేని మేమీ రాజ్యభారము వహింపజాలము. మాజీవితములు మీవలననే సఫలీకృతములు కావలయును గాన మీవెంటనే వచ్చి వనముల మీసేవసలుపుచు కృతకృత్యులమగుదుము,

సూర— నేనదే యభిప్రాయపడుచున్నాను.

దీర్ఘ— మహారాజా! ఈవిషయము పౌరులలో చాలామందికి తెలిసి బహుసంఖ్యలు వచ్చుచున్నట్లు తెలియవచ్చినది. శ్రీరాములవా రరణ్యమున కరుగునపుడు పౌరులయందుగల దుఃఖమిపుడు పౌరులయందు ప్రవేశించెను మమువీడి అరణ్యమేగ వీలులేదు. మీవెంట వత్తుము.

భర్తృ— కాదు కాదు, మీరు నాప్రజల సంతోషపరచుటయే నాసేవ జేసినట్లు. అన్యథా ప్రవర్తించిన నన్ను నొప్పించినట్లే

ప్రతీ— మహారాజా! పింగళీ రాణిగారి తండ్రిరాజ్యమునుంచి యొకభటుడు వార్తదెచ్చియున్నాడు. దుర్బోధయను దాసిని రాజ్యాంతరము వెళ్ళగొట్టిరట. తమ అరణ్యాగమనవార్తకు మహాదుఃఖము నొందుచున్నారట.

విదూ— దుర్బోధను రాజ్యమునుంచి వెళ్ళగొట్టినారా? ఇదిగో బహుమానము. (అని యిచ్చును)

(గులాబ్ చంద్ మాణిక్ చంద్ ప్రవేశింతురు)

గులా— రాజుగారికి తగినట్లు రెండు వచనములు చెప్పెదను.

మాణి— నిజము ఇపుడు నాకున్న సెభాషు చెప్పెదను.

గులా— మాణిక్ చంద్! యెంతటి ధ్యానము మాకు?

మాణి— దీనికన్న నేడంతన జ్ఞానము గలదు. తొంబది రెండు లక్షల నష్టానకు రాజద్రోహి యోగినాడు యున్నాడు. దేవా! నీయాజ్ఞ శిరంకుశాన కదా?

గులా— ప్రతీహారీ! మా రాక రాజుగారికి ఎరిగింపుము.

ప్రతీ— రాజా! ప్రజలు తమ దర్శనాభిలాషచే వచ్చినారు.

భర్తృ— ఎవరెవరు?

ప్రతీ— గులాబ్ చంద్ షా మాణిక్ చంద్ షా వగైరాలు వచ్చినారు.

భర్తృ— ఓహో, ముఖ్యులైన వారిని దోడ్కొని రమ్ము.

గులా— మాణి, (నమస్కారములు చేసి కూర్చుందురు)

మాణి— మహారాజా! ఇంతవరకు తాము ప్రజల కన్నబిడ్డల వలె పాలించితిరి. ఇపుడు ఇట్టి నిక్కట్టులు పెట్టు మా భాగ్యము ఫలించినదా? తాము భస్మధారులైన మాకు భస్త్రము లభించదా?

గులా— అన్నదాతా! మేము నిన్నరణ్యముల పాలు గావించుకొని షడ్రసోపేత భోజనములం గోనగలుగుదుమా? అట్లిప్పటికిం గా జేరదు.

భర్తృ— పౌరులారా! మీరు పొరపడుచున్నారు.

మనోవాక్కాయములఁ త్రికరణశుద్ధిగ నిశ్చింతతో యరణ్యమున తిరుగుచున్నవాఁడ. దీనిఁగురించి మీరు విచారించవలసిన పని లేదు. మీరు నన్ను నిర్బంధింపరాదు. అట్లుచేసియు ప్రయోజనముండదు. అనురాగమున్నంతవరకే ప్రతివిషయము రుచించును. విరాగముకల్గి అవేవెగటులై తోచును. ఆవిషయముపట్లుంచి మీకొక హితము బోధింతును వినుండు.

మ. కపటస్నేహముగాని స్త్రీలవలల జిక్కంబోకుఁడీ మీరు నా
యుపదేశంబు గ్రహించి మానసము సంపూర్ణంబుగా నివ్వరా
చెపుఁడక్కాంతలకుఁ; బరీక్ష లెపుడెప్డే సేయునో కానిచో
విపరీతంబగు కృష్ణసర్పమును నిర్భీతిఁ బిడం జెల్లునే?

సీ. పరవశత్వము నొంది బహువశీకృతులరై
వర్తింపబోకుఁడీ! వనితలందు
జారకాంతలతోడ జేరి సఖ్యము సేయ
గానీకుఁడీ! కులకాంతలందు
ధరపతివ్రతచరిత్రావళి నపుడప్డు
బోధించుఁడీ పుత్త్ర బోడులందు
ధరపుత్త్రకాములై దారానురాగులై
జ్ఞానులై యుండుఁడీ చానలందు

గీ. స్వానుభవమున రచియించి నానుగాన
నాదు సూక్తులను మదినుంచి నడచుకొండు
ధర్మమార్గము కామమ్ముం దవిలి తుదిని
మోక్షసామ్రాజ్యపదవిని బొందుఁడయ్య!!!

మాణి— రాజుయోగియైయుండ ప్రజలు భోగులై యుండగలరు? స్వామీ! మేముకూడమీవెంటసేవనములకు వత్తుము

మేముకూడ యోగులమగుదుము.

భర్తృ— పౌరులారా! విరక్తినొంది నీనామనంబును రక్షింపఁజాలను. మీరుమీమీతావులకరిగిమీమీకాంతలతో పైవిధమున బ్రవర్తించుచు చతుర్విధఫలపురుషార్థసిద్ధింబొంది ధన్యులరుకండు. ఇంకొకవిషయము పౌరులారా! నాసోదరుఁడు విక్రమాదిత్యుఁడు మీచేఁగనంబడినచో నామారుగ చేతులజోడించి మీరుతోడిదెచ్చి యాతనినీసింహాసనంబున నిల్పుఁడు. అంతవఱకుమంత్రియు సేనాధిపతియు మీయోగక్షేమము లరయుచుందురు. విదూషకుఁడువిక్రమాదిత్యుని వెదుకంబోగలఁడు. నామనసు బత్యాతురతనున్నది. కాలయాపనంబున కోర్వఁజాలదు. ఇకఁ బోయి కాషాయాంబరముల సేకరించి ధరింపవలెను. వెళ్ళుదును (అనిలేచును)

విదూ— తాము- హారాజా! కాషాయాంబరము లధరింతురా! ఎవ్వఁడువాఁడు కాషాయాంబరముల దెచ్చునది. చూడఁగలను. వాఁడేని నేనేనిహతులను కావలెను.

భర్తృ— మిత్రా విదూషకా! నామనంబు సంసారపరిత్యాగము కావించినది. అందుకీవు ప్రయత్నింపవలదు. ఇదివరకు నీపల్కుల వినకచెడితిని. తగిన ప్రతిఫలమననేల? నాలలాట లిఖితము నాకు ముక్తిమార్గముగ నీమార్గము స్ఫురించినది. నీవు తగురీతి మాతమ్ముని వెదకితెచ్చి యుక్తియుక్తముగ రాజ్యపాలనం బాలింపజేయుము.

విదూ— రాజా! నేను మిమ్మెడబాయఁజాలను. మీవెంటరా సంసిద్ధుఁడనై యున్నవాఁడను.

భర్తృ— మిత్రా! అయుడవులంగు నీవుకష్టములు స

హింపజాలవు. సంసారమునుండియే సదాచరణచే మోక్ష మొందుదుము.

విదూ— అట్టిత్రివసే మీరు మాత్రి మెందులకు ము క్తినొందరాదు.

భర్తృ— విరక్తినొందిన నామనంబు అనురక్తి నొంద జాలదు. నాబోటివారి కిదే శరణ్యము.

గులా— హా రాజచంద్రా! మీ రరణ్యమున కేగిన మమ్మె ల్ల గొనిపొండు. మేము సంసిద్ధులమై యున్నాము.

ప్రేమా— నేనును అదేమనవి చేసికొనుచున్నాను.

భర్తృ— పౌరులారా! మీకాభయ మెందులకు? ప్రధానీ! నాప్రజలెల్లర భావించుచున్నారు. వీరిని నీకు ఒప్పగించితిని. సత్రీమ పద్ధతులపై నేనున్నట్లే పాలింపుము. నామనము చాలవిరక్తి నొందినది. కక్కినకూటికి కాసపడుట చెల్లునా? ప్రతిహారా! కాషాయాంబరములం దెచ్చియిమ్ము.

ప్రతీ— మహారాజా! ఇవిగో (ఇచ్చును)

భర్తృ— (ధరించుకొని) జయ్ నిరంజన సద్గురూ!

(సభ యంత దుఃఖాక్రాంతమగును)

దీర్ఘ— (త్వరగా లేచి రాజుగారి వద్దకువచ్చి)

గీ. కట! కాషాయవస్త్రము లట్టిగట్టుటుల
కాననంబుల కేగగా బూనుకొన్న
నెవరి కప్పగించితిరి మా కెవరుదిక్కు
రాజు లేని రాజ్యము జేసి పోజనునొకో?

రాజా! మిమ్ము నమ్మియున్న మమ్మిట్లన్యాయము జేయదగునా? రాజా!

భర్తృ— గీ. మేము కానలు జేరుచున్నాము రాజ్య
మంగనలును సంసారంబు సాంగముగను

మిథ్యయే కాన నతిమోహ మధ్యమునను
కుందకీడు నిత్యసుఖమును – బొందుడయ్య.

[అని నిష్క్రమించును.]

{విదూషకుడు పౌరులందఱు వెంటగొంపుదురు}

గీ. మాయభాగ్య దేవతజేసి మమ్ముఁబీడి
మాదు కల్ప వృక్షంబు మాదు కామ
ధేనువడవికి జనుచుండె దేవదేవు
నిచ్ఛయెట్లున్నదో కదా! నిశ్చయింప.

దీర్ఘ— (దుఃఖించుచు) ఓసూరసేనా! రాజుగారు రాజ్యపరిత్యాగము జేసిపోవుచున్నారు. పింగళి రాణి దుర్మార్గము చేసియింతకు మూలకారకురాలైనది. హాహా! స్త్రీవిశ్వాసము నమ్మరాదు, స్త్రీని నమ్మరాదు. మనకు బాగుగా తెలిసివచ్చినది. రాజుగారు వచియించినట్లు స్త్రీలను సాధ్యమయినంతవరకు భయభక్తులనుంచుచు నీతివచనము లుపదేశించుచు నీచులను దగ్గర రానివ్వక యుంచవలెను. నీసైన్యము జాగ్రతగా యుంచుము. నేనుపోయి ప్రజలకు సమాధానము చెప్పివత్తును. అయ్యో! సూరసేనా యెంతజరిగెను.

సూర— మంచిది. మీరుపోండి విక్రమాదిత్యుని కొరకు పరిచారకులం బంపుదును.

దీర్ఘ— అవును విక్రమాదిత్యునిముందువిచారింపవలెను.

సూర— హా! రాజ్యమున కేమి చరిత్రము సంభవించినది. యెంతలో నెంతకల్లోల మయ్యెను? దేవా! ఏమిగతి? నీయాజ్ఞ కొట్లున్నది. (నిష్క్రమింతురు.)

చతుర్థాంకము సంపూర్ణము.

భర్తృహరినాటకము.

పంచమాంకము.

—∞※∞—

ప్రథమ ప్రవేశము.

రాజమహాలు. ప్రవేశము మధుర్వంతి, పింగళ.

పింగ— హాదాసీ! యెంతపని జరిగినది. అయ్యో! పురస మాచారము లేమే?

మధు— (దుఃఖముతో) తల్లీ! యేమిపురసమాచారము లు? నేనీనోట బలుకజాలను. అయ్యో! ఉజ్జయినీ నగరమునకు సూర్యాస్తమయ మైనది. ప్రజలవీడి రాజ్యముం బాసి భర్తృహరి ప్రభుండు అరణ్యగామియైనాడట. ప్రజలందఱు హాహాయన నేడ్చుచున్నారు. ప్రజలచిత్తము లొకచోట లేవు. రాజులేని రాజ్యమయ్యెను. ముంగిళ్లు సర్వాలంకార శోభితములై కళకళలాడుచు లక్ష్మీతాండవంబాడ నలరారు రాజవీధులెల్ల పాడుబడి పెద్దమ్మ కాలవాలంబులై దరిద్రిమా! యున్నవోహాహాయను చున్నవి. రాణివాసములం దెక్కడగాంచినను దుఃఖములయొక్క

హాహాకారంబులే వినంబడుచున్నవి. ప్రపంచమంతయు ప్రళయకాలముయొక్క వైభవము నిపుడే చూపుచున్నదా యను నట్లు చూపుచున్నది. ఉజ్జయినీ నగరమందలి ఆబాలవృద్ధులు బొబ్బలిడి యేడ్చుచున్నారు. అయ్యో! ఇక యెక్కడియుజ్జయిని? దీని విలాస మా రాజచంద్రునితోనే అరణ్యముల పాలాయెను. తల్లీ! ఎంతిలో యెంతయయ్యెను? హా!

పింగ__ హాప్రాణనాథా! హాప్రాణనాథా! (అని మూర్ఛిల్లును)

మధు__ తల్లీ! యూరడిల్లుము. (శైత్యోపచారములం జేయును)

పింగ__ హా, హా! ఇంకేమి యూరడిల్లుమందువే.

సీ. హాహా మనోనాథ హా భానుకులదీప
హా కాననముల పాలైతివయ్య;
హాహా విమలతేజ హా భర్తృహరిరాజ
హా యెంతలోనె యెంతాయె నయ్య;
హాహా జగద్వంద్య హా శౌర్యగుణధుర్య
హా యింత యాపని యరయ నయ్య!
హాహా కృపాంభోధి హా శాంత గుణనిధీ!
హా యెంత కులఘాత కైతివయ్య
గీ. ఇంత ద్రోహిని యింత వినీతి హృదయ
నింత దుర్మార్గురాలిని యింత క్రూర
కర్మురాలిని నన్ను నీ ఖడ్గమునకు
బలియొనర్చి మహాకీర్తి బడయ రాదె!

హా, ప్రాణపతీ! దుష్టవ్యభిచారిణి నగు నాశిరఃఖండనంబుగావించి

అఖండయశోమండనాయమానుండవై నీయఖండ భూమండలముఁ బరిపాలింపవలసిన నీవు అరణ్యగామివైతివా? అయ్యో యెంతద్రోహిని, యెంతపాపిని, అయ్యో నామరంది విక్రమాదిత్యుని మహాగుణసంపన్నుని యన్యాయముగా నీవరకే వెళ్ళఁదరిమితిని. దానికిదేఫలితమా! పరమాత్మా! నాసుఖభాండారము నొక్కమ్మడి భిన్నాభిన్నములుగావించితివా, హాదుర్బోధా! కౄరరాక్షసీ! పిశాచి, రక్కసీ, నీవు నన్నెంతకుఁ దెచ్చితివే! యెంతమోహాంధకారమున బడద్రోసితివే. స్వామీ! నాతప్పు క్షమింపరాదా! మరందీ! నన్ను నీ కృపాదృష్టిం బరికించి కృతార్థురాలిచేయవా, హా, హా, హా, నేనిప్పుడెట్లు కరుగుదు నేమిచేయుదు నా ప్రాణమెట్లుపోగలదు. ఆత్మహత్య గావించుకొనినా నాపతి నాకెట్లగపడును? ఆయన పాదములపైబడి నా మొరాలింపప్రార్థింతు లేదా పాదములపైమరణింతు హా, హా, హా, అయ్యో అయ్యో నేనేమిసేయుదును. (అని యేడ్చును).

మధు— అమ్మా! యూరడిల్లుము, ధైర్యమూనుము. చేసినకర్మ మనుభవింపక తీరునా? లలాట లిఖితము దప్పింప బ్రహ్మతరమైనగాదు; యూరడిల్లుము. యేడ్చిన ఫలిత మేమియు లేదు పైన దేహారోగ్యమునకు భంగముకలిగి యింకొక బాధయధిక మగుటతప్ప వేఱులేదు కదా. "భవితవ్యం భవత్యేవ, కర్మణామీదృశీగతిః" అనియున్నదికదా దుఃఖింపకుము. ధైర్యము వహించి ఈశ్వరధ్యానము గావింపుము, తల్లీ,

పింగ— అయ్యోదాసీ! నాపనులు అన్నియు నాకుఁజ్ఞాపకమునకు వచ్చి నన్ను కలంచి వేయుచున్నవి. నాకు వడకుజనించుచున్నది. నేనెంతపాతకిని, వ్యభిచారిని, యెంతద్రోహిని.

మన సొంతగట్టిచేసితివిగదే? నా ప్రాణపతి భర్తృహరిచక్రవర్తి యెట్టి పర్మలప్రేమ నాపై కలిగియుండెను. అట్టి మహామహుని మోసగించిన నీచురాలను కదా! ఛీ, పాడుమనసా! నీ వగ్ని ప్రవేశ దగ్ధమైపొమ్ము ఇంక నీ వీభూభాండమున నుండతగిన దానవు కావు. (అనిపోబోవును.)

మధు— అదేమి యెక్కడికరుగుదువు? (పట్టుకొని) ఆత్మహత్య జేసికొనుటవలన నింకను పాప మధికమగును గాని ప్రయోజనము లేదు. ఇది కలనైన తలంపవలదు.

గీ. నీ యదృష్టంబునకు ఫల మాయె సిద్ధి
పతిని కామాంధమున నెడబాపికొంటి.
యింక దుఃఖించి ఫలమేమి శంకరుని మ
నంబునంగొల్చి సార్థకత్వంబుగరుము

పింగ— హా దాసీ! నా బ్రతుకు వ్యర్థమాయెగదా. నా తలంపులన్నియు భగ్నీకృతంబులయ్యె. ఇంత ద్రోహ మాచరించిన నా యీ మోము పెట్టుకొని యెటుల బ్రతుకగలను? యెవ్వరిం గాంచగలుగుదును? పతిని మోసగించి, చక్రవర్తిత్వము బాపి, కానలగంటల కంతకు మున్నే నిందారోపణ చేసి సాగనంపిన మరందికి లోడుబో జేసితిగదా. హా హా, యెంతపాపాలు! యెంత పని! నాకే గుండెలు విచ్చుచున్నవి. హా శంకరా! న పాపము నిండిపోయినది, యిక పాప మెన్నిటం బోజాలదు! ఆయ్యో యెంత ద్రోహినైతి, నో దేవా!

మధు— అమ్మా! విక్రమాదిత్యుని రాజుగారు కానల కంపుటరి రాజ్యమంతయు యెంత కల్లోలితంబయ్యె? నేనెంత లోలోన కుందితినో ఆపరమాత్మకే తెలియును.

పింగ — హాహా! (జని వెనుకకుబడి) హాదేవా! నేనేమి చేసిన నాయీపాపము దప్పిపోగలదు. ఓదుష్టదుర్బోధా! నాకేమి దోవ జూపించితివే? అయ్యో! నీతిగ్రంథముల నేను చదువక నిరసించి దుష్టబుద్ధినై దుస్సాంగత్యమే సుఖప్రదమని వాదోపవాదములు గావించి కడకు చేతులార యీగతికి తెచ్చుకొంటినే! నా ప్రాణపతితో నిజస్నేహము నెరపజాలనైతిగా! నేను కామాంధనై చంచల బుద్ధినై కపటనటన గావించితిని, దాసీ! నీ సత్యవాక్యము లప్పుడు విషప్రాయములుగా దోచెనే? అనీచుని స్నేహమున మోహపరవశనైతిగదా? నా కన్నదుఃఖములకన్న విక్రమాదిత్యుని విషయమందు చేసిన ద్రోహము తలంపునకు రాగా మరింత దుఃఖము పొంగి పొర్లుచున్నది. గుండె బ్రద్దలగుచున్నది. విక్రమాదిత్యుడెంత దుఃఖించెనో? సాధుద్వేషము దాకపోవునా? అయ్యో! ఓచంద్రహాసమా! ఓసూర్యహారమా! ఈక్రూరకర్మురాలిని మీరాశ్రయింపదగదు. అయ్యో! చేతులారా! ఈమహావిభవమును అగ్నిపాలు గావించుకొంటిని, ఛీ! నాపతి లేని యీబంగారు పుట్టంబులీ మణిగణ విరాజితంబులగు నగలేల? దాసీ! ఒకమాసిన చీర దెచ్చి నాకిమ్ము. అది కట్టుకొని భగవద్ధ్యానము గావించుకొందును. నన్నొక గదిలోనికి గయికొనిపొమ్ము. హా ప్రాణపతీ! నేను మోసపోతిని. జారకర్మ మింత యపాయకరము? పరమందలి యనుబాధ యటుండ నిక్కడి బాధయే మిక్కుటంబయ్యె. హా పరమేశ్వరా! జారబుద్ధి నెందుకు కల్పించితివి? విశ్వపతే! విశ్వంభరా! విశ్వేశ్వరా! శంకరా! హా ఎంతద్రోహము? (అని విహ్వలీభవించును)

ప్రథమప్రవేశము సంపూర్ణము.

౮

ద్వితీయప్రవేశము.

(స్థలము—పర్వతప్రాంత్యములు.

(భర్తృహరి యేకాంతముగా ప్రవేశము)

భర్తృ— (తనలో) విదూషకుని విక్రమాదిత్యుని యన్వేషణార్థ మంపియుంటిని. శతవిధముల నాతడు తమ్ముని దనుగొని రాజ్యాభిషిక్తుం జేయగలడు. (ఆలోచించి) ఆహా! నిస్వార్థప్రేమగల విదూషకుని నేమని కొనియాడవచ్చును? మిత్రుడనవాతడే మిత్రుడు. గృహదారాక్షేత్రాదికంబుల నైతమువీడి నావెంటరా సంసిద్ధుడయ్యె! కాని నేనిపు డరణ్యమే శరణ్యముగా చేసికొనుచున్న నాకిక మిత్రులేడ, మనుష్యులు నాకిక మిత్రులు పనికిరారు.

ఆహా! ఈపర్వతప్రాంతము లెంతవింతగనున్నవి. ఈవృక్షము లెంత వికాసవంతములు. నిర్మలోదకములం బ్రవహించు నీసెల యేళ్ళగము లెంత మనోహరములు. ఈస్థలమెంత పవిత్రమై తోచుచున్నది. మహాత్ములందువలననే యిట్టి ప్రదేశము నిశ్చల నిర్మల ప్రదేశముల బ్రహ్మానంద మగ్నులగుచుందురు. నాకిట సద్గురూత్తముడు లభింపవచ్చును (నడచి) ఆహా! మానసంబున తలంచిన దానినే శంకరుడు కంటికగుపరచినాడు. ఆహా! ఈ మహాత్ముల దర్శనముచే నాభారము కొంత యడంగి నా మానసమునకు నూత్నవికాసము కొంతచేకూడినది. వీరందరును సంసార బంధవిముక్తులరై వచ్చినవారేసుమా! వారిభక్తి శ్రద్ధ లెంత ప్రకాశించుచున్నవి. వారివద్దకేగి ప్రసంగింతును. (అని పోబోవును)

భర్తృ— గురుస్వామీ! నమస్కారము.

గోరఘు— నీవెవ్వరు?

భర్తృ— నేను మాళ్వదేశాధీశుడనై కొంతకాలమున్న భర్తృహరిని.

గోరఘు— మంచిది. నీవెందులకీ ఘోరారణ్యమునకీ వేళను వచ్చితివి?

భర్తృ— మహాత్మా! సంసారసముద్రతరణమునకై గురువనుసౌకను సంపాదించుకొనవచ్చితి. జ్ఞానోపదేశముచే నన్ను ్రతిని.

గోరఘు— చూడు నాయనా, భర్తృహరీ మావలె మీబోటి రాజులకు ఇంద్రియనిగ్రహము చాలా దుర్లభము గావున కనగా యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, జాన, సమాధులు సాధించుట, మిగుల కష్టసాధ్యము. మీరు సౌఖ్యము మరిగిన సుకుమారులు. మీకావని లభించుట సందేహాస్పదము. ఇదినిశ్చయము. విచారించుకొనుము.

భర్తృ— మహాత్మా! నాకు దారా పుత్రాదిక భ్రాంతి లేదు. సంసార సాంబంధిక విషయములెల్ల విషమములుగ మెరింగియే మీసాన్నిధ్యమున కరుదెంచితిని. సద్గురూ! కృపాళులరై నన్ను కృతార్థుని జేతురు గాక!

లక్డ్భారతీ— గోరఘునాధా! ఈతడు విరక్తి చేతను దుఃఖము చేతను వచ్చినట్లు ఈతనివాక్యములే చెప్పుచున్నవి. వైరాగ్య సంబధములగు నీతిని పల్కులు విరక్తి సూచించుచున్నవి

భాగడ్‌నాధ్— భారతీ! నీమాటలు బాగుగనే యున్నవి కాని ఈతడు కందమూలాదుల భక్షించుచు ఈ అరణ్య పర్వ

తమ్ముల మధ్య ప్రదేశమున రాత్రింబవళ్ళు ఆసనమున కూర్చుండి శంకరధ్యానము చేయగలడను నిశ్చయము నాకు లేదు, అంతేమనో నిశ్చలత యెంతత్వరగా యితనికి సమకూరజాలదు. కడకీతడు ఉభయభ్రష్టత్వమును ఉపరి సన్యాసత్వమును పొందగలడు.

కుథడ్ నాథ్— అట్లనరాదు, అన్నియు అతని చేతనే కాగలవు. సమస్తైశ్వర్యమును అఖండ రాజ్యలక్ష్మిని వందలభార్యలను విడివచ్చిన ఈతని మనోద్రఢిమ ప్రశంసనీయము కాని గురుకృప యెట్లున్నదో తెలియదు.

గోరఘు— మంచిది, ఆగుము. ఇక్కడ కూర్చుండుము. మాగురువులవారగు మత్స్యేంద్రనాథులతో నీవిషయము చెప్పగలను. వారిపుడు సమాధియందున్నారు. వారు ఉత్థితులగువరకు వేచియుండవలెను.

భర్తృ— మంచిది, అట్లేకూర్చుందును. (అని కూర్చుండును)

గోరఘు— గురువుగారుత్థితులగుటకు సమయము కావచ్చినది. గురుధ్యానము చేతము.

శ్లో. గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః

గోర— భారతి! వేళ యెంతయైనది?

లక్ష్— గురువుగారుద్ధానులగు వేళ సమీపించినది.

కంథ— కొంచె మాలస్యమున్నట్లు తోచుచున్నది, అల్లరి చేయకండి. సమాధి సంపూర్ణ సమయము కావచ్చుచున్నది.

గోర— కాదు కాదు. వేళచాలయైనది. నిర్ణీతసమయము దాటినది. (అని దగ్గరకేగి మూలిక ప్రయోగింప గురువు కం

డ్లు తెరచును.)

మత్స్యేం — ఎవరు నన్ను సమాధినుంచి యెందుకుత్థానిని చేసినారు?

గోర — గురూత్తమా! సమాధివ్యవధి పూర్తియైనది.

మత్స్యేం — నీకు నాతోఁగల పనియేమి?

గోర — మహాత్మా! మాళ్వదేశాధీశ్వరుఁడగు భర్తృహరిచక్రవర్తి భిక్షాధారణము చేయ నిశ్చయించి వచ్చియున్నాఁడు. తమచే మంత్రోపదిష్టుఁడు కాఁగోరుచున్నాఁడు.

మత్స్యేం — గోరఘూ! రాజు భిక్షాధారణ చేయఁగలఁడా?

గోర — మేము చాలమట్టుకు పరీక్షించితిమి. చాల విరాగియై యున్నాఁడు. ఇతఁడు భిక్షాధారణము చేయఁగలఁడనియే తోఁచుచున్నది. (లెమ్మని భర్తృహరికి సైగఁజేయును)

భర్తృ — తమ చరణసాన్నిధ్యమున నామూర్థముం జేర్చుచున్నాను. (అని సాష్టాంగపడును)

మత్స్యేం — మహారాజా! నీవు భిక్షాధారణముసేయ నుద్దేశించి వచ్చితివి. ఇది చాల కష్టతరము. నీకన్ని విషయములు గోరఘుఁడు చెప్పియేయుండును. అవి నీవలన కాఁగలవా? చూడుము, ఈయరణ్యమునందు కందమూలఫలాదులే నిత్యప్రాశన చేయు నాహారఫలాహారములు, కౌపీనధారి కావలెను. శిరమున జటాధారణ చేసుకొనవలెను. ఉదయము సాయంకాలము భిక్షచేయవలెను. అల్పాహారమే స్వీకరించవలెను. అలఘునిరంజన ధ్యానధారణ చేయవలెను.

భర్తృ — గురూత్తమా! ఇవియన్నియు సంసారదుఃఖము

కన్న సుఖప్రదము లే కదా.

మత్స్యేం.— రాజా! మరల సంసార భ్రాంతిపడుదు వేమో? మోహించిన యోగభ్రష్టుడవు కాగలవు. చాల పశ్చాత్తాపము కల్గును. కావున ముందే యాలోచించి మరల నగరమున కరిగి రాజ్యము పాలింపుము.

భర్తృ.— గురూత్తమా! నామనస్సు దృఢమయ్యెను. నాకిక చిత్తచాంచల్యము లేదు.

మత్స్యేం.— (దివ్యదృష్టిం జూచి) భర్తృహరీ! నీరాజ్యమునందును రాణివాసమునను పరిపాలనా కార్యములందును చాల అల్లరులు జరుగుచున్నవి. ప్రధానులతి క్లేశపడుచున్నారు, నీకిది తగదు మరల రాజ్యము చేసుకొనబొమ్ము.

భర్తృ.— వద్దు, వద్దు. గురూత్తమా! ఇక సంసారవిషజ్వాలలం బడజాలను. మరి మీరల్లే యనిన నా ప్రాణములు ననువీడి పోగలవు గాని అటకరుగను.

మత్స్యేం.— అట్లయిన ఈతనికి కాషాయవస్త్రములు, ఒక జోలె, పావుకోళ్లు, కమండలము, మృగచర్మము, దండము యిచ్చి వేయుము. అతని వద్ద నగలు దుస్తులేమైన యున్నచో వానిని దూరపరుచుడు.

లక్ష్మ.— కాషాయాంబరములు నిదివరకే ధరించివచ్చినాడు.

మత్స్యేం.— ఆవస్త్రములందింకను సాంసారిక భ్రాంతియిమిడియున్నది, జరీపోగులు, పట్టంచులువస్త్రముల కొనలంగలవు రాజా! ఈవస్త్రములూవలపార వేసి యీజీర్ణ కంథలం ధరింపుము.

భర్తృ— సుఖదాతా! మంచిది. (వస్త్రములం దీసి కంఠంధరించుచు) మహాత్మా! నాకు గురుమంత్రము కృపచేయుడు.

మత్స్యేం— శిష్యా! నీకిప్పుడు మంత్రోపదేశము లభింపదు. నీవు నిను మోసగించిన రాణివద్ద భిక్ష తెమ్ము. అప్పుడుగాని నీకర్హత లేదు.

భర్తృ— మంచిది అట్లే అరిగెదను.

మత్స్యేం— కంథడ్‌నాథ్ ఇతని వెంట నీవరుగుము.

కంథడ్— అట్లే పోవుదును. (ఇరువురు నిష్క్రమింతురు)

మత్స్యేం— గోరఖూ! నేనిక సమాధిం బ్రవేశింతును.

గోరఖు— మంచిది గురూత్తమా! అట్లే కానిండు.

(యవనిక బడును)

(ద్వితీయప్రవేశము సంపూర్ణము)

తృతీయ ప్రవేశము.

పింగళరాజమహాల్

(పింగళ మాధుర్వాంతి ప్రవేశము.)

పింగ— (మహాదుఃఖముతో కూర్చుండి) హా! భగవానుడా! శంకరా! ఈ పాపి పింగళ ఈ పరమ నిర్భాగ్యురాలు ఈ కిరాతకి ఆయుష్యమును హరించి దీని జీవితము నింతటితో సమాప్తి చేయవేల? పృథ్వీమాతా! నీపై నేనిపు డతి భారముగా తోచుటలేదా? నాకేదో మార్గము చూపించి నీయందు ప్రవేశించి నా యీ పాపిష్ఠి ముఖమును మరుగు చేసుకొందునే? అహో! నీకైన దయరాదా! నేనేమని జీవింతును? అయ్యో హా! హా!

సుధు— అమ్మా! "నుదుటన్ వ్రాసిన వ్రాలు తప్పదుగదా నూఱేండ్లు చింతించినన్" అని పెద్దలు చెప్పరా? మీ రిట్లు రేయింబవళ్ళు దుఃఖించిన నేమి ఫలము? మీ శరీరము చెడిపోవుటయే దానికి ఫలము కాఁగలదు. కాని వేరేమియు లేదు.

పింగ— నాకోరిక కూడ ప్రాణము త్వరగ పోవుటయే యైయున్నది. అయ్యో! అంతకంటె కింకేమి? నా ప్రాణనాథుడు మూఁడు పందల మాది భార్యలకన్న నాయందధికానురాగమున గారవించెను. ఈ మందిరమున ఆరామమున నాతోఁ గేళీవిలాసముగ నిష్కపటప్రేమతో నటించెను. నేనట్టి మహా సుస్వభావుని ప్రేమైకమూర్తిని ప్రాణసమానుని మోసగించిన హా! ఎంతపని చేసితిని హా! ఎంత సాహసమొనరించితిని హా! యెంత ద్రోహము చేసితిని? హా, నా ప్రాణనాథుని కలనైన క్రోధ మెఱుంగని నా ప్రాణనాథుని నా దుష్టకర్మముచే క్రోధపరవశునిం జేసితిక దా! అయ్యో, కాదు, కాదు అప్పటికిని క్రోధముండక ప్రబల వైరాగ్య సంపన్నుడై సంసారము వీడి యోగియై యతిశాంతముగ అరణ్యమున కేగెగా. హా! నా ప్రాణనాథుడు, పీతాంబరధారుడు, ఆ కాషాయ కరుకుగుడ్డల నెట్లు కట్టుకొనెకదా? హంసతూలికా తల్పములం బండుకొనియు నలుఁగువాఁడు ఆ కటికినేలపై నెట్లు శ్రమ జెందునో కదా? ఆ సాధుహృదయుని నింతపాలు జేసిన ఈదుర్మార్గురాలు నీచురాలు పింగళయింక నుభూమిపై సజీవమై యున్నదా. ఇంక చావలేదా? ఎంత ద్రోహి వేనీవు. ఎంతకి రాతకివే నీవు. పింగళా! అయ్యో! అయ్యో నా ప్రాణనాథుడు— నా ప్రాణనాథుడు— హా— (మూర్ఛిల్లును. మరల లేచి) ఓ గుణసముద్రా! ఓ దయాంతరంగా! ఓ పరమశాంతా! ప్రా

ణనాథా! నాతప్పుమన్నించి నన్ను రక్షింపరాదా? ఈపాపి పిం
గళపై నించుకంత దయరాదా? ఈరాజ్యభోగమువిడి యేమై
న కానిమ్మని యరణ్యములపాలైతిరా? ఈమహాత్మ్యోభకు కార
కురాలను నేనేకదా? ఈమహాపాపము నిష్కృతిజెందుట యెన్న
టికి? భగవానుడా! విశ్వనాథా! నన్ను త్వరగా మృత్యువాతం
బడవేయుము. నేనికి యీమోహముతో మరల యేమని ప్రపంచ
ముంజూతును? అయ్యో, అయ్యో! నాప్రాణనాథుం డగపడిన
కాళ్ళపై వ్రాలి క్షమాపణము గోరుదునే? ఇంకెట్లుసుఖపడగలను?
అరణ్యముల పాలుచేసి కనబడుమన్న నంకెట్లు? అయ్యో. హా,
హా, హా, హా!

మధు— అమ్మా! నమాటలు మీకిపుడు విషతుల్య
ములు, కంటకప్రాయములు, కర్ణకఠోరవంతంబు లయ్యెగదా?
ఇప్పుడు పలవించి పలపించి నవిసినవిసి దుఃఖించి ప్రయోజనమే
మి? దైవభక్తియే భగవత్పూజయే మీకిప్పుడవశ్యాచరణీయమైన
పని. మీకింకొక ప్రసక్తి యేల?

పింగ— నిజము దాసీ! నీవాక్యము లపుడే వినియున్నచో
యీ దశకలుగక పోవును గదా! నేను వెంటదుర్బోధ నెందుకు
తెచ్చుకొంటిని; అయ్యో! దైవ లిఖితమునకు నేనేమిచేయగలను
హా హా ప్రాణపతీ!

మధు— దొరసానీ! ఆదుర్బోధను మీతండ్రిగారు ము
క్కు చెవులు కోయించి దేశాంతరమునకు వెడలగొట్టిరట. మీ
కు తెలియు లేదా?

పింగ— దాసీ! తెలిసినదికాని ఈపనియంతయు మహా
వ్యతిరిక్తమునకువచ్చునని మనమనుకొనలేను. హా నేనెంతద్రోహి

నైతినే. అయ్యయ్యో!

(నారాయణ, నారాయణ అనుశబ్దమగును.)

పింగ— యోగి యెవరో భిక్షకై వచ్చి నారాయణ శబ్దోచ్చారణ చేయుచున్నాడు. నాపతితప్ప యెవరిట్లు రాగలరు? అయినచూడుము మధుర్వంతీ! హాహా! నానాథుడేనా?

మధు— దొరసానిగారు! కాదు కాదు. రాజుగారి శబ్దమువలె లేదు.

పింగ— (ఆలకించి) దాసీ! నిజము ప్రాణనాథుడేనమ్మా ఇకేమిచేయుదును? ఇక నా పాపిముఖ మెట్లుచూపగలను? ఏమని మాటాడుదు? నా కాళ్ళు నడచుట లేదు. నాశరీర మచేతనమగుచున్నది? మేను గడగడ వడకుచున్నది.

(కంధడ్ నాథుడు, భర్తృహరి ప్రవేశింతురు.)

కంధడ్— రాజా! భిక్ష తెమ్మని అడుగుము.

భర్తృ— అమ్మా! భిక్ష తెమ్ము.

పింగ— శంకరా! శంకరా! తల్లియని యెవరిననుచున్నారు? (తనలో) మనసా! విచారించి ప్రయోజనము లేదు. ఈసమయము మరలరాదు. ధైర్యముతో సమీపించి భిక్షాధారణ వేషముందియు ప్రార్థింతును. తల్లీ, పార్వతి, నాకు పతిభిక్షనిమ్మా! (వెలుపలికి వచ్చును)

భర్తృ— (కోపదృష్టితో) అమ్మా, భిక్షనిమ్ము.

పింగ— (సిగ్గుపడి) అయ్యో, ప్రాణనాథా! ఇదేటిన్యాయము? అమ్మాయనుట తగునే?

సీ. మీకాంతినంతయూ మేనికి జెల్లునే

బూడిద? కాంతిసంపూర్ణచంద్ర
పట్టుకూలముల్ గట్టుమీమేనికి
జేగురు గుడ్డలా? జీవితేశ
భిక్షులకెల్ల నభీష్టము లిచ్చెడుమీకు
భిక్ష మెత్తుటకు? సాధుబృందవినుత
సదమలాపరాధ మవ్విధినైన మన్నింప
సన్నీల రాదె? విద్వన్నుతాంగ
నన్ను మన్నింప వలనుగాకున్న నాశి
ర ముఖండించి కడమ భాగ్యలనుగూడి
రాజ్యమేలంగ రాదె? విరాగమంది
నావలన నిందరికి నేచ న్యాయమౌనె?
గీ. పరమ దుర్భాగ్యురాలిని పాతకిని మ
హా కులద్రోహిణిని నన్ను నటులెసడచి
పరమ సద్ధర్మవర్తనాభ్యాసలైన
ప్రాణసతుల నలంచుట పాడియౌనె?

ప్రాణనాథా! నాస్వయంకృతాపరాధముచే బొరలిన పాపమే గాక సతీమణులగు మూడువందలమంది నాచే గావింపబడిన పతివియోగ దుఃఖమున నగు పాపంబుగూడ నన్నే నిర్భాగ్యురాలినిగ మహాకూర్ర నరక బాధా విదగ్ధనుగా జేసివైచునుగదా? అయ్యో! నాయీ దుష్కృతి నిష్కృతియగుటయెట్లు? హా విశ్వపతీ! కరుణించవా? ఓమాళ్వపతీ! నాప్రాణపతీ! దయనూనుము. నేను పొరపడితిని. యావనము నన్ను అంధురాలింగావించినది. అదుర్బోధ, దుర్బోధ యింతబాధకు కారకురాలయ్యె. అయ్యో, అయ్యో!

మంజరీ ద్విపద.

పింగ— నన్నుమన్నించి మన్నాథ! రక్షింపు
మయ్య యీ మొదటి తప్పయ్యెఁ గాచి
అబలను పొరపడు టయ్యో హా నాథ!
యీవేషమును మాని యిఁక బోవరావే.

భర్తృ— నిత్యమ్ముగా దిది యనిత్యమ్ముగాన
నిత్యసుఖమ్ముకై నిర్నిద్రముగను
తపము సేయఁగ బోతి విపినమ్ములకును
తల్లి! భిక్షము బెట్టి సాగఁ బంపవమ్మ!

పింగ— ఈమందిరమున మిమ్మిక నస్తముగను
దాచియుంచెద సౌఖ్యదాయినై మనుమ
భక్ష్యభోజ్యంబుల భక్షింతుగాన
ఈవేషము నుమాని యిఁక బోవరాదె.

భర్తృ— ఈమందిరం బేల? యాగుప్తమేల?
భోగమే త్యాగమై పోయిననాకు
యూరను దగరాదు యువతులఁజూడ
నమ్మ! భిక్షము బెట్టి యంపుమా నన్ను.

పింగ— ఇదియేమి యన్యాయ మిట్టులైన నాథ
యోగినై మీవెంట నేగుదు నటకె
నాపాదములఁ జూడఁ గడుదుఃఖమయ్యె
తల్లీయనఁగ మేను దగ్ధంబయయ్యె.

భర్తృ— హా! యొంటి దుఃఖింతు హా! యేమనందు
విక్రమాదిత్యుని వెడలఁగొట్టితిని
యెంత నేరము బన్ని తెంత జేసితివె

యమ్మ భిక్షము బెట్టి నన్నంపుమమ్మ.

పింగ— నొష్ట వ్రాసినవ్రాలు స్రష్టయునా నె
తప్పింపగా లేడు తథ్యమ్మెనాడు
యెరుక లేని లప్పు నిపుడు మన్నించి
యీ వేషమును మాని యికబోవ రాదె.

భర్తృ—సోదరా, విక్రమా! నీదు వాక్యములు
జ్ఞాపకమై మేను కంపించి పోవు
గతజలంబున నానకట్టలేమిటికి
అమ్మ భిక్షము బెట్టి నన్నంపవమ్మ!

పింగ— ఓ మాళ్వపతి, నాథ! ఒకవేళ నేను
పాపినై దుఃఖాల పాలౌదుగాని
పరమసద్గుణగణ భాసినులైన
ముదితల భార్యలం బోలు నేనీడ?

భర్తృ— తల్లీ! యింక నీకీ దుర్భావ లేల? నీతపస్తోపాయంబు నీవెరుంగుము. అన్యవిచారంబులు నీకేల?

సీ. మోహమ్ము విడి దాసోహమ్మనుచు శంక
రుని దలంపుము సద్గతినిగనంగ
మోహమ్ము చేతనే మోసపోయితివీవు
సాహసము దాల్చిన మునుగకమ్మ
మోహమ్మె గాక నీవూహింపుమా భార్య
భర్తల కేమి సంబంధ మొకొ —
మోహమా గంగాప్రవాహమ్ము చెంతకు
జేరి శంకరుని భజింపుమమ్మ
తుచ్ఛసుఖముల నెన్నాళ్ళో యిచ్ఛయించి

యనుభవింపగ జాలమీ యవనియందు
గాన వాటికై చింతింప గడగకమ్మ
నిత్యసుఖ మపేక్షించి ధ్యానింపుమమ్మ.

పింగ — (తనలో) ఆహా! విచారింప విచారింప నిదియెల్ల తుచ్ఛసుఖంబుగనే కనుపించుచున్నది. క్షణభంగురమగు నీ సుఖముకన్న నిత్యసుఖంబుకొరకగు నుపాయంబు నానుకోనాథుడగు మహాత్ముడగు జగద్విఖ్యాతుడగు నిమ్మహానీయుని వలననే యుపదేశంబయ్యె. ఇమ్మహానీయుని చెట్టబట్టి నేను పాపినయ్యు పుష్పమును గ్రుచ్చిన దారమే పుష్పసౌరభంబునందిదాగము వాసన పుష్పము బొందనట్లు నేను తీర్ణురాల నయ్యెదంగాక. నావలన నిమ్మహానీయుని కపకీర్తి బొందకుండుఁగాక హా శంకరా, విశ్వనాథా!

భర్తృ — అమ్మా! నాకు భిక్షనిమ్ము. నాస్తియందువా? పోయెదగాక. ఇప్పటికే చాల యాలస్యమయ్యెను. గురువులవారు కోపింతురు. మోహభ్రాంతివీడి శంకరుని భజింపుము.

పింగ — దాసీ! భిక్ష తెమ్ము. (దాసి తెచ్చియీయగా పింగళ భిక్ష వేయును)

పింగ — హా, భగవానుడా, విశ్వపతీ! ఎంతయద్యె? (అని మూర్ఛిల్లును. దాసి శైత్యోపచారముం జేయును)

(తృతీయప్రవేశము సంపూర్ణము)

చతుర్థ ప్రవేశము.

స్థలము: రాజమందిరము.

(యశోమాలతి, కమలాక్షి, చంద్రకళ, ముగ్గురు రాణిభవనమున నే కూర్చుందురు.)

యశో—. కమలాక్షీ! ప్రాణనాథుడు భిక్షాధారణ చేయుదురని నాకు తెలియవచ్చినది, చెల్లీ! నీకేమైన తెలిసినదా?

కమ— అవునే అక్కా! అప్పటినుంచి నాకు నిద్రాహారములు లేవుగదా!

చంద్ర— పింగళనుష్టకర్మము చేసినచో దానిని దండించవలయుగాని, మన కర్మమేమి కాలినదన్నా? ఇందు మనలోపమేమైన కలదా?

యశో— అది ఒక్కతే చేసిన పాపమును మన మందరము ననుభవింపవలసివచ్చెను.

చంద్ర— నేనెట్లయిన ప్రార్థించి రాజుగారిని నిలుపుకొందునే అక్కా!

కమ— ఈ రోజున వారు నాయింటికి రావలసిన రోజేనన్నా. నేను నదే ప్రయత్నము చేతును చెల్లీ!

యశో— నేను నదే ప్రయత్నము. సాధ్యమైనంతవరకు చేయగలను. అంతగా మిగిలివచ్చిన మనము చేయగలిగినదేమియున్నది? వారి నామస్మరణము కావించుకొనుచు ఆజన్మాంతము వారి దివ్య మంగళవిగ్రహమును బూజించుకొనుచు పతివ్రతాలలామలమగు లోకము బొందుదుగాత! పతివ్రతాలక్షణ మిదియే కదా.

కమ — హిరణ్యమున కరుగగనే యేమి కాగలదు? అచటిమానులు నీకిది తగదని బోధింపరా;

చంద్ర — అంతవరకేల? అసలే పోనివ్వకుండ వారిని ప్రార్థించి అనేకభంగుల మనవి చేసుకొందము.

యశో — హా! యెంతమాట? పింగళ దుశ్చరిత్రయగుట యేమి? మమ్మేల యీ ఘోరపాతకము జుట్టుకొనుటయేమి? హా దేవా! ఇదేటి న్యాయము? యాహా! పూర్వజన్మసంచిత మనుభవింపక తీరునా? నిన్ననేల?

చంద్ర — అక్కా! రాజుగారు అంతఃకరణము గుర్తించక యే పింగళపై యింత విశ్వాసముంచుట లోపముగాదా? దాని పరిణామ మేమగును?

యశో — మన అంతఃకరణముమాత్రము పరీక్షించెనా?

కమ — పరీక్షయునునేల? వేరు పరీక్ష కావలెనా? సంవత్సరమున కొకపర్యాయము మనకడకరుదెంచుట పరీక్ష కాక మరేమి? పింగళస్వరూపమే యీ సర్వనాశనమునకు మూలకారణము.

చంద్ర — ఛీఛీ! పింగళ రూపవతియా? దయ్యమువలె దానిముఖము. అది నాకన్నచక్కనిదా?

కమ — అవును. రాజుగారి మనసు నాకర్షించినదదేకదా! మనకు దానియంత చాకచక్యము లేనికారణమున రాజును వశీకృతుని చేసికొన్నది,

యశో — అందు మనతప్పేమిగలదు? వివాహము అయినరోజు లేతప్ప రాజుగారు మనవద్ద నున్నదేది? దానికన్న చాకచక్య మన్నను వశీకృతుని జేసికొనన కాలమేది?

(అంత రాజుగారు రంధడ్‌నాథ్ (ప్రవేశింతురు)

కంథడ్— రాజా! ఈరాశివాసముల భిక్షువనుగుము. వీరి పై నీకుగల భ్రాంతియు తెలియగలదు. పింగళ వీరితో చాలసం భాషణ చేసినది, వీరేమందురో చూతమువద.

భర్తృ— కంథడ్ నాథ్! గురు మత్స్యేంద్రనాథుని కృపయున్నచో సురల సంసారమున చిక్కుట యబద్ధము అనినమ్మ వలసినది,

చంద్ర— యశోమాలతీ! రాజుగారు మన మందిరద్వారమునకే వచ్చినట్లున్నారు.

భర్తృ— తల్లీ! యశోమాలతీ! భిక్షనిమ్ము.

యశో—

సీ. హా ప్రాణనాథ! యిట్లన్యాయ మొనరింప
జెల్లునా నేనేమి జేసినకట
భర్తృ— నీవేమి జేయలే దావంతయేని నా
కర్మఫలంబె పింగళను గూర్చె
యశో— పసుపు వస్త్రమ్ములే కసిగందవాయె వి
వాహమ్మె యెడమేది వాస్తవముగ
భర్తృ— భోగంబుల త్యజించి యోగినైనట్టినా
కికోడలేల భోగకియె గాక!
యశో— గీ. నాథ నాకర్మమేమి యనాధలమయి
క్రుగ్గి క్రుగ్గి పోవుటేగ కమార్గమున్నె!
భర్తృ— తల్లి! మీకిక జగముల నెల్లగాచు
దేవుడేగల్గ నింకేల దిగులుపడగ!

భర్తృ— అమ్మా, యశోమాలతీ! నకు భిక్షనిమ్ము నే నిక క్షణమైన సిట నుండ వీలులేదు. కంథడ్ నాధా! నడువుము

యింకొక యింటికి వెళ్ళెదము, పద.

యశో— (తనలో) భిక్ష నివ్వకపోవుట మంచిది కాదు. భి
క్ష నిచ్చుటయే మంచిది. తదుపరి మాప్రాప్తి.

(భిక్షనిచ్చి మూర్ఛిలును)

భర్త— (కమలాక్షి ద్వారమునకరిగి)

అమ్మా, కమలాక్షి! భిక్షనిమ్ము.

కమ— హా, ప్రాణనాథా!

ఉ. ఈకమలాక్షి యింటికరుదెంచు దినంబిది యింతలోనె యీ
త్రైకనవయ్యెనయ్యొ! తలిదండ్రులు సౌఖ్యముగందుమంచు హా!
మీ కిడినారు మమ్ము మము మీరిటు లీగతి సేయ జెల్లునే
హా, కనుగొన్న మేనుదహనంబును బోవుచునున్నదక్కటా!

భర్త— తల్లీ! యిటువినుము.

గీ. మీదు తలిదండ్రులన నేల మీదు మాదు.
కర్మబాధంబె బంధంబుగలుగ జేసి
పింగళాస్నేహఖడ్గంబు భంగముగనొ
నర్చె నేడద్ది దైవసంఘటనవలన.

కావున గతంబునకై యగచి ప్రయోజనంబు లేదు. తరణోపాయము గాంచుకొని జ్ఞానముగల ఈనరజన్మమును వృథాగావించుకొనక సార్థక్యంబు నొందించుకొనుటయే శ్రేయస్కరము. తల్లీ! భిక్ష నిడుము.

కమ— (భిక్షనొసంగి దుఃఖమున నేలపై వ్రాలును.)

భర్త— (చంద్రకళాద్వారముకడ నిలిచి) అమ్మా! చంద్రకళా! భిక్షనిమ్ము.

చంద్ర— హా ప్రాణనాథా! ఎంతమాటవింటిని? ఈదుర

దృష్టురాలు యొక్క గతి యేమి? ఇట్లాజన్మాంతము దుఃఖసాగరమున మునింగి తేలవలసిన దేనా? ఎన్నటికైన మీసౌఖ్యము గలుగక పోవునాయుఁ యిదివర కా పింగళ పద్దయున్నను ఆశమాత్రముండెడిది. దానివలన కొంత శాంతి యాగుచుండెడిది. హా ప్రాణపతీ! ఆసాశకూడా విడుచుచున్నారా? అయ్యో! పసికూనగు బాలికనగు నన్ను విడిపోవుటకు మనస్సెట్లొప్పెను? మేము చేసిన పాప మేమిగలదు?

భర్తృ— నిజమే చంద్రకళా! నీవింకను బాలికవు. నీసంబంధము తెగగొట్టి సేనరణ్యవాసము నైన శాశ్వతసుఖ మాసించుచున్నాను. ఈ సంసారసుఖ మతిస్వల్పము. నీటిబుగ్గవంటిది.

చంద్ర— (చేతులు జోడించి)

గీ. మీరరణ్యగాములౌట మేలెకాని
ముందు మీహస్తమున నె మమ్మునిష్ట
ఖండ జేసి యేగుడిల్లు కాదంచు లేని
నాదు శోకము దెల్పి సమ్మనగ జెల్లు.

గీ. విరహ రాఘులైనెగమమ్మిట్లు లేచి
మీరు శాశ్వతసుఖములం జేరఁగనిసి
కారణంబులఁ కేతుల తో నెయగునె?
సాధు హృదయ తాపంబు నిస్సారమౌనె?

గీ. మమ్ము మీవెంట గొనిపోండు మగువ కెపుడు
భర్తృసేవ దేవాలయంబు భర్తయెదట
నరకమైన స్వర్గంబు యుర్విపైని
భర్తలేని సౌఖ్యములున్న పడతులకును.

భర్తృ— (కొంచెము మనసు మెత్తనై) అమ్మా! త్వర

గ భిక్షనిమ్ము. నేనరుగవలయును. ప్రపంచమున దృశ్యమైన ప్రతి పదార్థము నశ్యంబని యెఱుంగుము. అవాఙ్మానస గోచరుండగు నాపరమాత్మ నెఱుంగుటే శాశ్వత సౌఖ్యంబుగాన దానికై పాటుపడుము. ఏల మనసుగరగునట్లు దుఃఖింతువు?

చంద్ర— (మాటాడ కూరకుండును)

కంధడ్— ఏమిభర్తృహారీ! జాగ్రత.

భర్తృ— గురుకృపచే భయము లేదు.

చాదరి— (అతిదీనముగా) స్వామీ! తమకు పింగళగారా దుష్టప్రవర్తనగలదను యనుమానము? నీవా ద్రోహింపాందో లి మూకడనేయుండి సర్వసౌఖ్యముల ననుభవించుచు రాజ్యంబేలి కీర్తింగని తొల్లి రాజులెల్లరరిగిన స్వర్గంబులంకరింపగూడదా!

భర్తృ— ఛీఛీ! మురల కక్కిన కూటి నాశపడువారుందురా? కల్ల, సిల్ల. ప్రపంచమంతయు స్వప్నవృత్తాంతము. త్వరగా భిక్షనిమ్ము. లేదనిన పోగలము.

చంద్ర— (భిక్ష తెచ్చు యిచ్చి మూర్ఛిల్లును)

(కృష్ణకుమారి ప్రవేశించును.)

కృష్ణ— నాయనగారు! అందరివద్ద భిక్షతీసుకొంటున్నారు. నావద్ద నెందుకు తీసుకోరు?

కంధ్— ఈ బాలిక భిక్ష గ్రహింపుము.

కృష్ణ—

రాగ. హా! తండ్రీ! యడపకి నే
నీతో వత్తాను నన్ను నీతో నే కొం
పోతే ఉంటా నతో కా
పోతేనా నాన్న! చచ్చిపోతానయ్యో!

సీ. నాన్నగారీమీ కేల నామీఁద కోపమీ
వేసమొందుకు చేత వేసినారు
మాయమ్మ చిన్నప్పుడే యెక్కడికో పోయె
మీరుపోతేయిఁక యేరుదిక్కు
చేతులు జోడించి చెప్పుతానో నాన్న!
నాసుఖమువ్వరు చూసెవారు
ముద్దుపుత్రీ! యని ముద్దివ్వ రెత్తుకుం
తాను నాన్నగారొ నన్ను మీరుపోతె
చిన్నదాన్ని నన్ను చేసిపోవుత మీరు
తగునె నాన్న! నాన్న! తగుతగునె?
యింతదయకుమాలి యేగుదురా నాన్న?
నేను మీతో వత్తు నా నిజముగ. (అని దగ్గర జేరును)

భర్తృ— కృష్ణా! ముద్దులకృష్ణా! దుఃఖించవద్దు. ఇంటికి పో అమ్మా! నీవాక్యములు వినిపించవద్దు. అమ్మా! నిన్ను చూచిన నాకతిదుఃఖము వచ్చుచున్నది. కృష్ణా, ఇక నన్ను తండ్రిగా భావింపవద్దు. ఒక జోగిగా అనుకొని నన్నుపంపుము. నేనుమంత్రికి నీవిషయము చెప్పినాను. నీవు మంత్రినే తండ్రిగాభావింపుము. నాకన్న ప్రేమగా అతడు నిన్నుజూడగలడు. నీకు వివాహ మాతడేచేయును. ఈసంసార మబద్ధమని తోచి యీవేషము వేసుకొన్నాను. ప్రతిరోజు భగవంతుని ధ్యానించవలయును. నేను నీకు చెప్పు చివరమాట వినుము. భగవద్భక్తిగలిగి పాపభీతిగలిగి పతివ్రత లరిగిన సత్పథమున నడచి యిహమందుకీర్తి పరమున ముక్తి బొందుము అమ్మా! కృష్ణకుమారీ! నన్ను త్వరగబంపుము.

కృష్ణా—

శా. నాహస్తంబాలికనేను తండ్రివికటా నాతల్లి చిన్నప్పుడే
చన్నుంగాదని పోవ మిమ్ముగనియున్నాళ్ళుంటిసంతోష మం
దెన్నో ముద్దుల మాటలుగనుచు వివాహోత్సవంబో నాకు ది
క్కెవ్వారెవ్వరు యెంత చింతిలుచునో హా నాదు భాగ్యంబకో.

(మూర్ఛిలును)

కంధడ్— భర్తృహారీ! నీకు మారిపలుకులుపని నాహృదయము బద్దలగుచున్నది. నీ కాటుల సహించెదవు? ఇక త్వరగ నడువుము.

భర్తృ— బాలికా! నాకు త్వరగా భిక్షనిమ్ము.

కృష్ణ— (భిక్షనిచ్చిమూర్ఛపోవును)

(భర్తృహారి పురిందాటి శ్మశానముపై నిలుచుండి)

భర్తృ— (ముందుకు నడచి,)

మ. మనసీ పొందక ధీరులార కరుణా మైత్రీమునీషా క్షమా
వనితాసంగమ మాచరింపుడెపుడున్ భామాసుఖంబస్థిరం
బని భావింపుడు హారరమ్య కుచముల్ ప్రాంచన్మణీ మేఖలా
ధ్వనితాలంబనితంబముల్ నరకబాధల్ మాన్ప రక్షించునే?

ఉ. మానవతీ కటాక్షశరమార్గణముల్ విదలింపజాల నై
ష్వాసమునంబు కోపమనువహ్నిదహింపదు లోభపాశబం
ధానకు మాల్యచందనవితానములున్ వెతనేయునోప వె
న్వానివశంబునన్ మెలగు వాడు జయించు జగంబులన్నియున్

కావున నతిస్త్రీవ్యామోహంబునంజిక్కి నావలె దుఃఖింపక జ్ఞానము గల్గి తత్వంబారసి సంసారముల నాటియు టక తామరాకునందలి జలబిందుసందోహముభంగిమసి నిత్యానంద మొందుడు

కంఫడ్ నాథా! మనమిక యాలస్యము సేయతగదు. కాముకం బిపు డత్యాతురతతో చూచుచున్నది గురుకదంబముల జేరుదము రండు,

(అనినిష్క్రమింతురు.)

చతుర్థ ప్రవేశము సంపూర్ణము.

పంచమ ప్రవేశము.

(మత్స్యేంద్రనాథుడు గోరఘునాథుడు ఓగడ్ నాథుడు లక్ష్మాంతి ప్రవేశింతురు.)

ఓగడ్:— ఏమి భారతీ. రాజిప్పుడు రాలేదు, అతడు మాల సంసారభ్రాంతి దవిలెనేమో?

గోరఘు— ఓగడ్ నాథ్ జీ! జ్ఞానియగు నతిందు మరల సంసారభ్రాంతిందవులదు.

ఓగడ్— గురుకృపచేవచ్చిన సరే, రావటమే చాలాకష్టము.

(భర్తృహరి కంథనువాథ్ ప్రవేశింతురు.)

భర్తృ— మనసా! నీవెందులకా లోచనావిమగ్నవౌదువు?

శా॥ ఆహారప్రద మింద్రియార్థ గహనం బాశాప్ర వర్జింపుమీ
కే, యోమార్గము సర్వసౌఖ్యకర చ్ఛాపార్థమై చేరుమీ
ధ్యేయంబా ద్వైతము బొందుమీ స్థిరత చేదిపింపుమీ చిత్తమా
మాయా కేళికి వెంచియు న్నెరకుమీ మోహిస్యమున్విడుమీ,

డెందమా వినుము,

చ. హరచరణాబ్జయుగ్మమున నంటిలొధికి; మునరొబు...
మరణభయంబు బాంధవసమాజము పైస్పృహ లేమి...

స్మరశర నిగ్రహంబు విభ్రమాస్పదవిరక్తవసుప్రదేశముల్;
పరమపవిత్రయోగ్యములగు; భాగ్యములీహాలోన్నతి వేరెయున్నదే

గీ. కాషాయ వసనంబు మజర వాటికి మజాబు
బంహము భజింపు పాలి వికల్పములువలము
బ్రహ్మసంగికి భువనాధిపత్యమైన
పదవి యును నీకుతుచ్ఛమైపరగు జువ్వ.

మహాత్ములారా! నందనములు గురుప్రలవారు సమాధియందున్నారా?

గోఘు— ఔను సమాధియందే యున్నారు.

లక్ష్మ— గోఘూ! ఈతడొకడు భిక్షు తెచ్చినట్లున్నాడు. రాములచెంతకు వెళ్లలేదు. వెళ్లినచో వారు రానిత్తురా. ఈఅయ్య ఈ మిటుకరింపకుండునా?

కంధ— చాలు చాలును. న్యాయముగ వెంటవెళ్లిన నేనంతయుందునా? వారెన్నియో విధముల విలపించిరి, వారించిరి గాని గురువుగారు తమ బ్రహ్మనాధ్యపుచే ధర్మప్రవారి యతి నైపుణ్యముగ వారికి సమాధానములం జెప్పి కొంచ స్త్రీనను చలించక భిక్షుకై కొని వచ్చియున్నాడు,

లక్ష్మ— అరే, నీవెందు కట్లరశరవోక్తి ప్రసంగములు చేతున్నా. నమ్మదగిన పలుకులు కావు

కంధ— ఊరక అవాచ్యముల నాడకుము. నీవలె భార్య చచ్చి యిల్లు ఖాళి పుత్రులు నసించి ధనముపోయి సర్వభ్రష్టుండైన తనపరి యీవేష మీతనికు వేసకొనరాలేదు. యీయనకు మూడువందల మంది భార్యలు. ఒకరాణి పదేనువత్సరము లనవ యౌవనము గల బాలిక. వారి రూపురేఖావిలాసములు మన

బోటి వారింకూడ నిరసింపజాలునవి. చంద్రకళ ఆమె సౌందర్య మెన్న నెవరితరము, భూలోకరంభ. ఏపురుషుడట్టిస్త్రీలను, మహారాజ్యలక్ష్మీవైభవము వీడి రాగలడు. కేవలభర్తృహరి మహాత్ముడు గాన నిట్లు వైరాగ్యము వహింపగలిగెను.

లక్ష్మి— గోరఘునాథా! కంధరునాథుడు నూత్నప్రపంచ ముల సృష్టించుచుండును.

కంధ— గోరఘూ! తనవలెనే అందరిని భావించును వీనికే మి తెలియును. అనవసరప్రసంగము సేయనేల?

లక్ష్మి— వైరాగ్యమంతసులభమా? మాటలెన్నని చెప్ప వచ్చును.

గోర— లక్ష్మిభారతీ! నీవు పొరపడుచున్నావు. ఇంత మహావిభవములు రాజ్యమునువీడి విరాగియై ప్రత్యక్షముగావచ్చి చాంచల్యములేక కండ్లయెదుట నిలుచు భర్తృహరి వైరాగ్యశీలుడు కాడని యనుట కాధారమేది? గురువుగారందులకే పరీక్ష కూడ కావించిరి; అందతడు సఫలీకృతుడయ్యె.

లక్ష్మి— సరే నీమాటలు బాగుగనేయున్నవి. నేను గురుమంత్రోపదేశము గ్రహించి రేపు గాలి దోర్లి మరల రాజ్యము జేరిన నెట్లు?

కంధ— గురుకృపయెట్లున్న నట్లు కాగలదు, మనమేమిచే యగలము.

(అంతగురుమత్స్యేంద్రులు సమాధినుండియుత్థానులౌదురు.)

భర్తృ— (లేచి) గురూత్తమా నమస్కారములు
(నమస్కరించును)

మత్స్యే— భిక్ష తెచ్చితివా? భర్తృహరీ!

భర్తృ— తమకృపచే తేఁగలిగితిని.

మత్స్యేం— గోరఖా! ఈతని వైరాగ్యవిషయమున నీ యభిప్రాయమేమి?

గోర— సద్గురూ! ఈతని వైరాగ్యమును సుజ్ఞానము దృఢతరములై యున్నవి, యిందేమియు సంశయము లేదు.

మత్స్యేం— అట్లయిన భర్తృహరీ! ఇటురమ్ము. (చెవిలో మంత్రోపదేశము చేయును)

భర్తృ— (ఆనందముతో) గురూత్తమా! వైరాగ్యము గల్గిచరింతును. కాని నిత్యానిత్యవస్తువివేక మన నేమి?

మత్స్యేం— శిష్యా! వినుము. ఈప్రపంచము మాయాస్వరూపము, ఇదియొక యింద్రజాలమని యెఱుంగుము లేక స్వప్నముతో పోల్చుకొనుము. ఇక స్థిరపదార్థమొక ఆత్మయేయై యున్నది. దృశ్యపదార్థమెల్లను నస్యమే. దేహముక్షణభంగురము, ఇక ఆత్మ "అస్తి జాయతే, వర్ధతే, విపరిణమతే, వినశ్యతి" అను వస్తువు. దాని కొకరంగుగాని ఒకవికృతిగాని లేదు. అది సాక్షిభూతము గానుండును. అనిత్య పదార్థమునకు అద్దముపైధూళి వడినట్లు అజ్ఞానమావరింప కర్మాధీనమై దుఃఖించు. ఆయజ్ఞానముం బోనాడి నిష్కల్మషజ్ఞానముగల్గి ఆత్మంగనుంగొనుటయే నిత్యానిత్యవస్తువివేకము. కర్తృపకీర్తులకు మంచిచెడుగులు నట్టిపదార్థమున కంటవు అగి జీవాత్మ పరమాత్మ భేదములుగానున్నది. అజ్ఞానావృతము జీవాత్మ అజ్ఞానదూరీకృతము పరమాత్మ యియ్యదియే తత్వము.

భర్తృ— అట్టి నిరాలంబవస్తువు జీవముతో నెట్లు యేకీభవింపగలదు?

మత్స్యం — మాయావృతమగుటయే దీనికి కారణము. ఇది
యొక్క పరమరహస్యము అనుభవైకవేద్యము అజ్ఞానస గో
చరము. ముందు ముందునకే తెలియగలవు. నీవు సమాధ్యభ్యాసబు
ద్ధితో నాపరమాత్మను ధ్యానింపుము. తత్త్వమస్యాది వాక్యరూప
ముగా గ్రాహ్యము చేసికొన నగును. నీ కిచ్చిన మంత్రమును స
దా జపింపుము. అనర్థకనివృత్తియు, పరమానందప్రాప్తియు, దా
నంగల్గును. ఇది మనసునయందుంచుకొమ్ము. నీ కేస్వరూపపరమా
త్మయందు ప్రీతికలదో ఆపరమాత్మయందే అనూఘుడవు కమ్ము.

భర్తృ — నా అంతఃకరణము బోళానాథుడగు శంకరు
నిపై యున్నది. అతనిని సమాధియా దుపకరించునా?

మత్స్యం — శివకేశవులు భేదచైతన్యములనియా నీభావ
ము? అది పొరపాటు.

భర్తృ — గురూత్తమా!

గీ. జగదధీశ్వరుడగు మహేశ్వరుని యందు
నకలజగదంతరాత్ముడౌ శార్ఙ్గియందు
భేదవిజ్ఞాన మెయ్యెడ లేదునాకు
నెన తెరుజేందు శేఖరు నంఘ్రిభక్తి

మత్స్యం — భర్తృహరీ! బోళాశంకరునకును, విష్ణున
కు, పరమాత్మునకును, అలఘునిరంజనునకు, భేదము లేదు. నామ
రూపక్రియలుగల సమస్తపదార్థములు నశించును. ఆత్మపరమాత్మ
నిత్యపదార్థము. ఆయాత్మయే యన్నివ్యక్తులుగ ప్రపంచమున వ్య
క్తీకరింపబడుచున్నది. ఆయాత్మనే నీవు లక్ష్యముతముగ గావిం
పవలెను. కానియిపుడు నీవు శంకరభజనాధికారవైతివి. ఆయన
యందే యేకాగ్రచిత్తవృత్తిని భజింపుము. ముందునీ యంతట

కరణము పరిశుద్ధి కాగలదు. తర్వాత జ్ఞానమభివృద్ధి యైన కొలది అలఘు నిరంజన ప్రభావము గురుతింప గలుగుదువు. నీవిక సమాధి బ్రవేశింపుము.

భర్త్రు— మహాత్మా! అటులనే యొనరింతునుగాక. (అని పద్మాసనస్థుడగుచు) మనసా! నీవేల పరిపరి విధంబు లేగుదువు?

చ. బలిసదనంబు జొచ్చెదవు, పాకెద వభ్రపదంబు దాటి ది
క్కులయందు సంచరించెదవు, హా! రసి చిత్తమ! చాపలంబునం
దలప వొకప్పుడు స్మరచితప్పియు లోన వెలుంగు బ్రహ్మముం
దలచెదవేని పొందెదవు నశ్వరవర్జిత నిత్యసౌఖ్యముల్.

మనసా! విషయంబులపై జింతించుచుంటివా? నీవెంత వెకిలివి?

శ్లో. భిక్షాశనం తదపి నీరస మేకవారం
శయ్యా చ భూః పరిజనో నిజదేహమాత్రం
వస్త్రం సుజీర్ణ శతఖండమయీచ కంథా
హా, హా! తథాపి విషయా న్నజహాతి చేతః.

హృదయమా! శంకరుని భజింపుమా.

గీ. ఒంటి దిరుగుచు కోరిక లుజ్జగించి
శాంతిచేకూరి పాణిభాజనుడనై ది
గంబరుడనై సమస్త కర్మంబు లెపుడు
మొదలుచెడ ద్రుంతు సర్వేశ! సదయహృదయ!

శివోహం శివోహం (అని కొంత జపించును)

కం. అమ్మాలక్ష్మీ నమస్సు
లిమ్ములు గావించి నిన్ను బ్రార్థించెద నా
నెమ్మదిలో విశ్వాసమ
పమ్మిన నేటికొను సుఖ్యఫలమిదియ కదా!

(మరల కొంచెము కనులుమూసి తెరచి)

శ్లో. కౌపీనం శతఖణ్డజర్జరతరం కంథాపునస్తాదృశీ
నైశ్చింత్యంనిరపేక్షభైక్షమశనం నిద్రాశ్మశానే వనే
స్వాతంత్ర్యేణనిరంకుశంవిహరణంస్వాంతంప్రశాంతంసదా
స్థైర్యంయోగమహోత్సవేపిచయదిత్రైలోక్యరాజ్యేనకిం

ఆహా! యింతకు సౌఖ్యమేమికలదు?

శ్లో. మహీరమ్యాశయ్యా విపుల ముపధానం భుజలతా
వితానంచాకాశం వ్యజన మనుకూలోయమనిలః
స్ఫురద్దీప శ్చంద్రో విరతివనితా సంగముదితః
సుఖశ్శాంతశ్శేతేమునిరతనుభూతిర్నృప ఇవ

ఇందువలననే,

చ. జలదములోనిక్రొమ్మెరుగు జాయలుభోగపరంపరల్ మహా
నిలపరిఘట్టితాబ్జదళ నీరతుషారము జీవితంబు చం
చలతరముల్ వయోభిమతసౌఖ్యము లీగతినాలకించి స
భ్యులు పరమాత్మయోగమున బుద్ధిఘటింతురు సత్వరంబుగ్

(ధ్యానమభినయించి లేచును)

మత్స్యేం.— భర్తృహరీ! ధ్యాన మవిఘ్నముగా జరుగుచున్నదా? ఏకాగ్రతకుదిరెనా?

భర్తృ.— గురూత్తమా! మీ మేలు నేమరువజాలనిది. క్షణమాత్రమాయానంద మనుభవించుటకోడనే నా దేహము పరవశమయ్యెను. అట్టి యానంద మొసంగిన బ్రహ్మానందము నిత్యానంద మొసంగిన మిమ్మెంతగొనియాడుదు. ప్రథమమున నా మతిచంచలమై యనేక విషయములపై నరిగినను ఇపుడు స్థిరపడుచున్నది.

మత్స్యేం— భర్తృహరీ! నీకిది క్రొత్త కావున కొంచెము జాగరూకుడవై యుండవలెను. నీచిత్త మపుడపుడు చాపల్య మొందును. చిత్త మేకాగ్రమైన గాని భూత భవిష్య ద్వర్తమాన జ్ఞానమును లోకాంతర సమాచారము లెరుంగు దివ్య దృష్టియు సర్వ సమవర్తిత్వములు గలుగజాలవు. అపుడే నీకు బ్రహ్మానందప్రాప్తి కాగలదు. అపుడు నీ యంతఃకరణమున నేయుద్భూతము లుండజాలవు; భర్తృహరీ! ఇక నీ యిచ్ఛ ప్రకారము యోగాభ్యాసము జేసికొనుము. నీ ధ్యానము చెడిన నన్ను దలంపుము. మరల ఏకాగ్రత లభించును. నీకు శుభంబగు.

భర్తృ— నిత్యనిరంజన సద్గురూ! మీ కృప వలన అద్భుత సుఖం బబ్బెను. నామనస్సు బహు ఆనందముగానున్నది.

మత్స్యేం— అచ్ఛా, భర్తృహరీ! ఇంక నీ కేమివి శేషములు నే జెప్పవలయును?

భర్తృ— సద్గురూ! మీ కృపకన్న నేను కోరదగిన దేమిగలదు? కాని,

గీ. స్త్రీలు సద్వ్రతిచే భువి జెలగునటుల
పురుషు లతి వ్యామోహంబు బొందనటుల
పాడి పంటలు జక్కగా బరగు నటుల
సద్గురూ! దీవెన లొసంగు జాలునింక.

మత్స్యే— తథాస్తు.

తత్సత్,

మంగళ మహత్,

భర్తృహరి నాటకము సంపూర్ణము.

Sree Bharthrihari natakam was finished till this portion but the printers added the other papers unnecessary.

[illegible] శ్రీరాములు Ch. Sreeramulu
మేనేజరు Manager.

Note :—

భర్తృహరి [illegible]
[illegible]
[illegible]
[illegible].

ఇట్లు
[illegible] శ్రీరాములు
మేనేజరు

Ch. Sreeramulu
Manager

హాహాకారంబులే వినంబడుచున్నవి. ప్రపంచమంతయు ప్రళయకాలముయొక్క వైభవము నిపుడే చూపుచున్నదా యనునట్లు చూపుచున్నది. ఉజ్జయినీ నగరమందలి ఆబాలవృద్ధులు బొబ్బలిడి యేడ్చుచున్నారు. అయ్యో! ఇక యెక్కడియుజ్జయిని? దీని విలాస మా రాజచంద్రునితోనే అరణ్యముల పాలాయెను. తల్లీ! ఎంతలో నెంతయయ్యెను? హా!

పింగ— హా ప్రాణనాథా! హా ప్రాణనాథా! (అని మూర్ఛిల్లును)

మధు— తల్లీ! యూరడిల్లుము. (శైత్యోపచారములం జేయును)

పింగ— హా, హా! ఇంకేమి యూరడిల్లుమందువే.

సీ. హాహా మనోనాథ హా భానుకులదీప
హా కాననముల పాలైతివయ్య;
హాహా విమల తేజ హా భర్తృహరిరాజ
హా యెంతలోనె యెంతాయె నయ్య;
హాహా జగద్వంద్య హా శౌర్యగుణధుర్య
హా యింత ఘోరాన నెరయ నయ్య!
హాహా కృపాంభోధి హా ప్రశాంత గుణనిధీ!
హా యెంత కులఘాత కైతినయ్య
గీ. యింత ద్రోహిని యెంత వినీతి హృదయ
నింత దుర్మార్గురాలిని యింత పాపి
కర్మురాలిని నన్ను నీ ఖడ్గమునను
బలిగొనక మహాకీర్తి బడయ రాదె!

హా, ప్రాణపతీ! దుష్టవ్యభిచారిణి నగు నాశిరఃఖండనంబుగావించి

అఖండయశోమండనాయమానుండవై యీయఖండ భూమండలమంతయు బరిపాలింపవలసిన నీవు అరణ్యగామివైతివా? అయ్యో యెంతద్రోహిని, యెంతపాపిని, అయ్యో నామరంది విక్రమాదిత్యుని మహాగుణసంపన్నుని యన్యాయముముగా నీవరకే వెళ్ళఁదరిమితిని. దానికి దేఫలితమా! పరమాత్మా! నాసుఖభాండారము నొక్కుమ్మడి ఛిన్నాభిన్నములుగావించితివా, హా దుర్వేధా! కుత్రిగరాక్షసీ! పిశాచి, రక్కసీ, నీవు నన్నెంతకుఁ దెచ్చితివే! యెంతమోహాంధకారమున బడంద్రోసితివే. స్వామీ! నాతప్పు క్షమింపరాదా! మరందీ! నన్ను నీ కృపాదృష్టిం బరికించి కృతార్థురాలిచేయవా, హా, హా, హా, నేనిప్పు డెటకరుగుదు నేమిచేయుదు నా ప్రాణమెట్లుపోగలదు. ఆత్మహత్య గావించుకొనవా నాపతి నాకెట్లగపడును? ఆయన పాదములపైబడి నా మొఱాలింప బ్రార్థింతు లేదా పాదములపైమరణింతు హా, హా, హా, అయ్యో అయ్యో నేనేమిసేయుదును. (అని యేడ్చును).

మధు— అమ్మా! యూరడిల్లుము, ధైర్యమూనుము, చేసినకర్మ మనుభవింపక తీరునా? లలాట లిఖితము దప్పింప బ్రహ్మతరమైనగాదు; యూరడిల్లుము. యేడ్చిన ఫలిత మేమియు లేదు పైన దేహారోగ్యమునకు భంగముకలిగి యుండక బాధయధిక మగుటతప్ప వేఱులేదు గదా. "భవితవ్యం భవత్యేవ, కర్మణామీదృశీగతిః" అనియున్నదిగదా దుఃఖింపకుము. ధైర్యము వహించి ఈశ్వరధ్యానము గావింపుము, తల్లీ,

పింగ— అయ్యోదాసీ! నాపనులు అన్నియు నాకాజ్ఞాపకము నకు వచ్చి నన్ను కలంచి వేయుచున్నవి. నాకు వడకుజనించుచున్నది. నేనెంతపాతకిని, వ్యభిచారిని, యెంతపతిద్రోహిని.

మన సోతగట్టిచేసితిని? నా ప్రాణపతి భర్తృహరిచక్రవర్తి యెట్టి నిర్మలప్రేమ నాపై కలిగియుండెను. అట్టి మహామహుని మోసగించిన నీచురాలను కదా! ఛీ, పాడుమనసా! నీ వగ్ని ప్రవేశ దగ్ధమైపోమ్ము ఇంక నీ వీభూమండలమున నుండతగిన దానవు కావు. (అనిపోబోవును)

మధు— అదేమి ఎక్కడికరుగుచుంటివి? (పట్టుకొని) ఆత్మహత్య జేసికొనుటవలన నింకను పాప మధిక మగును గాని ప్రయోజనము లేదు. అది కలనైన తలంపవలదు.

గీ. నీ యదృష్టంబునకు ఫల మాయె నిద్ది
ఇతని కామాంధమున నెడ బాపికొంటి
వింక దుఃఖించి ఫలమేమి శంకరుని మ
నంబునం గొల్చి సార్థకత్వంబు గనుము

పిం— హా దాసీ! నా బ్రతుకు వృథాయయ్యెగదా. నాతలంపులన్నియు భగ్నీకృతంబులయ్యె. ఇంత ద్రోహ మాచరించిన నా యీ మోము బెట్టుకొని యెటు బ్రతుకగలను? యెవ్వరిం జూడగలుగుదును? పతిని మోసగించి, చక్రవర్తిత్వము బాపి, కానలగంతల గంతకు మున్నే నిందారోపణ చేసి సాగనంపిన మరందికి బోడుబో జేసితిని గదా. హా హా, యెంతపాపాలు! యెంత పసి! నాకే గుండియలు విచ్చుచున్నవి. హా శంకరా! నా పాపము నిండిపోయినది, యిక పాప మెన్నిటం బోజాలదు! ఓ యయ్యో యెంత ద్రోహినైతి, నో దేవా!

మధు— అమ్మా! విక్రమాదిత్యుని రాజుగారు కానల కంపుతరి రాజ్యమంతయు నెంత కల్లోలితంబయ్యె? నేనెంత లోలోన కుందితినో ఆపరమాత్మకే తెలియును.

పింగ — హా హా! (అని వెనుకకుబడి) హా దేవా! నే నేమి చేసిన పాయోపాపము దప్పిపోగలదు. ఓదుష్టదుర్బుద్ధీ! నాకేమి దోవజూపించితి వే? అయ్యో! నీతిగ్రంథముల నేను చదువక నిరసించి దుష్టబుద్ధినై దుస్సాంగత్యమే సుఖప్రదమని వాదోపవాదములు గావించి కడకు చేతులార యాగతికి తెచ్చుకొంటినే! నా ప్రాణపతితో నిజస్నేహము నెరపజాలనైతి గా! నేను కామాంధనై చంచల బుద్ధినై కపటనటన గావించితిని, దాసీ! నీ సత్యవాక్యము లపుడు విషప్రాయములుగా దోచెనే? ఆనీచుని స్నేహమున మోహపరవశనై తిగదా? నా కన్ని దుఃఖములకన్న విక్రమాదిత్యుని విషయమందు చేసిన ద్రోహము తలంపునకు రాగా మరింత దుఃఖము పొంగి పొర్లుచున్నది. గుండె బ్రద్దలగుచున్నది. విక్రమాదిత్యు డెంతదుఃఖించెనో? సాధుద్వేషమూరక పోవునా? అయ్యో! ఓచంద్రగ్రహగమా! ఓసూర్యహారమా! ఈక్రూరకర్మురాలిని మీ రాశ్రయింపదగదు. అయ్యో! చేతులారా! ఈమహావిభవమును అగ్నిపాలు గావించుకొంటిని, ఛీ! నాపతి లేని యీబంగారు పుట్టంబు లీ మణిగణ విరాజితంబులగు నగ లేల? దాసీ! ఒకమాసిన చీరదెచ్చి నాకిమ్ము. అది కట్టుకొని భగవద్ధ్యానము గావించుకొందును. నన్నొక గదిలోనికి గయికొనిపొమ్ము. హా ప్రాణపతీ! నేను మోసపోతిని. జారకర్మ మెంత యపాయకరము? పరమందలి యమబాధ యటుండ నీ కూడి బాధయే మిక్కుటంబయ్యె. హా పరమేశ్వరా! జారబుద్ధి నెందుకు కల్పించితివి? విశ్వపతే. విశ్వంభర! విశ్వేశ్వరా! శంకరా! హా ఎంతద్రోహము? (అని నిష్క్రమించును)

ప్రథమప్రవేశము సంపూర్ణము.

ద్వితీయ ప్రవేశము.

స్థలము—పర్వతప్రాంత్యములు.

(భర్తృహరి యేకాంతముగా ప్రవేశము)

భర్తృ— (తనలో) విదూషకుని విక్రమాదిత్యుని యన్వేషణార్థ మంపియుంటిని. శతవిధముల నాతఁడు తమ్ముని గనుఁగొని రాజ్యాభిషిక్తుం జేయఁగలఁడు. (ఆకసవాంకించి) ఆహా! నిస్వార్థప్రేమగల విదూషకుని నేమని కొనియాడవచ్చును? మిత్రుఁడనఁ గాతఁడే మిత్రుఁడు. గృహదారాక్షేత్రాదికంబుల నైతము వీడి నావెంటరాసంసిద్ధుఁడయ్యె! కాని నేనిపు డరణ్యమే శరణ్యముగాఁ జేసికొనుచున్న నాకిక మిత్రులేల, మనుష్యులు నాకిక మిత్రులు పనికిరారు.

ఆహా! ఈపర్వతప్రాంతము లెంతవింతగనున్నవి. ఈవృక్షము లెంత వికాసవంతములు. నిర్మలోదకములం బ్రవహించు నీసెలయేళ్ళగము లెంత మనోహరములు. ఈస్థలమెంత పవిత్రమై శోభించుచున్నది. మహాత్ము లందువలననే యిట్టి ప్రదేశము నిశ్చల నిర్మల ప్రదేశముల బ్రహ్మానంద మనుభవించుచుందురు. నాకిఁక సద్గురూత్తముఁడు లభింపవచ్చును (నడచి) ఆహా! మానసంబున తలంచిన దానినే శంకరుఁడు కంటికగుపరచినాఁడు. ఆహా! ఈ మహాత్ముల దర్శనముచే నాభారము కొంత యుడంగి నా మానసమునకు నూత్నవికాసము కొంతచేకూరినది. వీరందరును సంసారబంధవిముక్తులరై వచ్చినవారేసుమా! వారిభక్తి శ్రద్ధ లెంత ప్రకాశించుచున్నవి. వారివద్ద కేగి ప్రసంగింతును. (అని పోఁబోవును)

భర్తృ— గురూత్తమా! నమస్కారము.

గోరఘు— నీవెవ్వరు?

భర్తృ— నేను మాళ్వదేశాధీశుడనై కొంతకాలమున్న భర్తృహరిని.

గోరఘు— మంచిది. నీవెందులకీ ఘోరారణ్యమునకీ వేసమున వచ్చితివి?

భర్తృ— మహాత్మా! సంసారసముద్రతరణమునకై గురువను నౌకను సంపాదించుకొనవచ్చితి. జ్ఞానోపదేశముచే నన్ను ప్రతిని.

గోరఘు— చూడు నాయనా, భర్తృహరీ మావలె మీబోటి రాజులకు ఇంద్రియనిగ్రహము చాలా దుర్లభము. ఎందులకనగా యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, సమాధులను సాధించుట, మిగుల కష్టసాధ్యము. మీరు సౌఖ్యము మరిగిన సుకుమారులు. మీకావని లభించుట సందేహాస్పదము. ఇది నిశ్చయము. విచారించుకొనుము.

భర్తృ— మహాత్మా! నాకు దారాపుత్రాదిక భ్రాంతి లేదు. సంసార సాంబంధిక విషయములెల్ల విషములుగ నెరింగియే మీసాన్నిధ్యమున కరుదెంచితిని. సద్గురూ! కృపాళులరై నన్ను కృతార్థుని జేతురు గాత!

లక్డ్ భారతీ— గోరఘునాథా! ఈతడు విరక్తి చేతను దుఃఖము చేతను వచ్చినట్లు ఈతని వాక్యములే చెప్పుచున్నవి. వైరాగ్య సంబంధములగు నీతని పలుకులు విరక్తి సూచించుచున్నవి

భాగద్‌నాధ్— భారతీ! నీమాటలు బాగుగనే యున్నవి కాని ఈత డీకందమూలాదుల భక్షించుచు ఈ అరణ్య పర్వ

తములమధ్య ప్రదేశమున రాత్రింబవళ్ళు ఆసనమున కూర్చుండి శంకరధ్యానము చేయగలడను నిశ్చయము నాకు లేదు, అంతేమ గాక నిశ్చలత యెంతత్వరగా యితనికి సమకూరజాలదు. కడకీత డు ఉభయభ్రష్టత్వమును ఉపరి సన్యాసత్వమును పొందగలడు.

కథడ్‌నాథ్— అట్లనరాదు, అన్నియు అతని చేతనే కా గలవు. సమస్తైశ్వర్యమును అఖండ రాజ్యలక్ష్మిని వందలభార్యలను విడిచివచ్చిన ఈతని మనోద్రఢిమ ప్రశంసనీయము కాని గురుకృప యెట్లున్నదో తెలియదు.

గోరఘు— మంచిది. ఆగుము. ఇక్కడ కూర్చుండుము. మాగురుపుంగవులగు మత్స్యేంద్రనాథులతో నీవిషయము చెప్ప గలను. వారిపుడు సమాధియందున్నారు. వారు త్రిఘటికలగువరకు వేచియుండవలెను.

భర్తృ— మంచిది, అట్లేకూర్చుందును. (అని కూర్చుం డును)

గోరఘు— గురువుగారు త్రిఘటికలగుటకు సమయము కావచ్చినది. గురుధ్యానము చేతము.

శ్లో. గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః

గోర— భారతి! వేళయెంతయైనది?

లక్ష్మ— గురువుగారు రుద్రానులగు వేళ సమీపించినది.

కంథ— కొంచె మాలస్యమున్నట్లు తోచుచున్నది, అల్లరి చేయకండి. సమాధి సంపూర్ణ సమయము కావచ్చుచున్నది.

గోర— కాదు కాదు. వేళచాలయైనది. నిర్ణీతసమయము దాటినది. (అని దగ్గరకరిగి మూలిక ప్రయోగింప గురువు కం

ష్టు తెరచును.)

మత్స్యేం— ఎవరు నన్ను సమాధిమంచి మేల్కొలుపు త్యాగాని చేసినారు?

గోర— గురూత్తమా! సమాధివ్యవధి పూర్తియైనది.

మత్స్యేం— నీకు నాతో గల పని యేమి?

గోర— మహాత్మా! మాళ్వదేశాధీశ్వరుడగు భర్తృహరిచక్రవర్తి భిక్షాధారణముచేయ నిశ్చయించి వచ్చియున్నాడు. తమచే మంత్రోపదిష్టుడు కాగోరుచున్నాడు.

మత్స్యేం— గోరఘూరాజా! రాజు భిక్షాధారణ చేయగలడా?

గోర— మేము చాలమట్టుకు పరీక్షించితిమి. చాల విరాగియై యున్నాడు. ఇతడు భిక్షాధారణము చేయగలడనియే తోచుచున్నది. (లెమ్మని భర్తృహరికి సైగజేయును)

భర్తృ— తమ చరణసాన్నిధ్యమున నామూర్థముం జేర్చుచున్నాను. (అని సాష్టాంగపడును)

మత్స్యేం— మహారాజా! నీవు భిక్షాధారణము సేయు నుద్దేశించి వచ్చితివి. ఇది చాల కష్టతరము. నీకన్ని విషయములు గోరఘుడు చెప్పియే యుండును. అవి నీవలన కాగలవా? చూడుము, ఈయరణ్యమునందు కంద మూల ఫలాదులచే నిత్యపారణ చేయ నాహార ఫలాహారములు, కౌపీనధారి కావలెను. శిరమున జటాధారణ చేసుకొనవలెను. ఉదయము సాయంకాలము భిక్షచేయువలెను. అల్పాహారమే స్వీకరించవలెను. అలఘునిరంజన ధ్యానధారణ చేయవలెను.

భర్తృ— గురూత్తమా! ఇవియన్నియు సంసారదుఃఖము

కన్న సుఖప్రదములే కదా.

మత్స్యేం.— రాజా! మరల సంసార భ్రాంతిపడుదు వేమో? మోహించిన యోగభ్రష్టుడవు కాగలవు. చాల పశ్చాత్తాపము కల్గును. కావున ముందే యాలోచించి మరల నగరమున కరిగి రాజ్యము పాలింపుము.

భర్తృ.— గురూత్తమా! నామనస్సు దృఢమయ్యెను. నాకిక చిత్తచాంచల్యము లేదు.

మత్స్యేం.— (దివ్యదృష్టిం జూచి) భర్తృహరీ! నీరాజ్యమునందును రాణివాసమునను పరిపాలనా కార్యములందును చాల అల్లరులు జరుగుచున్నవి. ప్రధానులతి క్లేశపడుచున్నారు, నీకిది తగదు మరల రాజ్యము చేసుకొనబొమ్ము.

భర్తృ.— వద్దు, వద్దు. గురూత్తమా! ఇక సంసారవిషజ్వాలలం బడజాలను. మరి మీరట్లే యానతిన నాప్రాణములు ననువీడిపోగలవు గాని అటకరుగను.

మత్స్యేం.— అట్లయిన ఈతనికి కాషాయవస్త్రములు, ఒకజోలె, పాదుకోళ్లు, కమండలము, మృగచర్మము, దండము యిచ్చివేయుము. అతని వద్ద నగలు దుస్తులేమైన యున్నచో వానిని దూరపరుచుడు.

లక్ష్మ.— కాషాయాంబరములు నిదివరకే ధరించివచ్చినాడు.

మత్స్యేం.— ఆవస్త్రములందింకను సాంసారిక భ్రాంతియిమిడియున్నది, జరీపోగులు, పట్టంచులువస్త్రముల కొనలంగలవు రాజా! ఈవస్త్రములావలపారవేసి యీజీర్ణకంథలు ధరింపుము.

భర్తృ— సుఖదాతా! మంచిది. (వస్త్రములం దీక్షం ధరించును) మహాత్మా! నాకు గురుమంత్రము కృపచేయుము.

మత్స్యేం— శిష్యా! నీకిప్పుడు మంత్రోపదేశము లభింపదు. నీవు నిను మోసగించిన రాణివద్ద భిక్ష తెమ్ము. అప్పుడుగాని నీకర్హత లేదు.

భర్తృ— మంచిది అట్లే అరిగెదను.

మత్స్యేం— కంథడ్‌నాథ్ ఇతని వెంట నీవరుగుము.

కంథడ్— అట్లే పోవుదును. (ఇరువురు నిష్క్రమింతురు)

మత్స్యేం— గోరఖా! నేనిక సమాధి ప్రవేశింతును.

గోరఖు— మంచిది గురూత్తమా! అట్లే కానిండు.

(యవనిక బడును)

(ద్వితీయప్రవేశము సంపూర్ణము)

తృతీయ ప్రవేశము.

పింగళరాజమహల్

(పింగళమాధుర్వతి ప్రవేశము.)

పింగ— (మహాదుఃఖముతో కూర్చుండి) హా! భగవానుడా! శంకరా! ఈ పాపి పింగళ ఈ పరమ నిర్భాగ్యురాలు ఈ కిరాతకి ఆయుష్యమును హరించి దీని జీవితము నింతటితో సమాప్తి చేయవేల? పృథ్వీమాతా! నీపై నేనిపుడతి భారముగా తోచుటలేదా? నాకేదో మార్గముచూపించి నీయందు ప్రవేశించి నా యీ పాపిష్టిముఖమును మరుగు చేసుకొందునే? అయ్యో! నీకైన దయరాదా! నేనేమని జీవింతును? అయ్యో హా! హా!

మధు — అమ్మా! "ముదుటఁ వ్రాసిన వ్రాలు తప్పదుగదా నూరేండ్లు చింతించినను" అని పెద్దలు చెప్పరా? మీ రిట్లు రేయింబవళ్ళు దుఃఖించిన నేమి ఫలము? మీశరీరము చెడిపోవుటయే దానికి ఫలము కాఁగలదు. కాని వేరేమియు లేదు.

పింగ — నాకోరిక కూడ ప్రాణము త్వరగ పోవుటయే యైయున్నది. అయ్యో! అంతకం టెంకేమి? నా ప్రాణనాథుఁడు మూఁడు వందల మంది భార్యల కన్న నాయం దత్యంతానురాగమున గౌరవించెను. ఈ సుందరగమున ఆరామమున నాకొఱకే లీలావిలాసముగ నిష్కపటప్రేమతో నటించెను. నేనట్టి మహా సుస్వభావుని ప్రేమైకమూర్తిని ప్రాణసమానుని మోసగించితిని హా! ఎంతపని చేసితిని హా! ఎంత సాహసమొనరించితిని హా! యెంత ద్రోహము చేసితిని? హా, నా ప్రాణనాథుని కలనైన క్రోధమెఱుంగని నా ప్రాణనాథుని నా దుష్టకర్మముచే క్రోధపరవశునిం జేసితిని కదా! అయ్యో, కాదు, కాదు అప్పటికిని క్రోధముం దక ప్రబల వైరాగ్య సంపన్నుఁడై సంసారము వీడి యోగియై యతిశాంతముగ అరణ్యమున కేగెగా, హా! నా ప్రాణనాథుఁడు, పీతాంబరధారుఁడు, ఆ కాషాయ కఱుకుగుడ్డల నెట్లు కట్టుకొనెనో కదా? హంసతూలికా తల్పములం బండుకొనియు నలుఁగువాఁ డాకటికి నేలపై నెట్లు శ్రమజెందునో కదా? ఆ సాధుహృదయుని నింతపాలు జేసిన ఈదుర్మార్గురాలు నీచురాలు పింగళయింక నుభూమిపై సజీవయై యున్నదా. ఇంక చావలేదా? ఎంత ద్రోహివే నీవు. ఎంత కిరాతకివే నీవు. పింగళా! అయ్యో! అయ్యో నా ప్రాణనాథుఁడు — నా ప్రాణనాథుఁడు — హా — (మూర్ఛిల్లును. మరల లేచి) ఓ గుణసముద్రా! ఓ దయాంతరంగా! ఓ పరమశాంతా! ప్రా

ణనాథా! నాతప్పుమన్నించి నన్ను రక్షింపరాదా? ఈపాపి పింగళపై నిసుమంత దయరాదా? ఈరాజ్యభోగముపీడి యేమైన కానిమ్మని యరణ్యములపాలైతిరా? ఈమహాక్షోభకు కారకురాలను నేనేకదా? ఈమహాపాపము నిష్కృతిజెందుట యెన్నటికి? భగవానుడా! విశ్వనాథా! నన్ను త్వరగా మృత్యువాతంబడవేయుము. నేనికి యీమోముతో మరల యేమని ప్రపంచముంజూతును? అయ్యో, అయ్యో! నాప్రాణనాథుండగపడిన కాళ్ళపైవ్రాలి క్షమాపణము గోరుదునే? ఇంకెట్లుగనుపడగలడు? అరణ్యముల పాలుచేసి కనబడుమన్న నంకెట్లు? అయ్యో. హా, హా, హా, హా!

మధు— అమ్మా! నా మాటలు మీకిపుడు విపత్తుల్యములు, కంటకప్రాయములు, కర్ణకఠోరవంతంబు లయ్యెగదా? ఇప్పుడు పలవించి పలవించి నవిసినవిసి దుఃఖించి ప్రయోజనమేమి? దైవభక్తియే భగవత్పూజయే మీకిప్పుడవశ్యాచరణీయమైన పని. మీకింకొక ప్రసక్తి యేల?

పింగ— నిజము దాసీ! నీవాక్యము లపుడే వినియున్నచో యీ దశకలుగక పోవును గదా! నేను వెంటదుర్బోధ నెందుకు తెచ్చుకొంటిని? అయ్యో! దైవ లిఖితమునకు నేనేమిచేయుదును హా హా ప్రాణపతీ!

మధు— దొరసానీ! ఆదుర్బోధను మీతండ్రిగారు ముక్కు చెవులు కోయించి దేశాంతరమునకు వెడలగొట్టిరట. మీకు తెలియలేదా?

పింగ— దాసీ! తెలిసినది కాని ఈపనియంతయు మహావ్యతిరిక్తమునకువచ్చునని మనమనుకొనలేదు. హా నేనెంతద్రోహి

నైతినే. అయ్యయ్యో!

(నారాయణ, నారాయణ అనుశబ్దమగును.)

పింగ— యోగి యెవరో భిక్షకై వచ్చి నారాయణ శబ్దోచ్చారణ చేయుచున్నాడు. నాపతితప్ప యెవరిట్లు రాగలరు? అయినచూడుము మధుర్వంతీ! హాహా! నానాథుడేనా?

మధు— దొరసానిగారు! కాదు కాదు. రాజుగారి శబ్దమువలె లేదు.

పింగ— (అలకించి) దాసీ! నిజము ప్రాణనాథుడే నమ్మా ఇకేమి చేయుదును? ఇక నా పాపిముఖ మెట్లుచూపగలను? ఏమని మాటాడుదు? నా కాళ్ళు నడచుటలేదు. నాశరీరము చేతనముగు నున్నదా? మేను గడగడ వడకుచున్నది.

(కంథడ్ నాథుడు, భర్తృహరి ప్రవేశింతురు.)

కంథడ్— రాజా! భిక్ష తెమ్మని అడుగుము.

భర్తృ— అమ్మా! భిక్ష తెమ్ము.

పింగ— శంకరా! శంకరా! తల్లియని యెవరిననుచున్నారు? (తనలో) మనసా! విచారించి ప్రయోజనము లేదు. ఈసమయము మరలరాదు. ధైర్యముతో సహించి భిక్షాధారణ వేషముందియ ప్రార్థింతును. తల్లీ, పార్వతి, నాకు పతిభిక్షనిమ్మా! (వెలుపలికి వచ్చును)

భర్తృ— (కోపదృష్టితో) అమ్మా, భిక్షనిమ్ము.

పింగ— (సిగ్గుపడి) అయ్యో, ప్రాణనాథా! ఇదేటిన్యాయము? నమ్మాయనుట తగునే?

సీ. మీ కాంతినంతమా మేనికి జెల్లునే

బూడిద? కాంతిసంపూర్ణ చంద్ర
పట్టుసుకూలముల్ గట్టుమీ మేనికి
జేగురు గుడ్డలా? జీవితేశ
భిక్షుల కెల్ల నభీష్టమిచ్చెడు మీకు
భిక్ష మెత్తుటె? సాధుబృందవినుత
ప్రథమాపరాధ మెవ్విధి నైన మన్నింప
నన్నేల రాదె? విద్వన్నుతాంగ
నన్ను మన్నింప వలనుగాకున్న నాశి
రంబు ఖండించి కడమ భార్యలను గూడి
రాజ్య మేలంగ రాదె? విరాగమంది
నావలన నిందరిని వేచ న్యాయమౌనె?
గీ. పరమ దుర్మార్గురాలిని పాతకిని మ
హా కులద్రోహిణిని నన్ను నటులె విడచి
పరమ సద్ధర్మవర్తనాభ్యాసులైన
ప్రాణపతుల నలంచుట పాడియౌనె?

ప్రాణనాథా! నాస్వయంకృతాపరాధముచే బొరలిన పాపమే గాక సతీమణులగు మూడువందలమంది నాచే గావింపబడిన పతివియోగ దుఃఖమున నగు పాపంబుగూడ నన్నే నిర్భాగ్యురాలినిగ మహాకఠోర నరక బాధా విదగ్ధనుగా జేసి వైచునుగదా? అయ్యో! నాయీ దుష్కృతి నిష్కృతియగుటయెట్లు? హా విశ్వపతీ! కరుణించవా? ఓమాళ్వపతీ! నాప్రాణపతీ! దయనూనుము. నేను పొరపడితిని. యౌవనము నన్ను అంధురాలింగావించినది. అదుర్బోధ, దుర్బోధ యింత బాధకు కారకురాలనయ్యె. అయ్యో, అయ్యో!

మంజరీ ద్విపద.

పింగ — నన్ను మన్నించి మన్నాథ! రక్షింపు
మయ్య యీ మొదటి తప్పెయ్యనగాచి
అబలను పొరపడుటయ్యె హా నాథ!
యీ వేషమును మాని యిక బోవరాదే.
భర్తృ — నిత్యమ్ముగాదిది యనిత్యమ్ము గన
నిత్యసుఖమ్ముకై నిర్నిద్రముగను
తపము సేయగ బోతి విపినమ్ములకును
తల్లి! భిక్షము బెట్టి నను బంపవమ్మ!
పింగ — ఈ మందిరమున మిమ్ము నే గుప్తముగను
దాచియుంచెద సౌఖ్యదాయివై మనుమ
భక్ష్యభోజ్యంబుల భక్షింతు గాక
ఈ వేషమును మాని యిక బోవరాదె.
భర్తృ — ఈ మందిరంబేల? యీ గుప్తమేల?
భోగమే త్యాగమై పోయిన నాకు
యూరనుండగ రాదు యువతుల జూడ
నమ్మ! భిక్షము బెట్టి యంపుము నన్ను.
పింగ — ఇది యేమి యన్యాయ మిటులైన నాథ
యోగినై మీ వెంట నేగుదు నటకె
కాషాయముల జూడ కడు దుఃఖమయ్యె
తల్లీ యనగ మేను దగ్ధంబయ్యె.
భర్తృ — హా! యెంత దుఃఖింతు హా! యేమనందు
విక్రమాదిత్యుని వెడలగొట్టితివి
యెంత నేరము బన్ని తెంత జేసితివె

యమ్మ భిక్షము బెట్టి నన్నంపుమమ్మ.
పింగ— నొష్ట వ్రాసినవ్రాలు స్రష్టయుతాన
తప్పింపగా లేడు తథ్యమ్మెనావు
యెరుక లేని తప్పు నిపుడు మన్నించి
యీవేషముసు మాని యిక బోవ రాదె.
భర్తృ—సోదరా, విక్రమా! నీదువాక్యములు
జ్ఞాపకమై మేను కంపించిపోవు
గతజలంబున నానకట్ట లేమిటికి
అమ్మ, భిక్షము బెట్టి నన్నంప వమ్మ!
పింగ— ఓమాళ్వపతి, నాథ! ఒకవేళ నేను
పాపినై దుఃఖాల పాలౌదుగాని
పరమసద్గుణగణ భాసితలైన
ముదితల భార్యలం బోలు నేనెపుడ?
భర్తృ— తల్లీ! యింక నీకీదుర్భావ మేల? నీతనూపా
యంబు నీవెరుంగుము. అన్యవిచారంబులు నీకేల?
సీ. మోహమ్ము వీడి దాసోహమ్మనుచు శంక
రుని దలంపుము సద్గతిని గనంగ
మోహమ్ము చేతనే మోసపోయితివి వ్రు
నూహాసముద్రాన మునుగకమ్మ
మోహమ్మె గాక నీవూహింపుమా భార్య
భర్తల కేమి సంబంధ మొక్కొ—
మోహమా గంగాప్రవాహమ్ము చెంతకు
జేరి శంకరుని భజింపుమమ్మ
తుచ్ఛసుఖముల నెవ్వేళ్ళ యిచ్ఛయించి

ననుభవింపగ జాలమీ యవనియందు
గాన వాటికై చింతింప గడగకమ్మ
నిత్యసుఖ మపేక్షించి ధ్యానింపుమమ్మ.

పింగ — (తనలో) ఆహా! విచారింప విచారింప నిదియెల్ల తుచ్ఛసుఖంబుగనే కనుపించుచున్నది క్షణభంగురమగు నీ సుఖమునకన్న నిత్యసుఖంబు కొఱకగు నుపాయంబు నాను కోనాథుడగు మహాత్ముడగు జగద్విఖ్యాతుడగు నిమ్మహానీయుని వలననే యుపదేశంబయ్యె. ఇమ్మహానీయుని చెట్టబట్టి నేను పాపినయ్యె పుష్పమును గ్రుచ్చిన దారమే పుష్పసౌరభంబునందిదారము వాసన పుష్పము బొందనట్లు నేను తీర్ణురాల నయ్యెదంగాక. నావలన నిమ్మహానీయుని కపకీర్తి బొందకుండుగాక హా శంకరా, విశ్వనాథా!

భర్తృ — అమ్మా! నాకుభిక్షనిమ్ము. నాస్తియందువా? పోయెదగాక. ఇప్పటికే చాల యాలస్యమయ్యెను. గురువులవారు కోపింతురు. మోహభ్రాంతివీడి శంకరుని భజింపుము.

పింగ — దాసీ! భిక్ష తెమ్ము. (దాసి తెచ్చియీయగా పింగళ భిక్ష వేయును)

పింగ — హా, భగవానుడా, విశ్వపతీ! ఎంతయయ్యె? (అని మూర్ఛిల్లును. దాసి శైత్యోపచారముం జేయును)

(తృతీయప్రవేశము సంపూర్ణము)

చతుర్థ ప్రవేశము.

స్థలము రాజమందిరము.

(యశోమాలతి, కమలాక్షి, చంద్రకళ, ముగ్గురు రాణిభవనముననే కూర్చుండుదురు.)

యశో — కమలాక్షీ! ప్రాణనాథుడు భిక్షాధారణ చేయుదురని నాకు తెలియవచ్చినది, చెల్లీ! నీకేమైన తెలిసినదా?

కమ — అవునే అక్కా! అప్పటినుంచి నాకు నిద్రాహారములు లేవుగదా!

చంద్ర — పింగళదుష్టకర్మము చేసినచో దానికి దండింపవలయుగాని, మన కర్మమేమి కాలినదమ్మా? ఇందు కుపాయమేమైన కలదా?

యశో — ఆదిబిక్కటే చేసిన పాపమును మన మందర మనుభవింపవలసివచ్చెను.

చంద్ర — నేనెట్లయిన ప్రార్థించి రాజుగారిని నిలుపుకొందునే అక్కా!

కమ — ఈ రోజున వారు నా యింటికి రావలసిన రోజే నమ్మా. నేను నదే ప్రయత్నము చేతును చెల్లీ!

యశో — నేను నదే ప్రయత్నము. సాధ్యమైనంతవరకు చేయగలను. అంతగా మిగిలివచ్చిన మనము చేయగలిగిన దేమియున్నది? వారి నామస్మరణము కావించుకొనుచు ఆజన్మాంతము వారి దివ్య మంగళవిగ్రహమును బూజించుకొనుచు పతివ్రతాలలామలమగు లోకము బొందుదుగాత! పతివ్రతాలక్షణ మిదియే కదా.

కమ— హిరణ్యమున కరుగగనే యేమి కాగలదు? అచటిమానులు నీకిది తగదని బోధింపరా;

చంద్ర— అంతవరకేల? అసలే పోనివ్వకుండ వానిని బ్రార్థించి అనేకభంగుల మనవి చేసుకొందము.

యశో— హా! యెంతమాట? పింగళ దుశ్చరిత్రయగుట యేమి? మమ్మేల యీపాతకము జుట్టుకొనుటయేమి? హా దేవా! ఇదేటి న్యాయము? పూర్వజన్మార్జిత మనుభవింపక తీరునా? నిన్ననేల?

చంద్ర— అక్కా! రాజుగారు అంతఃకరణము గుర్తించక యే పింగళపై యింత విశ్వాసముంచుట దోషముగాదా? దాని పరిణామ మేమగును?

యశో— ఆయన యంతఃకరణము మాత్రము పరీక్షించెనా?

కమ— పరీక్షయనేల? వేరు పరీక్ష కావలెనా? సంవత్సరమున కొకపర్యాయము మనకడ కరుదెంచుట పరీక్ష కాకమరేమి? పింగళిస్వరూపమే యీ సర్వనాశనమునకు మూలకారణము.

చంద్ర— ఛీఛీ! పింగళ రూపవతియా? దయ్యమువలె దానిముఖము. అది నాకన్న చక్కనిదా?

కమ— అవును. రాజుగారి మనసు నాకర్షించిన దదేకదా! మనకు దానియంత చాకచక్యము లేనికారణమున రాజును వశీకృతుని చేసికొన్నది,

యశో— అందు మనతప్పేమిగలదు? వివాహము అయినరోజులేతప్ప రాజుగారు మనవద్దనున్నదేది? దానికన్న చాకచక్యమున్నను వశీకృతుని జేసికొన నవకాశమేది?

(అంత రాజుగారు కంధడ్ నాథ్ ప్రవేశింతురు)

కంథ్— రాజా! ఈరాణివాసముల భిక్షువడుగుము. వీరిపై నీకుగల భ్రాంతియు తెలియఁగలదు. పింగళ వీరితో చాలసంభాషణ చేసినది. వీరేమందురో చూతముపద.

భర్తృ— కంథడ్ నాథ్! గురు మత్స్యేంద్రనాథుని కృపయున్నచో ఇతరుల సంసారమున చిక్కుల యబద్ధము అనినమ్మవలసినది,

చంద్ర— యశోమాలతీ! రాజుగారు మన మందిరద్వారమునకే వచ్చినట్లున్నారు.

భర్తృ— తల్లీ! యశోమాలతీ! భిక్షనిమ్ము.

యశో—

సీ. హా ప్రాణనాథ! యిట్లన్యాయ మొనరింప
జెల్లునా నేనేమి జేసితికట

భర్తృ— నీవేమి జేయలే దావంతయేని నా
కర్మఫలంబె పింగళను బూర్చె

యశో— పసుపు వస్త్రమ్ములే కసిగందనాయె వి
వాహమ్మె యొకమెడి నాస్తవముగ

భర్తృ— భోగంబుల ద్యజించి యోగినైనట్టినా
కీగొడవేల భోగకియె గాక!

యశో— గీ. నాథ మాకర్మమేమి యనాథలమయి
మ్రగ్గి మ్రగ్గి పోవుటేగ కమార్గమన్న!

భర్తృ— తల్లి! మీకిక జగముల నెల్ల గాచు
దేవుడే గల్గ నింకేల దిగులుపడగ!

భర్తృ— అమ్మా, యశోమాలతీ! నకు భిక్షనిమ్ము నేనిక క్షణమైన నిట నుండ వీలులేదు. కంథడ్ నాథా! నడువుము

యింకొక యింటికి వెళ్ళుదము, పద.

యశో — (కనల్చి) భిక్షు నివ్వకపోవుట మంచిదికాదు. భిక్ష నిచ్చుటయే మంచిది. తెదుకరి మాప్రాప్తి.

(భిక్షనిచ్చి మూర్ఛిల్లును)

భర్త — (కమలాక్షి ద్వారముకడకరిగి)

అమ్మా, కమలాక్షీ! భిక్షనిమ్ము.

కమ — హా, ప్రాణనాథా!

ఉ. ఈకమలాక్షి యింటికరుదెంచు దినంబిది యింతలోనె యిం
తేకనన య్యెనయ్యొ! తలిదండ్రులు సౌఖ్యము గందు రంచహా!
ఖాకిడిహారు మమ్ము మను విరారిటు లీగతి సేయ జెల్లునే
హా, కనుగొన్న మేనుదహనంబును పోవుచునున్న దక్కటా!

భర్త — తల్లీ! యిటువినుము.

గీ. మీదు తలిదండ్రులననేల మీదు మాదు,
కర్మబాధంబె బాధంబుగలుగజేసె
పింగళాస్నేహాఖడ్గంబు భంగముగనొ
నర్చె నేడద్ది దైవసంఘటనవలన.

కావున గతంబునకై వగచి ప్రయోజనంబు లేదు. తరణోపాయము గాంచుకొని జ్ఞానముగల ఈనరజన్మమును వృథాగావించుకొనక సార్థక్యంబు నొందించుకొనుటయే శ్రేయస్కరము, తల్లీ! భిక్ష నిడుము.

కమ — (భిక్షనొసంగి దుఃఖమున నేలపై వ్రాలును.)

భర్త — (చంద్రకళాద్వారముకడ నిలిచి) అమ్మా! చంద్రకళా! భిక్షనిమ్ము.

చంద్ర — హా ప్రాణనాథా! ఎంతమాటవింటిని? ఈదుర

దృష్టురాలు యొక్క గతి యేమి? ఇట్లా జన్మాంతము దుఃఖసాగరమున మునింగి తేలవలసిన దేనా? ఎన్నటి కైన మీకృప గలుగునను పోవ్రాయుఁ యిదివర కా పింగళ వద్దయున్నను ఆశమాత్ర ముండెడిది. దానివలన కొంత తాపోపశాంతి యగుచుండెడిది. హా ప్రాణపతీ! ఆసాంశకూడా వీడుమనుచున్నారా? అయ్యో! పసికూననగు బాలికనగు నన్ను వీడిపో మీకు మనస్సెట్లొప్పెను? మేము చేసిన పాప మేమిగలదు?

భర్తృ— నిజమే చంద్రకళా! నీవింకను బాలికవు. నీసంబంధము తెగగొట్టి నేనరణ్యగామినై శాశ్వతసుఖ మాసించుచున్నాను. ఈసంసారసుఖ మతిస్వల్పము. నీటిబుగ్గవంటిది.

చంద్ర— (చేతులు జోడించి)

గీ. ఓమా రరణ్యగాములౌట మేలె కాని
ముందు మీహస్తమునసె మమ్మునిష్ట
కొందదేసి యేగుడట్లు కాదనురేని
నాదు లోపము దెల్పి మన్ననగ జెల్లు.

గీ. విరహ రాధులనైన మమ్మిట్టు లేచి
మీరు శాశ్వతసుఖములం జేరుదేమని
కాననంబుల కేగుట కోనెయగునె?
సాధు హృదయతాపంబు నిస్సారమౌనె?

గీ. మము మీవెంట గొనిపోండు మగువ కెపుడు
భర్తతోడిదే లోకంబు భర్తయెచట
నుండు నచ్చోట స్వర్గంబు యుర్విపైని
భర్తలేని సౌఖ్యములున్నె పడతులకును.

భర్తృ— (కొంచెము మనసు మెత్తనై) అమ్మా! ఈశ్వర

గ భిక్షనిమ్ము. నేనరుగవలయును. (ప్రపంచమున దృశ్యమైన ప్రతి పదార్థము నశ్యంబని యెఱుంగుము. అవాఙ్మానస గోచరమగు నాపరమాత్మ నెఱుంగుటే నిశ్చయ సౌఖ్యంబుగాన దానికై పాటుపడుము. ఏల మనసుగరగునట్లు దుఃఖింతువు?

చంద్ర— (మాటాడ కూరకుండును)

కంథడ్— ఏమిభర్తృహరీ! జాగ్రత.

భర్తృ— గురుకృపచే భయము లేదు.

చాదరి— (అతిదీనముగా) స్వామీ! తమకు పింగళగా దుష్టపరివర్తనగలదను యనుమానము? నీవా ద్రోహించారదో లి మాకడనేయుండి సర్వసౌఖ్యముల ననుభవింపుచు రాజ్యంబేలి కీర్తింగని తొల్లి రాజులెల్లరరిగిన స్వర్గంబలంకరింపఁగూడదా!

భర్తృ— ఛీఛీ! మరల కక్కినకూటి కాశపడువారుందురా? కల్ల కల్ల. ప్రపంచమంతయు స్వప్నవృత్తాంతము. త్వరగా భిక్షనిమ్ము. లేదనిన పోగలము.

చంద్ర— (భిక్ష తెచ్చియిచ్చి మూర్ఛిల్లును)

(కృష్ణకుమారి ప్రవేశించును.)

కృష్ణ— నాయనగారు! అందరివద్ద భిక్షతీసుకొంటున్నారు. నావద్ద యెందుకు తీసుకోరు?

కంథ్-- ఈబాలిక భిక్షగ్రహింపుము.

కృష్ణ—

క౹౹. హా! తండ్రీ! యడవికి నే
నీతో వత్తాను నన్ను నీతో నే కొం
పోతే ఉంటా నతుకా
పోతేనా నాన్న! చచ్చిపోతానయ్యా!

సీ. నాన్నగారోయీ మా కేల యీమీఁద కోపమీ
వేసమో యిది చేత వేసినారు
మాయమ్మ చిన్నప్పుడే యెక్కడికో పోయె
మీరు పోతే యిక యేరు దిక్కు
చేతులు జోడించి చెప్పుతానో నాన్న!
నా సుఖ మెవ్వరు చూసెవారు
ముష్టిపుత్రి! యని యిద్దెవ్వ రెత్తుకుం
దాగ నాన్నరో నన్ను మీరు పోతె
చిన్నదాన్ని నన్ను చేసిపోవుట మీకు
తగునె నాన్న! నాన్న! తగుతగునె?
యింతదయకుమాలి యేగుదురా నాన్న?
నేను మీతో వత్తు నా నిజముగ. (అని దగ్గర జేరును)

భర్తృ— కృష్ణా! ముద్దులకృష్ణా! దుఃఖించవద్దు. ఇంటికి పో అమ్మా! నీ వాక్యములు వినిపించవద్దు అమ్మా! నిన్ను చూచిన నాకతిమోహము వచ్చుచున్నది. కృష్ణా, ఇక నన్ను తండ్రిగా భావింపవద్దు. ఒక జోగిగా అనుకొని నన్ను పంపుము. నేను మంత్రికి నీవిషయము చెప్పినాను. నీవు మంత్రినే తండ్రిగాభావింపుము. నాకన్న ప్రేమగా అతడు నిన్ను జూడగలడు. నీకు వివాహ మాతడే చేయును. ఈసంసార మబద్ధమని తోచి యీవేషము వేసుకొన్నాను. ప్రతిరోజు భగవంతుని ధ్యానించవలయును. నేను నీకు చెప్పు చివరమాట వినుము. భగవద్భక్తిగలిగి పాపభీతిగలిగి పతివ్రత లరిగిన సత్పథమున నడచి యిహమందుకీర్తి పరమున ముక్తి బొందుము అమ్మా! కృష్ణకుమారీ! నన్ను త్వరగబంపుము.

కృష్ణా—

శా. నాన్నా బాలిక నేను తండ్రి నకటా నాతల్లి చిన్నప్పుడే
నన్నుం గాదని పోవ మిమ్ముగని యిన్నాళ్ళుంటి సంతోషమం
దెన్నో ముద్దుల మాటలం గనుచు నిన్నా రేబోవుచో నాకు ది
క్కెవ్వా రెవ్వరు యెంత చింతిలుము నన్నో హో నా దుర్భాగ్యంబో హో.

(మూర్ఛిల్లును)

కంధర్— భర్తృహారీ! నీకుమారి వలుకులు విని నాహృదయము బద్దలగుచున్నది. నీ వెటుల సహించెదవు? ఇక త్వరగ నడువుము.

భర్తృ— బాలికా! నాకు త్వరగా శిక్ష నిమ్ము.

కృష్ణ— (భీతిచెంది మూర్ఛపోవును)

(భర్తృహారి పురందాటి శ్మశానముపై నిలుచుండి)

భర్తృ— (ముందుకు నడచి,)

మ. మనసీ పొందగ ధీరులార కరుణా మైత్రీమనీషా క్షమా
వనితాసంగమ మాచరింపుడు పుడమిన్ భామాసుఖ బస్థిరం
బని భావింపుడు హారరమ్య కుచముల్ ప్రాంచన్మణీ మేఘులా
ధ్వసితాలంబసితా బమ్ముల్ నరకబాధల్ మాన్పి రక్షించునే?

ఉ. మానవతీ కటాక్ష శరమార్గణముల్ విడలి పజాల వె
ప్వానిమనంబు కోపమగు వహ్నిదహింపదు లోభ పాశవం
తానము మాల్యచందనవితానములుం వెతసేయునో పవె
ల్వానివశంబునన్ మెలగు వాడు జయించు జగంబులన్నియున్

కావున ఆలిస్త్రీ వ్యామోహంబునంజిక్కి నావలె దుఃఖింపక జ్ఞానము గల్గి తత్వంబారసి సంసారముల నంటియుంటక తామరాకునందలి జలబిందుసంయోగము భంగిమువి నిత్యానంద మొందుడు

కంథడ్ నాథా! మానవునకి యౌవ్వనస్యమునే యతగదు. వామనం బిపుడత్యాతురత తోచుచున్నది గురుపదంబుల జేరుదవు రండ,

(అనినిష్క్రమింతురు.)

చతుర్థ ప్రవేశము సంపూర్ణము.

పంచమ ప్రవేశము.

(మత్స్యేంద్రనాథుడు గోరఘునాథుడు ఓగడ్ నాథుడు లక్ష్మీభారతి ప్రవేశింతురు.)

ఓగడ్ :- ఏమిభారతీ. రాజింకనూ రాలేదు, అతడు మాయల సంసారభ్రాంతి దవిలెనేమో?

గోరఘు— ఓగడ్ నాథ్ జీ! జ్ఞానియగు పతిందుమరల సంసారభ్రాంతిందవులడు.

ఓగడ్— గురుకృపచేవచ్చిన సరే, రావటమే చాలాకష్టము.

(భర్తృహరి కంథడునాథ్ ప్రవేశింతురు.)

భర్తృ—, మనసా! నీకెందులకు లోచనదాసివాగ్నవౌదువు?

శా॥ ఆహారాస్పదమింద్రియార్థ గహనం బ్రాపించి వర్జింపుమీ
కేహో మోమార్గమున సర్వసుఖశీకర చ్ఛేదార్థమై చేరుమీ
ధ్యేయాద్వైతము బొందుమీ స్థిరత చేదీపింపుమీ ? త్తనూ
మాయా కేళికి వెండియు న్జెరకుమీ మాలిన్యమున్వీడుమీ,
డెందమా వినుము,

చ. హరచరణాబ్జయుగ్మమున నంచితభక్తి; మనంబులో జరా
మరణభయంబు బాంధవసమాజముపై స్పృహ లేమి;దుస్పృహా

స్మరశర విగ్రహాంబు ఘనసూర్యవిభ క్త్రమక్రమదేశముల్;
పరమపిశక్తి యొసంగ,లుగ; భాగ్యమహాత్మ్యాతివేరయున్నదే

గీ. కాష్ఠ సనంతమజరమాత్మమజంబు
బ్రహ్మము భజింపు మతి విశల్పములువలము
బ్రహ్మసంగికి భువనాధిపత్యమోగ
పదవి యనునీకుతుచ్ఛమైపరగుజువ్వ.

మహాత్ములారా! వందనములు గురువులవారు సమాధియందు న్నారా?

గోరఘు— ఔను సమాధియందే యున్నారు.

లక్ష్మ— గోరఘూ! ఈతడొక్కడ జోభిక్షు తెచ్చినట్లున్నాడు. రాజులచెంతకు వెళ్లలేదు. వెళ్లినచో వారు రానిత్తురా. ఈఅయ్యను మిటకరించకుందునా?

కంధ— చాలుచాలును. స్వయముగ వెంటవెళ్లిన నేనం తయగుడనా? నా రెన్నియోవిధముల విలపించితి, వారించితి గాని గురుమత్స్యేంద్రనాథకృపచే భర్త్రుహారి యతి నైపుణ్యము గ వారికిసమాధానములం జెప్పి కొంచమైనను చలించక భిక్షుకై కొని వచ్చియున్నాడు,

లక్ష్మ— ఆరే, నీవెందు కట్టరశయోక్తి ప్రసంగములు చేతువు. నమ్మదగిన పలుకులు కావు.

కంధ— ఊరకఅవాచ్యములనాడకుము నీవలెభార్య చచ్చి యిల్లుకాలి పుత్రులునసించి ధనముపోయి సర్వభ్రష్టుడై న తనుపరి యీవేష మీశంకు వేసకొనిరాలేదు యీయనకు మూడువందల మంది భార్యలు. ఒకరాణి పదేనువత్సరము లనవ యావనము గల బాలిక. వారి రూపురేఖావిలాసములు మన

బోటివారిం గూడ గణింపజాలనవి. చంద్రకళ యను సౌందర్య మెన్న నెవరితరము, భూలోకరంభ. ఏపురుషుడట్టి స్త్రీలను, మహా రాజ్య లక్ష్మివైభవము వీడి రాగలడు. కేవలభర్తృహరి మహాత్ముడుగాన నిట్లు వైరాగ్యము వహింపగలిగెను.

లక్ — గోరఘునాథా! కంథకునాథుడు నూత్నప్రపంచ ములసృష్టించుచుండును.

కంథ — గోరఘూ! తనవలెనే అందరిని భావించును వీనికేమి తెలియును. అనవసరప్రసంగము సేయనేల?

లక్ — వైరాగ్యమంతసులభమా? మాటలెన్నని చెప్పవచ్చును.

గోర — లక్ష్మభారతీ! నీవు పొరపడుచున్నావు. ఇంత మహావిభవముల రాజ్యమును విడిచి విరాగియై ప్రత్యక్షముగా వచ్చి చాంచల్యము లేక కండ్లయెదుట మెలంగు భర్తృహరి వైరాగ్యశీలుడు కాడని యనుటకాధారమేది? గురువుగారిందులకే పరీక్ష కూడ కావించిరి; అందతడు సఫలీకృతుడయ్యె.

లక్ — సరే నీమాటలు బాగుగనే యున్నవి. నేను గురుమంత్రోపదేశము గ్రహించి రేపు గాలి దొర్లి మరల రాజ్యము జేరిన నెట్లు?

కంథ — గురుకృపయెట్లున్న నట్లు కాగలదు, మనమేమి చేయగలము.

(అంతగురుమత్స్యేంద్రులు సమాధినుండి యుత్థానులౌదురు.)

భర్తృ — (లేచి) గురూత్తమా నమస్కారములు
(నమస్కరించును)

మత్స్యేం — భిక్ష తెచ్చితివా? భర్తృహరీ!

భర్తృ — తమకృపచే తేగలిగితిని.

మత్స్యేం — గోరఖా! ఈతని వైరాగ్యనిశ్చయమునందు నీ యభిప్రాయమేమి?

గోర — సద్గురూ! ఈతని వైరాగ్యమునుసుజ్ఞానము దృఢతరములై యున్నవి, యిందేమియు సంశయము లేదు.

మత్స్యే — అట్లయిన భర్తృహరీ! ఇటురమ్ము. (చెవిలో మంత్రోపదేశము చేయును)

భర్తృ — (ఆనందముతో) గురూత్తమా! వైరాగ్యము గ్రహించితిని. కాని నిత్యానిత్యవస్తువివేకము నేమి?

మత్స్యేం — శిష్యా! వినుము. ఈప్రపంచము మాయాస్వరూపము, ఇది యొక యింద్రజాలమని యెరుంగుము లేక స్వప్నము వలె పోల్చుకొనుము. ఇక స్థిరపదార్థమొకటి ఆత్మయే యైయున్నది. దృశ్యపదార్థములెల్లను నశ్యమే. దేహము క్షణభంగురము, ఇక ఆత్మ "అస్తి జాయతే, వర్ధతే, విపరిణమతే, వినశ్యతి" అను వస్తువ. దాని వికారములుగాని ఒకవికృతిగాని లేదు. అది సాక్షీభూతము గానుండును. అనిత్యపదార్థమునకు అద్దముపై నూలి పడినట్లు అజ్ఞానమావరింపక నిర్మలమై దుఃఖించక సుజ్ఞానముంబోనాడి నిష్కామజ్ఞానముగలిగి ఆత్మంగనుంగొనుటయే నిత్యానిత్యవస్తువివేకము. కర్తృపక్షీస్తులకు మంచిచెడుగులు నట్టిపదార్థము నకంటవు అని జీవాత్మ పరమాత్మ భేదములుగానున్నది. అజ్ఞానావృతము జీవాత్మ అజ్ఞానదూరీకృతము పరమాత్మ యియ్యదియే తత్వము.

భర్తృ — అట్టి నిరాలంబవస్తువు జీవముతో నెట్లు యేకీభవింపగలదు?

మత్స్యే— మాయావృతమగుటయే దీనికి కారణము. ఇది యొక పరమరహస్యము అనుభవైకవేద్యము అవాఙ్మానసగోచరము ముందు ముందునకే తెలియగలదు. నీవు నిష్కామ్యబుద్ధితో నాపరమాత్మను ధ్యానింపుము. తత్వమస్యాదివాక్యరూపముగా గ్రాహ్యముచేసికొన నగును. నీ కిచ్చినమంత్రమును సదాజపింపుము. అనర్థకనివృత్తియు, పరమానందప్రాప్తియు, దానఁగల్గును. ఇది మనసునందుంచుకొమ్ము. నీ కేస్వరూపపరమాత్మ యందు ప్రీతికలదో అపరమాత్మయందే ఆరూఢుడవుకమ్ము

భర్తృ— నాఅంతఃకరణము బోళానాధుడగు శంకరునిపై యున్నది. ఆనామము సమాధియం దుపకరించునా?

మత్స్యే— శివకేశవులు భేదచైతన్యములనియా నీభావము? అది పొరపాటు.

భర్తృ— గురూత్తమా!

గీ. జగదధీశ్వరుడగు మహేశ్వరుని యందు
సకలజగదంతరాత్ముడౌ శార్ఙ్గి యందు
భేదవిజ్ఞాన మెయ్యెడ లేదునాకు
నైన తరుణేందు శేఖరు నందభక్తి

మత్స్యే— భర్తృహరీ! బోళాశంకరునకును, విష్ణునకు, పరమాత్మునకును, అలఘునిరంజనకును, భేదములేదు. నామరూపక్రియలుగలసమస్తపదార్థములు నశించును. ఆత్మపరమాత్మ నిత్యపదార్థము ఆయాత్మయే యిన్నివ్యక్తులుగ ప్రపంచమున వ్యక్తీకరింపబడుచున్నది. ఆయాత్మనే నీవు లక్ష్యయుతము గావింపనలెను. కానియిపుడు నీవుశంకరభజనాధికారివైతివి. అయ్యనయందే యేకాగ్రచిత్తవృత్తిని భజింపుము. ముందునీ యంతగ

కరణము పరిశుద్ధిగాగలదు. తర్వాత జ్ఞానమభివృద్ధియైన కొలది అంతఃస్థ నిరంజన ప్రభావము గురుతింప గలుగుదువు. నీవిక సమాధి ప్రవేశింపుము.

భర్త్రృ— మహాత్మా! అట్టులనే యుండునుగాక. (అని పద్మాసనస్థుడగును) మనసా! నీవేల పరిపరి విధంబు లేగుదువు?

చ. బలిసదనంబు జొచ్చెదవు, ప్రాకెద వభ్రపదంబు దాటి ది
గ్వలయము సంక్రమించెదవు, హా! రమ చిత్రము! చాపలంబు సం
దలప వొకప్పుడు స్మరించితప్పియు లోనవెలుంగు బ్రహ్మముం
దలచెదవేని పొందెదవు నాశవివర్జిత నిత్యసౌఖ్యముల్.

మనసా! విషయంబులపై జాలించుచుంటివా? నీవెంత వెకలివి?

శ్లో. భిక్షాశనం తదపి నీరస మేకవారం
శయ్యాచ భూః పరిజనో నిజదేహమాత్రం
వస్త్రం సుజీర్ణ శతఖండమయీచ కంథా
హా, హా! తథాపి విషయా న్నజహాతి చేతః.

హృదయమా! శంకరుని భజింపుమా.

గీ. ఒంటి దిరుగుచు కోర్కిక లుజ్జగించి
శాంతి జేకొని పాణిభాజనుడనై ది
గంబరుడనై సమస్త కర్మంబు లెపుడు
మొదలు చెడ ద్రుంతు సర్వేశ! సదయహృదయ!

శివోహం శివోహం (అని కొంత జపించును)

కం. అమ్మాలక్ష్మి నమస్కా
రమ్ములు గావించి నిన్ను ప్రార్థించెద నా
నెమ్మదిలో విశ్వాసమ్మ
పమ్మిన నేలుకొను ముఖ్యఫలమిదియేకదా!

(మరల కొంచెము కనులుమూసి తెరచి)

శ్లో. కౌపీనం శతఖండజర్జరతరం కంథా పునస్తాదృశీ
నైశ్చింత్యం నిరపేక్షభైక్షమశనం నిద్రా శ్మశానే వనే
స్వాతంత్ర్యేణ నిరంకుశం విహరణం స్వాంతం ప్రశాంతం సదా
స్థైర్యం యోగమహోత్సవేపి చ యది త్రైలోక్యరాజ్యేన కిం

ఆహా! యింతకు సౌఖ్యమేమి కలదు?

శ్లో. మహీ రమ్యా శయ్యా విపులముపధానం భుజలతా
వితానం చాకాశం వ్యజనమనుకూలోయమనిలః
స్ఫురద్దీపశ్చంద్రో విరతివనితాసంగముదితః
సుఖం శాంతః శేతే మునిరతనుభూతిర్నృప ఇవ

ఇందువలననే,

చ. జలదవిలోలసంపదలు జాయలుభోగపుసంపదల్ మహా
నిలహతిఘట్టితాబ్జదళనీరతుషారము జీవితంబు చం
చలతరముల్ వయోభిమతసౌఖ్యము లీగతి నాలకించి ప
భ్యులు పరమాత్మయోగమున బుద్ధిఘటింతురు సత్వరంబు

(ధ్యానమభినయించి లేచును)

మత్స్యేం.— భర్తృహరీ! ధ్యానము విఘ్నముగా జరుగుచున్నదా? ఏకాగ్రత కుదిరెనా?

భర్తృ.— గురూత్తమా! మీమేలు నేమరువజాలనిది. క్షణమాత్రమీ మాయానందమనుభవించుటకుఁడనే నాదేహము పరవశమయ్యెను. ఇట్టి యానందమొసంగిన బ్రహ్మానందము నిత్యానందమొసంగిన మిమ్మెంతగొనియాడుదు. ప్రథమమున నా మతిచంచలమై యనేక విషయములపై నరిగినను ఇపుడు స్థిరపడుచున్నది.

మత్స్యేం— భర్తృహరీ! నీకిది క్రొత్త కావున కొంచెము జాగరూకుఁడవై యుండవలెను. నీచిత్త మపుడపుడు చాపల్య మొందును. చిత్త మేకాగ్రమైన గాని భూత భవిష్యద్వర్తమాన జ్ఞానమును లోకాంతర సమాచారము నెరుఁగు దివ్య దృష్టియు సర్వ సమర్థత్వములు గలుగఁజాలవు. అపుడే నీకు బ్రహ్మానందప్రాప్తి గాఁగలదు. ఆపుడు నీ యంతఃకరణమున నేయుద్భూతము లుండఁజాలవు, భర్తృహరీ! ఇక నీ యిచ్ఛాప్రకారము యోగాభ్యాసము జేసికొనుము. నీ ధ్యానము చెడిన నన్ను దలంపుము. మఱల నేకాగ్రత లభించును. నీకు శుభంబగు.

భర్తృ— నిత్యనిరంజన సద్గురూ! మీ కృప వలన అద్భుత సుఖం బబ్బెను. నామనస్సు బహు ఆనందముగా నున్నది.

మత్స్యేం— అచ్ఛా, భర్తృహరీ! ఇంక నీ కేమివిశేషములం జెప్పవలయును?

భర్తృ— సద్గురూ! మీ కృపకన్న నేను కోరఁదగిన దేలదు? కాని,

గీ. స్త్రీలు సద్వృత్తిచే భువి జెలగునటుల
పురుషు లతి వ్యామోహంబు బొందనటుల
పాఁడి పంటలు జక్కఁగా బెఱుఁగునటుల
సద్గురూ! దీవెన లొసంగు జాలు నింక.

మత్స్యే— తథాస్తు.

తత్సత్,

మంగళ మహత్,

భర్తృహరి నాటకము సంపూర్ణము.

To

M. R. R. Y

Chilukooru Seeramiah

Head master

Bala bharata pates

Garle

S. G. S. Kleys.